20-11Pg1exHMNWJQEBPRCKLT.qxd:20-11Pg1exHMNWJQEBPRCKLT.qxd 1/1/02 7:06 AM Page 1

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM శ్రీకాకుళం : fb.com/vaartha

Published from Srikakulam Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,

20-11-2024 బుధవారం సంపుటి: 30 సంచిక: 292 పేజీలు: 14 వెల: 6.50




మంగళవారం ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా న్యూఢిల్లీలోని శక్తిస్థల్ వద్ద నివాళులర్పిస్తున్న రాహుల్

# ఉద్యోగుల బదలాయింపుపై కమిటీ

ఉద్యోగులు తెలంగాణలో చేరారని అన్నారు. మరోవైపు పెండింగ్‌లో ఉన్న రాష్ట్ర పునర్వ్యవస్థీకరణ అంశాలపై ఇప్పటికే చర్చలు జరిపామని తదుపరి అధికారులు కమిటీ, మంత్రుల కమిటీలు చర్చలు చేస్తాయని స్పష్టం చేశారు. అంతకుముందు దీనిపై ప్రశ్నించిన ఎమ్మెల్యే కూన రవికుమార్, రాష్ట్ర విభజన తర్వాత మూడు సార్లు తెలంగాణకు ఉద్యోగులను బదిలీ చేశారని, ఇప్పటి వరకూ తెలంగాణ స్థానికత కలిగిన ఉద్యోగులను మాత్రమే ఆ రాష్ట్రం తీసుకుంటోందని అన్నారు. కేవలం రిజర్వేషన్ల కోసమే దరఖాస్తులు చేసుకుంటున్నారని ఆయన అన్నారు. ఇక ఏపీ ఎక్సైజ్ సవరణ బిల్లు 2024ను ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర శాసనసభలో ప్రవేశపెట్టారు. స్వదేశంలో తయారైన విదేశీ మద్యం, విదేశీ మద్యం వ్యాపార క్రమబద్దీకరణ సవరణ బిల్లు 2024ను మంత్రి కొల్లు సభలో ప్రవేశపెట్టారు. ఏపీ మద్య నిషేధ సవరణ బిల్లు 2024ను కూడా మంత్రి శాసనసభలో ప్రవేశపెట్టారు. వీటిని సభ ఆమోదించింది. ఏపీ సహకార సంఘాల సవరణ బిల్లు 2024ను మంత్రి అచ్చెన్నాయుడు శాసనసభలో ప్రవేశపెట్టారు. రైతు భరోసా కేంద్రాల వల్ల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలను లింకు తెగిపోయిందని పీఏసీఎస్ కు మార్కెట్ కమిటీల అనుసంధానం చేసేందుకు వీలుగా ఈ సవరణ చేస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. రైతు సేవా కేంద్రాల ద్వారా ఈ లోటును పూడ్చేలా కార్యాచరణ చేపట్టనున్నామని మంత్రి అచ్చెన్నాయుడు శాసనసభకు తెలిపారు. డీసీసీబీలు ఆప్కాబ్ సహకార సంఘాల ఎన్నికలకు సంబంధించిన ముగ్గురు పిల్లల నిబంధనను తొలగిస్తూ కూడా సవరణ చేశామని మంత్రి స్పష్టం చేశారు. ఈ బిల్లులకు సభ ఆమోదం తెలిపింది.

# రాష్ట్రంలో అదృశ్యమైన 18 మంది మహిళల గుర్తింపు

## డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్

**విజయవాడ,నవంబరు 19,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో గత వైసీపీ ప్రభుత్వంలో 30 వేల మంది మహిళలు, బాలికలు అదృశ్యమైనా ఎటువంటి చర్యలూ తీసుకోలేదని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ మరోసారి ధ్వజమెత్తారు. వారి అదృశ్యంపై ఒక్క ప్రకటనా జగన్ సర్కార్ చేయలేదని ఆయన మండిపడ్డారు. ఏపీలో ఎన్డీయే ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మార్పు మొదలైందన్నారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా డిప్యూటీ సీఎం తెలియజేశారు. ఈ సందర్భంగా 18 మంది మహిళలకు సంబంధించిన మిస్సింగ్ కేసులను ఛేదించిన విజయవాడ సిటీ పోలీసులకు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో పటిష్టమైన లా అండ్ ఆర్డర్ అమలు చేస్తామని ముందే చెప్పిన్నట్లు ఆయన గుర్తు చేశారు. హోంమంత్రి వంగలపూడి అనిత నేతృత్వంలో కేసులు ఛేదించిన టాస్క్ ఫోర్స్ పోలీసులకు, హోంమంత్రిత్వ శాఖకు హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తున్నట్లు చెప్పారు. ఏపీ పోలీసులను చూసి తాను గర్వపడుతున్నట్లు ఉప ముఖ్యమంత్రి అన్నారు.

మహిళల భద్రత, వారి హక్కులు పరిరక్షించేందుకు ఏపీ పోలీసులకు సీఎం చంద్రబాబు పూర్తి స్వేచ్ఛ ఇచ్చారని డిప్యూటీ సీఎం చెప్పారు. అలాగే మహిళలపై సోషల్ మీడియాలో అసభ్యకర పోస్టులు పెట్టే వారిపైనా కఠిన చర్యలు తీసుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం తరఫున పోలీస్ శాఖకు పూర్తి మద్దతు ఉంటుందని ఆయన చెప్పుకొచ్చారు. ఆంధ్రప్రదేశ్ పౌరులు సైతం వారికి సహకరించాలని, అప్రమత్తంగా ఉంటూ మన గ్రామాలు, పట్టణాలు, నగరాలను సురక్షితంగా మార్చుకోవాలని, వాటిని మరింత భద్రంగా మార్చేందుకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

# అత్యంత బరువైన ఇస్రో ఉపగ్రహం అంతరిక్ష కక్ష్యలోకి

>> గ్రౌండ్ హబ్ స్టేషన్స్‌తో కనెక్ట్ అయ్యాయి. బ్రాడ్ బ్యాండ్, ఇన్ ఫ్లైట్, మారిటైం టెలికామ్ కనెక్టివిటీ అవసరాలను ఈ ప్రాజెక్టు తీర్చనుంది.

**ఇతర ప్రయోగ వేదికల ద్వారా** అంతరిక్ష ప్రయోగ విజయాలలో దూసుకెళుతున్న భారత ప్రస్తుతం అతిపెద్ద ఉపగ్రహాలను రూపొందిస్తూ ఇతర ప్రైవేటు ప్రయోగ కేంద్రాలపై ఇతర ప్రైవేటు ఎలాన్ మస్క్‌తో ఒప్పందం కుదుర్చుకుంది. ఆరంభంలో అంతరిక్ష పరిశోధన మనదేశంలో బుడిబుడి అడుగులు వడుతున్న సమయంలోనే ఇతర దేశాల అంతరిక్ష కేంద్రాల నుంచి మన ఉపగ్రహాలను ప్రయోగించిన సందర్భాలు ఉన్నాయి. అయితే అనంతరం పూర్తి స్వయం సంవృద్ధిని సాధించి విదేశీ ఉపగ్రహాలను కూడా మన శ్రీహరికోట నుంచి ఇస్రో రూపొందించిన రాకెట్ల ద్వారా ప్రయోగిస్తూ వాణిజ్య లాభాలను ఆర్జించి ఉంది. ఎలాన్ మస్క్ వారి స్పేస్ ఎక్స్ సహకారాన్ని తీసుకోవడంతో భవిష్యత్తులో ఆ సంస్థకే చెందిన స్టార్ లింక్ బ్రాడ్ బ్యాండ్ సేవలను వినియోగించడంలో భాగంగా ముందడుగు వేసినట్లు కొందరు అంటున్నారు. ఇప్పటికే స్టార్ లింక్‌తో సైతం సంప్రదింపులు జరిగాయని, కేంద్రప్రభుత్వం టెలికామ్ నిబంధనలను అమలు చేయడానికి ఆ సంస్థ అంగీకరించినట్లు తెలుస్తోంది. మొత్తంమీద మన ఇస్రో చరిత్రలో యుఆర్ రావు శాటిలైట్ సెంటర్‌లో రూపొందించిన అతిపెద్ద ఉపగ్రహాన్ని జీవిల ప్రపంచ వ్యాప్తంగా ఎన్నో సంచలన ప్రయోగాలు చేస్తున్న ప్రైవేటు సంస్థ స్పేస్ ఎక్స్ ద్వారా ప్రయోగించడం ప్రాధాన్యతను సంతరించుకుంది.

# 2027లోగా పోలవరం ఖాయం

>> పోలవరం నిర్మాణం ఆలస్యం అవుతుందని పట్టిసీమ ద్వారా రైతులకు నీళ్లు ఇవ్వాలనుకున్నామని అన్నారు. పట్టిసీమ ప్రాజెక్టును ఏడాదిలోపు పూర్తిచేసి, రాయలసీమకు నీళ్లిచ్చామని గుర్తు చేశారు.

**టీడీపీ కొనసాగి ఉంటే పోలవరం పూర్తయ్యేది:** పోలవరం ప్రాజెక్టువాజ్యం కాకూడదనే నిర్మాణ బాధ్యతలు చేపట్టామని, గత ప్రభుత్వంలోని ఇరిగేషన్ మంత్రికి డయాఫ్రమ్ వాల్ అంటే ఏంటో తెలియదని ఎద్దేవా చేశారు. 201419 మధ్యలో 72 శాతం పోలవరం పనులు పూర్తి చేశామని, 28 సార్లు పోలవరం ప్రాజెక్టును ప్రత్యక్షంగా సందర్శించానని గుర్తు చేశారు. 80 సార్లకుపైగా పోలవరంపై వర్చువల్‌గా సమీక్ష చేశానని, టీడీపీ ప్రభుత్వం కొనసాగి ఉంటే ఇప్పటికే పోలవరం పూర్తయ్యేదని అభిప్రాయపడ్డారు. దుర్మార్గ ఆలోచనలు రాష్ట్రానికి శాపంగా మారాయన్నారు. మళ్లీ ప్రజలకు గత ప్రభుత్వం పోలవరం ప్రాజెక్టును ఆపేస్తున్నట్లు ప్రకటించిందని అన్నారు. 2014-19 మధ్య తాము పడిన కష్టం, వైఎస్సార్సీపీ వల్ల నాశనమైందని మండిపడ్డారు. టీడీపీ హయాంలో ఒకే రోజులో 32 వేల క్యూబిక్ మీటర్లకు పైగా కాంక్రీట్ పనులు చేశామని అన్నారు. గతంలో 414 రోజుల్లోనే పోలవరం డయాఫ్రమ్ వాల్ పూర్తిచేశామని గుర్తు చేశారు. గత ఇరిగేషన్ మంత్రికి టీఎంసీకి, క్యూసెక్కులకు తేడా తెలియదని ఎద్దేవా చేశారు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణానికి 2019 నాటికి రూ.16,493 కోట్లదాకా ఖర్చు పెడితే, గత ప్రభుత్వం కేవలం రూ.4,900 కోట్లు మాత్రమే ఖర్చు చేసింది. పోలవరం పూర్తయితే 190 టీఎంసీలు నింపుకోవచ్చు. అన్ని విధ్వంసాలు చేసింది కాక మళ్లీ గోదావరి నుండి శ్రీశైలానికి నీళ్లు తీసుకెళ్తామని చెప్పారు. రాష్ట్రంలో ఏ ప్రాజెక్టు చూసినా టీడీపీ హయాంలో పూర్తి చేసినవే. పోలవరం ఎత్తు 45.72 మీటర్లుగానే ఉంటుంది. కానీ గత పాలకులు ఫేజ్ 1 అంటూ 41.15 మీటర్లకు నిర్ణయించారు. 45.72 మీటర్ల ఎత్తుతోనే ప్రాజెక్టు నిర్మాణం ఉంటుంది. దీనికి కేంద్రం కూడా కట్టుబడి ఉంది. ఎత్తు తగ్గిస్తారని డ్రామాలు ఆడుతున్నారు. పోలవరం ద్వారా 350 టీఎంసీల నీళ్లు ఉపయోగించుకోవచ్చు. కుడి కాల్వ ద్వారా 3.20 లక్షల ఎకరాలు, ఎడమ ద్వారా 4 లక్షల ఎకరాల కొత్త ఆయకట్టు సాగులోకి వస్తుంది. మరో 24 లక్షల ఎకరాలను స్థిరీకరించవచ్చు. 80 టీఎంసీలను కృష్ణా ఆయకట్టుకు, 23.44 టీఎంసీల నీటిని విశాఖకు తరలించవచ్చు. 960 మెగావాట్ల విద్యుత్ ను ఉత్పత్తి చేసుకునే అవకాశం ఉంది. 540 గ్రామాల్లోని 29 లక్షల మందికి తాగునీరు అందించవచ్చు. ప్రాజెక్టు పూర్తికి కేంద్రం రూ.12,157 కోట్లు మంజూరు చేసింది. పనులు ప్రారంభించేందుకు ఇప్పటికే రూ.2,345 కోట్లు విడుదల చేయడంతో పాటు రూ.460 కోట్లు రీయింబర్స్ చేసింది. వరికపూడిశెల, వేదాద్రి, గుంటూరు ఛానల్ విస్తరణ, పట్టిసీమ, తాడిపూడి ప్రాజెక్టులు పూర్తి చేసి ప్రతి ఎకరాకు నీరిస్తాం. తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాలకు పోలవరం ఎడమ కాల్వ, పుష్కర, పురుషోత్తపట్నం ఎత్తిపోతలగోదావరి ఏలేరు అనుసంధానం ద్వారా ఆ జిల్లాలకు నీరందిస్తాం. గోదావరి నీళ్లు ప్రకాశం బ్యారేజీకి తెచ్చి సాగర్ రైట్ మెయిన్ కెనాల్ కు మళ్లిస్తాం. సాగర్ మెయిన్ కెనాల్ కు గోదావరి నీళ్లు 150 టీఎంసీలు తీసుకెళ్తే...శ్రీశైలంలో మిగులు నీళ్లు నిల్వ చేస్తే సీమకు ఆ నీటిని అందించవచ్చు. బొల్లాపల్లిలో రిజర్వాయర్ కడితే 150 టీఎంసీలు నిల్వ చేయవచ్చు. బొల్లాపల్లి బ్యాక్ వాటర్ ను నుండి నాగార్జున సాగర్ కు తీసుకెళ్లవచ్చు. పోలవరం నుండి కృష్ణానదికి, అక్కడి నుండి బొల్లాపల్లి, బొల్లాపల్లి నుండి సోమశిల ప్రాజెక్టుకు ప్రతిపాదనలపై చర్చిస్తున్నాం. ఈ ప్రాజెక్టును అనుకున్న విధంగా పూర్తి చేసి రాయలసీమకు నీటి కష్టాలు తీరుస్తాం. దీనికి సుమారు రూ.70 వేల కోట్లు ఖర్చు అవుతుంది. వెలుగొండను పూర్తి చేయకుండానే రిబ్బన్ కట్ చేశారు. తుంగభద్ర డ్యాంమ్ లో గేటు కొట్టుకుపోతే కర్నాటక ప్రభుత్వం వదిలేసింది. మనం కన్నయ్య నాయుడుని పంపి గేటు అమర్చేలా చేసి నీటి వృధాను అరికట్టాం. వెలుగొండ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేసింది నేనే. నదుల అనుసంధానం ద్వారా ప్రతి మారుమూల గ్రామానికి నీరందిస్తే తాగు, సాగునీటికి ఇబ్బందులు ఉండవు అని సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు.


మంగళవారం ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా పార్లమెంటులోని చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న స్పీకర్ ఓంబిర్లా, ఖర్గే తదితరులు

# పెట్టుబడుల కోసం తీవ్ర పోటీ

>> ఫిలిప్స్ కార్బన్ బ్లాక్ లిమిటెడ్ రూ.3,798 కోట్లు (200 ఉద్యోగాలు), అజాద్ ఇండియా మొబిలిటీ లిమిటెడ్ రూ.1046కోట్లు (2,381 ఉద్యోగాలు), డల్లాస్ టెక్నాలజీ సెంటర్ ఎల్ఎల్ పి రూ.50కోట్లు (2వేల ఉద్యోగాలు), ఆస్త్రా గ్రీన్ ఎనర్జీ వెంచర్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ రూ.8,240 కోట్లు (4వేల ఉద్యోగాలు), గ్రీన్ కో సోలార్ ఐఆర్ఇపి ప్రైవేట్ లిమిటెడ్ రూ.2వేల కోట్లు (1725 ఉద్యోగాలు), ఎకోరెన్ ఎనర్జీ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ రూ.1662 కోట్లు (350 ఉద్యోగాలు) పెట్టుబడులు పెట్టనున్నాయి. వీటికి ఎస్ఐపిబి ఆమోదం తెలిపింది. ఈ సందర్భంగా అధికారులు పలు అంశాలు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువచ్చారు. గత ప్రభుత్వం పరిశ్రమలకు ఇవ్వాల్సిన ప్రోత్సహాకాలను కూడా చెల్లించలేదని అధికారులు వివరించారు. గత తెలుగు దేశం హయాంలో పరిశ్రమలకు ప్రోత్సాహకాల కింద రూ.3883 కోట్లు చెల్లిస్తే....వైసీపీ ప్రభుత్వం రూ.1961 కోట్లు మాత్రమే ఇచ్చిందని తెలిపారు. ఈ సమావేశంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్, డిప్యూటీ సిఎం పవన్ కళ్యాన్, 20లక్షల ఉద్యోగాల కల్పన సబ్ కమిటీ చైర్మన్ నారా లోకేష్, మంత్రులు అచ్చెన్నాయుడు, టిజి భరత్, కందుల దుర్గేష్, వాసంశెట్టి శుభాష్, గొట్టిపాటి రవి, అనగాని సత్యప్రసాద్, పయ్యావులకేశవ్, బిసిజనార్థన్ రెడ్డి, పి.నారాయణతో పాటు అధికారులు పాల్గొన్నారు.

# విశాఖలో 'లా' విద్యార్థిని గ్యాంగ్ రేప్

>>దీంతో ఆమె అవమాన భారంతో కృంగిపోయింది. తన ప్రియుడిని నిలదీసి అడిగినా అతను కూడా ఆమెను బెదిరించడం ప్రారంభించాడు. ఆ తర్వాత కూడా అతని స్నేహితులు ఆమెను బెదిరించి తమ వద్దకు రమ్మని చెప్పేవారు. ఆమెతో కలిసినప్పుడు తీసిన వీడియోలను బయట పెడతామని ఆమెను బెదిరించేవారు. వారి వేధింపులకు తాళలేక ఇంట్లో ఫ్యాన్‌కు ఉరి వేసుకుని ఆత్మహత్యకు ప్రయత్నించింది. అది గమనించిన తండ్రి ఆమె ప్రయత్నాన్ని నిలువరించి అసలు విషయం అడగడంతో ఆమె జరిగిందంతా చెప్పింది. వెంటనే కుటుంబ సభ్యులు గాజువాక పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఘటన జరిగింది టూ టౌన్ లిమిట్స్ లో కావడంతో ఆ పోలీస్ స్టేషన్ కి రెఫర్ చేశారు. దీంతో ఆమె కుటుంబ సభ్యులు టూ టౌన్ సిఐకి, ఏసీపీకి ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసిన పోలీసులు ఈ కేసును తీవ్రంగా పరిగణించి విచారణచేపట్టారు. నిందితుల కోసం ముమ్మరంగా గాలిస్తున్నారు. నిందితుల్లో ముగ్గురు లాస్టూడెంట్స్ కాగా, మరోనిందితుడు వరుణ్‌మోటర్స్ లోక్యాషియర్‌గా పని చేస్తున్నాడు.

# కాగ్ అధిపతిగా తెలుగు అధికారి

>>2021 సెప్టెంబరు నుంచి జాతీయ ఉన్నత విద్యా కార్యదర్శిగా పనిచేస్తూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన విద్యా విధానం అమలులో క్రియాశీల పాత్ర పోషించారు. ఐఏఎస్ అధికారిగా వచ్చేనెలలో ఉద్యోగ విరమణ చేయాల్సి ఉండగా, సంజయ్ సేవలను గుర్తించిన కేంద్రం ఈ కీలక బాధ్యతలు అప్పగించింది. ఈ పదవి చేపట్టబోతున్న తొలి తెలుగు వ్యక్తిగా సంజయ్‌మూర్తి రికార్డులకెక్కారు. ఈ స్థానంలో నియమితులైన వారు గరిష్ఠంగా ఆరేళ్లు కానీ, 65 ఏళ్ల వయసు వరకు కానీ కొనసాగడానికి వీలుంది. సంజయ్‌మూర్తి తండ్రి కేఎస్ఆర్ మూర్తి 1996లో కాంగ్రెస్ తరపున అమలాపురం నుంచి లోక్‌సభకు ప్రాతినిధ్యం వహించారు. అంతకుముందు ఆయన కూడా ఐఏఎస్ అధికారిగా కేంద్ర ప్రభుత్వంలో కార్యదర్శి స్థాయిలో సేవలందించారు.

# టైమ్‌స్లాట్ టోకెన్లతోనే గోవిందుని శీఘ్రదర్శనం

>> కూడా కుదించే యోచనలో కార్యాచరణ రూపొందించుకుంటున్నారు. ఈ నేపథ్యంలో మరీ రానున్న నెలరోజుల్లో విఐపి బ్రేక్ దర్శనాల సమయం కూడా మార్పుచేసే అవకాశం లేకపోలేదు.

**-టైమ్‌స్లాట్ టోకెన్లు పెంపుతోనే నిరీక్షణకు చెక్:** దేశం నలుమూలల నుండి తరలివస్తున్న సామాన్యభక్తుల్లో సుమారు 20వేలమంది వరకు భక్తులు ఎలాంటి దర్శన టిక్కెట్లు, టోకెన్లు లేకుండా రోజువారీగా తిరుమలకు చేరుకుని వైకుంఠమ్ 2 క్యూకాంప్లెక్స్ కంపార్టుమెంట్లలో నిరీక్షిస్తుండటం జరుగుతోంది. 40వేలమంది భక్తులు చేరితే వైకుంఠమ్ క్యూకాంప్లెక్స్ కంపార్టుమెంట్లలోనూ గంటల తరబడి వేచివుంటున్నారు. ఇలాంటి వారికి కూడా టైమ్‌స్లాట్ టోకెన్లు జారీనీ తిరుమలలోని సిఆర్ఒ ప్రాంగణంలో కౌంటర్లు పునఃప్రారంభించి కొండపైనా కొంతవరకు పరిమితంగా టైమ్‌స్లాట్ టోకెన్లు ఇవ్వాలనేది ఉన్న సమాచారం. ఇలా చేయడం వల్ల కొంతవరకు క్యూలైన్లలోకి భక్తులు చేరుకోలేరు. కాలినడకన వచ్చే వారికి దివ్యదర్శనం టోకెన్లు కూడా మరో 5వేల వరకు పెంచాలనే ఆలోచనతో ఉన్నారు. ఇప్పటికే టిటిడి అదనపు ఇఒ, ఆలయ డిప్యూటీ ఇఒ, పేష్కార్, విజిలెన్స్ ఏవిఎస్ఒ, వైకుంఠమ్ ఎఇఒలతో కమి టీ అధ్యయనం చేయించేలా చూస్తున్నారు. ఇవన్నీ మరో నెలరోజుల్లో కార్యరూపం దాల్చేఅవకాశాలు ఉన్నాయి.

THE GOVERNMENT OF BODOLAND
Results of 19/11/2024
M.R.P. ₹.2/-

FUTURE SERIES Dr No:21
1st Prize Rs.100000/- 586151
2nd Prize Rs.7000/- 65003
3rd Prize Rs.3500/-
07087 16683 40022 42276 44252
52956 77895 82272 87402 94566
4th Prize Rs.200/-
0589 1866 3033 5325 5659
7650 7828 8586 8892 8968
5th Prize Rs.100/-
0676 2439 2540 3177 4262
4314 4631 7619 9014 9628
6th Prize Rs.50/-
0181 2116 3736 5315 6940 8919
0308 2160 3997 5678 7014 8969
0309 2188 4056 5724 7017 8981
0310 2255 4085 5814 7075 9058
0336 2326 4387 5858 7106 9129
0574 2868 4393 6137 7117 9304
0733 2893 4442 6275 7169 9364
0766 2981 4443 6378 7214 9411
0956 3017 4460 6388 7272 9437
1046 3153 4505 6433 7279 9451
1096 3230 4679 6543 7416 9465
1327 3286 4723 6585 7711 9716
1367 3377 5029 6747 8202 9777
1384 3386 5040 6809 8322 9819
1590 3458 5133 6815 8384 9893
1644 3661 5173 6863 8547
1808 3666 5193 6869 8584

SINGAM SERIES Dr No:21
1st Prize Rs.100000/- 374983
2nd Prize Rs.7000/- 03118
3rd Prize Rs.3500/-
16051 17223 37872 51873 53395
58434 70616 71158 92057 98457
4th Prize Rs.200/-
0591 0771 0956 1757 3053
3710 4043 4291 8697 9789
5th Prize Rs.100/-
0661 1109 1728 3028 3966
5973 6480 8665 8914 9887
6th Prize Rs.50/-
0044 1737 3960 5021 6486 8004
0071 1908 3981 5226 6659 8197
0292 1999 4003 5301 6694 8327
0810 2087 4039 5466 6794 8408
0919 2112 4065 5525 6888 8613
0964 2243 4259 5570 6906 8769
1044 2375 4312 5834 7048 8967
1175 2410 4338 5850 7157 9031
1188 2430 4351 5877 7228 9364
1238 2495 4402 5936 7321 9543
1378 2939 4570 6036 7443 9851
1387 2955 4668 6041 7550 9883
1484 3056 4753 6206 7576 9979
1491 3082 4830 6316 7665 9989
1509 3131 4856 6329 7828 9994
1647 3368 4877 6366 7848
1681 3766 4997 6367 7922

ABBLE SERIES Dr No:21
1st Prize Rs.100000/- 479105
2nd Prize Rs.7000/- 06030
3rd Prize Rs.3500/-
19440 29586 33468 52721 63569
63891 71885 92567 94239 98291
4th Prize Rs.200/-
0316 0691 1076 2818 2846
3399 5942 6822 6967 9687
5th Prize Rs.100/-
0561 4476 5051 5232 5482
6693 7235 8534 9033 9843
6th Prize Rs.50/-
0047 1522 3356 4616 6646 8398
0165 1526 3404 4630 6729 8476
0328 1753 3422 4675 6754 8642
0392 2095 3467 4760 6801 8870
0451 2130 3469 4802 6845 8929
0494 2179 3499 5350 7027 9034
0505 2362 3665 5450 7093 9116
0682 2410 3686 5508 7128 9216
0769 2642 3765 5740 7144 9380
0782 2655 3983 5760 7254 9396
0858 2777 3989 5789 7576 9487
1000 2820 4108 5892 7737 9630
1016 2873 4463 5918 7857 9785
1113 2948 4499 5955 7871 9916
1115 2958 4581 6085 8049 9942
1287 3214 4582 6375 8169
1461 3309 4592 6448 8210

NALLANERAM SERIES Dr No:21
1st Prize Rs.100000/- 562992
2nd Prize Rs.7000/- 42534
3rd Prize Rs.3500/-
06409 18440 23135 47363 67254
67559 69891 87913 91314 98634
4th Prize Rs.200/-
0489 2504 2710 3112 3841
6904 7581 8458 9312 9419
5th Prize Rs.100/-
2993 3002 3536 3756 4397
4422 4586 6549 8604 9814
6th Prize Rs.50/-
0010 1468 2982 5134 6797 8554
0369 1490 3055 5139 6979 8689
0485 1559 3592 5223 7141 8704
0596 1672 3593 5363 7166 8709
0607 1984 3667 5391 7297 8803
0676 2045 3985 5510 7467 9097
0756 2054 4014 5590 7548 9251
0840 2242 4020 5606 7654 9266
0881 2317 4164 5822 7725 9350
0903 2440 4400 5948 7758 9603
0950 2545 4455 6096 7794 9769
1084 2595 4503 6189 8027 9799
1310 2638 4673 6384 8160 9965
1344 2657 4757 6438 8276 9974
1425 2689 5005 6557 8279 9997
1433 2769 5089 6631 8342
1461 2799 5129 6701 8367

KUIL SERIES Dr No:21
1st Prize Rs.100000/- 511751
2nd Prize Rs.7000/- 93216
3rd Prize Rs.3500/-
11590 54054 57647 64174 69940
71791 78181 84231 92070 99655
4th Prize Rs.200/-
0691 3778 4313 4469 4833
6053 6589 7097 7346 9469
5th Prize Rs.100/-
0309 1268 4356 4670 8702
9182 9226 9278 9430 9440
6th Prize Rs.50/-
0025 1877 2909 5074 6501 8332
0684 2010 3024 5232 6550 8345
0786 2125 3079 5344 6577 8356
0808 2153 3249 5476 6711 8419
0862 2169 3260 5477 6816 8537
1002 2293 3601 5614 6986 8731
1088 2335 3788 5622 7036 8977
1098 2348 4190 5754 7056 9116
1242 2361 4261 5927 7246 9334
1324 2371 4301 5962 7381 9638
1459 2378 4462 6062 7649 9699
1468 2489 4468 6120 7818 9718
1543 2563 4471 6153 7853 9735
1671 2678 4614 6235 7864 9739
1673 2709 4628 6281 7989 9899
1686 2787 4757 6329 8015
1687 2903 4935 6365 8309

ROSA SERIES Dr No:21
1st Prize Rs.100000/- 734351
2nd Prize Rs.7000/- 30529
3rd Prize Rs.3500/-
00953 13388 15245 30952 32106
37678 53528 82777 84982 91052
4th Prize Rs.200/-
0502 0682 1204 1550 2068
3033 5585 7806 7952 8677
5th Prize Rs.100/-
0555 1830 1856 2622 3828
4779 5966 7547 9089 9827
6th Prize Rs.50/-
0118 2055 3993 5441 7008 8301
0230 2059 4030 5505 7093 8342
0269 2090 4159 5629 7155 8452
0333 2280 4202 5671 7222 8539
0664 2373 4235 5937 7272 8553
0854 2665 4369 6048 7283 9039
1031 2710 4395 6074 7292 9273
1047 2850 4543 6163 7301 9276
1125 3046 4750 6170 7505 9427
1135 3086 4920 6181 7554 9603
1185 3143 5049 6224 7641 9649
1286 3184 5136 6283 7721 9659
1420 3222 5173 6341 7743 9775
1572 3284 5199 6718 7941 9909
1584 3427 5292 6873 7992 9947
1639 3721 5319 6895 8107
1822 3776 5359 6933 8294

KUMARAN SERIES Dr No:21
1st Prize Rs.100000/- 367808
2nd Prize Rs.7000/- 60079
3rd Prize Rs.3500/-
03341 39627 50331 58798 58860
60655 65410 88089 89060 99763
4th Prize Rs.200/-
0727 2147 4251 4271 6610
7561 7574 8155 9080 9892
5th Prize Rs.100/-
0954 3387 3590 3647 3944
4363 5575 6972 7030 7388
6th Prize Rs.50/-
0016 1697 3201 4758 6141 7971
0085 1844 3217 4814 6196 8041
0122 1955 3247 4821 6296 8145
0152 1963 3430 4843 6557 8291
0213 2109 3559 4969 6676 8430
0272 2227 3693 4994 6698 8474
0399 2317 3818 5081 6779 8505
0557 2342 3861 5182 6826 8591
0565 2393 3862 5255 6893 8848
0608 2395 3900 5259 6965 9095
0743 2493 4123 5543 7055 9264
0847 2805 4334 5544 7316 9438
0956 2814 4393 5665 7537 9520
1115 2922 4394 5784 7612 9801
1381 2931 4521 5793 7789 9921
1499 3016 4571 6108 7821
1508 3147 4627 6115 7913

VISHNU SERIES Dr No:21
1st Prize Rs.100000/- 362232
2nd Prize Rs.7000/- 56345
3rd Prize Rs.3500/-
18087 18797 32741 40333 47634
58523 63148 83186 87375 98680
4th Prize Rs.200/-
0990 2052 4038 6373 6459
8038 8284 8405 9588 9686
5th Prize Rs.100/-
1137 3034 5450 5787 5807
7273 8040 9160 9360 9713
6th Prize Rs.50/-
0080 1823 3565 4712 6226 7941
0122 2223 3592 4782 6356 8016
0220 2522 3859 4860 6445 8018
0305 2526 3956 4912 6506 8080
0399 2570 3962 4967 6661 8129
0499 2585 4005 4995 6672 8154
0750 2586 4140 5264 6793 8234
0960 2587 4234 5605 6940 8352
1120 2593 4265 5706 7062 8386
1187 2598 4271 5740 7299 8897
1214 2774 4300 5822 7315 8906
1287 3380 4317 5990 7370 9057
1309 3408 4409 6009 7432 9198
1411 3411 4428 6016 7437 9410
1483 3425 4589 6019 7477 9601
1676 3488 4624 6042 7546
1811 3511 4637 6043 7557

DEAR SERIES Dr No:21
1st Prize Rs.100000/- 223762
2nd Prize Rs.7000/- 90536
3rd Prize Rs.3500/-
00021 22527 37339 41274 41489
66270 83993 92460 96316 99763
4th Prize Rs.200/-
0485 2756 5101 5815 6327
6962 8580 8901 9823 9846
5th Prize Rs.100/-
0772 2340 2789 3327 4282
6285 6535 7964 8487 8768
6th Prize Rs.50/-
0000 3019 4820 6195 8123 8966
0115 3264 4835 6210 8209 9070
0333 3359 4862 6391 8235 9082
0467 3580 4931 6517 8241 9115
0554 4026 4985 6635 8304 9143
0765 4102 5009 6781 8373 9312
0959 4193 5027 6919 8395 9356
1349 4317 5289 7185 8488 9483
1400 4495 5467 7316 8508 9506
1423 4524 5582 7497 8516 9574
1665 4566 5648 7532 8594 9605
2075 4574 5852 7560 8660 9677
2214 4613 5999 7570 8685 9813
2277 4621 6009 7778 8710 9874
2374 4764 6045 7799 8748 9910
2489 4769 6052 7883 8816
2864 4814 6124 7986 8819

THANGAM SERIES Dr No:21
1st Prize Rs.100000/- 155205
2nd Prize Rs.7000/- 96067
3rd Prize Rs.3500/-
21063 37568 40466 41966 63727
66741 67890 81724 89278 97132
4th Prize Rs.200/-
0023 2048 3297 4900 7061
8258 8734 9100 9378 9423
5th Prize Rs.100/-
1041 3265 4236 5570 6399
7112 7803 8053 9272 9557
6th Prize Rs.50/-
0021 1899 3339 4691 6391 8255
0033 2047 3366 4766 6608 8272
0099 2078 3534 5035 6619 8273
0482 2305 3549 5039 6640 8298
0787 2400 3575 5299 6936 8793
0790 2458 3609 5337 7272 9114
0937 2552 3769 5537 7315 9187
0993 2627 3901 5605 7492 9222
1096 2634 3996 5628 7498 9261
1115 2781 4038 5674 7551 9433
1148 2878 4088 5713 7574 9547
1165 2908 4152 5851 7831 9668
1285 2954 4268 5984 7833 9735
1685 3003 4313 6015 7838 9920
1733 3040 4396 6045 7961 9960
1795 3096 4438 6143 8148
1879 3139 4608 6296 8210

SWARNALAXMI SERIES Dr No:21
1st Prize Rs.100000/- 169410
2nd Prize Rs.7000/- 82644
3rd Prize Rs.3500/-
14744 25424 36377 36804 47443
58760 69706 71525 82423 93254
4th Prize Rs.200/-
0987 1065 3406 3659 5637
7115 7116 7130 8841 9547
5th Prize Rs.100/-
1858 2594 3220 3231 3533
4426 7122 8286 8627 8852
6th Prize Rs.50/-
0055 1984 3362 4501 6208 8107
0099 2022 3498 4741 6289 8360
0251 2037 3508 4788 6521 8398
0377 2094 3513 5067 6522 8637
0578 2229 3548 5074 6726 8714
0739 2399 3556 5130 6758 8981
0885 2489 3604 5139 6874 9045
0968 2899 3678 5157 7091 9149
1191 2934 3838 5294 7141 9264
1235 2939 3904 5610 7167 9553
1292 3056 3925 5657 7226 9576
1382 3093 3959 5723 7231 9582
1427 3130 3977 5753 7456 9643
1447 3162 4073 5754 7629 9776
1605 3172 4173 5879 7638 9840
1857 3226 4271 5945 7719
1929 3328 4478 5969 7813

LION SERIES Dr No:21
1st Prize Rs.100000/- 357283
2nd Prize Rs.7000/- 79613
3rd Prize Rs.3500/-
13164 13817 24582 24701 35895
46814 57638 68247 81659 92560
4th Prize Rs.200/-
0598 1355 1786 2892 5969
6126 6725 7152 7162 8261
5th Prize Rs.100/-
1977 2065 3204 4607 4638
5181 5243 8542 8947 9603
6th Prize Rs.50/-
0124 1657 2929 4973 6802 8566
0138 1732 3020 5139 7022 8571
0194 1789 3050 5207 7056 8689
0205 1797 3247 5226 7263 8924
0350 1805 3271 5304 7285 8987
0463 1807 3556 5338 7291 9057
0495 1823 3630 5682 7317 9217
0625 1921 3927 5733 7457 9605
0729 2168 3985 5824 7698 9644
0896 2266 4426 5858 7996 9666
1161 2309 4467 6003 8094 9702
1197 2354 4555 6116 8193 9712
1212 2533 4593 6246 8215 9757
1326 2550 4611 6319 8295 9784
1356 2571 4801 6387 8297 9918
1407 2757 4860 6398 8418
1621 2837 4947 6691 8537

# చెత్త నుంచి సంపద

>> ఇప్పుడు సర్వీసులో లేరు. ఎవరిని బాధ్యులను చేయాలి, నిధులు ఎలా రికవరీ చేయాలి? కేవలం కేసులు పెట్టి చట్టపరంగా చర్యలు తీసుకోవాలి. గత ప్రభుత్వం పంచాయతీలకు రాష్ట్ర వాటాఇవ్వలేదు. కేంద్రం కూడా నమ్మకం పోయి నిధులు ఆపేసింది. 70+30 నిధులు ఇస్తే పని అయ్యేది.. అది జరగలేదు. రకరకాల పేర్లు చెప్పి నిధులు మొత్తం మళ్లించారు. ముందు ఖర్చు పెట్టండి, తరువాత బిల్లు ఇస్తాంఅని నమ్మబలికారు. డబ్బులు వచ్చినా.. రోడ్లు వేసిన కాంట్రాక్టర్‌లకు గత ప్రభుత్వం ఇవ్వలేదు. అన్ని వ్యవస్థ ల్లో, పథకాల్లో ఇటువంటి ఛాలెంజ్‌లు ఉన్నాయి. వీటిని పెట్టుకుని వెంటనే అన్నీ చేయాలంటే మాకు సాధ్యం కాదు కదా అని పవన్ పేర్కొన్నారు.

# రష్యాపై ఉక్రెయిన్ సుదూరశ్రేణి క్షిపణితో దాడి

**క్యీవ్, నవంబరు 19:** ఉక్రెయిన్‌పై రష్యా దండయాత్ర వెయ్యిరోజులు పూర్తి అయిన రోజున ఇరుదేశాలమధ్య ఉద్రిక్తతలు మరింత తీవ్రం కానున్నాయి. అమెరికా అధ్యక్షుడు జోబైడెన్ దీర్ఘశ్రేణి క్షిపణుల ప్రయోగానికి సంబంధించిన ఫైల్‌పై సంతకంచేసిన వెంటనే ఉక్రెయిన్ ఎటిఎసిఎంఎస్ ఖండాంతర క్షిపణిని రష్యాపైకి ప్రయోగించింది. దీనికి ధీటుగా బదులిచ్చేందుకు రష్యా అధ్యక్షుడు పుతిన్‌కూడా అణ్వాయుధ వినియోగంకు సంబంధించిన ఫైలుపై సంతకంచేసారు.

# విశాఖలో అత్యాచార ఘటనపై హోంమంత్రి ఆరా

**విజయవాడ నవంబరు 19 ప్రభాతవార్త ప్రతినిధి:** విశాఖలో లా స్టూడెంట్ అత్యాచార ఘటనపై రాష్ట్ర హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత స్పందించారు. విశాఖ పోలీస్ కమిషనర్‌తో మాట్లాడిన మంత్రి ఘటనపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. అత్యాచారానికి పాల్పడ్డ యువకులను కఠినంగా శిక్షించాలని పోలీసులను ఆదేశించారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకుంటామని సీపీ మంత్రికి తెలిపారు. విశాఖలో ఇలాంటి ఘటన జరగడం దురదృష్టకరమని బాధిత కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందని మంత్రి అనిత తెలిపారు. అత్యాచారానికి పాల్పడ్డ యువకులను కఠినంగా శిక్షించాలని పోలీసులను ఆదేశించిన హోంమంత్రి. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకుంటాం. విశాఖలో ఇలాంటి ఘటన జరగడం దురదృష్టకరం. బాధితురాలి కుటుంబానికి ప్రభుత్వం ఉండగా ఉంటుందన్నారు.

# గ్రామీణ రహదారుల నిర్మాణానికి కొత్త విధానం

>>పశ్చిమగోదావరి జిల్లాల్లో ఈ విధానాన్ని అమలుచేస్తామని, ప్రజలు స్వాగతిస్తే రాష్ట్రవ్యాప్తంగా అమలు చేస్తామన్నారు. రోడ్లు గోతులమయం కావడంతో ప్రజలు ఎన్నో ఇబ్బందులు పడుతున్నారని, ఈ నేపథ్యంలో సామాన్య ప్రజలకు ఇబ్బంది లేకుండా భారీ వాహనాలకు టోల్ విధించేలా నాణ్యమైన రోడ్ల నిర్మాణం చేయాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఉందన్నారు. ప్రజల అభిప్రాయం తీసుకున్న తర్వాత మాత్రమే కొత్త విధానాన్ని అమలు చేస్తామన్నారు. గ్రామీణ ప్రాంతాల నుంచి మండల కేంద్రంవరకు ఎలాంటి టోల్ రుసుము ఉండదన్నారు. ఔట్‌సోర్సింగ్ ఏజెన్సీలలో మంచివాటిని ఎంపికచేసి రహదారుల నిర్మాణం చేపడతామని, జాతీయ రహదారుల మాదిరిగా గ్రామీణ ప్రాంతాల్లో రోడ్లు నిర్మించే ఉద్దేశంలో ఈ ప్రభుత్వం ఉందన్నారు. కొత్త రహదారులపై టోల్ వసూలు చేస్తారని, అయితే అన్ని వాహనాలకు టోల్ ఉండదన్నారు. కేవలం కార్లు, లారీలు వంటి భారీ వాహనాలకు టోల్ వసూలు చేస్తారని, ఆటో, బైక్, ట్రాక్టర్లకు ఎలాంటి టోల్ ఉండదని చెప్పారు. గ్రామం నుంచి మండల కేంద్రం వరకు ఎలాంటి టోల్ విధించబోరని కేవలం మండల కేంద్రం దాటిన తర్వాత మాత్రమే టోల్ వసూలు చేస్తారని చంద్రబాబు తెలిపారు. ఇది కేవలం ప్రతిపాదన మాత్రమేనని స్పష్టం చేశారు. ప్రజల ఆమోదంతోనే కొత్త విధానాన్ని అమలుచేస్తామని తెలిపారు. ప్రజలు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, నాణ్యమైన రోడ్లు నిర్మిస్తే గ్రామీణ ప్రాంతాల స్థితిగతులు మారతాయని చంద్రబాబు తెలిపారు. అభివృద్ధిలో ఇదొక భాగమని చెప్పారు. ప్రజలను ఒప్పించిన తర్వాత మాత్రమే కొత్త విధానంలో రోడ్ల నిర్మాణం జరుగుతుందన్నారు. ఔట్‌సోర్సింగ్ విధానంలో రహదారుల నిర్మాణం చేపట్టే అంశంపై ప్రజాప్రతినిధులు ప్రజలను ఒప్పించాలని చంద్రబాబు నాయుడు సూచించారు.

ఈ విధానానికి ఎంతమంది ఎమ్మెల్యేలు అనుకూలంగా ఉన్నారో చెప్పాలని సీఎం కోరగా.. ఎక్కువమంది చంద్రబాబు నిర్ణయాన్ని స్వాగతిస్తూ చేతులు ఎత్తారు. బలవంతంగా కొత్త విధానాన్ని అమలుచేయబోమన్నారు. తొలిదశలో ఉమ్మడి తూర్పు, పశ్చిమగోదావరి జిల్లాల్లో కొత్త విధానం అమలు చేస్తామని, ఆ తర్వాత రాష్ట్రవ్యాప్తంగా విస్తరిస్తామని చంద్రబాబు తెలిపారు.

## వారం - వర్జ్యం

తేది : 20-11-2024, బుధవారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
కార్తీకమాసం, దక్షిణాయనం,
శరదృతువు, కృష్ణపక్షం,
పంచమి సా.4.50
పునర్వసు మ.2.49
వర్జ్యం : రా.11.04-12.43
దు.11.38-12.23
శుభసమయం: ఉ.6.30-7.20
(2) మ.2.30-3.30
రాహుకాలం - మ.12.00-1.30

## వార్తాఫలం

**మేషం:** శ్రమపడ్డా ఫలితం కనిపించదు. మిత్రులతో ఆకారణంగా విరోధాలు ఏర్పడతాయి.

**వృషభం :** దీర్ఘకాలిక సమస్యలు వచ్చి మీద పడతాయి. రాజకీయ రంగాల లోనివారికి కొంత అనుకూలం.

**మిథునం:** ప్రముఖులతో పరిచయాలు పెరుగుతాయి. చేపట్టిన పనులలో ఆటంకాలు ఎదురై చికాకులుపెడతాయి.

**కర్కాటకం :** ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా వుంటుంది. సోదరులతో ఏర్పడిన వివాదాలు పరిష్కరించుకుంటారు.

**సింహం:** ముఖ్యమైన విషయాలలో ఆటంకాలు ఎదురై చికాకులు పెడతాయి. ప్రముఖులతో పరిచయాలు.

**కన్య :** సోదరులను కలిసి ఆనందంగా గడుపుతారు. సంఘంలో గౌరవ మర్యాదలు పెరుగుతాయి.

**తుల :** ప్రతిభాపాటవాలు వెలుగులోకి వస్తాయి. వృత్తి, వ్యాపారాలలో ఆటంకాలు ఎదురై చికాకులు పెడతాయి.

**వృశ్చికం:** ఎంత కష్టించినా ఫలితం అంతంత మాత్రమే. ఆర్థిక పరిస్థితి అంతంతమాత్రంగా వుంటుంది.

**ధనుస్సు:** పనులు నిదానంగా పూర్తి చేస్తారు. అనుకోని అతిధుల నుండి శుభ వార్తలు అందుకొంటారు.

**మకరం:** బంధువులను కలిసి ఆనందంగా గడుపుతారు. కాంట్రాక్టులు లాభిస్తాయి.

**కుంభం:** భాగస్వామ్య వ్యాపారాలలో అభివృద్ధి సాధిస్తారు. రుణబాధలు తీరి ఊరట చెందుతారు.

**మీనం:** వట్టింది బంగారంగా వుంటుంది. రాజకీయరంగాల వారికి ప్రభుత్వ రంగాల నుండి ఆహ్వానాలు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

20-11Pg3exHMNWJQEB.qxd:20-11Pg3exHMNWJQEB.qxd 1/1/02 7:33 AM Page 1

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
విశాఖపట్నం fb.com/vaartha
Published from Visakhapatnam,Vijayawada, Hyderabad, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam
20-11-2024 బుధవారం సంపుటి: 30 సంచిక: 292 పేజీలు: 14 వెల: 6.50

'మహా' సంగ్రామానికి పార్టీలు రెడీ

ఇరాన్ అణుపరికరాల సరఫరా కేంద్రంపై దాడి

5లో

అత్యంత బరువైన ఇస్రో ఉపగ్రహం

# అంతరిక్ష కక్ష్యలోకి

## ఎలాన్ మస్క్‌తో ఇస్రో తొలి ఒప్పందం సక్సెస్

### ఫ్లోరిడా నుంచి స్పేస్‌ఎక్స్‌కు చెందిన ఫాల్కన్-9 రాకెట్ ప్రయోగం విజయవంతం

### ఇక భారత్‌కు ఎనలేని కమ్యూనికేషన్ సేవలు



మంగళవారం తెల్లవారుజామున అంతరిక్షంలోకి దూసుకెళుతున్న స్పేస్ ఎక్స్ వారి ఫాల్కన్-9 రాకెట్

**శ్రీహరికోట (తడ), నవంబరు 19 ప్రభాతవార్త:** అంతరిక్ష పరిశోధనలో భారత శాస్త్రవేత్తలు అతిపెద్ద ఉపగ్రహాన్ని కక్ష్యలోకి చేర్చారు. అయితే ఈ ఉపగ్రహం భారత అంతరిక్ష ప్రయోగ కేంద్రం శ్రీహరికోట నుంచి కాకుండా ఫ్లోరిడాలోని ఎలాన్ మస్క్‌కు చెందిన ప్రైవేటు రాకెట్ ఫాల్కన్-9 ద్వారా నింగిలోకి దూసుకెళ్లింది. జిశాట్-20 గాను, జిశాట్-ఎన్2గాను పిలుస్తున్న ఈ ఉపగ్రహం బరువు ఏకంగా 4,700 కిలోలుగా ఉంది. మన బాహుబలి రాకెట్ కూడా ఇంత బరువైన ఉపగ్రహాన్ని మోసుకెళ్లేందుకు సాధ్యం కాని కారణంగా భారత శాస్త్రవేత్తలు స్పేస్ ఎక్స్ ద్వారా ఈ ఉపగ్రహాన్ని నింగిలోకి పంపించారు. జిశాట్-20 ఉపగ్రహం 14 సంవత్సరాల పాటు దేశానికి సేవలు అందించనుంది. వాణిజ్యపరంగా ఇస్రో, స్పేస్ ఎక్స్ మధ్య ఇదే తొలి ప్రయోగం. ఇది విజయవంతం కావడంతో భవిష్యత్‌లో ఈ కలయిక మరిన్ని భారీ ప్రాజెక్టుల ప్రయోగాలకు దారి ఏర్పడుతున్నట్లు శాస్త్రవేత్తలు అంటున్నారు. మంగళవారం తెల్లవారుజామున ఈ రాకెట్ ప్రయోగించగా, అది 34 నిమిషాలు ప్రయాణించి అంతరిక్షంలోని నిర్ణీత కక్ష్యకు చేరుకుంది. అమెరికాలోని ఫ్లోరిడా కేప్ కెనావెరల్ వేదికగా ఈ ప్రయోగం జరిగింది. అనంతరం హాసన్‌లోని ఇస్రో మాస్టర్ కంట్రోల్ ఫెసిలిటి ఈ ఉపగ్రహాన్ని నియంత్రణలోకి తీసుకుంది. ప్రయోగం విజయవంతం కాగానే ఇస్రో ఛైర్మన్ ఎస్.సోమనాథ్ రాకెట్ కక్ష్యలోకి దూసుకెళ్లిన విషయాన్ని ప్రకటించారు. దేశంలోని మారుమూల ప్రాంతాలు, అండమాన్ నికోబార్, లక్షదీప్ వంటి ద్వీపాల్లో కూడా ఇంటర్నెట్ సేవలు అందించడం, అడ్వాన్స్‌డ్ బ్యాండ్ ఫ్రీక్వెన్సీ లక్ష్యంగా ఇస్రో ఈ ఉపగ్రహాన్ని రూపొందించింది. జిశాట్-20 ద్వారా విమానాల్లో వైఫై సేవలు మరింత విస్తృతం కానున్నాయి. ఇస్రో, ఇస్రోకు చెందిన వాణిజ్య విభాగం న్యూస్పేస్ ఇండియా లిమిటెడ్ రూపొందించిన ఈ భారీ ఉపగ్రహం దేశ కమ్యూనికేషన్ రంగంలో సరికొత్త విప్లవానికి తెరతీసినట్లయింది. 48 జిబిపిఎస్, కేఏ బ్యాండ్, హెచ్‌టిఎక్స్ కమ్యూనికేషన్స్‌ను పేలోడ్‌గా ఈ ఉపగ్రహంలో అమర్చారు. 32 యూజర్ బీమ్‌లతో కూడిన జిశాట్-20 ఉపగ్రహంలో ఈ యూజర్ బీమ్స్ అన్నీ భారత్‌లో ఉండే >>2


# 2027లోగా పోలవరం ఖాయం

## అసెంబ్లీలో వెల్లడించిన సిఎం చంద్రబాబు

### జనవరి నుంచి కొత్త డయాఫ్రంవాల్ పనులు

### ప్రాజెక్టు ఎత్తు 45.72 మీటర్లు..

### పోలవరం నుండి కృష్ణానది, అక్కడి నుంచి బొల్లాపల్లి, తర్వాత సోమశిలకు ప్రతిపాదనపై చర్చిస్తున్నాం



**విజయవాడ,నవంబరు 19,ప్రభాతవార్తప్రతినిధి:** ఎన్ని ఆర్థిక ఇబ్బందు లు ఉన్నా 2027లోగా పోలవరం ప్రాజెక్టును పూర్తి చేసి తీరుతామని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. ప్రాజెక్టు ఎత్తు తగ్గిస్తామనే ప్రచారంలో వాస్తవం లేదని చంద్రబాబు తేల్చి చెప్పారు. నిధుల విడుదల విషయంలో కేంద్రం కూడా సుముఖంగా ఉందని, నిపుణులు, సాంకేతిక సిబ్బంది సూచనలు, సలహాలతో ముందుకెళ్తున్నట్లు చెప్పారు. 2026 మార్చిలోపు కొత్త డయాఫ్రమ్ వాల్ పూర్తవుతుందని తెలిపారు. జనవరి నుంచి కొత్త డయాఫ్రమ్ వాల్ నిర్మాణం ప్రారంభమవుతుందన్నారు. శాసనసభలో జలవనరులపై జరిగిన చర్చలో పాల్గొన్న చంద్రబాబు, 2014 నుంచి 2019 మధ్య పోలవరం ప్రాజెక్టుకోసం చేసిన కృషిని వివరించారు. అదే సమయంలో 2019లో అధికారంలోకి వచ్చిన వైఎస్సార్సీపీ సర్కార్ చేసిన విధ్వంసాన్ని ఆధారాలతో సహా వివరించారు. జనవరి నుంచి కొత్తడయాఫ్రమ్ వాల్ నిర్మాణం చేపడతాం.పోలవరం ప్రాజెక్టు ఎత్తు కచ్చితంగా 45.72 మీటర్లు ఉంటుందని స్పష్టం చేశారు. 201419 మధ్యలో పోలవరంపై రూ.16,493 కోట్లు చేశామన్న సీఎం చంద్రబాబు, గత ప్రభుత్వం పోలవరంపై కేవలం రూ.4,099 కోట్లే ఖర్చు చేసిందని తెలిపారు. పోలవరానికి రెండేళ్లలో రూ.12,157 కోట్లు ఇచ్చేందుకు కేంద్రం ఆమోదించిందన్నారు. ఉత్తరాంధ్ర సుజల స్రవంతి కోసం స్పీకర్ అయ్యన్నపాత్రుడు నిత్యం శ్రమించారని కొనియాడారు. సుజలస్రవంతి ప్రాజెక్టులో గత ప్రభుత్వం తట్ట మట్టి కూడా తీయలేదని సీఎం విమర్శించారు. త్వరలో సుజలస్రవంతి ప్రాజెక్టు పనులు ప్రారంభిస్తామని తెలిపారు.పోలవరం కట్టాలనే ఆలోచన ఇప్పటిది కాదన్నారు.నీటిసంరక్షణకు అందరూ చర్యలు తీసుకుందామన్న సీఎం, సాగునీటి సంరక్షణపై సభ్యులంతా అవగాహన పెంచుకోవాలని సూచించారు. గోదావరి జిల్లాల్లో ఆక్వా కల్చర్‌వల్ల నీరు కలుషితం అవుతున్నాయని, తాగు, సాగునీరు కలుషితం కాకుండా చర్యలు చేపట్టాలన్నారు. పోలవరం కట్టాలనే ఆలోచన ఇప్పటిది కాదని, 1981లో ప్రాజెక్టుకు అంజయ్య పునాది వేశారని గుర్తుచేశారు.రాయలసీమలో ఎక్కడ చూసిన టీడీపీ ప్రభుత్వం నిర్మించిన ప్రాజెక్టులే దర్శనమిస్తున్నాయని వ్యాఖ్యానించారు. 28 సార్లు పోలవరం ప్రాజెక్టును సందర్శించా: రాష్ట్రానికి పోలవరం జీవనాడి, వెన్నెముక అని సీఎం చంద్రబాబు అన్నారు. పోలవరం పూర్తయితే కరవుకు చెక్ పెట్టవచ్చని, ఏపీకి అమరావతి, పోలవరాన్ని రెండు కళ్లుగా భావించానని స్పష్టం చేశారు. పోలవరం ద్వారానదుల అనుసంధానానికి సంకల్పించామన్న సీఎం, ప్రాజెక్టును జాతీయప్రాజెక్టుగా ప్రకటించారని అన్నారు. >>2

# పెట్టుబడుల కోసం తీవ్ర పోటీ

**విజయవాడ,నవంబరు19,ప్రభాతవార్తప్రతినిధి:** దేశంలో పెట్టుబడుల కోసం రాష్ట్రాల మధ్య తీవ్రమైన పోటీ ఉందని, ఆ పోటీని తట్టుకుని రాష్ట్రానికి పెట్టుబడులు సాధించేలా అధికారులు పని చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. గత ప్రభుత్వ విధానాల వల్ల 5 సంవత్సరాలు పెట్టుబడులు రాలేదని, ఒప్పందాలు చేసుకున్న వాళ్లు కూడా గత ప్రభుత్వ తీరుతో వెనక్కి వెళ్లిపోయారని అన్నారు. ప్రభుత్వ టెర్రరిజంతో పారిశ్రామిక వేత్తలు పారిపోయారని సిఎం గుర్తుచేశారు. ప్రభుత్వాలు తెచ్చే పాలసీలు సమాజంపై అత్యంత ప్రభావం చూపుతాయని పరిశ్రమల వర్గాల అవసరాలు, కంపెనీల మంచి చెడులూ కూడా ప్రభుత్వాలు చూసి పాలసీలు రూపొందించాలని సిఎం అన్నారు. రాష్ట్రానికి పెట్టుబడులు పెట్టడానికి వచ్చే వారికి గౌరవం ఇవ్వాలన్నారు. వారికి అన్ని రకాలుగా అధికారులు సహకరించాలని సిఎం సూచించారు. పెట్టుబడులు పెట్టేవారిని ప్రోత్సహించేలా ప్రభుత్వంలోని ప్రతి ఒక్కరూ పనిచేయాలని దాని వల్ల మన యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయని సిఎం అన్నారు. ఏ పాలసీ తయారు చేసినా ప్రజా ప్రయోజనాలతో పాటు పారిశ్రామికవేత్తల గురించి ఆలోచించాలని అప్పుడే పోటీని తట్టుకుని పెట్టుబడులు సాధించవచ్చని సిఎం అన్నారు. ఒక పెట్టుబడిపై చర్చ మొదలైతే దాన్ని సాకారం చేసే వరకు ట్రాక్ చేసి దాన్ని ఫలవంతం చేయాలని సూచించారు.సచివాలయంలో మంగళవారం సిఎం చంద్రబాబు అధ్యక్షతన స్టేట్ ఇన్వెస్టిమెంట్ ప్రమోషన్ బోర్డ్ మీటింగ్ జరిగింది. ప్రభుత్వం ఏర్పడిన తరువాత జరిగిన తొలి మీటింగ్‌లో పలు పెట్టుబడులు, ఒప్పందాలపై చర్చించారు. రాష్ట్రంలో గడిచిన 5 నెలల్లో వివిధ పెట్టుబడుల ప్రతిపాదనలు, ఒప్పందాలు, వాటి ప్రోగ్రెస్‌పై సమీక్ష జరిపారు. మొత్తం 10 సంస్థలకు సంబంధించి రూ.85,083 కోట్ల పెట్టుబడులకు ఎస్ఐపిబి ఆమోదం తెలిపింది. ఈ పెట్టుబడుల ద్వారా 33,966 ఉద్యోగాలు రానున్నాయి. ఎస్ఐపిబి సమావేశంలో 10 భారీ పరిశ్రమల పెట్టుబడులకు ఆమోదం తెలుపుతూ నిర్ణయం తీసుకున్నారు. ఇందులో ఆర్సెలర్స్ మిత్తల్ నిప్పాన్ స్టీల్స్ జెవి నక్కపల్లి సమీపంలోని బంగారయ్యపేట వద్ద ఇంటిగ్రేటెడ్ స్టీల్ ప్లాంట్ (క్యాప్టివ్ పోర్టుతో కలిపి) తొలిదశ నిర్మాణానికి రూ.61,780కోట్లు పెట్టుబడులతో 21వేల మందికి ఉద్యోగాలు కల్పించనుంది. ఎల్‌జిఎలక్ట్రానిక్స్ ఇండియా ప్రైవేటు లిమిటెడ్ రూ.5,001కోట్లు (1495 ఉద్యోగాలు), కళ్యాణి స్ట్రాటజీ సిస్టమ్స్ లిమిటెడ్ రూ.1430కోట్లు (565 ఉద్యోగాలు), టాఫే ఫరేషియా ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ రూ.76కోట్లు (250 ఉద్యోగాలు), >>2

### చంద్రబాబు అధ్యక్షతన 'స్టేట్ ఇన్వెస్ట్‌మెంట్ ప్రమోషన్ బోర్డు' సమావేశం

### 33,966 ఉద్యోగాలు కల్పించే రూ.85వేల కోట్ల పెట్టుబడులకు ఆమోదం

### భారీ పరిశ్రమలకు భూముల కోసం ల్యాండ్ పూలింగ్ విధానం



మంగళవారం జరిగిన స్టేట్ ఇన్వెస్ట్ మెంట్ ప్రమోషన్ బోర్డ్ మీటింగ్‌లో సీఎం చంద్రబాబు, డి.సీఎం పవన్ ఇతర మంత్రులు

విశాఖలో 'లా' విద్యార్థిని

# గ్యాంగ్ రేప్

**విశాఖపట్నం, నవంబరు 19 ప్రభాతవార్త:** ప్రియుడే నయవంచకుడిగా మారాడు. ప్రియురాలిపై తన ఫ్రెండ్స్ తో అత్యాచారం చేయించాడు. గ్యాంగ్ రేప్ తో ఆమె అవమానభారంతో కృంగిపోయింది. ఆమెతో ఏకాంతంగా ఉన్న సమయంలో తీసిన వీడియోలను చూపించి ఆమెను బెదిరించి మళ్ళీ తమ కోర్కెను తీర్చమని చెప్పడంతో ఆమె తీవ్ర మనస్తాపానికి గురై ఆత్మహత్యకు ప్రయత్నించింది. గమనించిన తండ్రి ఆమె ప్రయత్నాన్ని నిలువరించి విషయం అడుగగా ఆమె జరిగిందంతా చెప్పడంతో ఆమె కుటుంబ సభ్యులు పోలీసులను ఆశ్రయించి తమ కుమార్తెకు న్యాయం చేయాలని ఫిర్యాదు చేశారు. దీంతో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. నిందితుల కోసం గాలింపు చర్యలు ముమ్మరం చేసారు.ఇక వివరాల్లోకి వెళ్తే విశాఖ జోన్ 2 ప్రాంతానికి చెందిన లా విద్యార్థిని తనతో పాటు చదువుతున్న మరో వ్యక్తి ప్రేమించుకుంటున్నారు. పెళ్లి కూడా చేసుకోవాలని నిర్ణయించారు. ఈ క్రమంలో వారిద్దరూ శారీరకంగా ఒక్కటయ్యారు. తర్వాత దాబా గార్డెన్స్ వద్దకు ఆమెను రప్పించి తన ఫ్రెండ్ రూమ్ కి తీసుకెళ్లి బలవంతంగా ఆమెతో శారీరకంగా కలిసాడు. అదే సమయంలో అక్కడికి వచ్చిన ప్రియుడి స్నేహితులు ముగ్గురు ఆమెను బలవంతంచేసిగ్యాంగ్‌రేప్‌కు పాల్పడ్డారు. >>2

# కాగ్ అధిపతిగా తెలుగు అధికారి

## కొండ్రు సంజయ్ మూర్తి నియామకం



**విజయవాడ నవంబరు 19 ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రతిష్ఠాత్మక భారత కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్‌గా ఆంధ్రప్రదేశ్‌కు చెందిన కొండ్రు సంజయ్ మూర్తి నియమితులయ్యారు. రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ఆయన్ను 15వ కాగ్‌గా నియమించినట్లు కేంద్ర ఆర్థిక శాఖ సోమవారం పేర్కొంది. ఇప్పటివరకు ఈ పదవిలో ఉన్న గిరీశ్ చంద్ర ముర్ము పదవీకాలం ముగుస్తున్నందున ఆ స్థానంలో సంజయ్‌మూర్తికి అవకాశం కల్పించారు. ఆయన అమలాపురం మాజీ ఎంపీ కేఎస్‌ఆర్ మూర్తి కుమారుడు. 1964 డిసెంబరు 24న జన్మించారు. మెకానికల్ విభాగంలో ఇంజినీరింగ్ చదివారు. 1989 లో ఐఏఎస్ అధికారిగా హిమాచల్‌ప్రదేశ్ కేడర్‌కు ఎంపికై, ప్రస్తుతం కేంద్ర సర్వీసుల్లో పని చేస్తున్నారు. >>2



# ఉద్యోగుల బదలాయింపుపై కమిటీ

## మంత్రి పయ్యావుల

**విజయవాడ,నవంబరు 19,ప్రభాత వార్తప్రతినిధి:** ఏపీ నుంచి తెలంగాణకు, అక్కడి నుంచి ఆంధ్రప్రదేశ్‌కి వచ్చేందుకు దరఖాస్తులు చేసుకున్న ఉద్యోగుల విషయమై రెండు రాష్ట్రాల మంత్రులు, అధికారుల కమిటీ సమీక్షిస్తుందని ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ వెల్లడించారు. రెండు రాష్ట్రాల మధ్య ఆస్తుల పంపకంతో పాటు ఉద్యోగుల విభజనపై కూడా సీఎస్ ల కమిటీ పరిశీలన చేస్తోందని శాసనసభకు తెలిపారు. ఎమ్మెల్యే కూన రవికుమార్ అడిగిన ప్రశ్నకు సమాధానం ఇచ్చిన మంత్రి, శాశ్వత ప్రాతిపదికన తెలంగాణ రాష్ట్రానికి వెళ్లేందుకు 1942 మంది ఉద్యోగులు దరఖాస్తు చేసుకున్నట్టు వెల్లడించారు. అలాగే 1447 మంది తెలంగాణ నుంచి ఏపీకి రావాలని అక్కడ దరఖాస్తు చేసుకున్నట్టు వివరించారు. అంతర్రాష్ట్ర బదిలీల కోసం తెలంగాణకు ఇప్పటికే లేఖ రాశామని మంత్రి పయ్యావుల కేశవ్ వివరించారు. అక్కడి నుంచి సమాధానం రావాల్సి ఉందని వివరించారు. తెలంగాణ నాన్ గెజిటెడ్ ఉద్యోగులను 182 మందిని రిలీవ్ చేస్తూ ఆదేశాలు కూడా ప్రభుత్వం జారీ చేసిందని, ఇప్పటికే 61 మంది >>2

# చెత్త నుంచి సంపద

## 101 గ్రామ పంచాయతీల్లో చెత్తతో 2,600 కోట్ల ఆదాయం వచ్చింది: డి.సిఎం పవన్



**విజయవాడ నవంబరు 19 ప్రభాతవార్త ప్రతినిధి:** ఏపీ శాసనమండలిలో ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తొలిసారిగా మాట్లాడారు. రాష్ట్రంలోని పంచాయితీల్లో డంపింగ్ యార్డుల ఏర్పాటుపై మండలిలో చర్చ జరిగింది. ఈ విషయంపై ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సమాధానంగా మాట్లాడుతూ... పంచాయితీల్లో డంపింగ్ యార్డ్‌ల నిర్వహణ అవసరాన్ని గుర్తించినట్లు తెలిపారు. డంపింగ్ యార్డ్‌లో నిర్వహణ అందరి బాధ్యత అని తెలిపారు. స్కూల్స్ ఏర్పాటు చేయడానికే సెంటు భూమి లేని పంచాయితీలు ఉన్నాయని అన్నారు. ఈ నేపథ్యంలోనే 10,15 పంచాయితీలు కలిపి ఒక డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేయాలన్న ఆలోచన చేస్తున్నామని అన్నారు. త్వరలోనే డంపింగ్ యార్డ్‌ల ఏర్పాటు, నిర్వహణపై ఒక విధానం తీసుకొస్తామని స్పష్టం చేశారు. జగన్ ప్రభుత్వంలో పంచాయతీ భవనాలు, ఇతర కార్యాలయాలకు రంగులు వేయడానికి అయిన ఖర్చుపై పవన్ కళ్యాణ్ సమాధానం ఇచ్చారు. పంచాయతీల్లో సచివాలయ భవనాలకు రంగులు వేయడానికి రూ.101 కోట్లు ఖర్చు అయిందని చెప్పారు. ఇందులో రంగులు వేయడానికి రూ.49 కోట్లు అయ్యాయని అన్నారు.వాటిని తొలగించి తిరిగి రంగులు వేయడానికి రూ.52 కోట్లకు పైగా ఖర్చు అయిందని పవన్ కల్యాణ్ వెల్లడించారు. పంచాయతీల ద్వారా మోటివేషన్ తీసుకువస్తాం. 101 గ్రామ పంచాయతీల్లో చెత్తతో రూ.2600 కోట్లు ఆదాయం సమకూరింది. రెండున్నర లక్షల మందికి ఉపాధి అవకాశాలు వచ్చాయి. స్వచ్ఛాంధ్ర ద్వారా దీనిని ప్రజల్లోకి తీసుకెళ్తాం. ప్రజలంతా దీనిపై అవగాహన పెంచుకోవాలి. చెత్త ద్వారా వచ్చే సంపదను ఆయా కార్మికులకు కేటాయిస్తాం. బ్లీచింగ్ పౌడర్‌కే పంచాయతీల్లో డబ్బులు లేని పరిస్థితి. పంచాయతీకి నిధులు సమకూర్చే సవాల్‌ను స్వీకరించి ముందుకు సాగుతాం. గ్రామాల్లో రోడ్డు వెంట కొబ్బరి చెట్లు పెంచడం ద్వారా కొంత ఆదాయం సమకూర్చుకుంటాం. పంచాయతీలను అనేక కారణాలతో నిర్వీర్యం చేశారు. సమూలంగా ప్రక్షాళన జరగాలి. స్వయం సమృద్ధిగా పంచాయతీలు ఎదగాలి. అల్లావుద్దీన్ అద్భుత దీపంలా అన్ని పరిష్కారాలు ఒకేసారి అయిపోవు. ఈ ప్రాజెక్టును ముందు అమలు చేసి ఫలితాల చూసి అన్నిచోట్ల అమలు చేస్తాం. దీనికి కమ్మిట్మెంట్‌ఉండే లీడర్‌షిప్ ఉంటేనే ఇది సాధ్యం. పిఠాపురం లో 54 పం చాయతీల్లో మేము చేసేది చేయగా.. ఎన్‌ఆర్‌ఐలు ముందుకు వస్తే వారి సాయం తీసుకుంటాం అని పవన్ పేర్కొన్నారు.

**ఆయన ఇప్పుడు సర్వీసులో లేరు:** సర్వీస్ అంటే ఎవరూ రారు.. చెత్తతో సంపద వస్తుంది అంటేనే ముందుకు వస్తారు. అన్ని అనర్థాలకు ఒకే ఐఏయస్ కారణం. ఏ సమీక్ష చేసినా ఆయనే మూల కారణం అంటున్నారు. ఆయన >>2

# గ్రామీణ రహదారుల నిర్మాణానికి కొత్త విధానం

## సిఎం చంద్రబాబునాయుడు

**విజయవాడ,నవంబరు 19,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లోని గ్రామాల్లో జాతీయ రహదారుల మాదిరి రోడ్ల నిర్మాణంపై ప్రభుత్వం దృష్టిసారిస్తోందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు శాసనసభలో ప్రకటించారు. పోలవరం ప్రాజెక్టుపై జరిగిన చర్చ సందర్భంగా రహదారుల నిర్మాణంపై సీఎం మాట్లాడారు. రాష్ట్రవ్యాప్తంగా రహదారుల పరిస్థితి దారుణంగా ఉందన్న ఆయన గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల కల్పనపై దృష్టిసారిస్తున్నామని చెబుతూ రహదారుల నిర్మాణానికి కొత్త విధానాన్ని తీసుకువచ్చే ఆలోచనలో ఉన్నట్లు తెలిపారు. తొలి దశలో ఉమ్మడి తూర్పు, >>2



## టైమ్‌స్లాట్ టోకెన్లతోనే

# గోవిందుని శీఘ్రదర్శనం

### నిర్దేశించిన సమయానికి క్యూలైన్లలోకి అనుమతించేలా ప్రణాళికలు

**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** సామాన్యభక్తుడు తిరుమలకొండకు చేరుకుంటే మూడుగంటల్లోపే దేవదేవుడు ఏడుకొండల వేంకటేశ్వరస్వామి దర్శనం కలిగే రోజులు దగ్గరలోనే ఉన్నాయి. ఇందుకు అవసరమైన కసరత్తులను తాజా ప్రస్తుత టిటిడి ధర్మకర్తలమండలి కీలక నిర్ణయం తీసుకుంది. ఆ దిశగా వేస్తున్న అడుగుల్లో సామాన్యభక్తుడు క్యూలైన్లలోనేగాక వైకుంఠమ్ క్యూ కాంప్లెక్స్ కంపార్టుమెంట్లలో కూడా గంటలతరబడి నిరీక్షించే అవసరం రానున్న రోజుల్లో తప్పనుంది. ఇప్పటికే రోజువారీగా 25వేల వరకు తిరుపతిలో ఆఫ్‌లైన్‌లో జారీఅవుతున్న సర్వదర్శనం టైమ్‌స్లాట్ టోకెన్ల సంఖ్యను మరో 5వేల వరకు అదనంగా జారీచేస్తే ఈ నిరీక్షణకు స్వస్తిచెప్పే వీలుకలుగుతుంది. ఈ టోకెన్లు అందుకున్న భక్తులు తిరుపతి పరిసరాల్లోని స్థానిక ఆలయాల సందర్శన చేసుకునే వెసలుబాటు ఉంటుంది. ఇక కాలినడకన అలిపిరి మెట్లమార్గం, శ్రీవారిమెట్టు మార్గాల్లో నడచివచ్చే భక్తులకు దివ్యదర్శనం టోకెన్లు రోజుకు 15వేల వరకు జారీ చేస్తున్నారు. ఈ భక్తులకు కూడా వీలైనంత వరకు రెండు గంటల్లోనే ఇష్టదైవం దర్శనం చేయించేలా టిటిడి ధర్మకర్తలమండలి ,అనుభవజ్ఞులైన అధికారులు కసరత్తు మొదలుపెట్టారు. ఇప్పటికే సాధారణ రోజుల్లో ఆపదమొక్కులవాడు అనాథరక్షకుడు తిరుమలేశుని దర్శనానికి లక్షమంది వరకు భక్తులు కొండకు చేరుకుంటున్నారు. సాధారణరోజుల్లో రోజుకు 80వేలమంది వరకు భక్తులకు ఆ దేవుని దర్శనభాగ్యం కల్పిస్తున్నారు. ఆలయంలోపల గంటకు 4వేలమంది భక్తులకు మహాలఘులో (జయవిజయులవరకు)అనుమతిస్తున్నారు. వారాంతం ,రద్దీ పెరిగిన రోజుల్లో ప్రత్యేక పర్వదినాల్లో 1.30నుండి 1.50లక్షలమందివరకు కూడా భక్తులు తిరుమలకు వస్తున్నారు. ఆ సమయంలో భక్తులకు వెలుపల క్యూలైన్లలో అన్నప్రసాదాలు, తాగునీరు. పాలు, టీ కనీస సౌకర్యాలు కల్పిస్తున్నా వసతిగానీ, నిరీక్షణ సమయం తగ్గించలేకపోతున్నారు. దీనిపై ప్రస్తుత టిటిడి ధర్మకర్తలమండలి ఛైర్మన్ బొల్లినేని రాజగోపాల్‌నాయుడు ప్రత్యేక దృష్టి సారించారు. సామాన్యభక్తులు 24గంటల నుండి 30గంటలకుపైగా క్యూలైన్లలో, కంపార్టుమెంట్లలో నిరీక్షిస్తుండటం మంచిదికాదని, వారికి వీలైనంత త్వరగా దర్శనం చేయించాలనే ఆలోచన చేశారు. ఇందుకు అనుగుణంగా సోమవారం జరిగిన తొలి పాలకమండలి సమావేశంలోనే విఐపి బ్రేక్ దర్శనాల కోటా తగ్గించడంతోబాటు దర్శన టిక్కెట్లు జారీ >>2

# జగన్, తల్లి, చెల్లి పంచాయతీ అక్రమ ఆస్తుల కోసమే

## - బిజెపి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి

**విజయవాడ,నవంబరు19,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో ఆస్తుల కోసం మాజీ సీఎం, వైకాంగ్రెస్ పార్టీఅధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి, ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల, వైఎస్ విజయలక్ష్మి వివాదంపై బీజేపీ అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణా రెడ్డి చురకలు అంటించారు. రాష్ట్ర చరిత్రలో నేటి వరకు ఏ ముఖ్యమంత్రి పిల్లలు ఆస్తుల కోసం రోడ్డు మీద పడి కొట్టుకోలేదని అన్నారు. ఆ ఆస్తులు స్వార్జితమో, పితృ ఆర్జితమో కాదని అన్నారు. అక్రమంగా సంపాదించిన ఆస్తుల కోసం తల్లి పిల్లలు కొట్టుకుంటున్నారని ఎద్దేవా చేశారు. పైగా ఆ ఆస్తులు కూడా ఈడీ, సీబీఐ అధికారులు సీజ్ చేశారని గుర్తుచేశారు. వాటి కోసం వీరు తన్నుకోవడం ఏమిటని ప్రజలు ఆశ్చర్యపోతున్నారన్నారు. వీళ్లు సంపాదించని, వీళ్లవి కానీ ఆస్తుల కోసం కొట్టుకోవడంపై అందరు చర్చించుకుంటున్నారని నల్లమిల్లి రామకృష్ణా రెడ్డి తెలిపారు. ఆస్తుల వివాదంపై వైసీపీ అధ్యక్షులు, మాజీ సీఎం జగన్ నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్‌లో ఫిర్యాదు చేసిన విషయం వెలుగులోకి వచ్చింది. క్లాసిక్ రియాల్టీ ప్రయివేట్ లిమిటెడ్, వైస్ జగన్మోహన్ రెడ్డి, వైఎస్ భారతి రెడ్డి పేర్లతో ఈ ఏడాది ఐదు పిటిషన్లను దాఖలు చేశారు. ఈ పిటిషన్‌లో సరస్వతి పవర్ అండ్ ఇండస్ట్రీస్ ప్రయివేట్ లిమిటెడ్, జగన్ చెల్లెలు వైఎస్ షర్మిలా రెడ్డి, తన తల్లి వైఎస్ విజయ రాజశేఖర్ రెడ్డితో పాటు జనార్ధన్ రెడ్డి చాగరి, యశ్వంత్ రెడ్డి కేతిరెడ్డి, రీజనల్ డైరెక్టర్ సౌత్ ఈస్ట్ రీజియన్, రిజిస్ట్రార్ ఆఫ్ కంపెనీస్, తెలంగాణను ఆయన రెస్పాండెంట్లుగా పేర్కొన్నారు. ఈ ఏడాది సెప్టెంబర్ 3వ తేదీన ఒక పిటిషన్ ఫిల్ చేయగా, సెప్టెంబర్ 11వ తేదీన మూడు పిటిషన్లు, అక్టోబర్ 18న మరో పిటిషన్‌ను జగన్మోహన్ రెడ్డి,

షర్మిల రెడ్డి, క్లాసిక్ రియాల్టీ ప్రయివేట్ లిమిటెడ్ పేరుతో దాఖలు చేశారు. సరస్వతి పవర్ అండ్ ఇండస్ట్రీస్ ప్రయివేట్ లిమిటెడ్‌లో వైఎస్ జగన్‌కు షేర్లు ఉన్నట్లు ఆయన ఎన్నికల అఫిడవిట్‌లో పేర్కొన్నారు.

ఆ కంపెనీలో షేర్ల వాటా పంపకాల విషయంలో వీరి మధ్య వివాదం తలెత్తడంతోనే నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్‌లో ఫిర్యాదు చేసినట్లు సమాచారం. సరస్వతి కంపెనీ షేర్ల వివాదంలో ఈ పిటిషన్లు దాఖలయ్యాయి. 2019 ఆగస్టు 21 ఎంవోయూ ప్రకారం విజయమ్మ, షర్మిలకు కంపెనీ షేర్లు కేటాయించామని, వివిధ కారణాలతో కేటాయింపు జరగలేదని పిటిషన్‌లో పేర్కొన్నారు.



# ప్రజల డబ్బుతో విలాసాలను ఎవరూ అంగీకరించరు

## మంత్రి కందుల దుర్గేశ్

**విజయవాడ నవంబర్ 19 ప్రభాతవార్త ప్రతినిధి:** వైకాపా హయాంలో రుషికొండ పై 58 గదుల హరిత రిసార్ట్స్‌ను కూలగొట్టి ప్యాలెస్‌లు నిర్మించారని ఏపీ మంత్రి కందుల దుర్గేశ్ అన్నారు. ఉన్నవాటి కంటే అద్భుతమైన రిసార్ట్స్ కడతామని చెప్పి చివరికి సీఎం నివాసం కోసమని తెలిపారని వివరించారు. శాసనమండలిలో రుషికొండ ప్యాలెస్‌పై జరిగిన చర్చలో ఆయన మాట్లాడారు. ప్రజల డబ్బుతో ఇలాంటి విలాసాలు చేస్తామంటే ఎవరూ అంగీకరించరన్నారు. మరో మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతూ ప్యాలెస్‌ల నిర్మాణ సమయంలో ఎవర్నీ ఆ దరిదాపులకు కూడా రానీయలేదని గుర్తుచేశారు. కళ్ల ముందు ఇంత డబ్బు దోపిడీ జరిగితే ఊరుకోవాలా? అని నిలదీశారు. అందరినీ తీసుకెళ్లి రుషికొండ నిర్మాణాలు చూపిస్తే ఇంకెవరూ ఇలా మాట్లాడరన్నారు. అంతకుముందు మండలిలో విపక్ష నేత బొత్స సత్యనారాయణ మాట్లాడుతూ రుషికొండ నిర్మాణాల్లో అవకతవకలు జరిగితే విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలన్నారు.

# గురుదక్షిణ కోసం శారదా పీఠానికి భూములు: మండలిలో జగన్‌పై మంత్రుల ధ్వజం

**విజయవాడ నవంబర్ 19 ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రజాహితం కోసం కాకుండా గురుదక్షిణ పేరిట గత ప్రభుత్వం విలువైన భూములను కారుచౌకగా శారదా పీఠానికి కేటాయించిందని మంత్రులు అనగాని సత్యప్రసాద్ అచ్చెన్నాయుడు ధ్వజమెత్తారు . కేటాయింపుల్లో అన్ని నిబంధనలను ఉల్లంఘించారని ఆరోపించారు. శారదాపీఠం భూకేటాయింపులపై తెదేపా సభ్యులు ప్రశ్నలు లేవనెత్తారు. అయితే గురుదక్షిణ పదం వాడటంపై ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ అభ్యంతరం వ్యక్తం చేశారు. కేటాయింపుల్లో ఉల్లంఘనలు ఉంటే చర్యలు తీసుకోవచ్చని చెప్పారు. అయితే నిబంధనలు ఉల్లఘించి గురువుకు ఇచ్చిన దాన్ని గురుదక్షిణే అంటారని మంత్రులు పేర్కొన్నారు. వైకాపా హయాంలో పోలవరం ప్రాజెక్టును ప్రశ్నార్థకంగా మార్చేశారని నిర్మాణ వ్యయం పెరుగుతూ వచ్చిందని తెదేపా ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వరరెడ్డి విమర్శించారు. సీఎం చంద్రబాబు 2014-19 మధ్య సోమవారాన్ని పోలవరంగా మార్చుకుని పనులు ముందుకు తీసుకెళ్లారని చెప్పారు. శాసనసభలో పోలవరం ప్రాజెక్టుపై జరిగిన స్వల్పకాలిక చర్చలో ఆయన మాట్లాడారు. చంద్రబాబు హయాంలో పోలవరం ప్రాజెక్టు 72 శాతం పూర్తయిందన్నారు. గత ప్రభుత్వం విధ్వంసాన్నే అజెండాగా పెట్టుకుందని విమర్శించారు.

# గురుకుల పాఠశాలను సందర్శించి సమస్యలు తెలుసుకున్న జనసేన నేత గునుకుల కిషోర్



**కొడవలూరు (నెల్లూరు), నవంబర్ 19, ప్రభాతవార్త** మూడు రోజుల నుండి ఏకవల్య గిరిజన గురుకుల పాఠశాల41 మంది విద్యార్థుని విద్యార్థులు కలుషిత నీటి వలన వాంతులు, విరోచనాలతో అస్వస్థతకి లోనయ్యారు. ఆదివారం ఈ సంఘటన జరగటం విషయాన్ని బయటకు రానీయకుండా ప్రిన్సిపాల్ గోప్యంగా ఉంచారు. దీంతో అతిసారం ప్రభలమైంది విద్యార్థులు ఒకరి తర్వాత ఒకరు వ్యాధిన పడ్డారు. ఆలస్యంగా సోమవారం నాటికి వెలుగులోకి రావడం విషయం తెలుసుకున్న కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి అర్ధరాత్రి సమయంలో గురుకులంలో పరిశీలన చేసి విద్యార్థులకు అవసరమయ్యే చికిత్సను అందించాలని జిల్లా కలెక్టర్‌తో సంప్రదించి డిఎం అండ్ హెచ్‌ఓకు ఆదేశించారు. జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్ మంగళవారం గురుకుల పాఠశాలను పర్యవేక్షించి కలుషిత నీరు తాగి విద్యార్థులు అస్వస్థకు గురైన విద్యార్థులను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాల కమిటీ సభ్యులు, తల్లిదండ్రులు, అనేక సమస్యలను తమ దృష్టికి తీసుకురావడం జరిగింది. తాగే నీరు కలుషితం, తినే ఆహారం ఆలస్యం కాల కృత్యాలు మరుగుదొడ్లు కరువు మరి విద్యార్థులు ఎలా ఉండాలని నిర్వాహకులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. 800 మంది ఉండాల్సిన విద్యార్థులకు గాను ఈరోజు 430 మంది విద్యార్థులకు చేరుకుంది. దీనికి కారణం మౌలిక సదుపాయాలు లేక పనిచేసే సిబ్బంది నిర్లక్ష్య వైఖరి కారణమన్నారు. మధ్యాహ్న భోజనం రెండు గంటల 30 నిమిషాలకు కూడా అందించకపోవడం దారుణమైన సంఘటనని ముఖ్యంగా ప్రిన్సిపాల్ పాఠశాలలో ఇతర రాష్ట్రాలను వచ్చిన సిబ్బంది కావడంతో భాష అర్థం విద్యార్థినీ విద్యార్థులు తికమక పడుతున్నారు. స్థానిక ఎమ్మెల్యే ప్రిన్సిపాల్‌కు సూచనలు ఇచ్చిన పట్టించుకోలేదు ప్రజా ప్రతినిధులతో మాట్లాడే వైఖరి కూడా తెలియకుండా పోయింది. ప్రజా నాయకులు ప్రతినెల ఒక రోజు గురుకులంలో కేటాయించి ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా గిరిజన నాయకులు కేసి పెంచలయ్య, కొమరగిరి దయాకర్, చలంచర్ల శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో రూ.418.75కోట్ల ధాన్యం కొనుగోలు:

## మంత్రి నాదెండ్ల మనోహర్



**అమరావతి, నవంబర్ 19, ప్రభాత'వార్త' :** ఇప్పటివరకు రాష్ట్రంలో ధాన్యం కొనుగోలు చేసినట్లు రాష్ట్ర పౌరసరఫరాల శాఖమంత్రి నాదెండ్ల మనోహర్ వెల్లడించారు. కొనుగోలు చేసిన 24 గంటల్లోనే వారి ఖాతాల్లో నగదు జమచేశామన్నారు. దీంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారని మంత్రి తెలిపారు. ఇది కూటమి ప్రభుత్వం మంచి ప్రభుత్వమన్నారు. రాష్ట్రంలో తూర్పు, పశ్చిమ, ఏలూరు, కాకినాడ, కోనసీమ, కృష్ణా, ఎన్‌టిఆర్ జిల్లాల్లో మొత్తం 617 ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా 24051 మంది రైతుల నుండి 1,81,988 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలుచేశామన్నారు. ఇప్పటికే రైతులకు రు.391.50కోట్లు చెల్లించామని , 24గంటల్లో రు.281.30కోట్లు, 24 నుండి 48 గంటల్లో రు.10.20 కోట్లు రైతుల ఖాతాలో జమ చేశామన్నారు. అలాగే రైతులు తమ ధాన్యాన్ని ఎక్కడ, ఎప్పుడు అమ్ముకోవాలే రైతులే నిర్ణయించుకునేలా వాట్సాప్ చాట్‌బోర్డును ప్రవేశపెట్టామన్నారు. రైతులు కొనుగోలు కేంద్రాలకు వెళ్ళాల్సిన అవసరం లేకుండా మొబైల్‌ద్వారా ప్రత్యేక వాయిస్ సేవలందిస్తున్నట్లు తెలిపారు. గోతాల సరఫరా నుండి రవాణా వరకు అన్ని విధానాలు సులభతరం చేశామన్నారు.

# పోలీసు విచారణకు రామ్‌గోపాల్ వర్మ గైర్హాజరు

**విజయవాడ నవంబర్ 19 ప్రభాతవార్త ప్రతినిధి:** వివాదాస్పద దర్శకుడు రామ్‌గోపాల్ వర్మ ఏపీ పోలీసుల విచారణకు గైర్హాజరయ్యారు. తనకు 4 రోజుల సమయం కావాలంటూ వాట్సప్‌లో ఒంగోలు పోలీసులకు సమాచారం పంపారు. చంద్రబాబు పవన్‌కల్యాణ్, లోకేశ్‌పై అసభ్య పోస్టులు పెట్టడంతో ఆయనపై ప్రకాశం జిల్లా మద్దిపాడు పోలీసులు కేసు నమోదు చేశారు. నేడు ఒంగోలు సీఐ కార్యాలయంలో విచారణకు ఆర్జీవీ హాజరుకావాల్సి ఉండగా సమయం కావాలంటూ ఆయన సమాచారం పంపారు. సార్వత్రిక ముందు వ్యూహం సినిమా ప్రమోషన్ సమయంలో తెదేపా అధినేత చంద్రబాబు, జనసేన అధ్యక్షుడు పవన్ కల్యాణ్ వ్యక్తిత్వాలను కించపరిచేలా సామాజిక మాధ్యమం వేదికగా రామ్‌గోపాల్ వర్మ పోస్టులు పెట్టారంటూ ప్రకాశం జిల్లా మద్దిపాడు మండల తెదేపా ప్రధాన కార్యదర్శి రామలింగయ్య పోలీసులకు ఫిర్యాదు చేశారు. దాని ఆదారంగా అక్కడి పోలీసులు వర్మపై కేసు నమోదు చేసిన విషయం తెలిసిందే.

# టి. బి. వ్యాధి నివారణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

## ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ వాకాటి కరుణ

**విజయవాడ,నవంబరు19,ప్రభాతవార్తప్రతినిధి:** సవరాజం లోని ప్రతి ఒక్కరరూ టి.బి వ్యాధి నివారణకు కృషి చేయాలని ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ కమీషనర్,ఎన్ హెచ్ ఎం మిషన్ డైరెక్టర్ వాకాటి కరుణ పిలుపునిచ్చారు. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర టి.బి కార్యాలయం మరియు టాటా ఇన్స్టిట్యూషన్ అఫ్ సోషల్ సైన్స్ సంయుక్తంగా రాష్ట్రం లోని లెప్రసి,ఎయిడ్స్,టి.బి. నివారణ అధికారులకు హాయ్ ల్యాండ్ లో రెండు రోజుల కార్యశాలను ఆమె ప్రారంభించారు. ప్రారంభోత్సవ ఉపన్యాసం లో ఆమె మాట్లాడుతూ టి.బి. నివారించగలిగే వ్యాధి అని అన్నారు. ప్రతి ఒక్క అధికారి తమ జిల్లా కు సంబదించి ప్రత్యేక ప్రణాళికల్ని తయారు చేసుకోవాలన్నారు. ఇంతకు ముందు టి.బి తో బాధపడి బయటపడిన టి.బి. ఛాంపియన్లకు శిక్షణిచ్చి వారి సేవల్ని ఉపయోగిచుకోవాలన్నారుఅలాగే రోగి పూర్తికాలం మందులు వాడాలంటే కౌన్సిలింగ్ చాలా అవసరమన్నారు.ఆంధ్రప్రదేశ్ లో టి.బి. వ్యాధి నిర్ధారణకు ముందస్తుగానే ట్రునాట్ , మరియు సిబినాట్ మెషిన్లను 780 ల్యాబ్ లలో ఏర్పాటు చేశామని,

ఇది చాలా మంచి పరిణామం అని అన్నారు. రాష్ట్ర క్షయ నివారణ అదికారి డాక్టర్ టి. రమేష్ మాట్లాడుతూ అన్ని జిల్లాలోని టి.బి. అనుమానితులను గుర్తించి పరీక్షలను జరిపి పూర్తి కాలం మందుల్ని అందించి క్షయ నివారణకు కృషి చేయాలన్నారు.

# బడ్జెట్‌పై మంత్రులు చెబుతున్న సమాధానాలు సరిగాలేవు: ఎమ్మెల్సీ అప్పిరెడ్డి

**సచివాలయం,నవంబర్ 19,ప్రభాతవార్త :** అధికారంలో ఉండి కూడా ప్రతిపక్షంలో ఉన్నట్లు మాట్లాడుతున్నారు. రుషికొండలోనిర్మించిన భవనాలన్నీ జగన్,వైసీపీకి సంబంధించిన భవనాలుగా చిత్రీకరిస్తున్నారు.జరిగిన ఎన్నికల్లో కూడా ఇలాగే ఆరోపణలు చేసి లబ్ధి పొందాలని చూశారు.ఈరోజు మండలిలో సాక్షాత్తూ మంత్రి మాట్లాడుతూ ఆ భవనాలను విఎంసి అనుమతులు తీసుకొని కట్టారని చెప్పారు.కోర్టు తీర్పుకు లోబడి భవనాలు నిర్మించారన్నారు. హరిత రిసార్ట్ స్థానంలోనే ఈ భవనాలను నిర్మించారని మంత్రి క్లారిటీ ఇచ్చారు. రుషికొండలో నిర్మించినవి ప్రభుత్వ భవనాలు తప ్ప... జగన్, పార్టీకో సంబం ధించిన వి కావు. ప్రభుత్వంలో ఉన్న వాళ్ళు ఆ భవనాలను ఏ విధంగా ఉప యోగించు కోవాలో ఆలోచించాలి. 2017లో నిర్మించిన ఈ అసెంబ్లీ భవ నాలను కూడా చాలా అద్భుతంగా కట్టారని అప్పట్లో ప్రశంసించారు. కానీ వర్షం వస్తే లీకు లైన పరిస్థితి చూ శాం. మంత్రుల చాంబర్లో కూడా వాష్ రూమ్స్ లేని దుస్థితి.



అసెంబ్లీ మీడియా పాయింట్‌వద్ద మాట్లాడుతున్న ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి

ఇప్పుడు ప్రతిపక్ష సభ్యులకి ఇచ్చిన రూములను ఒకసారి పరిశీలించాలి, మహిళా సభ్యులకు ఇచ్చిన రూముల్లో కనీసం వాష్ రూమ్‌లు కూడా లేవు. కాబట్టి,అద్భుతంగా కట్టామని చెబుతున్న ఈ అసెంబ్లీ భవనాలను కూడా ప్రజలు వచ్చి పరిశీలించాలి... 2014-19,2019-24మధ్యకాలంలో జరిగిన ప్రభుత్వాల అభివృద్ధిపై చర్చించేందుకు మేము సిద్ధం..

# మదనపల్లె దస్త్రాల దహనం కేసులో ఎవరినీ వదిలిపెట్టం: మంత్రి అనగాని

**విజయవాడ నవంబర్ 19 ప్రభాతవార్త ప్రతినిధి:** మదనపల్లె దస్త్రాల దహనం కేఉలో ఎంతటి వారున్నా వదిలిపెట్టే ప్రసక్తే లేదని మంత్రి అనగాని సత్యప్రసాద్ స్పష్టం చేశారు. దస్త్రాల దహనం వెనకు ఉన్న కుట్రపై శాసనమండలి లో తెదేపా సభ్యులు ప్రశ్నలు లేవనెత్తారు. సమాధానం ఇచ్చే క్రమంలో మంత్రి అనగాని మాజీ మంత్రి పెద్దిరెడ్డి పేరును ప్రస్తావించారు. దీనిపై వైకాపా సభ్యులు అభ్యంతరం వ్యక్తం చేయడంతో గందరగోళం తలెత్తింది. విచారణ ముగియకుండానే పేరును ఎలా ప్రకటిస్తారని ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ ప్రశ్నించారు. సీఐడీ దర్యాప్తులో ఉన్న అంశాల్నే తాను ప్రస్తావించానని మంత్రి అనగాని తెలిపారు. ఈ వ్యవహారంలో దోషులను వదిలిపెట్టేది లేదని స్పష్టం చేశారు.

# అంగన్‌వాడీ,ఆశావర్కర్ల పరిస్థితి దయనీయంగా మారింది

## వైఎస్సార్సీ ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి



**సచివాలయం,నవంబర్ 19,ప్రభాతవార్త :** కూటమి ప్రభుత్వం వచ్చాక 104,108,అంగన్‌వాడీ,ఆశావర్కర్ల పరిస్థితి దయనీయంగా మారింది.వాళ్ళ న్యాయబద్ధమైన కోర్కెలు ప్రభుత్వం తీర్చాలి.104,108లను వైఎస్సార్ తీసుకొస్తే గత సీఎం జగన్ వాటికి తగినన్ని నిధులు కేటాయించి ఎంతో వృద్ధిలోకి తెచ్చారు.ముఖ్యంగా ప్రమాదాలు జరిగినప్పుడు 104.108వాహనాలు పది నిమిషాల్లో ఘటనా స్థలానికి చేరుకొని ఎంతోమందిని ప్రాణాపాయ పరిస్థితి నుండి కాపాడాయి.అంగన్‌వాడీ,ఆశా వర్కర్ల పిఎఫ్,గ్రాట్యూటీ,సర్వీస్‌లో చనిపోతే దహన సంస్కారాలకు రూ.20వేల ఆర్థికసాయం చేయడం వంటి కార్యక్రమాలు అమలుచేయాలి.రాష్ట్రంలో మహిళల రక్షణ గురించి హోంమంత్రి మాట్లాడుతున్నవన్నీ అబద్దాలే.ఇంతకు ముందే విశాఖలో లా విద్యార్థినిపై గ్యాంగ్ రేప్ జరిగింది.మొన్న పెద్దగంట్యాడలో అమ్మాయిని కొడితే చర్యల్లేవు,చిన్నారిపై వృద్ధుడు అత్యాచారం చేస్తే అరెస్టుల్లేవు,అందువల్లే ఇప్పుడు భయం లేకుండా లా విద్యార్థినిపై గ్యాంగ్‌రేప్ జరిగింది.గత ప్రభుత్వం తీసుకొచ్చిన దిశా చట్టాన్ని ఇప్పుడు నిర్వీర్యం చేశారు కాబట్టి ఈ పరిస్థితులు.ఇసుక,మద్యం గురించి చర్చిస్తారు కానీ మహిళల రక్షణపై ఎందుకు చర్చలు జరపట్లేదు.

# ఆక్వా పరిశ్రమ అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంది :గొట్టిపాటి రవికుమార్

## - 10 ఎకరాల ఆక్వా రైతులకు విద్యుత్ యూనిట్‌కు రూ.1.50 రాయితీని పొడిగిస్తున్నట్లు వెల్లడి

**విజయవాడ,నవంబరు 19,ప్రభాతవార్తప్రతినిధి:** గత ప్రభుత్వ అనాలోచిత నిర్ణయంతో తీసుకొచ్చిన జీవోలతో ఆంధ్రప్రదేశ్ లోని ఆక్వా రంగం సర్వ నాశనం అయ్యిందని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ స్పష్టం చేశారు. ఆక్వా రంగానికి సంబంధించి శాసన సభలో మంగళవారం గౌరవ సభ్యులు అడిగిన పలు ప్రశ్నలకు మంత్రి సమాధానం చెప్పారు. అధికారాన్ని అడ్డుపెట్టుకుని... ఆక్వా రంగాన్ని, రైతులను ఏ విధంగా గత వైసీపీ ప్రభుత్వం సంక్షోభంలోకి నెట్టివేసిందనే విషయాలను వివరించారు. 2019 వరకు లాభాలబాటలో ఉన్న ఆక్వా రంగం గత ఐదేళ్ల వైసీపీ పాలనలో సంక్షోభంలోకి వెళ్లిందని తెలిపారు. ఆక్వా పరిశ్రమ అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంటుందని మంత్రి గొట్టిపాటి రవికుమార్ ప్రకటించారు. ఆక్వా జోన్ లలో ఉన్న 10 ఎకరాల ఆక్వా రైతులకు యూనిట్ కు రూ.1.50 రాయితీని పొడిగిస్తున్నట్లు వెల్లడించారు. అదే విధంగా... ఆక్వా రైతులకు ఎటువంటి మార్కెట్ సెస్ లేదని స్పష్టం చేశారు. ట్రాన్స్‌ఫార్మర్ల రేట్లు గణనీయంగా పెరిగాయని సభ్యుల ప్రశ్నలకు సమాధానం చెప్పిన మంత్రి గొట్టి పాటి.., రైతులకు ఏ విధంగా లాభ సాటిగా అందించాలో... విద్యుత్ శాఖ పరంగా ఆక్వా రైతులకు ఎలా మేలు చేయాలనే దానిపైనే దృష్టి కేంద్రీకరించినట్లు వివరించారు. అదే విధంగా 25 కేవీ, 65 కేవీ, 100 కేవీ ట్రాన్స్ ఫార్మర్ల రేట్లు పక్క రాష్ట్రాల్లో ఏ విధంగా ఉన్నాయో కూడా పరిశీలన చేస్తున్నామన్నారు. ఆక్వా రంగాన్ని అభివృద్ధి చేయడమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నట్లు పేర్కొన్నారు. రైతులను తికమకపెట్టే మూడు జీవోలను వైసీపీ ప్రభుత్వం తీసుకు వచ్చిందని మంత్రి గొట్టిపాటి రవి కుమార్ తెలిపారు. ఆక్వా రైతులకు పూర్తి స్థాయిలో సబ్సిడీలను అందించడంలోనూ వైసీపీ ప్రభుత్వం విఫలం అయ్యిందని మండిపడ్డారు. తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఎలాంటి నిబంధనలు లేకుండా ఆక్వా రైతులకు విద్యుత్ సబ్సిడీని అందించామని తెలిపారు. అనంతరం వచ్చిన వైసీపీ ప్రభుత్వం నిబంధనల పేరుతో 70 శాతం మంది రైతులకు సబ్సిడీలు తొలగించారని విమర్శించారు.



ఆక్వా జోన్, నాన్ ఆక్వా జోన్ అనే పేరుతో 10 ఎకరాలు, 5 ఎకరాలు అంటూ సాధ్యమైనంత వరకు ఆక్వా రైతులకు సబ్సిడీలు ఎగ్గొట్టే ప్రయత్నం చేశారని సభలో వివరించారు. ఈ కారణంగా రాష్ట్రంలో ఆక్వా రంగాన్ని వైసీపీ ప్రభుత్వం నిర్వీర్యం చేసిందని స్పష్టం చేశారు. ఆక్వా రంగానికి పునర్వైభవం తీసుకు రావడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు.

# హోంమంత్రి అనితతో వివేకానందరెడ్డి కుమార్తె సునీత భేటీ

**విజయవాడ,నవంబరు 19,ప్రభాతవార్తప్రతినిధి:** మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి కుమార్తె, డాక్టర్ వైఎస్ సునీత రెడ్డి మంగళవారం ఏపీ అసెంబ్లీకి వెళ్లారు. హోంమంత్రి వంగలపూడి అనితతో సునీత భేటీ అయ్యారు. వైఎస్ వివేకా హత్య కేసుపై (శ్రీ్ఘ్ర ద్ధ్య) చర్చించారు. అలాగే సీఎంవో అధికారులతోనూ ఆమె భేటీ అయ్యారు. అసెంబ్లీలోని సీఎం కార్యాలయానికి వచ్చిన సునీత.. సీఎంవో అధికాకారుతో సమావేశమై.. తన తండ్రి హత్య కేసులో పురోగతిపై చర్చించారు. ఈ కేసులో అప్రూవర్‌గా మారిన దస్తగిరి.. జైలు అధికారులకు రాసిన లేఖపై రాష్ట్ర ప్రభుత్వం స్పందించాలని కోరారు. అదే విధంగా సుప్రీం కోర్టులో వైఎస్ అవినాష్ రెడ్డి బెయిల్ రద్దుకు సంబంధించి కేసు విచారణ సందర్భంగా ఈ కేసు దర్యాప్తులో పురోగతిపై అడిగి తెలుసుకున్నారు.

# ప్రజారోగ్య పరిరక్షణ, మౌలిక వసతుల కల్పనకు కూటమి ప్రభుత్వం పెద్ద పీట

## - డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్

**విజయవాడ,నవంబరు19,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రజారోగ్య పరిరక్షణ, కనీస మౌలిక వసతుల కల్పనకు కూటమి ప్రభుత్వం పెద్ద పీట వేస్తుందని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, ఆర్.డబ్ల్యూ.ఎస్. శాఖల మంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ గారు స్పష్టం చేశారు. గత ప్రభుత్వం గ్రామానికి రూ.4 లక్షలు ఖర్చు చేసి ఉంటే ప్రజలకు రక్షిత తాగు నీరు అంది ఉండేది... అది కూడా చేయకుండా నిర్లక్ష్యం వహించడంతో రంగు మారిన నీరు పంపుల ద్వారా వెళ్ళే పరిస్థితి నెలకొందన్నారు. ప్రజలకు స్వచ్ఛమైన నీరు అందించడంపై ప్రత్యేక దృష్టిపెట్టామన్నారు. ఇటీవల పల్లె పండుగ కార్యక్రమంలో గుడివాడ ఎమ్మెల్యే శ్రీ వెనిగండ్ల రాము తమ నియోజకవర్గంలో రంగు మారిన నీటి సరఫరా సమస్యను ఉప ముఖ్యమంత్రివర్యులకి తెలియచేశారు. ఈ సమస్యను తక్షణమే పరిష్కరించాలని ఆర్.డబ్ల్యూ.ఎస్. అధికారులను ఆదేశించారు. ఇందుకు అనుగుణంగా అక్కడ చర్యలకు ఉపక్రమించి నీటి పరీక్షలు నిర్వహించి గ్రామాల్లో ఫిల్టర్ బెడ్స్ మార్చారు. రూ.3.3 కోట్లు నిధులు ఇందుకు వ్యయం చేశారు. ఈ క్రమంలో పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ కమిషనర్ శ్రీ కృష్ణ తేజ, ఆర్.డబ్ల్యూ.ఎస్. ఇంజినీరింగ్ అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా గుడివాడ నియోజకవర్గం వలివర్తిపాడు గ్రామంలో నిర్వహణ పనులకు ముందు, తరవాత ఉన్న జలాల శాంపిళ్లను చూపించారు. శ్రీ పవన్ కళ్యాణ్ గారు అధికారులకు దిశానిర్దేశం చేస్తూ ఫిల్టర్ బెడ్స్ నిర్దేశిత సమయంలో మార్చడం, ఇతర ప్రమాణాలను పాటించడంలో ఎక్కడా రాజీపడవద్దు. గత పాలకులు నిర్లక్ష్యపూరిత వ్యవహారాల మూలంగానే డయేరియా లాంటివి ప్రబలాయి.

# శాసన సభ 45 రోజులు ఉండాలి

## స్పీకర్ అయ్యన్న పాత్రుడు


**విజయవాడ నవంబర్ 19 ప్రభాతవార్త ప్రతినిధి:** సభలో మూడుసార్లు గంట కొట్టాక సభ్యుల మాట్లాడటం ఆపేయాలని అదే స్పీకర్ కుర్చీకి ఇచ్చే గౌరవమని స్పీకర్ అయ్యన్నపాత్రుడు పేర్కొన్నారు. పలు అంశాలపై ప్రశ్నోత్తరాల సమయంలొ పరిమితికి మించి మాట్లాడటాన్ని స్పీకరు తప్పుపట్టారు.స్పీకరు మూడు పర్యాయలు గంట కొట్టి వారించినా సభ్యులు గుర్తించాల్సి ఉందన్నారు.వరుసగా రెండు రోజులుగా స్పీకరు ఈ హెచ్చరిక చేసారు.ఒకేసారి ఆరు అంశాలపై చర్చ జరుగుతున్నందున అన్ని అంశాలపై మాట్లాడాల్సి వచ్చిందని , 9 రోజుల సమావేశాల్లో పూర్తిగా అన్నీ చర్చించలేమని మరిన్ని రోజులు పెంచాలని కొణతాల కోరారు. తన దృష్టిలో 45 రోజులపాటు సభ జరగాలనిస్పీకర్ తెలిపారు. సభ్యులు వివిధ అంశాలను ప్రస్తావిస్తుంటే మంత్రులు ఉన్నారుగానీ సభలో ఒక్క అధికారి కూడా లేకపోవడం బాధ్యతారాహిత్యమని కొణతాల రామకృష్ణ పేర్కొన్నారు.

డిమాండ్లపై చర్చ సందర్భంగా సభ్యుల మాట్లాడుతున్నప్పుడు అధికారులు లేరు. దీనిని కొణతాల ప్రస్తావించారు. సభ్యుల చెప్పే అంశాలను రాసుకోవాల్సిన బాధ్యత అధికారులకు లేదా అని ప్రశ్నించారు. వెంటనే మంత్రి అచ్చెన్నాయుడు స్పందించి అధికారులు పైన వారి గ్యాలరీలో ఉండి, అన్నీ నమోదు చేసుకుంటున్నారని చెప్పారు.

# విదేశాల్లోనూ చేనేత ఎగ్జిబిషన్లు

## చేనేత, జౌళి శాఖ మంత్రి సవిత

**విజయవాడ,నవంబరు19,ప్రభాతవార్తప్రతినిధి:** చేనేత వస్త్రాల అమ్మకాలు పెంచుతూ, నేతన్నలకు 365 రోజులు ఉపాధి కల్పించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర చేనేత,జౌళిశాఖ మంత్రి ఎస్.సవిత స్పష్టంచేశారు. చేనేత వస్త్రాల మార్కెటింగ్ కల్పించడంలో భాగంగా ఇతర రాష్ట్రాలతో పాటు విదేశాల్లోనూ చేనేత ఎగ్జిబిషన్లు నిర్వహించనున్నామన్నారు. శాసనసభ బడ్జెట్ సమావేశాల్లో భాగంగా మంగళవారం చేనేత పరిశ్రమ అభివృద్ధికి తీసుకుంటున్న చర్యలపై పలువురు సభ్యుల అడిగిన ప్రశ్నలకు మంత్రి సవిత సమాధానమిచ్చారు. జగన్ ప్రభుత్వ హయాంలో అన్ని రంగాలతో పాటు చేనేత రంగం కూడా పూర్తిగా నిర్వీర్యమైపోయిందన్నారు. చేనేత వస్త్రాలకు మార్కెటింగ్ సదుపాయం కల్పించకపోవడంతో పాటు నేతన్న సంక్షేమాన్ని గాలికి వదిలేశారన్నారు. దీంతో ఎందరో చేనేత కార్మికులు బలవర్మరణాలకు పాల్పడ్డారన్నారు. రోజు రోజుకూ పెరిగిపోతున్న పెట్టు బడుల వ్యయం, అమ్మకాల్లేక చేనేత వస్త్రాలు గుట్ట



గుట్టలుగా పేరుకపోవడంతో పాటు చేసిన అప్పులుతీర్చలేక నేతలన్న ఆత్మహత్యలకు పాల్పడ్డారన్నారు. యువ గళం పాద యాత్రలో లోకేశ్, బస్సు యాత్ర చేపట్టిన సీఎం చంద్ర బాబు నేతన్నల కష్టాలను స్వయంగా చూశారన్నారు. ఆనాడే నేతన్నలను ఆదుకుంటామని, గౌరవప్రదమైన జీవనం కొనసాగించేలా ఉపాధి కల్పిస్తామని భరోసా ఇచ్చారు. 2014లో రాష్ట్రం విడిపోయి అప్పుల్లో ఉన్నాయి.

# ఆన్ లైన్ సేవలతో వినియోగదారులకు అదనపు ప్రయోజనం

## స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్ పి సిసోడియా

**విజయవాడ,నవంబరు19,ప్రభాతవార్తప్రతినిధి:** స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖ అందిస్తున్న విభిన్న రకాల సేవలు ఇప్పుడు మరింత సులభతరం అయ్యాయి. అటు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయానికి కాని, ఇటు మీ సేవా కేంద్రానికి కాని నేరుగా వెళ్లవలసిన అవసరం లేకుండానే ఇసి, సిసి వంటి సేవలు అందుకునే అవకాశం లభించింది. సగటు పౌరుడు సైతం తనకు అందుబాటులో ఉన్న ప్రాంతం నుండి ఆన్ లైన్ విధానంలో అవసరమైన రుసుమును స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖకు చెల్లించటం ద్వారా ఇసి, సిసిలను క్షణాల వ్యవధిలో పొందగలుగుతున్నాడు. స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖ తన వెబ్ సైట్ ద్వారా చెల్లింపు గేట్ వే ను అభివృద్ధి పరిచింది. ఇది మంచి పనితీరును ప్రదర్శిస్తూ ఉండటంతో ఎన్‌కంబరెన్స్, సర్టిఫైడ్ కాపీలు ఆన్‌లైన్‌లో తక్షణమే పొందగలిగే వెసులుబాటు లభించింది.

20-11Pg5exHMNWJQELK.qxd:20-11Pg5exHMNWJQELK.qxd 1/1/02 6:53 AM Page 1



# 'మహా' సంగ్రామానికి పార్టీలు రెడీ



**మహారాష్ట్రలో మొత్తం 4136 మంది అభ్యర్థులు పోటీ, బరిలో 2086 మంది స్వతంత్రులే**

**జార్ఖండ్‌లో రెండోవిడత పోలింగ్‌కు 528 మంది పోటీ, రెండు రాష్ట్రాల్లోను బరిలో దిగ్గజాలు, మహామహులు**

**ముంబయి, నవంబరు 19:** దేశ ఆర్థికరాజధాని ముంబయిగా ఉన్న మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలంటే దేశవ్యాప్తంగా అందరికీ అసక్తి కలిగించే అంశమే. దీనికితోడు మహారాష్ట్రలో నెలకొన్న ఇటీవలి పరిణామాలతో ఏపార్టీ ప్రభుత్వం అధి కారంలోకి వస్తుందా అన్న ఉత్కంఠ సహజంగానే అన్నివర్గాల్లోను పెరిగింది. బుధవారం ఒకేరోజు అన్ని నియోజకవర్గాలకు పోలింగ్ నిర్వహించ నున్నట్లు ఎన్నికల సంఘం ప్రకటించిన తర్వాత పోలింగ్‌కోసం ఎన్నికల అధికారులు సర్వం సిద్ధం చేసారు. మహాయుతి, మహావికాస్ అగాఢి ఈ రెండుకూటములు ఒకరిపై ఒకరు పోటాపోటీ ప్రచారం చేసుకున్నారు. ఎన్నికల బరిలో మొత్తం 4136 మంది అభ్యర్థులు పోటీ చేస్తున్నారు. వారిలో 2086మంది స్వతంత్ర అభ్యర్థులే ఉన్నారు. బిజెపి 149 నియోజకవర్గాల్లో పోటీ చేస్తుంటే, షిండే శివసేన 81స్థానాలు, అజిత్ పవార్ ఎన్సీపీ 59 నియోజకవర్గాల్లో పోటీ చేస్తోంది. ఇక మహావికాస్ అగాఢిపరంగా అయితే శివసేన థాకరే వర్గం 95 స్థానాలు, కాంగ్రెస్ పార్టీ101 స్థానాల్లోను, ఎన్సీపీ శరద్‌పవార్ పార్టీ 86మంది అభ్యర్థులను రంగంలోకి దించింది. ఇక చిన్నపార్టీలు అయిన బహుజన్ సమాజ్ పార్టీ, మజ్లిస్ పార్టీలు కూడా ఎన్నికల్లో పోటీ చేస్తున్నాయి. బిఎస్‌పి మొత్తం 237 మంది అభ్యర్థులను పోటీకి దించితే మజ్లిస్‌పార్టీ 17 స్థానాల్లో పోటీచేస్తోంది. మొత్తం 288మంది సభ్యులున్న అసెంబ్లీ ఎన్నికలు ఈసారి అన్ని పార్టీలకు అగ్నిపరీక్షగా మారాయి. మొత్తం 96 మిలియన్ల మంది అర్హులైన ఓటర్లు తమతమ ఓటుహక్కును నియోగించుకోనున్నారు. వీరిలో 4.97 కోట్లమంది పురుషులు, 4.66 కోట్లమంది మహిళా ఓటర్లు ఉన్నారు. అలాగే 1.85 కోట్ల మంది యువ ఓటర్లు ఉన్నారు. 20.93 లక్షల మంది మొదటిసారి ఓటు హక్కు వినియోగిం చుకుంటున్న వారుకూడా ఉన్నారు. అలాగే జార్ఖండ్‌లో కూడా రెండో విడతలో మొత్తం 38 నియోజకవర్గాలకు బుధవారమే పోలింగ్‌జరుగుతోంది. జార్ఖండ్ ముక్తిమోర్చా ఆధ్వర్యంలోని ఇండియా బ్లాక్, బిజెపి అధ్వ ర్యంలోని ఎన్డీయే కూటములు ఇంటింటికి వెళ్లి ప్రచారంకూడా చేసాయి.

రెండో విడత పోలింగ్‌లో ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్‌తో పాటు మాజీ సీఎం బాబులాల్ మరాండి, రవీంద్రనాథ్ మహాతోలు పోటీలో ఉన్నారు. దుమ్రినుంచి బేబిదేవి దీపికా పాండే కాంగ్రెస్ తరపున మహాగామా, జాంతారానుంచి సీతా సోరెన్, గాండీ నియోజకవర్గంనుంచి హేమంత్ సోరెన్ సతీమణి కల్పనా సోరెన్‌లు పోటీలో ఉన్నారు.

అలాగే దుంకానుంచే మరో కీలక నేత బసపంత్‌షోరెన్ పోటీలో ఉన్నారు. మొత్తం 528 మంది అభ్య ర్థులు పోటీ చేస్తున్నారు. 55 మంది మహిళలు, ఒక థర్డ్‌జండర్ కూడా పోటీ చేస్తున్నట్లు ఎన్నికల అధికారులు ప్రక టించారు. మొత్తం 1.23 కోట్ల మంది ఓటర్లు ఓటు హక్కు వినియోగించుకోనున్నారు. వీరిలో 60.79 లక్షలమంది మహి ళలు ఉన్నారు. మొత్తం 14వే లకుపైగా పోలింగ్‌కేంద్రాలు ఏర్పాటుచేసారు. మొత్తం 81నియోజకవర్గాలకు మహారాష్ట్ర ఓట్లలెక్కింపు తోపాటే 23వ తేదీ ఫలితాలను ప్రకటిస్తారు. ఇకకేంద్ర సమా చారశాఖ బ్యూరో ఓటర్ అవ గాహన వ్యాన్‌ను ఏర్పాటు చేసింది. మొత్తం 15జిల్లాల్లో ఈ వాహనం పర్యటిం చింది. ఎన్నికల విధానాలు, నిబంధనలు, పోలింగ్‌కేంద్రాల ప్రాంతాలు, ఎన్నికల నియమావళి వంటి వాటిని ప్రచారంచేస్తూ ఈ వాహనం తిరి గింది. కేంద్ర ఎన్నికల సంఘం మొట్ట మొద టిసారి బృహన్ ముంబయి మున్సిపల్ కమి షనర్‌ను జిల్లా ఎన్నికల అధికారిగా రెండుజిల్లాల కు నియమించింది.

ఇక నేషనల్ రెస్టారెంట్ అసో సియేషన్ ఆఫ్ ఇండియా అయితే పోలింగ్‌రోజున ఓటర్లకు 20శాతం డిస్కౌంట్ ప్రకటించింది. ఎంపికచేసిన ఆహార తినుబండారాల స్టాళ్లలో ఈడిస్కౌంట్ లభిస్తుంది. రెండురాష్ట్రాలను ప్రతి ష్టాత్మకంగా తీసుకున్న బిజెపి పరంగా స్టార్ క్యాంపెయినర్లు ప్రధానినరేంద్రమోడీ, అమిత్‌షా, రాజ్‌నాథ్ సింగ్, జెపి నడ్డాలు విస్తృత ప్రచారంచేస్తే కాంగ్రెస్ పార్టీ తరపున రాహుల్‌గాంధీతోపాటు ఎఐసిసి అధ్యక్షుడు మల్లిఖార్జున్‌ఖర్గే, రాహుల్ సోదరి ప్రియాంక గాంధీలు జార్ఖండ్, మహా రాష్ట్రల్లో విస్తృత ప్రచారం చేసారు. 20వతేదీతో రెండు రాష్ట్రాల్లోను పోలింగ్ పూర్తవుతుంది. 23వ తేదీ ఓట్లలెక్కింపు జరుగుతుం దని ఎన్నికల సంఘం వెల్లడించిన సంగతి తెలిసిందే.



## కాలుష్య నివారణకు కృత్రిమ వర్షమే పరిష్కారం

### ఢిల్లీ పర్యావరణ మంత్రి గోపాల్ రాయ్

**న్యూఢిల్లీ, నవంబరు 19:** దేశ రాజధాని ఢిల్లీలో వాయు కాలుష్యం నానాటికీ పెరిగిపోతోంది. దట్టమైన పొగమంచు కారణంగా గాలి నాణ్యత క్షీణిస్తుంది. ఈ క్రమంలోనే వాయు కాలుష్య స్థాయులను ఎదుర్కొనేందుకు కృత్రిమ వర్షం కురిపించేలా కేంద్రం చర్యలు తీసుకోవాలని ఢిల్లీ పర్యావరణ శాఖ మంత్రి గోపాల్‌రాయ్ కోరారు. ఈ మేరకు ఆయన కేంద్రానికి ఓ లేఖ రాసినట్లు వెల్లడించారు. ఉత్తర భారతదేశానికి పొగమంచు కప్పేస్తుంది. దీని నుంచి విముక్తికి కృత్రిమవర్షమే ఏకైక పరిష్కారం. ఇది మెడికల్ ఎమర్జెన్సీ ప్రధాని మోడీ జోక్యం చేసుకోవడం నైతిక బాధ్యత. కాలుష్య నియంత్రణకు కేంద్రం చర్యలు తీసుకోవాలి. కృత్రిమ వర్షంపై కేంద్రానికి గత మూడు నెలలుగా లేఖలు రాస్తున్నాను. కానీ వారు పట్టించుకోవడం లేదు. కృత్రిమ వర్షంపై కేంద్ర పర్యావరణ శాఖ మంత్రి అత్యవసర సమావేశం ఏర్పాటుచేయాలి. చర్యలు తీసుకోలేకపోతే మంత్రి పదవికి రాజీనామా చేయాలి అని రాయ్ పేర్కొన్నారు. మరోవైపు ఢిల్లీ నగరాన్ని మంగవారం కూడా పొగమంచు కమ్మేసింది. దీంతో సగటు గాలి నాణ్యతా సూచీ 494కు పడిపోయింది. చాలా ప్రాంతాల్లో ఇది 500 మార్క్‌ను దాటిందని వాతావరణ శాఖ అధికారులు వెల్లడించారు. దీంతో వరుసగా రెండోరోజు ఆరెంజ్ అలర్ట్ కొనసాగుతోంది. పొగమంచు కారణంగా ఎదురుగా వస్తున్న వాహనాలు కనిపించని పరిస్థితి నెలకొంది. దీంతో పలు విమానాలు, రైళ్ల రాకపోకపలకు అంతరాయం ఏర్పడింది. కొన్ని ఆలస్యంగా నడుస్తుండగా మరికొన్ని రద్దయ్యాయి. ప్రయాణికులు తమ ప్రయాణాలకు అదనపు సమయం కేటాయించుకోవాలని ఎయిర్‌లైన్స్ అడ్వైయిజరీలను జారీ చేస్తున్నాయి.

## అణ్వాయుధాల వినియోగం సరళతరం ఫైల్‌పై పుతిన్ సంతకం



**మాస్కో, నవంబరు 19:** ఉక్రెయిన్‌పై రష్యా దురాక్రమణ మొదలుపెట్టి వెయ్యి రోజులు పూ ర్తయిన వేళ కీలక పరిణమాం చోటుచేసుకుంది. అణ్వాయుధాల వినియోగానికి అనుమతించే నిబంధనలను మరింత సరళతరం చేసే కీలక ఫైల్‌పై రష్యా అధ్య క్షుడు పుతిన్ సంతకం చేశారు. అణ్వాయుధాలు కలిగి ఉన్న దేశం సాయంతో ఏ దేశమైనా తమపై దాడి చేస్తే.. దాన్ని సంయుక్త దాడిగానే పరిగణిస్తామని అందులో పేర్కొన్నారు. తాము అందించే దీర్ఘశ్రేణి క్షిపణులను రష్యా భూభాగంపైకి ప్రయోగించేందుకు ఉక్రెయిన్‌కు అమెరికా అను మతించిన వేళ పుతిన్ నిర్ణయం ప్రాధాన్యం సంతరించుకుంది. రష్యాపై దీర్ఘశ్రేణి ఆయుధాల వినియోగానికి పశ్చిమ దేశాలు ఆమోదం తెలి పితే.. నాటో, అమెరికా, ఐరోపా దేశాలు నేరుగా యుద్ధంలో పాల్గొన్నట్లే భావిస్తామని రష్యా అధ్యక్షుడు పుతిన్ కొన్ని రోజుల క్రితం పేర్కొన్నారు. నాటో సైనిక, సాయుధ సంపత్తిని లక్ష్యంగా చేసుకొని తాము కూడా దాడులు చేస్తా మని హెచ్చరించారు. ఇందుకోసం విభిన్నమైన వ్యూహాలను సిద్ధం చేసుకున్నామన్నారు. ఈ క్రమంలో ఇప్పటికే తన అణు విధానానికి సవ రణలు చేసిన రష్యా తాజాగా దానిని మరింత సరళతరం చేస్తూ నిర్ణయం తీసుకుంది. ఒకవేళ పశ్చిమదేశాలు నేరుగా దాడి చేస్తే అణ్వాయుధాలు వాడటానికి వీలుగా నిబంధనలు సవ రించినట్లు సమాచారం.

# ఇరాన్ అణు పరికరాల సరఫరా కేంద్రంపై దాడి

### ఇజ్రాయెల్ పార్లమెంట్‌లో నెతన్యాహు వెల్లడి

**టెల్‌అవీవ్, నవంబరు 19:** ఇరాన్ అణు కార్యక్ర మంలో భాగంగా కీలక పరికరాలు తయారుచేసే స్థావరాలపై తాము అక్టోబరులోనే దాడి చేసినట్లు ఇజ్రాయెల్ ప్రధానమంత్రి నెతన్యాహు అంగీ కరించారు. ఈ విషయాన్ని ఆయన దేశ పార్ల మెంట్‌లో వెల్లడించారు. తాము వాటిని ధ్వంసం చేసినా.. ఇజ్రాయెల్ అణు కార్యక్రమం ఆగలేదని ఆయన పేర్కొన్నారు. ఇక ఏప్రిల్‌లో తాము చేసిన దాడిలో టెహ్రాన్ చుట్టూ మోహరించిన మూడు ఎస్-300 బ్యాటరీలను ధ్వంసం చేశామని నెతన్యాహు తెలిపారు. మరో మూడు బ్యాటరీలు ఆ దేశం వద్ద మిగిలి ఉండగా.. అక్టోబరులో చేసిన దాడిలో వాటిని కూడా ధ్వంసం చేశామన్నారు. అదే సమయంలో క్షిపణుల్లో వాడే ఘన ఇంధన తయారీ కేంద్రాన్ని కూడా పేల్చేశామన్నారు. వీటికి ఇరాన్ ప్రతిదాడులు చేస్తుందని అంచనా వేసి అవసరమైన ప్రతిస్పందనను ఇజ్రాయెల్ సిద్ధం చేసింది. 'ఇరాన్ అణు కార్యక్రమాన్ని పట్టించుకోకపోతే.. మిగిలిన సమస్యలు మొత్తం పునరా వృతం అవుతాయి. ఇరాన్ ముసుగు సంస్థలు మరోసారి బలోపేతమై.. ఇజ్రాయెల్‌పై దాడులకు దిగుతాయి' అని నెతన్యాహు పేర్కొ న్నారు. అందుకే ఇరాన్ అణుసామర్థ్యాన్ని సం తరించుకోకుండా చూడటం చాలా ముఖ్యమని చెప్పారు.



**డొనాల్డ్ ట్రంప్ వచ్చాక చూస్తాం: నెతన్యాహు**

వాషింగ్టన్‌లో అధికారంలోకి వచ్చే కొత్త ప్రభుత్వంతో కలిసి.. ఇరాన్ అణుస్థావరాలు, ఇతర ముప్పుపై దాడి చేసే సామర్థ్యాలను పరీక్షిస్తామని నెతన్యాహు వెల్లడించారు. ఏ రకంగా దాడులు చేస్తాం, మా విధానం ఏమిటీ అనేది ఇప్పుడే బహిర్గతం చేయమని.. కొత్త అధ్యక్షుడు ఆఫీసులోకి వచ్చేందుకు ఇంకా సమయం ఉందన్నారు. బైడెన్ పాలన చివరి రోజుల్లో అమెరికా నుంచి వచ్చే సూచనలన్నీ పాటిస్తామని కచ్చితంగా చెప్పలేమని వెల్లడించారు. బైడెన్ కార్యవర్గం చాలాసార్లు షరతులు విధిం చిందని నెతన్యాహు గుర్తుకు తెచ్చుకున్నారు. 'గాజాలోకి వెళ్లొద్దన్నారు. ఖాన్ యూనిస్‌పై అడుగు పెట్టొద్దన్నారు. ఇలానే రఫాపై దాడు లను తీవ్రంగా వ్యతిరేకించారు. ఒకవేళ అమెరికా మాటను కాదని వెళితే ఒంటరిగా పోరాడాల్సి ఉంటుందని బైడెన్ చెప్పారు. కీలక ఆయుధాల సరఫరాను ఆపుతామని కూడా హెచ్చరించారు. అన్నంత పని చేశారు' అని నెతన్యాహు అసం తృప్తిని వ్యక్తం చేశారు. తామే సొంతంగా పోరా డతామని అమెరికా విదేశాంగ మంత్రి బ్లింకెన్‌కు వెల్లడించినట్లు కూడా చెప్పారు.

## బాల్టిక్ సముద్రంలో దెబ్బతిన్న ఇంటర్నెట్ ఆప్టిక్ కేబుళ్లు



**విల్నియస్, నవంబరు 19:** బాల్టిక్ సముద్ర గర్భంలో రెండు కీలక ఇంటర్నెట్ కేబుళ్లు దెబ్బ తిన్నాయి. ఈ విషయాన్ని స్థానిక టెలికమ్యూ నికేషన్స్ కంపెనీలు గుర్తించాయి. రష్యా దళాలు ఈ పనికి పాల్పడి ఉంటాయనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. లిథువేనియా-స్వీడన్ మధ్య సముద్రగర్భ ఇంటర్నెట్ కేబుల్ ఆదివారం దెబ్బ తిన్నది. ఈ విషయాన్ని టెలియా లిథువేనియా సంస్థ వెల్లడించింది. ఈ తీగ తెలిపోవడంతో ఇంటర్నెట్ ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడినట్లు వెల్లడించింది. 'ఈ అంతరాయం పరికరాలు పాడైపోవడంతో ఏర్పడింది కాదు. కేబుల్ దెబ్బ తినడం వల్ల తలెత్తింది' అని కంపెనీ ప్రతినిధి పేర్కొన్నారు. ఇక ఫిన్లాండ్-జర్మనీ మధ్య ఇంటర్నెట్ కేబుల్ కూడా దెబ్బతిన్నది. ఫిన్లాం డ్‌కు చెందిన సినియా సంస్థ ఈ విషయాన్ని సోమవారం ధ్రువీకరించింది. ఈ ఘటనపై తాము దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొంది. నష్టం తీవ్రతను మాత్రం చెప్పలేకపోయింది. తమ దేశంనుంచి మధ్య ఐరోపా ప్రాంతాన్ని అనుసం ధానించే ఏకైక కేబుల్ అదేనని పేర్కొంది. ఫిన్లాండ్, స్వీడన్‌లు యుద్ధం వేళ పౌరులు తమను తాము ఎలా కాపాడుకోవాలి అంటూ లక్షల కొద్దీ బుక్‌లెట్లను ముద్రించి పంపిణీ చేసిన వేళే ఈ ఘటనలు చోటుచేసుకోవడం గమనార్హం. ఈ రెండు దేశాలు రెండేళ్ల క్రితం నాటో కూట మిలో సభ్యత్వం తీసుకొన్నాయి. తాజాగా దెబ్బతిన్న రెండు కేబుళ్ల మధ్య 60-65 మైళ్ల దూరం ఉంటుంది. సముద్ర గర్భ కేబుళ్లు ఉన్న ప్రదేశాల్లో రష్యా దళాలు కార్యకలాపాలు నిర్వహిస్తున్నట్లు ఇటీవలే అమెరికా హెచ్చరికలు జారీ చేసింది. ఉక్రెయిన్‌తో యుద్ధం తీవ్రమైన వేళ మాస్కో దళాలు వీటిని దెబ్బతీయడానికి మరింత తీవ్రంగా ప్రయత్నిస్తాయని అనుమానం వ్యక్తం చేసింది.



## దట్టమైన మంచుతో స్కూలు బస్సుకు ప్రమాదం

### పది మంది విద్యార్థులకు తీవ్రగాయాలు

**ముజఫర్‌నగర్(యుపి), నవంబరు 19:** దట్టమైన మంచుకావడంతో ఎదురుగా వస్తున్న వాహ నాలు కనిపించక స్కూలు బస్సు ఒకటి ప్రమా దానికి లోనయింది. యుపిలోని ముజఫరా నగర్‌లో ఛాజ్‌పూర్; రాజ్‌పూర్‌రోడ్డుపై జరిగిన ఈ ప్రమాదంలో కనీసం పది మంది విద్యార్థు లకు తీవ్ర గాయాలయ్యాయి. కంథాలాలోని గాయత్రి స్కూలునుంచి విద్యార్థులను ఈ బస్సు తీసుకుని వస్తున్నట్లు సర్కిల్ అధికారి సంత్‌ప్ర సాద్ ఉపాధ్యాయ్ వెల్లడించారు. పోలీసులు లోడర్‌ను సీజ్‌చేసి డ్రైవర్‌నుకూడా అరెస్టు చేసారు. గాయపడిన విద్యార్థులను బుధానా లోని పిహెచ్‌సికి తరలించారు. ఆ తర్వాత ఆరుగురిని జిల్లా ఆసుపత్రికి తరలించారు. ఇం దుకు సంబంధించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సర్కిల్ అధికారి తెలిపారు.

# ఓటర్లకు సొమ్ములు పంపిణీచేస్తున్న బిజెపినేత

## బివిఎ అభ్యర్థి ఫిర్యాదుతో ఎన్నికల సంఘం కేసునమోదు



**ముంబయి, నవంబరు 19:** మహారాష్ట్ర ఎన్నికలకు ఒకరోజు ముందు బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి వినోద్‌తావ్డే ఓటర్లకు డబ్బులు పంపిణచేస్తున్నారన్న ఫిర్యాదులు అందాయి. ప్రత్యర్థి బహుజన్ వికాస్ అగాఢి(బివిఎ) అభ్యర్థి తావ్డే ఓటర్లకు సొమ్ములు పంపిణీ చేస్తున్నారని ఆరో పించారు. బివిఎనేత హితేంద్ర ఠాకూర్ మాట్లా డుతూ తన నియోజకవర్గంలో డబ్బులు పంపిణీ తావ్డే స్వయంగా పర్యవేక్షిస్తున్నట్లు ఎన్నికల సంఘానికి ఫిర్యాదులుచేసారు. దీనితో ఎన్నికల సంఘం ఆయనపై ఎఫ్ఐఆర్ నమోదు చేసింది. కొందరు బిజెపి నాయకులే తనకు సమాచారం ఇచ్చారని, వినోద్ తావ్డే విరార్‌కు వచ్చి ఐదు కోట్ల రూపాయలు ఓటర్లకు పంపిణీచేస్తున్నట్లు సమాచారం ఇచ్చారని తెలిపారు. తావ్డే లాంటి జాతీయ నాయకుడు ఇలా ఎన్నికల నిబంధనలు ఉల్లంఘించడం నేరమని అందువల్లనే తాను ఫిర్యాదులు చేసినట్లు తెలిపారు. బివిఎ ఎమ్మెల్యే మాట్లా డుతూ తావ్డే బసచేసిన హోటల్‌లో సిసిటివి కెమేరాలను కూడా బంద్ చేసారన్నారు. వాసాయి, విరార్, ముంబయిలలో తావ్డే ఓటర్లకు సొమ్ములు పంపిణీచేస్తుండగా పట్టుబడి నట్లు తెలిపారు. అలాగే హోటల్‌లో ఐదు కోట్ల నగదు కూడా లభించిందని చెప్పాడు. అయితే తావ్డే ఈ ఆరోపణలను ఖండించారు. ఎంవిఎ ఇదొక పబ్లిసిటీ స్టంట్‌గా చేస్తోందని, ఓటమి భయం పట్టుకుందని బిజెపి నేతలు ఆరోపించారు. బివిఎ పార్టీ కార్యకర్తలు తావ్డేను హోటల్ వద్ద చుట్టుముటిన విడియోలు నెట్టింట హల్ చల్ చేసాయి.

## స్వర్గీయ ప్రధాని ఇందిరాగాంధీకి నేతల ఘననివాళి



**న్యూఢిల్లీ, నవంబరు 19:** మాజీ ప్రధాని దివంగత కాంగ్రెస్ పార్టీ నాయకురాలు ఇందిరాగాంధీ వర్ధంతి సందర్భంగా కాంగ్రెస్‌పార్టీ అగ్రనేతలం దరూ ఘననివాళుల ర్పించారు. మంగళవారం ఉదయం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లిఖార్జునఖర్గే లోక్‌సభలో ప్రధాన ప్రతిపక్షనేత రాహుల్‌గాంధీ నివాళు లర్పించారు. ఢిల్లీలోనిశక్తి స్థల్‌లో ఉన్న ఇందిరాగాంధీ సమాధివద్ద పుష్పాం జలి ఘటించారు. అనంతరం జరిగిన సర్వమత ప్రార్థనల్లో పాల్గొన్నారు. ఈసం దర్భంగా రాహుల్ తన నానమ్మతో ఉన్న అపురూప ఫోటోలను ఎక్స్‌వేదికగా షేర్‌చేసారు. తన గ్రాండ్‌మా ధైర్యం, ప్రేమ రెండింటికీ ఉదాహరణ అని చెప్పుకొచ్చారు. ఆమె నుంచి ఎన్నో నేర్చుకున్నట్లు తెలిపారు. ఆమెతో ఉన్న జ్ఞాపకాలే తన బలం అని ఎల్లప్పుడూ అవే తనకు మార్గం చూపిస్తాయంటూ రాహుల్ తనపోస్ట్‌లో పేర్కొన్నారు.

# మహారాష్ట్ర ఎన్నికల నేపథ్యంలో తారెత్తిస్తున్న ఉల్లి



**ముంబయి,నవంబరు 19:** ముంబయి మార్కెట్‌లో ఉల్లి ధరలు తారెత్తిస్తున్నాయి. హైదరాబాద్‌లో కాస్త అదుపులోనే ఉన్నా ఢిల్లీలాంటి నగరాల్లో కిలో ఉల్లి దాదాపు రూ.100 పలుకుతోంది. దీంతో పలువురు హోటల్ నిర్వాహకులు సలాడ్‌లో ఉల్లికి బదులుగా దోసకాయ, ముల్లంగి ముక్కలను వాడుతున్నారు. ఉల్లి ధరల పెరుగుదలకు, మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలకు దగ్గరి సంబంధాలున్నాయని నిపుణులు చెబుతున్నారు. భారత్‌లో ఉల్లి సాగు చేస్తున్న రాష్ట్రాల్లో మహారాష్ట్రది అగ్రస్థానం. ఇక్కడి నుంచి విదేశాలకు లక్షలాది టన్నులు ఎగుమతి అవుతుంటాయి. మనదేశంలో ఉల్లి ధరలు పెరిగితే ఎగుమతులపై కేంద్రం పరిమితులు విధిస్తుంది. దీంతో స్వదేశంలో ధరలు కొంత వరకు తగ్గుముఖం పడుతుంటాయి. కానీ మహారాష్ట్రలో ఎన్నికల నేపథ్యంలో ఆ సాహసం చేసేందుకు కేంద్రం ముందుకు రావడం లేదు. దీనికి ఎన్డీయే గత అనుభవాలు కారణమే. ఉల్లి ధరల పెరుగుదలకు ఎగుమతులపై పరిమితులు విధించకపోవడం ఒక కారణమైతే తగినంత ఉత్పత్తి లేకపోవడం మరో కారణం. రబీ సీజన్‌లో మధ్య భారతంలో తగినంత వర్షపాతం లేకపోవడం వల్ల ఈ యేడాది దిగుబడి భారీగా తగ్గింది. అంతేకాకుండా ఖరీఫ్ సీజన్‌లో పండిన పంట ఇంకా మార్కెట్‌లోకి రాలేదు. ఫలితంగా ఉత్పత్తి, వినియోగం మధ్య అంతరం బాగా పెరిగి ధరలు ఆకాశాన్నంటుతున్నాయి. గతఏడాది రబీ సీజన్‌లో నాసిక్‌లోని లసల్‌గావ్ హోల్‌సేల్‌మార్కెట్‌కు సుమారు 1,000 టన్నుల ఉల్లి వస్తే ఈ యేడాది కేవలం 200 నుంచి 250 టన్నులు మాత్రమే వచ్చింది. దీనినిబట్టి ఉత్పత్తిఎంతమేర తగ్గిందో అంచనా వేయవచ్చు. ఉల్లిధరల ప్రభావం మహారాష్ట్ర ఎన్నికలపై ఉంటుందనడంలో ఎలాంటి సందేహంలేదు. 1998లో బిజెపి ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి చవి చూసేందుకు కారణం కూడా ఉల్లిధరలే. ఇదేతరహా పరిస్థితులు ఇటీవల లోక్‌సభ ఎన్నికలకు ముందు కూడా కనిపించాయి.

## సిబిఎస్ఇ పరీక్షల నిర్వాణపై సోషల్ మీడియా ప్రచారం నమ్మవద్దు: బోర్డు స్పష్టీకరణ

CBSE

**న్యూఢిల్లీ, నవంబరు 19:** వచ్చే ఏడాది జరుగనున్న 10,12వ తరగతుల బోర్డు పరీక్షలకు సంబంధించి సామాజిక మాధ్యమాల్లో జరుగుతున్న ప్రచారంపై సిబిఎస్ఇ స్పందించింది. 2025లో 10,12 తరగతులకు నిర్వహించే బోర్డు పరీక్షల్లో 15 శాతం సిలబస్ తగ్గించడం, ఎంపిక చేసిన పలు సబ్జెక్టుల్లో ఓపెన్ బుక్ పరీక్షలు నిర్వహించబోతున్నారంటూ వస్తోన్న వార్తల్ని బోర్డు కొట్టిపారేసింది. ఇలాంటి ప్రచారం పట్ల అప్రమత్తంగా ఉండాలని విద్యార్థులు, ఉపాధ్యా యులకు హెచ్చరికలు జారీ చేసింది. వచ్చే ఏడాది నిర్వహించే పరీక్షల విధానంలో సిబిఎస్ఇ అలాంటి మార్పులేమీ చేయలేదని ఓ ప్రకటనలో స్పష్టం చేసింది. 2025 బోర్డు పరీక్షలకు సం బంధించి తాము అలాంటి నోటిఫికేషన్ ఏదీ విడుదల చేయలేదని క్లారిటీ ఇచ్చింది. ఈ పరీక్షలకు సంబంధించి ఏదైనా సమాచారం ఉంటే తమ అధి కారిక వెబ్‌సైట్ లోనే వెల్లడిస్తా మని తెలిపింది. అందువల్ల తప్పు దోవ పట్టించే ఇలాంటి సమాచా రాన్ని నమ్మవద్దని సూచిం చింది. ఇదిలా ఉండగా సిబిఎస్ఇ 10, 12వ తరగతి పరీక్షలకు సంబంధించిన డేట్‌షీట్లను త్వరలోనే బోర్డు విడుదలచేయనుంది. సాధారణంగా నవంబర్ నాటికి ఈ పరీక్షల షెడ్యూల్‌ను ప్రకటిస్తుంటారు. గత ట్రెండ్స్ బట్టి చూస్తే ఈసారి కూడా ఫిబ్రవరి 15 నుంచే సిబిఎస్ఇ బోర్డు పరీక్షలు ప్రారం భమయ్యే అవకాశం ఉంది.

# మావోయిస్టునేత విక్రమ్‌గౌడ ఎన్‌కౌంటర్

**కర్నాటక, కేరళ, తమిళనాడుల్లో 50కిపైగా కేసులు**


**పదేళ్లక్రితమే రూ.5 లక్షల రివార్డుప్రకటించిన కర్ణాటక**



**బెంగళూరు, నవంబరు 19:** దక్షిణాదిలోమూడు రాష్ట్రాలకు వాంటెడ్ మిలిటెంట్‌గా ఉన్న మావోయిస్టు నాయకుడు విక్రమ్‌గౌడ పోలీస్ ఎన్‌కౌంటర్‌లో చనిపోయాడు. కర్ణాటక, కేరళ, తమిళనాడు రాష్ట్రాలపరిధిలో ఈ మావోయిస్టు నాయకుడిపై 50కిపైగా కేసులు నమోదయ్యాయి. కర్ణాటక రాష్ట్రంలో మావోయిస్టు ఉద్యమానికి నాయకత్వం వహించిన విక్రమ్‌గౌడ కర్ణాటక ప్రభుత్వం చేపట్టిన మావోయిస్టు సంస్కరణలను వ్యతిరేకిస్తూ వచ్చాడు. ప్రభుత్వం మావోయిస్టులు జనజీవన స్రవంతిలోకి వచ్చేందుకు వీలుగా కొన్ని సంస్కరణలు తెచ్చింది. ఇవన్నీ మావోయిస్టులను మట్టుబెట్టేందుకేనని విక్రమ్ తీవ్రంగా వ్యతిరేకించారు. ఉడుపి జిల్లాలోని హెబ్రితాలూకా కుద్లు నదవాలు గ్రామానికి చెందిన గౌడ మావోయిస్టు విభాగంలో అంచలంచెలుగా ఎదిగాడు. కుప్పుస్వామి తమిళనాడును పర్యవేక్షిస్తుంటే దక్షిణాది రీజియన్‌లో విక్రమ్‌గౌడ కర్నాటక ప్రాంతం పర్యవేక్షించాడు. రెండు దశాబ్దాలుగా మూడు రాష్ట్రాలకు చిక్కని నేతగా కొనసాగాడు. మూడుసార్లుకర్ణాటక పోలీసుల నుంచి తప్పించుకున్నాడు. 2016లో కేరళ పోలీసుల వలలో చిక్కినట్లే చిక్కి తప్పిం చుకున్నాడు. పశ్చిమఘాట్‌లోని దట్టమైన అడవుల్లోకి పారిపోయాడు. అలాగే హక్కుల కార్యకర్త గౌరీలంకేష్‌ను కూడా విక్రమ్ తీవ్రంగా వ్యతిరేకించాడు. ఆమెకు వ్యతిరేకంగా పోస్టర్లు కూడా వేసాడు. నేత్రావతి విభాగానికి చీఫ్‌గా వ్యవహరించాడు. కార్మిక సంఘం బ్యాక్‌గ్రౌండ్ ఉన్న విక్రమ్‌గౌడ వెనువెంటనే చురుకుగా మావో కార్యకలాపాల్లో ఉన్నాడు. పోలీసులు ఆతని తలపై పదేళ్లక్రితమే ఐదు లక్షల రివారు ప్రకటించింది. చిక్కమగళూరు జిల్లాలోనే 13 కేసులున్నాయి. తమిళనాడు, కేరళ, కర్ణాటకల్లో మొత్తం 50కిపైగా కేసులున్నట్లు పోలీసులు తెలిపారు. కర్ణాటక హోంమంత్రి జిపరమేశ్వర అసెంబ్లీలో విక్రమ్ గౌడ ఎన్‌కౌంటర్‌ను ప్రకటించారు. కబ్బినలే అటవీప్రాంతంలో పోలీసులకు, మావోలకు జరిగిన ఎదురు కాల్పుల్లో విక్రమ్‌గౌడ చనిపోయాడని ధృవీకరించారు. మరో ముగ్గురు సహచరులు మాత్రం తప్పించుకోగలిగారని మంత్రి వివరించారు.

## కుకీ మిలిటెంట్లపై సామూహిక నిరంతర ఆపరేషన్

### సిఎం సమీక్షలో ఎమ్మెల్యేల డిమాండ్



**ఇంఫాల్, నవంబరు 19:** మణిపూర్‌లో తీవ్రతరం అయిన ఉద్రిక్తతలు, హింస కారణంగా ముఖ్య మంత్రి బీరేన్‌సింగ్ ఏర్పాటుచేసినసమావేశానికి ఎన్డీయే ఎమ్మెల్యేలు కొందరు హాజరయ్యారు. కుకీ మిలిటెంట్లపై సామూహిక ఆపరేషన్‌లు నిర్వహించాలని ప్రధానంగా ఎమ్మెల్యేలు డిమాండ్‌చేసారు. ముఖ్యమంత్రి వ్యక్తిగత నివాసం, మంత్రులు, ఎమ్మెల్యేల నివాసాలపై దాడులుచేయడాన్ని తీవ్రంగా పరిగణించాలని, అధ్వాన్నంగా మారిన మణిపూర్‌పరిస్థితులను అదుపుచేయాలని వారు సీఎంపై ఒత్తిడిపెం చారు. ఇటీవల ఆరుగురు పౌరుల మరణాలకు కుకీ మిలిటెంట్లదే బాధ్యత అని వారన్నారు. జిరిబామ్‌జిల్లాలో గతవారంలో జరిగిన ఈసం ఘటన జాతి యావత్తును కలవరపరిచిందని వారు ఆందోళన వ్యక్తంచేసారు. కుకి మిలిటెంట్ గ్రూప్ ఈ హత్యలకు బాధ్యత అని అంతేకా కుండా కుకీ మిలిటెంట్ గ్రూప్‌ను చట్టవ్యతిరేక సంస్థగా ప్రకటించాలని కోరారు. ఆస్తుల విధ్వంసం, లూటీలు ప్రజాస్వామ్య వ్యతిరేకమని వారన్నారు. న్యాయపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్‌చేసారు. హైపవర్ కమిటీ నివేదికలు సిఫారసులతో తక్షణ చర్యలు అమలుచేయాని ఎమ్మెల్యేలు డిమాండ్‌చేసారు. ఆరుపోలీస్ స్టేషన్లపరిధిలోఅమలుచేసిన ఆఫ్‌స్పా చట్టం అమలుతీరును తరచూ సమీక్షించాలని వారు కేంద్రానికి విజ్ఞప్తిచేసారు. నిర్దిష్టమైన వ్యవధిలోపు ఈ తీర్మానాలు అమలుకు రాకపోతే ఎన్డీయే ఎమ్మెల్యేలు తదుపరి కార్యాచరణ షురూచేస్తామని రాష్ట్రప్రజల అభిప్రాయంతో ముందుకువెళతామని వారన్నారు. 60 మంది సభ్యులున్నమణిపూర్ అసెంబ్లీలో ఎన్డీయేకు 46 మంది ఎమ్మెల్యేలున్నారు. మేఘాలయ సీఎం సంగ్మా పార్టీ ఎన్పీపి ఇటీవలే బీరేన్‌సింగ్ ప్రభుత్వానికి మద్దతును ఉపసంహరించుకుంది. సిఎంతోపాటు మొత్తం 27 మంది ఎమ్మెల్యేలు ఈసమావేశంలో పాల్గొనగా 11 మంది ఎమ్మెల్యేలు హాజరుకాలేదు. ఏడుగురు లిఖిత పూర్వ కంగాను, ఫోన్ ద్వారాను తాము హాజరు కాలేమని వివరించారని సీఎం కార్యాలయం వెల్లడించింది. మణిపూర్‌లో నెలకొన్న పరిస్థి తులపై ఎమ్మెల్యేలతో చర్చించేందుకుగాను సీఎం బీరేన్‌సింగ్ తక్షణమే అత్యవసర సమావేశాన్ని ఏర్పాటుచేసారు. మొత్తం 26 మంది హాజరు కాగా నలుగురు ఎన్పీపీ ఎమ్మెల్యేలు కూడా ఉన్నారు. ఈవిషయమై ఎన్పీపీ హాజరయిన ఎమ్మెల్యేలకు షోకాజ్ నోటీసులు జారీ చేసింది.

vsp vaarttha edition 20.11.2024_vsp vaarttha edition 20.11.2024.qxd 11/19/2024 10:58 PM Page 1



# సమస్యల వలయంలో మాధవధార

### ఆధ్యాత్మిక,పర్యటక ప్రాంతాలలో మద్యం దుకాణలు తొలగించాలి

### ప్రజా ప్రతినిధుల నిర్లక్ష్యం మందు బాబులకు వరం

మాధవదార, నవంబర్, 19, ప్రభాతవార్త



విశాఖపట్నంలో ప్రసిద్ధి గాంచిన మాధవధార ప్రాంతం, ఒకప్పుడు మాధవ స్వామి ఆలయానికి అనుబంధంగా పుణ్యభూమిగా భావించబడేది.ఈ ప్రాంతం ఆధ్యాత్మికతతో నిండిపోయిన ప్రశాంత జీవనానికి ఒక ప్రతీకగా ఉండేది.కానీ ప్రస్తుతం ఈ పవిత్ర ప్రాంతం సమాజంలో అనేక సమస్యలకు కేంద్రంగా మారింది అని 50వ వార్డు టీడీపీ మహిళా అధ్యక్షురాలు పైడి పుణ్యవతి ఆవేదన వ్యక్తం చేశారు.మాధవధారలో రోజురోజుకు మద్యం షాపులు మరియు బార్లు పెరిగి బార్లతో నిండిపోయింది.దీనివలన ప్రజల శాంతికి భంగం కలిగి కుటుంబాలలో మనశాంతి లేకుండా చేస్తుంది.పాఠశాలల సమీపంలో బార్లు ఉన్నందువల్ల విద్యార్థులపై చెడు ప్రభావం పడి వాటి వలన డ్రగ్స్ ప్రభావం మాదక ద్రవ్యాల వినియోగం పెరుగడం వల్ల యువత చెడు మార్గంలో పయనించడం జరుగుతుంది.మాధవధార దేవాలయానికి వెళ్లలంటే టోల్ గేట్ దాటుకొని వెళ్లాల్సి వస్తుంది. టోల్ గేట్ వద్ద నిర్వాహకులు మహిళలను,స్థానికులను భయా భ్రాంతులకు గురి చేసి దౌర్జన్యపు వసూలు చేస్తున్నారు.మాధవధార నివాసితులకు టోల్ గేట్ ఒక పెద్ద సమస్యగా మారింది. రోజూ ఆ మార్గం వెళ్లే ప్రజలపై అదనపు ఆర్థిక భారం పడుతోంది.ఇది సరైన పద్ధతిలో లేకుండా, అన్యాయంగా డబ్బులు వసూలు చేస్తూ ప్రజలపై ఒత్తిడిని పెంచుతోంది.గ్రామంలో అధికారులు పర్యటనలు లేకపోవడం వలన ప్రజలు తీవ్ర నిరాశకు గురి అవుతున్నారు.స్థానిక ప్రజలు అనేకసార్లు కార్పొరేటర్ మరియు ఎమ్మెల్యేకు ఎన్ని సార్లు ఫిర్యాదులు అందించిన వారిపై ఎటువంటి చర్యలు తీసుకోలేదు.ఇది ప్రజాస్వామ్యంలో నాయకత్వం ఫలించకపోవడానికి ఒక ఉదాహరణగా నిలుస్తోందని పుణ్యవతి ఆవేదన వ్యక్తం చేసారు.కావున జిల్లా నాయకులు,అధికార యంత్రాంగం కలిసి మాధవధారలో మద్యం షాపులు మరియు బార్లను వెంటనే తొలగించాలని, డ్రగ్స్ నియంత్రణకు కఠినమైన చర్యలు తీసుకోవాలని,టోల్ గేట్ నిర్మాణం రద్దు చేయాల లేదా స్థానిక నివాసితులపై భారం లేకుండా చూడాలని,వార్డులో ప్రత్యక్షంగా స్పందించడానికి నాయకులు ముందుకు రావాలని డిమాండ్ చేసారు.50వ వార్డు ప్రజల సమస్యలను అధికారులు గమనించి, వెంటనే పరిష్కార చర్యలు చేపట్టాలని లేకుంటే గ్రామం అంతా ఏకం అయ్యి ఆందోళన చేపడతామని 50వ వార్డు తెలుగుదేశం పాట మహిళ అధ్యక్షులు పైడి పుణ్యవతి తెలిపారు.

# పరిసరాల పరిశుభ్రతతోనే అందరికీ ఆరోగ్యం

### విరివిగా సామాజిక మరుగుదొడ్లు నిర్మాణం

### ప్రతి ఇంటికి మరుగుదొడ్లు, కుళాయిలు ఏర్పాటు

### జిల్లా కలెక్టర్ హరీంధర్ ప్రసాద్



ఆనందపురం, నవంబర్, 19, ప్రభాతవార్త

పరిసరాల పరిశుభ్రతతోనే అందరికీ ఆరోగ్యం లభిస్తుందని జిల్లా కలెక్టర్ హరీంధర్ ప్రసాద్ చెప్పారు. ఆనందపురం ఉన్నత పాఠశాలలో మంగళవారం నిర్వహించిన ప్రపంచ మరుగుదొడ్ల దినోత్సవంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి వ్యక్తిగత పరిశుభ్రత ఎంతో అవసరం అన్నారు అందరూ ఇంటికంటే మరుగుదొడ్లను పరిశుభ్రంగా ఉంచుకోవాలని చెప్పారు. శుభ్రత లేనిచోట ఈగలు, దోమలు వృద్ధి చెంది అంటు రోగాలు ప్రభలతాయని వివరించారు. బహిరంగ మల విసర్జనను విడనాడి ప్రతి ఒక్కరు మరుగుదొడ్లను వినియోగించుకొని అనంతరం వాటిని సక్రమంగా నిర్వహిస్తేనే ఫలితం ఉంటుందన్నారు. మరుగుదొడ్లు లేని వారు దరఖాస్తు చేసుకుంటే వెంటనే మంజూరు చేస్తామన్నారు. కమ్యూనిటీ కాంప్లెక్స్ లు, పాఠశాలలు, ఆస్పత్రులు, ప్రభుత్వ కార్యాలయాల్లో ఉన్న మరుగుదొడ్లను పూర్తిస్థాయిలో వినియోగం లోకి తేవడానికి చర్యలు తీసుకుంటున్నట్టు వెల్లడించారు. జనసాంద్రత ఎక్కువగా ఉండే మార్కెట్ వంటి ప్రాంతాలలో సామాజిక మరుగు దొడ్లను నిర్మించడానికి సన్నాహాలు చేస్తున్నామని చెప్పారు. మురుగునీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అందుకు అధికారులు ప్రజా ప్రతినిధులతో సమన్వయం చేసుకోవాలని చెప్పారు. రానున్న మూడేళ్ల కాలంలో 35 వేల ఇళ్లకు ఇంటింటి కుళాయిలు ఏర్పాటు చేయడానికి నిర్ణయించామని తెలిపారు. ఆనందపురం జూనియర్ కళాశాల భవనాల నిర్మాణ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్తామని, హైస్కూలు ఆట స్థలం లో సౌకర్యాలు కల్పించడానికి కృషి చేస్తామని చెప్పారు. ఈ సందర్భంగా వ్యాసరచన పోటీలలో విజేతలకు బహుమతులను అందజేశారు. పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో సీఈవో పి నారాయణమూర్తి, డిపిఓ శ్రీనివాస్, ఆర్ డబ్ల్యు ఎస్ ఎస్ఇ కె.చౌదరి, డిఈ ఈశ్వరి బాయి, డీఈవో ప్రేమ్ కుమార్, ఎంపీడీవో డాక్టర్ వి.జానకి, ఎంఈఓ గంగరాజు, జడ్పిటిసి సభ్యుడు కోరాడ వెంకటరావు, సర్పంచ్ చందక లక్ష్మి, కొట్యాడ రెడ్డి బాబు, కొ ట్యాడ సత్యమూర్తి, కర్రోతు సత్యనారాయణ పాల్గొన్నారు.

# మహిళా ఉద్యమాలు బలోపేతం కావాలి



గాజువాక, నవంబర్, 19, ప్రభాతవార్త

మహిళల సమస్యల పరిష్కారానికి మహిళలంతా సంఘటితమై, ఉద్యమాలను సాగించాలని జాతీయ సేవా పథకం జిల్లా ప్రోగ్రాం అధికారి ఇ.పి.ఎస్.భాగ్యలక్ష్మి అన్నారు. మల్కాపురంలోని శాఖా గ్రంథాలయంలో గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా మంగళవారం నిర్వహించిన మహిళా దినోత్సవం లో ఆమె అధ్యక్షోపన్యాసం చేస్తూ- మహిళల అభివృద్ధికి- వారు ఆర్థిక స్వతంత్రాన్ని కలిగి ఉండాలని , రాజకీయాల్లో చురుగ్గా పాల్గొనాలని అన్నారు. సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మల్కాపురం జి.వి.ఎం.సి.హై స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు అరుణ కుమారి మాట్లాడుతూ- ఇందిరా గాంధీ పుట్టిన రోజును గ్రంథాలయాల్లో మహిళా దినోత్సవం గా జరపడం అత్యంత స్ఫూర్తిదాయకం అని అన్నారు. ఆమెను స్ఫూర్తిగా తీసుకొని ప్రతి మహిళ ఆత్మవిశ్వాసంతో ముందుకు నడవాలని అన్నారు. సమావేశంలో గౌరవ అతిథిగా పాల్గొన్న త్రినాధపురం ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రమణకుమారి మాట్లాడుతూ- మహిళ అంటే వెలుగు అని, ఆమె తన చుట్టూ ఉన్న ప్రపంచానికి జ్ఞానం అనే వెలుగును ప్రసాదిస్తుందని అన్నారు. తల్లిగా బిడ్డల భవిష్యత్తుకు ఆమె ఎనలేని త్యాగాలు చేస్తుందని అన్నారు. బి. సమాజాభివృద్ధి మహిళల అభివృద్ధితో ముడిపడి ఉందని అన్నారు. సెయింట్ ఆన్స్ కళాశాల జాతీయ సేవా పథక కార్యకర్త ఎస్తేరు- ఇందిరా గాంధీ జీవితంపై ప్రసంగించారు. ప్రముఖ కవి కె. సత్తిరాజు, గ్రంథాలయాధికారి అజయ్ కుమార్ - సమాజంలో మహిళల పాత్ర పై ప్రసంగించారు. అనంతరం అరుణ కుమారిని, రమణకుమారిని, భాగ్యలక్ష్మిని గ్రంథాలయాధికారి స్థానిక మహిళలు ఘనంగా సన్మానించారు. సమావేశంలో సెయింట్ ఆన్స్ కళాశాల విద్యార్థినులు, స్థానిక పాఠశాలల విద్యార్థులు మల్కాపురం ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్దినులు పాల్గొన్నారు.

# భూ రీసర్వే గ్రామసభలో కుప్పలతెప్పలుగా దరఖాస్తులు

ఆనందపురం, నవంబర్, 19, ప్రభాతవార్త



ఆనందపురం మండలంలోని పందలపాకలో మంగళవారం నిర్వహించిన గ్రామసభలో రైతుల నుంచి కుప్పలు తెప్పలుగా దరఖాస్తులు వచ్చాయి. రీ సర్వే డీటి గోవింద్ గ్రామసభను నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు రైతులు మాట్లాడుతూ విస్తీర్ణాలు, సర్వే నంబర్లు, పేర్లు నమోదులలో చాలా తప్పులు దొర్లాయని అధికారులు దృష్టికి తీసుకొని వచ్చారు. ఈ సందర్భంగా సుమారు 70 దరఖాస్తులను తప్పులను సవరించాలని కోరుతూ అధికారులకు అందజేశారు. ఈ గ్రామ సభలో విఆర్ఓ దుర్గా రమేష్, సర్వేయర్లు పవన్ భార్గవ్, అశోక్, రైతులు పాల్గొన్నారు.

# సత్య కళాశాలలో వన మహోత్సవం



మాధవదార, నవంబర్, 19, ప్రభాతవార్త

సత్య డిగ్రీ మరియు పీజీ కళాశాలలో ఈ నెల 24 వ తేదిన జరగబోయే ఎన్ సి సి దినోత్సవం సందర్భంగా వివిధ కార్యక్రమాలను కళాశాల ఎన్ సి సి విభాగము చేపట్టింది. ఇందులో భాగంగా మంగళవారం కళాశాల ఆవరణ లో మొక్కలు నాటే కార్ర్యమాన్ని చేపట్టారు. ఈ కార్ర్యమాన్ని కళాశాల సంచాలకులు డాక్టర్ ఎం శశి భూషణ రావు ప్రారంభించారు. తరువాత ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన శ్రీ. ఆర్. ఉగ్ర నరసింహ%శీ%, ఇంగ్లీషు లాంగ్వేజ్ వర్డ్ అనలిస్ట్ మొక్కను నాటారు. ఈ కార్ర్యమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం వి సాయి దేవ మణి, ఎన్ సి సి ఆఫీసర్లు కెప్టెన్ ఎం సత్య వేణి, శ్రీ. ఉదయ్ కిరణ్, ఎన్ ఎస్ ఎస్ ఆఫీసర్ శ్రీ బి సూరపు నాయుడు, ఎన్ సి సి క్యాడెట్స్ పాల్గొన్నారు.

# ఆనందపురంలో వి ఎం ఆర్ డి ఏ కమిషనర్ సుడిగాలి పర్యటన

### పలు గ్రామాల్లో ప్రభుత్వ భూముల పరిశీలన

ఆనందపురం, నవంబర్, 19, ప్రభాతవార్త



ఆనందపురం మండలంలోని వివిధ రెవెన్యూ గ్రామాలలో మంగళవారం విశాఖపట్నం మహానగర ప్రాంత అభివృద్ధి సంస్థ (వి ఎం ఆర్ డి ఏ) కమిషనర్ విశ్వనాథన్ సుడిగాలి పర్యటన చేశారు. రెవెన్యూ, సర్వే అధికారులతో కలిసి ప్రభుత్వ భూములను పరిశీలించారు. ప్రభుత్వ, మహానగర పాలక సంస్థ అవసరాల కోసం భూసేకరణ నిమిత్తం పర్యటన చేసినట్టు తెలుస్తోంది. ఈ మేరకు కమీషనర్ విశ్వనాథం గంభీరం సర్వే నంబరు 128, గిడిజాల సర్వే నంబరు 363, కుసులవాడ సర్వే నంబర్లు 37, 247 తర్లువాడ సర్వే నంబరు 1, జగన్నాధపురం సర్వే నంబరు 1, భీమన్న దొరపాలెం సర్వే నంబరు 1లో గల ప్రభుత్వ భూములను పరిశీలించారు. ఆ భూములు ఖాళీగా ఉన్నాయా? ఎవరికైనా కేటాయించారా ?ఎవరి ఆక్రమణలోనైనా ఉన్నాయా ? అన్న విషయాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఆ మేరకు ప్రభుత్వ రికార్డులను పరిశీలించారు. కుసులువాడ సర్వ్ నంబరు 247లో 105.68 ఎకరాల ప్రభుత్వ భూమి ఉండగా అందులో 50 ఎకరాలను గతంలోనే పోలీస్ ఫైరింగ్ రేంజ్ కు కేటాయించారు. ఇంకా అక్కడ 55 ఎకరాలు భూమి ఖాళీగా ఉంది. అలాగే మిగతా గ్రామాలలో గల భూముల స్థితి గతులను తెలుసుకొని భవిష్యత్తు అవసరాల కోసం భూ సమీకరణ చేయడానికి నిర్ణయించినట్లు తెలుస్తోంది. అలాగే సింహాచలం దేవస్థానానికి చెందిన కొంత భూమిని ఇళ్ల నిర్మాణం కోసం ప్రభుత్వం తీసుకోగా అందుకు ప్రత్యామ్నాయంగా ప్రభుత్వం దేవస్థానానికి భూమిని అప్పగించవలసి ఉంది. దీంతో వి ఎమ్ ఆర్ డి ఏ కమిషనర్ పర్యటించి ప్రభుత్వ భూములను పరిశీలించడం ప్రాధాన్యతను సంతరించుకుంది.

# 32 మందితో బూత్ కమిటీలు వేయాలి

### - గాజువాక బీజేపీ కన్వీనర్ కేఎన్ఆర్

గాజువాక, నవంబర్, 19, ప్రభాతవార్త



గాజువాక నియోజకవర్గం కొత్తగాజువాక మండల అధ్యక్షులు గూటూరు శంకరరావు ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో ముఖ్య అతిధిగా కన్వీనర్ కరణంరెడ్డి నరసింగరావు రిటర్నింగ్ ఆఫీసర్ గా కిలాని ముసలయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి పోలింగ్ బూత్ కి 12 మందితో ముఖ్య కమిటీ మరో 20 మందితో పేజి ప్రముఖులను మొత్తం ప్రతి బూత్ కి 32 మందిని నియమించాలని చెప్పారు. కార్యక్రమంలో ఎ ఆర్ ఓ లుగా ఒమ్మి రంగనాయకులు , ప్రసాద్ శర్మ నియమితులయ్యారు. నాయకులు సూరిబాబు , నాగరాజు, రవిశంకర్ , ప్రిన్సిపాల్ కృష్ణ ,కాశీవిశ్వనాధం తదితర నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా భారతరత్న మాజీ ప్రధాని ఉక్కు మహిళ ఇందిరాగాంధీ జయంతి వేడుక



గాజువాక, నవంబర్, 19, ప్రభాతవార్త

విశాఖ జిల్లా,పశ్చిమ నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కె వి సూర్యనారాయణ ఆధ్వర్యంలో మల్కాపురం శ్రీహరిపురం లో భారతరత్న, మాజీ ప్రధాని,ఉక్కు మహిళ ఇందిరాగాంధీ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. మంగళవారం జరిగిన ఈ వేడుకలలో దేశ ప్రధాని గా ఆమె చేసిన సేవలను కొనియాడారు. దేశం కోసం ప్రాణత్యాగం చేసిన మహోన్నత వ్యక్తి ఇందిరాగాంధీ అని ఆమె ఆశయ సాధనకు మనమంతా కృషి చేయాలని కోరారు. అనంతరం జయంతి ని పురస్కరించుకొని జీవీఎంసీ హాస్పిటల్ లో రోగులకు పండ్లు,బిస్కెట్స్ పంచిపెట్టడం జరిగింది. ఈ కార్యక్రమములో నాయకులు వార్డ్ అధ్యక్షులు ఎం డి రజియా బేగం,యర్రయ్య, రమణ, శ్రీనివాసరావు, మున్నా, సబ్బవరపు శ్రీను, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# అక్షరాస్యత పెంపుదలకు మహిళలకు శిక్షణ




ఆనందపురం, నవంబర్, 19, ప్రభాతవార్త

మహిళలలో అక్షరాస్యత పెంపుదలకు వలంటీర్ల ద్వారా శిక్షణ అందించడానికి ఏర్పాటు చేస్తున్నట్లు ఎంపీడీవో డాక్టర్ వి.జానకి చెప్పారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం జరిగిన ఉల్లాస్ (సమాజంలో అందరికీ జీవితకాల అభ్యాసం పై అవగాహన) కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. మండలంలోని వివిధ గ్రామాలలో 1650 మంది డ్వాక్రా మహిళలు నిరక్షరాస్యులుగా ఉన్నట్టు గుర్తించామన్నారు. వారికి అక్షరాస్యత, సాంకేతిక సమాచారం, వివిధ లావాదేవీలు పై అవగాహన వంటి అంశాలపై శిక్షణను అందించడానికి నిర్ణయించామని చెప్పారు. అందుకోసం 165 మంది డ్వాక్రా మహిళలను వలంటీర్లుగా ఎంపిక చేసామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఏవో రత్నం, ఏపీఎం ఆదినారాయణ పాల్గొన్నారు.

# 23న శ్రీ గౌరీ పరమేశ్వరుల ఊరేగింపు

విశాఖపట్నం, నవంబర్, 19, ప్రభాతవార్త



అల్లిపురం వెంకటేశ్వరమెట్ట ప్రాంతంలోని శ్రీ గౌరి పరమేశ్వరుల 77వ లీలా మహోత్సవాలు అత్యంత వైభవంగా జరుగుతున్నాయి. అక్టోబర్ 26న ప్రారంభమైన ఈ మహోత్సవాలు శ్రీవెంక గౌరీ శంకర గ్రంథాలయం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు. ప్రతిరోజూ ప్రత్యేక పూజలు జరుగుతున్నాయి. మంగళవారం ఉదయం సామూహిక కుకుమార్చన జరిగింది. మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. మండపం ఆవరణమంతా ఆధ్యాత్మిక శోభతో వెల్లివిరిసింది. ఈనేపథ్యంలో శ్రీవెంకటగౌరీ శంకర గ్రంథాలయం అధ్యక్షకార్యదర్శులు పోలమరశెట్టి వెంకట శ్యామ్ కుమార్ పోలమరశెట్టి శ్రీను తెలిపారు. పలువురు ప్రజా ప్రతినిదులతో పాటు భక్తులు అధిక సంఖ్యలో గౌరీ పరమేశ్వరులను దర్శించుకున్నారు. ప్రతిరోజు అన్నసమారాధన, 20న అయ్యప్ప స్వామి అంబలం పూజ నిర్వహిస్తున్నామని చెప్పారు. 23న శ్రీగౌరీ పరమేశ్వరుల ఉత్సవ మూర్తులను పురవీధుల్లో ఊరేగిస్తామన్నారు. ఈసందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాలు లక్కీ డ్రా, జబర్దస్ కళాకారుల కార్యక్రమం, పులివేషాలు, కాళికామాత తప్పెట్లు తాళాలు బాణాసంచా, వంటి కార్యక్రమాలతో ఊరేగింపు కార్యక్రమం నిర్వహించనున్నాము అని తెలిపారు.

# అపార్ రిజిస్ట్రేషన్ కోసం ప్రత్యేక ఆధార్ సెంటర్లు



ఆనందపురం, నవంబర్, 19, ప్రభాతవార్త

అపార్ లో నమోదు కోసం విద్యార్థులు పడుతున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని ప్రత్యేక ఆధార్ కేంద్రాలను ఏర్పాటు చేయనున్నామని డిఈఓ ప్రేమ్ కుమార్ తెలిపారు. మండలంలోని పెద్దిపాలెంలో మంగళవారం ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాల యాజమాన్యాలు, ప్రధానోపాధ్యాయులకు ప్రభుత్వం అమలు పరుస్తున్న స్టూడెంట్ అపార్ రిజిస్ట్రేషన్ మీద, ఎఫ్ ఏ-1, ఎఫ్ఏ-2 మార్క్స్ నమోదు, స్టూడెంట్స్ డ్రాప్ అవుట్స్ పై సమీక్షించారు. పదో తరగతి పరీక్షల యాక్షన్ ప్లాన్ ను పూర్తిస్థాయిలో ఆచరణలో పెట్టాలని ఆదేశించారు. విద్యాశాఖ మంత్రి ఆదేశాలనుసరించి ప్రతి మండలంలో ఒక పాఠశాలను ఎంపిక చేసి మోడల్ ట్రైల్ రన్ గా ఉదయం 9 నుండి సాయంత్రం 5 గంటల వరకు ఆ పాఠశాలలో తరగతులను నిర్వహించాలని ఆదేశించారు. వాటి ఫలితాల ఆధారంగా మిగతా ప్రభుత్వ పాఠశాలల్లో కూడా అమలు పరుస్తామని డి ఈ ఓ ప్రేమ్ కుమార్ వివరించారు. ఈ కార్యక్రమంలో ఆనందపురం, పద్మనాభ మండలాల ఎంఈఓ లు ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాల హెచ్ఎంలు, ప్రిన్సిపాల్స్, సిఆర్పీలు పాల్గొన్నారు.

# మాధవధార టోల్‌గేట్ తొలగించాలని ఈఓకు వినతి అందజేసిన రెయ్యి వెంకటరమణ

మాధవదార, నవంబర్, 19, ప్రభాతవార్త



జీవీఎంసీ 51వ వార్డు మాధవధారలో గల మాధవ స్వామి ఆలయంకు వెళ్లే రహదారిలో ఉన్న టోల్ గేట్ ను తొలగించాలని వరహాలక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానం ఈవో త్రినాధ్ రావు ను 51 వ వార్డు కార్పొరేటర్ రెయ్యి వెంకటరమణ మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రం అందజేశారు.మాధవధార లో ఉన్న జల ధారకు వచ్చే భక్తులకు టోల్ గేట్ నుంచి ఉపశమనం కల్పించాలని కోరారు.వాహనదారుల పట్ల టోల్ గేట్ సిబ్బంది దురుసుగా ప్రవర్తిస్తున్నారని అన్నారు. తక్షణమే సమస్య పరిష్కరిస్తానని,టోల్గేట్ కాంట్రాక్టర్ పై విచారణ జరిపి స్థానిక స్వాములకు, భవానీలకు మరియు స్థానిక ప్రజలకు ప్రవేశం వెసులుబాటు కల్పిస్తామని అన్నారు.

# అనకాపల్లి జిల్లా నూతన డీఈవోకి శుభాకాంక్షలు తెలిపిన కూటమి నాయకులు

అగనంపూడి, నవంబర్, 19, ప్రభాతవార్త



జీవీఎంసీ 84వ వార్డు కొప్పాక లో ఉన్న అనకాపల్లి జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో నూతన డీఈఓ గా ఉద్యోగ బాధ్యతలు స్వీకరించిన గిడ్డి అప్పారావు నాయుడిని అగనంపూడి కూటమి నాయకులు కలిసి దుశాల్వా తో బొకే అందజేసి శుభాకాంక్షలు తెలియజేసారు. అనంతరం ఏడిసి చైర్మన్ బలిరెడ్డి సత్యనారాయణ మాట్లాడుతూ అనకాపల్లి జిల్లా పరిధిలో ఉన్న లేమర్తి పినమడక జిల్లా పరిషత్ పాఠశాలలు 7 ఎంపీపీ పాఠశాలలు అగనంపూడి రెవెన్యూ పరిదిలో విశాఖ జిల్లాలో ఉన్నాయని కావున వీటిని అనకాపల్లి జిల్లా నుంచి విశాఖ జిల్లాలో విలీనం చేయాలని కోరుచున్నాము హైస్కూల్‌ల్లో పనివేళలు ఒక గంట పాటు పెంచుతున్నట్లు తెలిసింది. 3, 4, 5 వ తరగతులను హైస్కూలక్ష విలీనం చేయడం వల్ల విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారు. కావున పాత పద్ధతిలో ఉన్నట్టు 1 నుంచి 5వ తరగతులు ప్రాథమిక పాఠశాలలుగా నడపాలని వినతి పత్రము అందజేయడం జరిగింది. నూతన డీఈవో గిడ్డి అప్పారావు నాయుడు సానుకూలంగా స్పందించి మీరు ఇచ్చిన సమస్యలను విద్యాశాఖ ఉన్నత అధికారులు దృష్టికి తీసుకెళ్తానని అన్నారు. 85వ వార్డు టీడీపీ నాయకులు వడ్డాది శ్రీనివాసరావు బండారు చందు రమేష్ జనసేన పార్టీ సీనియర్ నాయకులు మెఆటూరు వెంకటరమణ విశాఖ జిల్లా ల్కెన్స్ క్లబ్ చైర్‌పర్సన్ కడిమి హనుమంతురావు పాల్గొన్నారు.

# జిల్లాలో ప్రాథమిక పట్టణ ఆరోగ్య కేంద్రాల వైద్యులకు సమీక్ష సమావేశం


### జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి జగదీశ్వరరావు

మధురవాడ, నవంబర్, 19, ప్రభాతవార్త



జిల్లా వైద్యఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పి జగదీశ్వరరావు అధ్యక్షతన జిల్లాలోగ లప్రాధమిక పట్టణ ఆరోగ్య కేంద్రాల వైద్యులకు సమీక్ష సమావేశం జరిగింది. ఈసమావేశంలో జిల్లా కలెక్టర్ ముఖ్య అతిదిగా విచ్చేసి తమ సందేశాన్ని అందించారు.జిల్లాలో క్యాన్సర్ సర్వే కచ్చితంగా చేయాలని అభాహిడ్ , మాత శిశు ఆరోగ్య సేవలు గురించి గర్భణీల రిజిస్ట్రేషన్ ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. తదుపరి ప్రెజుర్వు యుటరస్ అను కార్యక్రమం మీద డ్కెయిర్ అను సమస్త నుంచి మనోజ్ హైదరాబాదు నుంచి డాలీ , అపోలో క్యాన్సర్ ఇన్సిటిట్యూట్ హైదరాబాదు నుంచి డాక్టర్ శ్రీలక్ష్మీ కేజీహెచ్ నుంచి డాక్టర్ సంధ్యాదేవి విజిహెచ్ నుంచి డాక్టర్ ఉషా ప్రసాద్ గైనకాలజిస్టు సమక్షంలో ఈ ప్రెజర్వు యుటరస్ ప్రోగ్రాం మీద జిల్లాల్లో వైద్య అదికారుందరూ శిక్షణ ఇవ్వడం జరిగింది. దీనిలో భాగంగా హైస్టేరెక్టమీ అనవసరంగా జరగకుండా గర్భవిచ్చిత్తులు జరగకుండా చూసుకోవడం ఏ విధంగా వాటి మీద శిక్షణ ఇవ్వడం జరిగింది. అనంతరం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి మాట్లాడుతూ మాత శిశువు ఆరోగ్య సేవలలో భాగంగా మాతృ మరణాలు గాని శిశు మరణాలు గాని సంభవించకూడదని దీనిమీద ప్రత్యేక శ్రద్ధ వహించాలని అందరి కోరారు.

# ఆరోగ్య కేంద్రాల వైద్య అధికారుల సమీక్షలో తమ తమ ప్రోగ్రాం రివ్యూ నిర్వహణ




మధురవాడ, నవంబర్, 19, ప్రభాతవార్త

జిల్లాలో ప్రాధమిక పట్టణ ఆరోగ్య కేంద్రాల వైద్య అధికారులకు సమీక్ష సమావేశం జరిగింది ఈసమావేశంలో ఆరోగ్య శాఖ అధికారి సమక్షంలో బిల్ జంక్షన్లో జగదాంబ ఏరియాలో ప్రోగ్రాం అధికారులతో ప్రోగ్రాం రివ్యూ చేశారు. ముఖ్యంగా నసీడీసీడ్ సర్వే క్యాన్సర్ సర్వే 18సంవత్సరాలు దాటిన వారికి 30సంవత్సరాలు దాటిన వారికి క్యాన్సర్ పరీక్షలు చేయంచుటం వాటిపై ఆరోగ్య కేంద్రాల మీద సమీక్ష నిర్వహించడం జరిగింది. ఈ సర్వే ప్రోగ్రాం అధికారి డాక్టర్ ఎన్ వి సమత రివ్యూ చేశారు. సూచనలతో సమస్యలు నివృత్తి చేశారు. తదుపరి వ్యాధి నిరోధక టీకా అధికారి తమ సలహాలను రోటీన్ ఇమ్యునైజేషన్ మీద ఆరోగ్య కేంద్రాల సమీక్ష చేశారు. కమలాకర్ యువిన్ పోర్టల్ గురించి విపులంగా తెలిపారు. వీటి అన్నిటి సమస్యలను జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పి జగదీశ్వరరావు సమస్యలు నివృత్తి చేశారు. అనంతరం తులసి మలేరియా, డెంగు ఏ విధంగా సంభవిస్తుంది ఏ విధంగా నివృత్తి చేసుకోవాలి సూచించారు. తదుపరి మాత శిశు ఆరోగయ సేవల గురించి వివరించారు. ఈసమావేశంలో జిల్లా ప్రోగ్రాం అధికారులు, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.



వివరాలు 8లో..
భారత్ కో జానో క్విజ్ పోటీలలో దక్షిణ ప్రాంత స్థాయి నుంచి జాతీయ స్థాయి పోటీలకు శ్రీప్రకాష్ విద్యానికేతన్ విద్యార్థులు ఎంపిక


నేడు అనకాపల్లి పట్టణం ఆంధ్రప్రదేశ్ గవర కార్పొరేషన్ చైర్మన్ మల్ల సురేంద్ర స్వగృహంలో గౌరీ టీచర్స్ అసోసియేషన్ సభ్యులు సురేంద్రని మర్యాదపూర్వకంగా కలుసుకొని శుభాకాంక్షలు తెలిపారు



విశాఖపట్నం
అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు
26
వార్త
బుధవారం 20 నవంబర్ 2024
7


# విశాఖ నగర రోడ్లకు మహర్దశ...

- పీపీపీ ద్వారా ఐదేళ్ల నిర్వహణ బాధ్యతలు అప్పగింత
- మధురవాడ జోన్ లో యూజీడి, నీటి సరఫరా పనులు
- ప్లాస్టిక్ పూర్తిగా నిర్మూలించేందుకు కృషి
- భూగర్భ డ్రైనేజ్ వ్యవస్థను ప్రతి ఇంటి యజమాని వాడుకోవాలి



విశాఖపట్నం, నవంబర్, 19, ప్రభాతవార్త

**జీవీఎంసీలో ఉన్న మౌలిక సదుపాయాలు తోనే అభివృద్ధి చేసేందుకు తమ వంతు ప్రయత్నం చేస్తున్నట్లు జీవీఎంసీ కమిషనర్ పి. సంపత్ కుమార్ తెలియజేశారు. మంగళవారం సాయంత్రం కమిషనర్ చాంబర్లో మీడియాతో ఆయన మాట్లాడుతూ జీవీఎంసీ పరిధిలో ప్రధానంగా ఉన్న 253 కిలోమీటర్ల రోడ్లను పీపీపీ ద్వారా ఐదేళ్ల నిర్వహణ బాధ్యతలతో వచ్చే ఏప్రిల్ నుండి రోడ్ల నిర్మాణ పనులు అప్పగిస్తున్నట్లు 2026 మార్చి నాటికి జీవీఎంసీ లో ఉన్న 253 కిలోమీటర్ల 40 అడుగుల పైబడి ఉన్న రహదారులు అన్నీ ఆధునిక హంగులతో సీసీ, బీటీ రోడ్ల నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు. గతంలో మాదిరి రోడ్ల నిర్మాణం కాకుండా, ఐదేళ్లు ఒకే కాంట్రాక్టర్ నిర్వహణ బాధ్యతలు అప్పగించేలా ప్రభుత్వం కొత్త విధానం తీసుకొచ్చిందన్నారు.**

కేరళ రాష్ట్రంలో తిరువనంతపురంలో, తెలంగాణలో హైదరాబాదులో ఈ తరహా విధానాన్ని అవలంబిస్తున్నట్లు తెలియజేశారు. ఐదేళ్లలో కాంట్రాక్టర్ చెల్లించాల్సిన బిల్లు ప్రతి ఏ టా చెల్లిస్తామన్నారు ఈ రోడ్ల నిర్మాణానికి రూ. 500 కోట్లు ఖర్చవుతుందన్నారు. త్వరలోనే ఫ్రీ బిడ్ మీటింగ్ నిర్వహిస్తున్నామని తెలియజేశారు. మెట్రో కారిడార్లకు అనుసంధానంగా ఈ రోడ్ల నిర్మాణం చేపడతామన్నారు. ప్రతి రోడ్డును స్థానికంగా ఎప్పటికప్పుడు నిర్మించడం వల్ల నాణ్యత లేకపోవడంతో పాటు నిత్యం మరమ్మతుల చేయాల్సి వస్తుందని, కొత్త విధానం ద్వారా 250 కోట్లు నిధులు ఆదా అవుతాయన్నారు. విశాఖ నగర ప్రజలకు ప్రస్తుతం 400 ఎంఎల్ డీ త్రాగునీటి సరఫరా చేస్తున్నామని, ఇందులో 90 ఎం ఎల్ డీ పరిశ్రమలకు 310 ఎం ఎల్ డీ గృహ అవసరాలకు సరఫరా చేస్తున్నామన్నారు. త్వరలో ఏలేరు నుండి కేబీఆర్ ద్వారా నరవ కొండపై నుండి ముడసర లోవ రిజర్వాయర్ నుండి మధురవాడ జోన్ పరిధిలో నీటి సరఫరా పనులకు 295 కోట్లతో చేపడుతున్నట్లు తెలిపారు. భూగర్భ డ్రైనేజీ వ్యవస్థ పనులు ఇప్పటికే నగరమంతా అందుబాటులో ఉందని, గాజువాక, పెందుర్తి జోన్ ల్లో పనులు ప్రస్తుతం జరుగుతున్నాయని జోన్ 2 మధురవాడ ప్రాంతంలో 550 కోట్లతో భూగర్భ డ్రైనేజీ వ్యవస్థ పనులు త్వరలో ప్రారంభిస్తామన్నారు. మురుగు నీటిని శుద్ధి చేసేందుకు ఎస్ టి పి ఎల్ ద్వారా ఇప్పటికే పనులు ప్రారంభించామన్నారు. త్రాగునీటి కొళాయిలు మురికి కాలువల్లో ఉంటే ప్రజలు వెంటనే

- తరువాయి 8లో..

# తాను మరణించి.. మరో నలుగురిలో.. జీవించాడు..

## ఘన నివాళులర్పించిన కలెక్టర్ ఎం ఎన్ హరేంధిర్ ప్రసాద్

శాఖపట్నం, నవంబర్, 19, ప్రభాతవార్త

తాను చనిపోతూ మరో నలుగురు ప్రాణాలు కాపాడారు విశాఖకు చెందిన వ్యక్తి. వివరాల్లోకి వెళ్తే... ఈ నెల 17వ తేదీన దువ్వాడ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో వాసిరెడ్డి రామారావు (57) తలకు తీవ్ర గాయాలు కావడంతో స్పృహ కోల్పోయారు,దీనితో స్థానికులు దగ్గర్లోని ఒక ప్రైవేట్ ఆసుపత్రికి తరలించగా బ్రెయిన్ లో తీవ్ర రక్తస్రావం అవుతుందని గుర్తించారు. అతన్ని రక్షించడానికి రెండు రోజుల పాటు వైద్యులు ఎంతో శ్రమించారు ,అయినప్పటికీ ఆరోగ్యం మెరుగుపడకపోవడంతో వైద్య బృందం సోమవారం బ్రెయిన్ డెడ్ గా ప్రకటించారు.

- తరువాయి 8లో..






దగ్గుపాటి పురందేశ్వరి గారిని కలిసిన కార్పొరేటర్ ముమ్మన

- మిగతా 8 లో..

# విశాఖలో 'లా' విద్యార్థిని గ్యాంగ్ రేప్



విశాఖపట్నం, నవంబర్, 19, ప్రభాతవార్త

ప్రియుడే నయవంచకుడిగా మారాడు. ప్రియురాలిపై తన ఫ్రెండ్స్ తో అత్యాచారం చేయించాడు. గ్యాంగ్ రేప్ తో ఆమె అవమానభారంతో కృంగిపోయింది. ఆమెతో ఏకాంతంగా ఉన్న సమయంలో తీసిన వీడియోలను చూపించి ఆమెను బెదిరించి మళ్ళీ తమ కోర్కెను తీర్చమని చెప్పడంతో ఆమె తీవ్ర మనస్తాపానికి గురై ఆత్మహత్యకు ప్రయత్నించింది. గమనించిన తండ్రి ఆమె ప్రయత్నాన్ని నిలువరించి విషయం అడుగగా ఆమె జరిగిందంతా చెప్పడంతో ఆమె కుటుంబ సభ్యులు పోలీసులను ఆశ్రయించి తమ కుమార్తెకు న్యాయం చేయాలని ఫిర్యాదు చేశారు. దీంతో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. నిందితుల కోసం గాలింపు చర్యలు ముమ్మరం చేసారు. ఇక వివరాల్లోకి వెళ్తే విశాఖ జోన్ 2 ప్రాంతానికి చెందిన లా విద్యార్థిని తనతో పాటు చదువుతున్న మరో వ్యక్తి ప్రేమించుకుంటున్నారు. పెళ్లి కూడా చేసుకోవాలని నిర్ణయించారు. ఈ క్రమంలో వారిద్దరూ శారీరకంగా ఒక్కటయ్యారు. తర్వాత దాబా గార్డెన్స్ వద్దకు ఆమెను రప్పించి తన ఫ్రెండ్ రూమ్ కి తీసుకెళ్లి బలవంతంగా ఆమెతో శారీరకంగా కలిసాడు. అదే సమయంలో అక్కడికి వచ్చిన ప్రియుడి స్నేహితులు ముగ్గురు ఆమెను బలవంతం చేసి గ్యాంగ్ రేప్ కు పాల్పడ్డారు. దీంతో ఆమె అవమాన భారంతో కృంగిపోయింది. ప్రియుడే దగ్గరుండి అతని ఫ్రెండ్స్ తో మూకుమ్మడిగా అత్యాచారం చేయించడంతో ఆమె తట్టుకోలేక పోయింది. తన ప్రియుడిని నిలదీసి అడిగినా అతను కూడా ఆమెను బెదిరించడం ప్రారంభించాడు. ఆ తర్వాత కూడా అతని స్నేహితులు ఆమెను బెదిరించి తమ వద్దకు రమ్మని చెప్పేవారు. ఆమెతో కలిసినప్పుడు తీసిన వీడియోలను బయట పెడతామని ఆమెను బెదిరించేవారు. వారి వేధింపులకు తాళలేక ఇంట్లో ఫ్యాన్ కు ఉరి వేసుకుని ఆత్మహత్యకు ప్రయత్నించింది. అది గమనించిన తండ్రి ఆమె ప్రయత్నాన్ని నిలువరించి అసలు విషయం అడగడంతో ఆమె జరిగిందంతా చెప్పింది. వెంటనే కుటుంబ సభ్యులు గాజువాక పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఘటన జరిగింది టూ టౌన్ లిమిట్స్ లో కావడంతో ఆ పోలీస్ స్టేషన్ కి రెఫర్ చేశారు. దీంతో ఆమె కుటుంబ సభ్యులు టూ టౌన్ సిఐకి,

- తరువాయి 2లో..



గంజాయిపై అసెంబ్లీలో ప్రస్తావించిన ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్...

- వార్త 8లో..



లంబసింగిలో కురుస్తున్న మంచు...

8 లో..




# మహిళల భద్రత పట్టించుకోరా?

కూటమి సర్కార్‌పై ఎమ్మెల్సీ వరుదు కల్యాణి ఫైర్

విశాఖలో లా విద్యార్థినిపై సామూహిక లైంగిక దాడి దారుణం

హోంమంత్రి నివాసం ఉన్న విశాఖలోనే మహిళలపై నేరాలు జరుగుతున్నాయంటూ ఫైర్

- మిగతా 8 లో..

## ప్రతి ఇంటికి మరుగుదొడ్లు ఉండాలి.. ఉపయోగించాలి

బహిరంగ మలవిసర్జన సామాజిక దురాచారం

జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్

8 లో..






అమ్మింబల్ సుబ్బారావు జన్మదినం సందర్భంగా రక్తదాన శిబిరం

వివరాలు 8లో..

## కేజీబీవీ పాఠశాలకు ల్యాప్‌టాప్ వితరణ



ఆనందపురం, నవంబర్, 19, ప్రభాతవార్త

అనందపురం మండలంలోని లొడగలవానిపాలెంలో ఉన్న కస్తూర్బాగాంధీ విద్యాలయం బాలికల పాఠశాలకు మహాలక్ష్మి కల్చరల్ అసోసియేషన్ అధ్యక్షుడు ఘట్టమనేని సుభాష్ చంద్రబోస్ (బోసుబాబు) లాప్ టాప్ ను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు ఆన్ లైన్ తరగతులకు లాప్ టాప్ ఉపయోగపడుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో బొద్దపు బంగార్రాజు, కోరాడ వైకుంఠం,కాకర సురేష్ కుమార్, కోరుకొండ శివాజీ, బలిరెడ్డి అప్పన్న పాల్గొన్నారు.

## కార్పొరేటర్ మూర్తి యాదవ్‌ను నిలదీసిన చిరు వ్యాపారులు

### హైకోర్టులో కేసు వేస్తే జీవీఎంసీ తొలగించాలా.. పీతల వింత సమాధానం

విశాఖపట్నం, నవంబర్, 19, ప్రభాతవార్త

స్థానిక 22వ వార్డులోని కార్పొరేటర్ పీతల మూర్తిని మంగళవారం చిరు వ్యాపారులు స్థానికులు చుట్టుముట్టి నిలదీశారు. వార్డులో దాదాపు 300 దుకాణాలు తొలగించడంలో కోర్టు కేసు వేసి విజయం సాధించానని సంబరాలు చేసుకుంటున్న మూర్తి యాదవ్‌ను మంగళవారం మధ్యాహ్నం కళాభారతి వద్ద స్థానికులు అతనిని చుట్టుముట్టి నిలదీశారు. 30 ఏళ్లుగా చిరు వ్యాపారాలు చేసుకుని బ్రతుకుతున్న తమ బడ్డీలు ధ్వంసం చేయించి తమ పొట్ట ఎందుకు కొట్టారని ఆయనను వారంతా ప్రశ్నించారు. జీవీఎంసీ ఎన్నికల్లో మీ జెండా మోసి మీకు ఓటు వేయమని వీధి వీధి తిరగడమే మేము చేసిన తప్పా అని నిలదీశారు. మీరు కార్పొరేటర్ అయితే మా బతుకులు బాగుంటాయని ఆశపడితే మాకు బతుకే లేకుండా ఎందుకు చేశారని ఆయన ముందు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పుడు మేము ఎలా బతకాలి, మా కుటుంబాలను ఎవరు పోషిస్తారు. మా అప్పులు ఎవరు తీరుస్తారని మూర్తిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అయితే చిరు వ్యాపారాలకు మద్దతుగా స్థానికుల సైతం మూర్తి యాదవ్న ప్రశ్నించడం విశేషం. గ్రామంలో ఏ అవసరాలైన మహిళలు పిల్లలు కలిసి అందుబాటులో ఉన్న దుకాణాల వద్దకు వెళ్లి కొనుక్కునే వారమని, వార్డులో మొత్తంగా దుకాణాలు తొలగించడం వల్ల ఏ వస్తువులు దొరకడం లేదు మేము ఎక్కడ నుంచి తెచ్చుకోవాలని స్థానికులు మూర్తిని నిలదీశారు. బాధితుల స్థానికుల ప్రశ్నలకు మూర్తి యాదవ్ వింత సమాధానాలు ఇవ్వ డం విశేషం. దుకాణాలు తొలగించాలని కోర్టులో కేసు వేసి ఆర్డర్ తీసుకొస్తే మాత్రం జీవీఎంసీ అధికారులు ఎలా తొలగిస్తారు అని తిరిగి వారిని ప్రశ్నించ డంతో అక్కడివారు అవక్కయ్యారు. నేను తప్పు చేస్తే అధికారులు కూడా తప్పు చేయాలా అని అనడంతో చిరు వ్యాపారులు తలలు గోకున్నారు. ఈయనకు అసలు తెలివి ఉండే మాట్లాడు తున్నారా లేక తెలివిగా మాట్లాడుతున్నారా. అని ఏం చేయాలో పాలు పోక మూర్తిని వదిలేసే వారంతా వెను తిరిగారు.

## విశాఖలో 'లా' విద్యార్థిని గ్యాంగ్ రేప్

(మొదటి పేజీ నుంచి)

ఏసీపీకి ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసిన పోలీసులు ఈ కేసును తీవ్రంగా పరిగణించి విచారణ చేపట్టారు. నిందితుల కోసం ముమ్మరంగా గాలిస్తున్నారు. నిందితుల్లో ముగ్గురు లా స్టూడెంట్స్ కాగా, మరో నిందితుడు వరుణ్ మోటర్స్ లో క్యాషియర్ గా పని చేస్తున్నాడు.

## తాను మరణించి... మరో నలుగురులో జీవించాడు.

(మొదటి పేజీ నుంచి)

ఆ తర్వాత అవయవదానంపై వైద్య బృందం వారి కుటుంబ సభ్యులకు, బంధువులకు అవగాహన కల్పించారు.. అవయవ దానం చేసేందుకు కుటుంబ సభ్యులు అంగీకారం తెలపడంతో ఈ విషయాన్ని జీవన్ దాన్ రాష్ట్ర కోఆర్డినేటర్ డాక్టర్ కే రాంబాబు దృష్టికి తీసుకుని వెళ్లారు.. ఆయన రామారావు శరీరంలో పనిచేస్తున్న ఊపిరితిత్తులు, గుండె, కిడ్నీలు, అవయవాలను సేకరించేందుకు అనుమతి జారీ చేశారు. సేకరించిన అవయవాలను జీవన్ దాన్ ప్రోటోకాల్ ప్రకారం నలుగురికి కేటాయించారు.. అవయవ దానం చేసేందుకు ముందుకు వచ్చిన కుటుంబ సభ్యులను ఈ సందర్భంగా ఆయన అభినందించారు... అలాగే విజయవంతంగా అవయవాలను సేకరించి తరలించిన వైద్య బృందానికి..గ్రీన ఛానల్ ద్వారా అవయవాలు వేగంగా చేరేందుకు సహకరించిన నగర పోలీసు కమిషనర్ శంఖ బ్రత బాగ్చికు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.. దీనితో రామారావు చనిపోతూ మరో నలుగురు జీవితాల్లో వెలుగులు నింపినందుకు గర్వంగా ఉందని మృతిని కుటుంబ సభ్యులు తెలిపారు.

**ఘన నివాళి**

నలుగురు జీవితాల్లో కొత్త వెలుగులు నింపిన రామారావు పార్థవ దేహానికి జిల్లా కలెక్టర్ ఎం ఎన్ హరేంధిర్ ప్రసాద్ పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జీవో నెంబర్ 95 ప్రకారం రామారావు మృతదేహానికి గౌరవ వందనం చేస్తూ ఘన వీడ్కోలు పలికారు. అనంతరం కుటుంబ సభ్యులకు ప్రశంసా పత్రం తో పాటు అంత్రక్రియలు నిమిత్తం పదివేల రూపాయలను కలెక్టర్ అందజేశారు..

**రామారావు కుటుంబం స్ఫూర్తిదాయకం**
**-కలెక్టర్ ఎం ఎన్ హరేంధిర్ ప్రసాద్**

కుటుంబంలోని పెద్ద దిక్కుని కోల్పోయిన బాధలో కూడా మరో నాలుగు కుటుంబాల సంతోషం కోసం ఆలోచించిన రామారావు కుటుంబ సభ్యులు ప్రతి ఒక్కరికి స్ఫూర్తిదాయకమని కలెక్టర్ ఎం ఎన్ హరేంధిర్ ప్రసాద్ అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా నాలుగువేల మంది రోగులు వివిధ అవయవాలు కోసం ఎదురుచూస్తూ చీకటి జీవితాలను గడుపుతున్నారన్నారు.. అలాంటి వారందరికీ రామారావు కుటుంబం తీసుకున్న నిర్ణయం ఎంతో ధైర్యాన్నిస్తుందన్నారు. అనుకోని ప్రమాదం వలన కుటుంబ సభ్యులకు కోల్పోయినప్పుడు కుటుంబ సభ్యులు ధైర్యం తెచ్చుకొని వేరొకరి జీవితాలకు కొత్త వెలుగులు నింపేందుకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. రామారావు రోడ్డు ప్రమాదం జరిగిన సమయంలో హెల్మెట్ ధరించలేదని కాబట్టే ప్రమాద తీవ్రత ఎక్కువగా ఉండటం వలన మృతి చెందారన్నారు. ప్రతి ఒక్కరూ వాహనం నడిపేటప్పుడు హెల్మెట్ ధరించటం తప్పనిసరి చేసుకోవాలన్నారు. రాష్ట్రవ్యాప్తంగా అవయవదానంపై విస్తృత ప్రచారం చేస్తూ అవయవ దానాలకు కుటుంబ సభ్యులు ముందుకు వచ్చే విధంగా ప్రోత్సహిస్తున్న జీవన్ దాన్ రాష్ట్ర కోఆర్డినేటర్ డాక్టర్ కే రాంబాబు కృషి అభినందనీయమన్నారు.. మరింతగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాల్సిందిగా సూచించారు..

**విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు**
**-డాక్టర్ కే రాంబాబు, రాష్ట్ర కోఆర్డినేటర్, జీవన్ దాన్**

అవయవ దానంపై రాష్ట్రవ్యాప్తంగా అనేక అవగాహన కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించడం జరుగుతుంది.. అందువల్లనే ఈ మధ్యకాలంలో అవయవాలు దానం చేసేందుకు బ్రెయిన్ డెడ్ అయిన వ్యక్తి కుటుంబ సభ్యులు ముందుకు వస్తున్నారు.. అవయవాల కోసం రాష్ట్ర వ్యాప్తంగా వేల సంఖ్యలో రోగులు ఎదురుచూస్తున్నారు.. ఇలా అవయవ దానం చేసేందుకు ముందుకు రావడం ద్వారా వారి జీవితాల్లో నూతన వెలుగులను నింపిన వాళ్లమవుతాం.. అవయవ దానం పై ఉన్న అపోహలను వీడి అవయవాల కోసం ఎదురుచూస్తున్నటువంటి వారికి అండగా నిలవాలి..

## విశాఖ నగర రోడ్లకు మహర్దశ...

(మొదటి పేజీ నుంచి)

అప్రమత్తమై తమకు తెలియజేయాలని, వారి ఇంటి పరిధిలో ఉంటే వెంటనే వాటిని మార్చుకోవాలని కమిషనర్ తెలియజేశారు. పట్టణ ప్రణాళిక విభాగంలో ప్లాన్లు మంజూరు పక్రియను పారదర్శకంగా వేగవంతం చేశామన్నారు. రెవెన్యూ విభాగంలో ఇంటి పన్నులు వేయడంతో పాటు పేర్లు మార్పులు వస్తున్న ఫిర్యాదులపై వెంటనే సరిదిద్దాలని సిబ్బందిని ఆదేశించినట్లు తెలియజేశారు. ప్రస్తుతం నగరంలో అర్బన్ రి సర్వే నిర్వహిస్తున్నామని, జీవీఎంసీ పరిధిలో 1200 ఖాళీ స్థలాలు ఉన్నాయని, 400 ఖాళీ స్థలాలకు కంచెలు వేశామని 800 ఖాళీ స్థలాలకు రక్షణ కంచెలు వేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేసినట్లు తెలిపారు. కాలుష్య నివారణ లో భాగంగా నగరంలో గ్రీన్ కవర్ 33శాతం చేసేలా ఐదు లక్షలు మొక్కలు జిల్లాలో లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. వీధి దీపాల నిర్వహణకు దిద్దిపాటు చర్యలు చేపట్టామని యూజీ డీ కేబుల్ కు ఐదు కోట్లు, 14 కోట్లతో లైట్ల చేర్పులు మార్పులు చేస్తున్నామన్నారు. జనవరి ఒకటి నుండి ప్లాస్టిక్ నియంత్రణ కోసం విస్తృత ప్రచారాన్ని నిర్వహించి ప్రత్యామ్నాయ ప్లాస్టిక్ వస్తువులను ప్రజలకు అందుబాటులో ఉంచేందుకు ప్రయత్నాలు మొదలుపెట్టమన్నారు. ఇటీవల ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్షలో భాగంగా విశాఖ నగర అభివృద్ధిపై వందరోజుల ప్రణాళిక పనులపై ప్రత్యేక శ్రద్ధ చూపి ప్రజలకు మెరుగైన కల్పనకు పెద్దపీట వేస్తున్నామని కమిషనర్ స్పష్టం చేశారు.

## ఎయిర్ బీఎన్ బీ2పై సారా అలీఖాన్ ప్రత్యేకమైన వెల్నెస్, యోగా రిట్రీట్

విశాఖపట్నం, నవంబర్, 19, ప్రభాతవార్త

బాలీవుడ్ నటి ఫిట్నెస్ కొచ్ సారా అలీఖాన్ మెుదటిసారిగా భారతదేశంలోని గోవాలోని నిర్మలమైన ఎయిర్ బీఎన్బీ లో నలుగురు అతిధుల బృందం కోసం ప్రత్యేకమైన వెల్నెస్ యెాగా రిట్రీట్‌ను నిర్వహించనున్నారు. ఈ మేరకు ఎయిర్ బీఎన్బీ గోవా టూరిజం డిపార్ట్మెంట్ మెమెూరాండం అఫ్ అంగర్స్టాండిరగ్ (ఎంఓయు) చేసుకుంది. ఈ సందర్భంగా ఎయిర్ బీఎన్ బీ జనరల్ మేనేజర్ అమన్‌ప్రీత్ బజాజ్ మాట్లాడుతూ సూర్యోదయ వేళ, పచ్చటి ప్రకృతి నడుమ ఈ వైభవోపేత కార్యక్రమం జరునుందని తెలిపారు. ఈ రిట్రీట్ అత్యుత్తమ మానసికోల్లాసం కలిగించేలా తీర్చిదిద్దబడిరదన్నారు. ఇది ఒకరి సంపూర్ణ ఆరోగ్యంను పెంపొందించుకోవడానికి విశ్రాంతి తీసుకోవడానికి సరైన నేపథ్యాన్ని అందిస్తుందన్నారు. ఫిట్ నెస్ పట్ల తన అంకిత భావాన్ని సమతుల్యం చేసుకోవడంలో పేరుగాంచిన సారా ఇప్పుడు గోవాలో ఈ రిట్రీట్ కోసం ఎయిర్ బీఎన్బీ కి ఆరోగ్య యెాగా పట్ల తనకున్న అభిరుచిని తీసుకవస్తోందన్నారు. అతిధులు అద్భుతమైన ప్రకృతి ప్రేరేపిత అభయారణ్యంలో సారాతో కలిసి యెాగా సాధన చేయడం ఆనందింస్తారని సారా వ్యక్తిగత వెల్నెస్ పద్ధతులు గుర్తించి తెలసుకుంటారన్నారు. గోవాలో ఎయిర్ బీఎన్బీలో మాత్రమే జరిగే ఈ ప్రత్యేక వెల్నెస్ యెాగా రిట్రీట్ లో ప్రకృతి అందాల నడుమ మనస్సు శరీరం నూతన వెల్‌నెస్ ప్రోగ్రాం గా రూపొందించమని చెప్పారు.

## దగ్గుపాటి పురందేశ్వరిని కలిసిన కార్పొరేటర్ ముమ్మన

విశాఖపట్నం, నవంబర్, 19, ప్రభాతవార్త

విజయవాడ పార్టీ ఆఫీసులో భారతీయ జనతా పార్టీ గౌరవ రాష్ట్ర అధ్యక్షురాలు %ఁ% రాజమండ్రి పార్లమెంట్ సభ్యురాలు శ్రీమతి దగ్గుపాటి పురందేశ్వరి గారిని గ్రేటర్ విశాఖ మున్సిపల్ కార్పొరేషన్ 95వ వార్డు కార్పొరేటర్ ముమ్మన దేముడు మర్యాదపూర్వకంగా మంగళవారం నాడు కలిసి,పురందేశ్వరి గారికి పుష్ప గుచ్ఛం అందజేశారు,పురందేశ్వరి గారితో కార్పొరేటర్ మాట్లాడుతూ బిజెపి పార్టీని,వార్డుల్లో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కేంద్ర ప్రభుత్వం ఇచ్చే పథకాలను ప్రచారం చేపడుతున్నామని,6000 పైగా బిజెపి సభ్యత్వం నమోదు సేకరణ చేసామని అన్నారు,కార్పొరేటర్ గారితో పాటు బిజెపి నాయకులు చిక్కాల సతీష్, గురునాథ్,ప్రసాద్,పాల్గొన్నారు

## మహిళల భద్రత పట్టించుకోరా?

విశాఖపట్నం, నవంబర్, 19, ప్రభాతవార్త

కూటమి ప్రభుత్వంలో ఉద్యోగులందరూ ఇబ్బందులు పడుతున్నారని ఎమ్మెల్సీ వరుదు కల్యాణి అన్నారు. శాసనమండలిలో ఆమె మాట్లాడుతూ, 108, 104, ఆశా వర్కర్లు, అంగన్‌వాడీ ఉద్యోగులు ఆందోళన చేస్తున్నారని.. వారి సమస్యలన్నింటిని పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఉద్యోగుల సమస్యలపై శాసన మండలిలో ప్రభుత్వాన్ని నిలదీస్తామన్న వరుదు కల్యాణి.. నిన్న హోంమంత్రి అనిత మహిళలపై జరుగుతున్న నేరాలపై అబద్దాలు చెప్పారని మండిపడ్డారు. సాక్షాత్తు హోంమంత్రి నివాసం ఉన్న విశాఖలోనే మహిళలపై నేరాలు జరుగుతున్నాయన్నారు. ఈ రోజు విశాఖలో లా విద్యార్థిపై సామూహిక లైంగిక దాడి జరిగింది. నిన్న బాపట్లలో బాలికపై వృద్ధుడు అఘాయిత్యానికి పాల్పడ్డాడు. హోంమంత్రి ఉన్న విశాఖలో కొద్ది రోజుల కిందట హత్యాయత్నం చేశారు. ఈ రోజుకి హత్యాయత్నం చేసిన నిందితుడిని పట్టుకోలేదు. ఈ ప్రభుత్వం ఇసుక కోసం, మద్యం కోసం ఆలోచిస్తుంది తప్ప.. మహిళల భద్రత కోసం కనీసం పట్టించుకోవడం లేదు." కల్యాణి ఆగ్రహం వ్యక్తం చేశారు.

## గంజాయిపై అసెంబ్లీలో ప్రస్తావించిన ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్...

ఎలమంచిలి, నవంబర్, 19, ప్రభాతవార్త

అసెంబ్లీ సమావేశాల్లో మంగళవారం ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్ ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో గత ప్రభుత్వ హయాంలో గంజాయి విపరీతంగా పెరిగిపోయిందని, అదే ఎప్పటికీ కొనసాగుతుందని రాష్ట్రంలోని గంజాయి కి యువత ఎక్కువగా అలవాటు పడుతున్నారని, గంజాయి సేవించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అలాంటి వారిని అదుపు చేయాలని స్పీకర్ దృష్టికి మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. గంజాయి సేవిస్తున్న వారిని గుర్తించి వారిని డి ఎడిషన్ సెంటర్ ఏర్పాటు చేసి అక్కడికి తరలించాలని , గంజాయి నియంత్రణ కోసం పోలీసులతో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయాలని ,రాష్ట్రంలో గంజాయి ఆనవాళ్లు లేకుండా పూర్తి స్థాయిలో నిర్మించాలని అన్నారు.ఇప్పుడున్న పోలీస్ యంత్రాంగం దీని మీద దృష్టి సాధించలేకపోతున్నారని అడుగుతుంటే సిబ్బంది లేరని తమకు సరైన అవగాహన లేదని తెలియజేస్తున్నారని ఇప్పటికైనా మంత్రి స్పందించి ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో పండగ సమయాల్లో ఏదైనా ప్రోగ్రాములు నిర్వహించుకుంటే ఈ గంజాయి అలవాటు పడిన యువత అక్కడికి వచ్చి గొడవలు పెట్టడం ఇబ్బందులు కలగజేస్తున్నారని తెలియజేశారు. రాష్ట్రంలో గంజాయి లేకుండా ఉండాలంటే దీనిపైన కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు

## ప్రతి ఇంటికి మరుగుదొడ్లు ఉండాలి.. ఉపయోగించాలి

అనకాపల్లి, నవంబర్, 19, ప్రభాతవార్త

ప్రతి ఇంటికి మరుగుదొడ్లు నిర్మించుకోవాలని, ప్రస్తుతం ఉన్న మరుగుదొడ్లు వినియోగించాలని, బహిరంగ మలవిసర్జన నివారించాలని జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ తెలిపారు. ప్రపంచ మరుగుదొడ్ల దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం కలెక్టరు కార్యాలయంలో ప్రపంచ మరుగుదొడ్ల దినోత్సవం, చేతులు శుభ్రం చేసుకునేందుకు సంబంధించిన పోస్టర్లను విడుదల చేసారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు మాట్లాడుతూ బహిరంగ మలవిసర్జన సామాజిక దురాచారమని, పర్యావరణం, ఆరోగ్యాన్ని కాపాడేందుకు వాటిని నివారించాలన్నారు. బహిరంగ మలమూత్ర విసర్జన, అపరిశుభ్ర వాతావరణం వల్ల నీరు కలుషితమై డయేరియా వంటి వ్యాదులు ప్రబలి ఆరోగ్యం దెబ్బతింటున్నదని, వైద్యం కొరకు డబ్బు ఖర్చు పెడుతున్నామని తెలిపారు. ఒక్కసారి ఆరోగ్యం దెబ్బతింటే అది వ్యక్తి ఉత్పాదకతను తగ్గిస్తుందని, కుటుంబం ఆర్థిక యిబ్బందులు పడుతుందని ఆమె తెలిపారు. వ్యక్తిగత పరిశుభ్రత పాటించడం కూడా ముఖ్యమని మరుగుదొడ్డి వినియోగించిన పిదప చేతులు సబ్బుతో శుభ్రంగా కడుగుకోవాలన్నారు. పాఠశాలలలో విద్యార్దులకు బోజన సమయంలో చేతులు కడుగుకొనేలా చర్యలు తీసుకోవాలని, వారికి చిన్న వయస్సునుండే వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన కల్పించాలని తెలిపారు. మరుగుదొడ్లను సామాజిక గౌరవం కోసం ఉపయోగించాలని, ఆడపిల్లలు, మహిళలు మరుగుదొడ్లను ఉపయోగించడం సురక్షితమని ఆమె అన్నారు. కొత్త మరుగుదొడ్ల మంజూరుకు, సామూహిక మరుగుదొడ్లకు రిపేర్లు, వినియోగానికి చర్యలు గ్రామీణ నీటి సరఫరా విభాగం బాధ్యత తీసుకుంటుందని చెప్పారు. చేతులు కడుక్కోవడాన్ని క్రమం తప్పకుండా పాటించాలని ఆమె ప్రజలకు విజ్ఞప్తి చేశారు. జిల్లా ఆర్డబ్ల్యూఎస్ అధికారి ఎ.ఎస్.ఎ. రామస్వామి మాట్లాడుతూ ప్రపంచ మరుగుదొడ్ల దినోత్సవంలో భాగంగా హమారా సౌచాలయ్ %-% హమారా సమ్మాన్ నినాదంతో ప్రచారాన్ని మానవ హక్కుల దినోత్సవం, డిసెంబర్ 10వ తేదీ వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు. కొత్త మరుగుదొడ్ల మంజూరు కోసం లబ్ధిదారులను గుర్తించేందుకు సర్వే నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంలో మహిళా,శిశు సంక్షేమశాఖ ప్రోజెక్టు డైరెక్టరు కె. అనంతలక్ష్మి, గ్రామీణ నీటి సరఫరా విభాగం ఇంజనీరింగు సిబ్బంది పాల్గొన్నారు.

## లంబసింగిలో కురుస్తున్న మంచు..

### మన్యంలో వణికిస్తున్న చలి డుంబ్రిగుడ 8.2, జి.మాడుగుల 8.4 డిగ్రీలు

చింతపల్లి, నవంబర్, 19, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా మన్యంలో చలి వణికిస్తున్నది. ఉత్తరాధి నుంచి వీస్తున్న శీతల గాలుల ప్రభావం వల్ల కనిష్ఠ ఉష్ణోగ్రతలు పడిపోతున్నాయి. మంగళవారం డుంబ్రిగుడ 8.2, జి.మాడుగుల 8.4. అరకులోయ 8.5, పాడేరు 10.9, ముంచంగిపుట్టు 10.9, జీకేవీధి 11.4, చింతపల్లి 11.3, హుకుంపేట 11.4. పెదబయలు 11.9. అనంతగిరి 13.7, కొయ్యూరు 15 డిగ్రీల కనిష్ఠ ఉష్ణోగ్రత నమోదైనట్టు చింతపల్లి ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం ఏడీఆర్. వాతావరణ విభాగం నోడల్ అధికారి డాక్టర్ ఆళ్ల అప్పలస్వామి తెలిపారు. ప్రస్తుతం గిరిజన ప్రాంతంలో మంచు దట్టంగా కురుస్తున్నది. ఉదయం తొమ్మిది గంటల వరకు మంచు వీడ డంలేదు. దీంతో సానిక ప్రజలు 24 గంటలు ఉన్నిదుస్తులు ధరించుకుని ఉండాల్సివస్తున్నది. వీదుల్లోనూ, గృహాల్లోనూ మంటలు పెట్టుకుని ఆదివాసీలు చలి నుంచి ఉపశమనం పొందు తున్నారు.

## భారత్ కోజానో క్విజ్ పోటీలలో దక్షిణ ప్రాంతస్థాయి నుంచి జాతీయస్థాయి పోటీలకు శ్రీప్రకాష్ విద్యానికేతన్ విద్యార్థులు ఎంపిక

విశాఖపట్నం, నవంబర్, 19, ప్రభాతవార్త

ప్రతి సంవత్సరం భారత్ వికాష్ పరిషత్ నిర్వహించిన భారత్ కో జానో క్విజ్ పోటీలలో ప్రాంతీయ స్థాయి నుండి జాతీయ స్థాయికి శ్రీప్రకాష్ విద్యానికేతన్ విద్యార్థులకు ఎంపికయ్యారు. గుంటూరులో ఈనెల 17న జరిగిన భారత్ కో జానో క్విజ్ పోటీలలో దక్ష దక్షిణ క్షేత్ర స్థాయిలో, విద్యార్థులు పాల్గొనగా వారిలో శ్రీ ప్రకాష్ విద్యార్థులైన ఎన్. ఇసాంత్ కార్తికేయ (10వ తరగతి), జె. శ్రవన్ (9వ తరగతి) లు అత్యంత ప్రతిభను కనబరచి, ప్రథమ స్థానం కైవసం చేసుకొని జనవరి 19వ తేదీన లక్నోలో జరగబోయే జాతీయ స్థాయి పోటీలకు దక్షిణ భారత దేశంలో ఆంధ్ర రాష్ట్రం నుండి ఏకైక గ్రూపుగా ఎంపికవడం గర్వించదగిన విషయం. శ్రీ ప్రకాష్ విద్యానికేతన్ చదువు, ఆట పాటలతో పాటు, ప్రపంచజ్ఞానాన్ని కూడా విద్యార్థులకు అందిస్తుంది అని చాటిచెప్పారు. జాతీయ స్థాయికి ఎంపికైన విద్యార్థులకు గుంటూరు మున్సిపల్ కమిషనర్ శ్రీ పులి. శ్రీనివాసులు గారు జ్ఞాపికను, ప్రశంస పత్రంను మరియు కొన్ని బహుమతులను ప్రదానం చేశారు. ఈ విజయాన్ని పురస్కరించుకొని శ్రీ ప్రకాష్ విద్యానికేతన్ డైరెక్టర్ శ్రీ చిట్టూరి వాసు ప్రకాష్ గారు విజేతలైన ఎన్. ఇసాంత్ కార్తికేయ, జె. శ్రవన్ విద్యార్థులను అభినందించారు.

## అమ్మింబల్ సుబ్బారావు జన్మదినం సందర్భంగా రక్తదాన శిబిరం

విశాఖపట్నం, నవంబర్, 19, ప్రభాతవార్త

నవంబర్ 19న కెనరా బ్యాంకు వ్యవస్థాపకులు అమ్మింబల్ సుబ్బారావు 119వ జన్మదిన సందర్భంగా స్థానిక ప్రాంతీయ కార్యాలయంలో రెడ్ క్రాస్ సహకారంతో రక్తదాన కార్యక్రమం జరిగింది. వేడుకలో రీజనల్ హెడ్ శ్రీ మధుసూధన రెడ్డి పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి, బ్యాంకు చరిత్ర, సేవలను తెలుపుతూ కస్టమర్ సేవలు మరింత మెరుగైన విధంగా అందించడంలో బ్యాంక్ ఇంకా ఎన్నో విధాలుగా ముందుకు పోతూ ఉన్నదని తెలిపారు. అదే విధంగా స్థానిక శాఖల్లో కస్టమర్స్ మీటింగ్స్ లో పాల్గొని పలువురు ఖాతాదారులను సన్మానించారు. దీనిలో డివిజనల్ మేనేజర్స్ కూడా పాల్గొన్నారు. జిల్లాలోని అన్ని శాఖలలో జరిగిన ఫౌండర్స్ డే వేడుకలో కస్టమర్స్ పాల్గొని బ్యాంకు సేవలను కొనియాడారు.

## ఇందిరాగాంధీ సేవలు ఎనలేనివి

### మండలవిద్యాశాఖాధికారి వేమగిరి నూకరాజు

నక్కపల్లి, నవంబర్, 19, ప్రభాతవార్త



భారతదేశానికి తొలి మహిళా ప్రధానిగా ఇందిరాగాంధీ సేవలు ఎనలేనివని మండల విద్యాశాఖాధికారి అన్నారు. మంగళవారం నక్కపల్లి మండలం చినదొడ్డిగల్లు శాఖా గ్రంధాలయంలో గ్రంధాలయాల అధికారి కె.జనార్ధన్ ఆధ్వర్యంలో 57 వ జాతీయ గ్రంధాలయ వారోత్సవాల సందర్భంగా భారతదేశానికి తొలి మహిళా ప్రధానిగా పనిచేసిన ఇందిరాగాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్థానిక మండలవిద్యాశాఖాధికారి వేమగిరి నూకరాజు, హైస్కూల్ హెచ్.ఎమ్. బి.కవిత లు ముఖ్య అతిధులుగా హాజరయ్యారు.వారు ముందుగా ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాలతో నివాళులర్పించారు.అనంతరం నిర్వహించిన సమావేశంలో మండల విద్యాశాఖాధికారి నూకరాజు మాట్లాడుతూ ఇటువంటి దేశనాయకులనుండి విద్యార్థులు స్ఫూర్తిని పొందాలన్నారు.ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయురాలు బి.విజయ , గ్రంధాలయ సిబ్బంది రమణమ్మ పాల్గొన్నారు.

**చురుగ్గా సభ్యత్వ నమోదు కార్యక్రమం...**

57 వ జాతీయ గ్రంధాలయ వారోత్సవాల లో భాగంగా విద్యార్థుల తో సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టారు.మంగళవారం ఒక్కరోజే 10 మందిచే సభ్యత్వ నమోదుచేపట్టారు. ఈ కార్యక్రమంలో గ్రంధాలయ సిబ్బంది కనకరాజు ఉన్నారు.

## ఘనంగా మహిళా దినోత్సవం...



నక్కపల్లి, నవంబర్, 19, ప్రభాతవార్త

సత్యసాయిబాబా 99 వ పుట్టినరోజు సందర్భంగా సత్యసాయిబాబా నక్కపల్లి భజన మండలి ఆధ్వర్యంలో కొత్త భగవాన్ ఇంటి వద్ద ఉన్న బాబా మందిరం ప్రాంగణంలో మంగళవారం మహిళా దినోత్సవం ముందుగా నగర సంకీర్తన, ఓంకారం, సుప్రభాతం కార్యక్రమాన్ని నిర్వహించిన అనంతరం 60 మంది వృద్ధ మహిళలకు చీరలు పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. భజన మండలి సభ్యులు పాల్గొన్నారు.

## గణపతి ఆలయంలో ప్రత్యేక పూజలు





నక్కపల్లి, నవంబర్, 19, ప్రభాతవార్త

నక్కపల్లి చేనేత కాలనీలో ఉన్న గణపతి ఆలయంలో సంకటహర చతుర్థి పూజలు అర్చకులు స్వామివారికి పంచామృతాభిషేకాలు చేశారు. భక్తులు పూజలు నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమాల్లో ప్రముఖ వ్యాపారవేత్త నున్న వాసు దంపతులు పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అనంతరం తీర్థ ప్రసాదాలు పంపిణీ చేపట్టారు.

## చిత్తులాట ఆడుతున్న నలుగురిపై కేసు నమోదు

గొలుగొండ నవంబర్, 19, ప్రభాతవార్త



మండలంలో అమ్మపేట గ్రామ సమీపంలో చిత్తులాట ఆడుతున్న నలుగురిని అదుపులోకి తీసుకున్నట్లు ఎస్ ఐ పి రామారావు తెలిపారు. మీరు వద్ద నుండి 7000 నగదు, ద్విచక్ర వాహనం, సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకొని స్టేషన్కు తరలించామన్నారు. పట్టుబడిన నలుగురిపై కేసు నమోదు చేశామని ఎస్ ఐ తెలియజేశారు. చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తప్పవని, గ్రామాల్లో ఎవరైనా ఆసంగిక కార్యక్రమాలు, ఇలా చిత్తులాట, పేకాట, నాటు సారా అమ్మకాలు గంజాయి అక్రమ రవాణా చేస్తున్నట్లు తెలిస్తే స్టేషన్కు సమాచారం ఇవ్వాలని ఈ సందర్భంగా ప్రజలను కోరారు.

## పేకాట ఆడుతున్న ఆరుగురు అరెస్ట్

### 80,130 రూపాయలు స్వాధీనం పరుచుకున్న పోలీసులు

కశింకోట నవంబర్, 19, ప్రభాతవార్త

మండల కేంద్రమైన కసింకోటలోని సత్తమ్మ కాలనీకి చెందిన ఆరుగురు ఏలేరు కాలువ గట్టు వద్ద పేకాట ఆడుతుండగా కసింకోట సీఐ అల్లు స్వామి నాయుడుకి అందిన విశ్వాసనీయ సమాచారం మేరకు ఎస్ ఐ కే మనోజ్ కుమార్ పేకాట శిబిరంపై దాడి చేసి ఆరుగురు సత్తమ్మ కాలనీకి చెందిన పాము రమణ, కొల్లి సత్యనారాయణ, మరిశ లోవరాజు, నెల్లూరు పైడిరాజు, జానకి రమణ, దేశెట్టి సత్తి నూక అప్పారావు అను వ్యక్తులను అరెస్ట్ చేశారు. వీరి వద్దనుండి 80 వేల 130 రూపాయలు నగదను, పేక ముక్కలను స్వాధీనం చేసుకున్నట్టు ఎస్సై మనోజ్ కుమార్ తెలిపారు.

## నర్సీపట్నం టౌన్, రూరల్ పోలీస్ స్టేషన్‌లను ఆకస్మిక తనిఖీలు చేసిన జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా

### పోలీస్ స్టేషన్ కు వచ్చే ఫిర్యాదుల పరిష్కారంకు చొరవ చూపాలని ఆదేశం



నర్సీపట్నం నవంబర్, 19, ప్రభాతవార్త

జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా మంగళవారం నర్సీపట్నం టౌన్, రూరల్ పోలీస్ స్టేషన్ లను ఆకస్మిక తనిఖీలు చేశారు. పోలీసు స్టేషన్ పరిసరాలను పరిశీలించారు. పోలీస్ స్టేషన్ కు వచ్చే ఫిర్యాదు దారులు పట్ల ముఖ్యంగా నిరుపేదలు, వృద్ధులు మరియు మహిళలు సమస్యలు తెలుసుకుని పరిష్కార దిశగా సహకరించాలన్నారు. బేసిక్ పోలీసింగ్, విజిబుల్ పోలీసింగ్ నిర్వహిస్తూ రోడ్డు ప్రమాదాలు నియంత్రించేందుకు ఎన్ఫోర్స్మెంట్ కేసులు నమోదు చేయాలన్నారు.గంజాయి అక్రమ రవాణా, నాటు సారా తయారీ పై పటిష్ట చర్యలు చేపట్టాలన్నారు. చట్ట వ్యతిరేక కార్యక్రమాల కట్టడికి ఆకస్మిక, డైనమిక్ తనిఖీలు నిర్వహించాలని తెలిపారు.తరుచు రిపోర్ట్ అవుతున్న నేరాలు గురించి ఆరా తీశారు. పెండింగ్ కేసుల సీడీ ఫైల్స్ ను పరిశీలించి, ఆయా కేసుల పురోగతిని తెలుసుకుని తగు సూచనలు ఇచ్చారు. రౌడీ షీటర్స్ మరియు చెడు నడత కలిగిన వ్యక్తుల వివరాలు తెలుసుకుని, ప్రస్తుతం వారు జీవనోపాధికి ఏమేమి పనులు చేస్తున్నారో ఆరా తీశారు. వారిపై ప్రత్యేక నిఘా ఉంచాలన్నారు. పోలీస్ సిబ్బంది నిర్వహిస్తున్న విధులు, సమస్యలు గూర్చి ఆరా తీశారు. జిఎంఎస్ కేలు అనుసంధానంతో సమస్యాత్మక ప్రాంతాలు, వార్డులలో తరచూ సందర్శించి చట్ట వ్యతిరేక కార్యకలాపాలపై పటిష్ట చర్యలుతీసుకోవాలన్నారు.ఆయన వెంట నర్సీపట్నం డిఎస్పి మోహన్, నర్సీపట్నం రూరల్ సీఐ రేవతమ్మ, నర్సీపట్నం టౌన్ సీఐ గోవిందరావు, ఎస్సైలు రాజారావు, రమేష్ సిబ్బంది ఉన్నారు.

## ప్రత్యేక ఆధార్ క్యాంపులు ..ఉపయోగించుకోండి: ఎండిఓ దెందుకూరి

**నక్కపల్లి, నవంబర్, 19, ప్రభాతవార్త**




కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆధార్లో తప్పులు సరి చేసుకోవడమే కాకుండా ఫోన్ నెంబర్ లింక్ తో పాటు మిగతా ఆధార్ పనులకు సంబంధించి మండలంలోని మంగళవారం నుంచి ప్రత్యేక ఆధార్ క్యాంపులను ప్రారంభమయ్యాయి ఈ క్యాంపులను ఉపయోగించుకోవాలని ఎండిఓ దెందుకూరు సీతారామరాజు మంగళవారం తెలిపారు. ఈ ఆధార్ సెంటర్ లను ఎండిఓ దెందుకూరు సీతారామరాజు మండల స్థాయి అధికారుల బృందం కలసి మంగళవారం పరిశీలించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జరుగుతున్న క్యాంపులు వివరాలను ఆయన స్థానిక విలేకరులకు తెలిపారు. ఉప్మాకలో ప్రారంభమైన ప్రత్యేక ఆధార్ క్యాంపు లను సర్పంచ్ ప్రగడ వీరబాబు, మాజీ సర్పంచ్ మన బాలు తాతారావు ల సమక్షంలో అవగాహన కల్పించారు. ఈ ప్రత్యేక ఆధార్ కార్డు 19, 20 తేదీలలో నక్కపల్లి ఏపీ రెసిడెన్షియల్ పాఠశాల తో పాటు ఉపమాక, ఎన్. నరసాపురం సచివాలయాల పరిధిలోని 21, 22 తేదీలలో నక్కపల్లి సచివాలయం తో పాటు రాజయ్యపేట 26వతేదీన దోసలపాడు, ఉపమాక 27వ తేదీన గుల్లిపాడు, ఉపమాక 28వ తేదీన ఉద్దండపురం, కాగిత 29వ తేదీన డొంకాడ ,జానకయ్యపేట తో పాటు ఎన్. నరసాపురం సంబంధించి పూర్తిస్థాయిలో సెంటర్ నడుస్తుందని ఆయన తెలిపారు. ఈ ఆధార్ క్యాంపలు అన్ని సచివాలయాల్లో పరిధిలో ఉంటాయని పేర్కొన్నారు. ప్రజలు ఉపయోగించుకోవాలని కోరారు.

## ప్రమాదంగా మారిన ఆ రహదారి గుంతలు.. పట్టించుకోని అధికారులు...

**నక్కపల్లి, నవంబర్, 19, ప్రభాతవార్త**



నిత్యం రాకపోకలు కొనసాగించే ఉపమాక వెంకటేశ్వర స్వామి ముఖ ద్వారం వద్ద ఉన్న గుంతలు ప్రమాదకరంగా మారాయి. ఈ రహదారి గుండా పెద్ద ఎత్తున రాకపోకలు కొనసాగించిన కాకుండా శ్రీ ఉపమాక వెంకటేశ్వర స్వామి ఆలయానికి భక్తులు తరచూ వెళ్తూ ఉంటారు. అటువంటి ఈ రహదారి ముఖద్వారం వద్ద పెద్ద ఎత్తున గుంతలు పడటం వలన పలు వాహనాలు రహదారి ప్రయాణికులు కాలిబాటను వెళ్లేవారు ఆ గుంతల్లో పడి ప్రమాదానికి గురవుతున్నారు. ఇటువంటి పరిస్థితి వచ్చినప్పటికీ మండల స్థాయి అధికారులు ఏమాత్రం పట్టించుకోవట్లేదు అనే నానుడు వినిపిస్తుంది. తక్షణమే అధికారులు పట్టించుకోని ఆ రహదారి గుంతలను పూడ్చివేయాలని స్థానికులు కోరుతున్నారు.

## ముందుకు కదలబోతున్న బల్క్ డ్రగ్స్

### వేగవంతమవుతున్న ఏపీఐఐసీ పనులు...

**నక్కపల్లి, నవంబర్, 19, ప్రభాతవార్త**



పెట్రో కారిడార్ లో భాగంగా ఏపీఐఐసీ మండలంలోని పలు ప్రాంతాల్లో భూసేకరణ చేసిన భూములకు సంబంధించి నెలకొల్పే పరిశ్రమలకు చేపట్టే పలు పనులకు సంబంధించి ముందడుగు వేస్తున్నట్లు తెలుస్తుంది ఇప్పటికే నక్కపల్లి మండలంలో సుమారు 4 ,400 ఎకరాలు ఏపీఐఐసీ భూసేకరణ చేసినట్లు తెలిసింది. అందులో భాగంగా రాజయ్యపేట, చందనాడ, డిఎల్ పురం, అమలాపురం, వేంపాడు, బుచ్చిరాజుపేట గ్రామాలు ఉన్నట్లు తెలిసినదే.! ఈ భూ సేకరణ చేసిన భూములకు కొంత మేరకు పరిహారం అందలేదని ఇప్పటికే కొంతమంది రైతులు ఆందోళన చేస్తున్న విషయం తెలిసినదే..! ఏది ఏమైనప్పటికీ ఈ పారిశ్రామిక అభివృద్ధి చెందుతున్న నక్కపల్లి ప్రాంతంలో భూసేకరణ చేసిన ఆయా గ్రామాల పరిధిలో బల్క్ డ్రగ్ సెంటర్ ఏర్పాటుకు సిద్ధమైనట్లు సమాచారం..! ఆ సమాచారం మేరకు ఏపీఐఐసీ ఇప్పటికే నక్కపల్లి లో డివిజన్ కార్యాలయం ఏర్పాటు చేయడం దానిలో భాగంగా భూసేకరణలో రైతులకు సంబంధించిన ఎటువంటి సందేహాలు ఉన్న ఎటువంటి పరిస్థితి ఎదురైనా వాటిని తెలుసుకొని వాటిని పరిష్కార దిశగా తీసుకెళ్ళేందుకు అధికార యంత్రాంగాన్ని సిద్ధం చేసి ఇక్కడ ఏర్పాటు చేశారు. ఇదే కాకుండా బల్క్ డ్రగ్ సెంటర్ కు సంబంధించి అవసరమైన సాంకేతికమైన పనులు విషయమై నక్కపల్లి తాసిల్దార్ కార్యాలయం ప్రక్కనే ఒక టెక్నికల్ కార్యాలయాన్ని ఏర్పాటు చేశారు. ఈ ఏర్పాటు బట్టి చూస్తే బల్క్ డ్రగ్స్ సంబంధించి పనులను ప్రారంభించేందుకు సిద్ధమవుతున్నట్లు సమాచారం. కాని పూర్తిస్థాయిలో రైతులకు సంబంధించిన పరిహారం చెల్లించిన తర్వాత ఆ పనులకు సిద్ధమయ్యేటట్లు అధికారులు ఆలోచిస్తున్నట్లు కూడా తెలిసింది.! ఈ మేరకు ఏపీఐఐసీ నక్కపల్లి డివిజన్ కార్యాలయం తో పాటు ప్రక్కనే ఈ టెక్నికల్ కార్యాలయం కూడా ఏర్పాటు చేయడంతో పెద్ద ఎత్తున చర్చ నే అంశం అవుతుంది. ఏది ఏమైనప్పటికీ రైతులకు పరిహారం పూర్తిస్థాయిలో చెల్లించిన తర్వాతే ముందడుగు వేయడానికి సిద్ధపడుతున్నట్లు సమాచారం మండల కార్యాలయం వద్ద ఏర్పాటుచేసిన ఈ ప్రత్యేక కార్యాలయాన్ని బట్టి చూస్తే బల్క్ డ్రగ్స్ కు సంబంధించిన ఏపీఐఐసీ సరిపడ్డట్లు నిర్ణయించే విధంగా ముందుకు వెళుతున్నట్లు బోగట్టా..! దీనిపై తాసిల్దార్ ఆర్. నరసింహమూర్తిని స్థానిక విలేకరులు తో మాట్లాడుతూ ఏపీఐఐసీ భూసేకరణకు సంబంధించిన రైతుల సందేహాలను తెలుసుకునేందుకు వాటిని పరిష్కార దిశగా తీసుకువెళ్లేందుకు అదనంగా ఈ విభాగాన్ని ఏర్పాటు చేశామని చెప్పారు.

## అంతర్వేది శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో బోడపాటి ప్రత్యేక పూజలు

**నక్కపల్లి, నవంబర్, 19, ప్రభాతవార్త**



అంతర్వేది శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారిని దర్శించుకున్న జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి, రాష్ట్ర సివిల్ సప్లైస్ కార్పొరేషన్ డైరెక్టర్ బోడపాటి శివదత్ మంగళవారం దర్శించుకున్నారు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయనతోపాటు ప్రముఖ రియల్ ఎస్టేట్ అధినేత పాయకరావుపేట నియోజకవర్గం టీడీపీ నాయకులు ఇందుకూరి రవివర్మ దర్శించుకున్నారు .

## ఉపాధ్యాయ సమస్యలపై రాజీలేని పోరాటం చేసేదే పిఆర్‌టియు

**నక్కపల్లి, నవంబర్, 19, ప్రభాతవార్త**



ఉపాధ్యాయుల సమస్యలపై రాజీ లేని పోరాటం చేసే సంఘం పిఆర్టీయు అని జిల్లా సంఘం అధ్యక్షులు టీజీ గోపీనాథ్ అన్నారు సోమవారం సాయంత్రం నక్కపల్లి మండల శాఖ కార్యవర్గ సమావేశం మండలంలోని వేంపాడు లో జరిగింది ముఖ్యంగా గోపీనాథ్ చేతుల మీదుగా నక్కపల్లి మండల శాఖ తరుపున లంచ్ బ్యాగులను సంఘ సభ్యులకు అందజేశారు.అనంతరం ఆయన ఉపాధ్యాయుల మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించడంలో పి.ఆర్.టి.యూ ముందుంటుందని అన్నారు.ముఖ్యంగా పాఠశాల సమయపాలన మార్పులని ఆలోచనచేసి తీవ్ర వ్యతిరేకత వస్తుందని , 117 జీవో రద్దు చేయడం వంటి సమస్యలను పరిష్కరించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల శాఖ అధ్యక్షుడు తోడపు వెంకటరమణ,ప్రధానకార్యదర్శి ప్రగడ శివాజీ,గౌరవాధ్యక్షులు చోడిశెట్టి సత్యనారాయణ, కొన్నిలర్ల డి.నాగారావు, శ్రీధర్ మండల ఉపాధ్యక్షులు ని హెచ్.ప్రసాద్, బి.వి.రమణ, కార్యవర్గ సభ్యులు ఎన్ వి. ఎస్.ఆచార్యులు,లచ్చబాబు,రవి,రమేష్, గంగ,గోపి,సుందరరావు ,శ్రీను, మండలం లో ని వివిధ పాఠశాలల సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## సత్యసాయి జన్మదిన సందర్భంగా అన్న సమారాధన

**కశింకోట నవంబర్, 19, ప్రభాతవార్త**



భగవాన్ శ్రీ సత్య సాయి బాబా వారి 99వ జన్మదినోత్సవ సందర్భంగా మంగళవారం మహా నారాయణ సేవా కార్యక్రమం (అన్న సమారాధన )సత్యసాయి సేవా సమితి, అశీషియల్ కాలనీ ,కసింకోట లో జరిగినది ఈ సందర్భంగా 200 మందికి భగవాన్ బాబా వారి ప్రసాదాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా ఈ కార్యక్రమంలో సభ్యులు సభ్యులు తదితరులు అందరూ సేవా కార్యక్రమంలో పాల్గొన్నారు.

# అచ్యుతాపురంలో మాక్ డ్రిల్



**అనకాపల్లి, నవంబర్, 19, ప్రభాతవార్త**

ప్రకృతి విపత్తులు, ప్రమాదాలు సంభవించినపుడు తీసుకోవలసిన జాగత్తలపై ప్రజలను అప్రమత్తం చేయుటకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు జాతీయ విపత్తు స్పందన దళం(ఎన్.డి.ఆర్.ఎఫ్) 10వ బెటాలియన్ టీం కమాండరు వై. సత్యనారాయణ తెలిపారు. జిల్లా కలెక్టరు ఆదేశాల మేరకు నవంబరు 11వ తేదీ నుండి 27వ తేదీ వరకు షెడ్యూలు ప్రకారం కోస్తా తీర మండలాలలో గల గ్రామాలు, పాఠశాలలు మరియు పరిశ్రమలలో అవగాహనా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. కమ్యూనిటీ అవేర్‌నెస్ కార్యక్రమం ద్వారా ప్రమాదాలు జరిగినపుడు తీసుకోవలసిన జాగ్రత్తలు, విపత్తు నివారణ మరియు నిర్వహణపై చేయకూడనివి, ఉరుములు, మెరుపు, దుమ్ము, వడగండ్ల వాన, కుంభవృష్టి మరియు బలమైన గాలులు వీచునపుడు తీసుకోవలసిన జాగ్రత్తలపై శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. దీనిలో భాగంగా మంగళవారం అచ్చుతాపురం మండలం కొండకర్ల వద్ద స్థానిక అధికారులు, ప్రజలు, ఆపదమిత్రలతో సమావేశం నిర్వహించి ప్రమాదంలో ఉన్నవారిని కాపాడటం, సిపిఆర్, తదితర అంశాలపై శిక్షణ, అవగాహనతో మాక్ డ్రిల్ నిర్వహించినట్లు తెలిపారు.

## జాతీయ క్రీడలకు ఎంపికైన విద్యార్థులు.. అభినందించిన ప్రిన్సిపాల్...

**నక్కపల్లి, నవంబర్, 19, ప్రభాతవార్త**



నక్కపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలకు చెందిన విద్యార్థులు జాతి స్థాయిలో జరిగే హాకీ క్రీడలకు ఎంపిక అయ్యారు. నక్కపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థినీ విద్యార్థులు తూర్పుగోదావరి జిల్లా కాకినాడలో జరిగిన జిల్లా స్థాయిలో అండర్ 19 హాకీ పోటీలో అనకాపల్లి జిల్లా తరఫున విజయం సాధించి అందులో ప్రతిభ దక్కించుకున్నారు. ఈ మేరకు విజయం సాధించిన విద్యార్థులైన పూజిత, మణికంఠ ,అనిల్, సత్యా, విద్యార్థులు ఆంధ్ర ప్రదేశ్ తరఫున జాతీయ స్థాయికి ఎంపికయ్యారని కళాశాల ప్రిన్సిపాల్ కె.శ్రీదేవి తెలిపారు. ఎంపికైన విద్యార్థులను ప్రిన్సిపాల్ తో పాటు అధ్యాపకులు అభినందించారు. విద్యతోపాటు క్రీడలు కూడా అవసరమని ప్రోత్సహిస్తూ ఇదే తరహాలో వచ్చే సంవత్సరం కూడా మంచి ప్రతి కనబరుస్తారని కళాశాల విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు.

## వామలింగేశ్వర ఆలయంలో ఆరుద్ర నక్షత్రం పురస్కరించుకొని ప్రత్యేక హోమాలు పూజలు




**మాకవరపాలెం నవంబర్, 19, ప్రభాతవాం**

మాకవరపాలెం మండలం పైడిపాల జంక్షన్లో వేంచేసిన శ్రీశ్రీశ్రీ ఉమా వామలింగేశ్వర స్వామి ఆలయంలో దేవ దేవ మహాశివుని జన్మనక్షత్రమైన ఆరుద్ర నక్షత్రం పురస్కరించుకొని ప్రత్యేక హెూమ కృతులు నిర్వహించారు. ఈ మేరకు తెల్లవారుజాము నుంచే పూజాది కార్యక్రమాలు ఆలయ ప్రధాన అర్చకులు దొరబాబు స్వామి ఆధ్వర్యంలో ప్రత్యేక హెూమాలు కుంకుమ పూజలు నిర్వహించారు. వామలింగేశ్వరుని ప్రత్యేక మండపము ఏర్పరిచి సుమారు 300 మంది భార్యాభర్తల జంటలతో పూజా కృతులు నిర్వహించారు. ముందుగా గణపతి పూజ రుద్రహెూమం లక్ష బిల్వపత్రిక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్న ఈ కార్యక్రమంలో ఇతర ప్రాంతాల నుంచి ప్రత్యేకంగా ఆహ్వానించిన వేద పండితుల మంత్రోచ్చణలు నడుమ ప్రతేకపూజలు నిర్వహించారు. వామలింగేశ్వరుని ఆలయం లోపల,బయట గత రెండు రోజులుగా రకరకాల పూలతో ఆలయాన్ని సర్వాంగా సుందరంగా అలంకరించారు. మాకవరపాలెం గ్రామానికి చెందిన మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని అలంకరణ కార్యక్రమం పాల్గొన్నట్లు అర్చక స్వాములు దొరబాబు స్వామి తెలియజేశారు. పూజా పాల్గొన్న భార్యాభర్తల జంటలతో పార్వతీ పరమేశ్వరుల కళ్యాణ మహెూత్సవాన్ని నిర్వహించారు. ఆలయము లోపల ప్రత్యంగా ఏర్పాటు చేసిన మండపములో కేవలం పురుషులతో మాత్రమే హెూమ కృతులు చేయించారు. కార్తీకమాసం ఆరుద్ర నక్షత్రం కావడంతో భక్తులు ఆధ్యాత్మికత మరింత శోబిల్లింది.కార్యక్రమంలో భాగంగా వామలింగేశ్వర ఆలయ ప్రాంగణంలో సాయంత్రం భారీ అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించారు. మంగళ తెల్లవారుజాము నుంచి రామలింగేశ్వర ఆలయంలో జరుగుతున్న ఆధ్యాత్మిక శోభా కార్యక్రమంలో మహిళలకు పురుషులు అధిక సంఖ్యలో పాల్గొని,మహా శివునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. దీంతో ఆలయ ప్రాంగణం తో పాటు చుట్టుపక్కల గ్రామాల సైతం ఆధ్యాత్మిక శోభ పెల్లుబుక్కింది.

## వ్యాపారులు భద్రతా అంశాలు పాటించాలి.. ఎస్ఐ తారకేశ్వరరావు

**గొలుగొండ నవంబర్, 19, ప్రభాతవార్త**



వ్యాపారస్తులు దుకాణాలు వద్ద భద్రత అంశాలను పాటించాలని కృష్ణాదేవిపేట ఎస్ఐ టారకేశ్వరరావు సూచించారు. ఏ ఎల్ పురం వర్తక సంఘం సభ్యులతో స్టేషన్ లో ఏర్పాటుచేసిన సమావేశంలో పలు సూచనలు సలహాలు అందజేశారు. దుకాణాల సముదాయం వద్ద సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని, సాయంత్రం వేళల్లో వ్యాపారం ముగించే సమయంలో తాళాలు ఒకటికి రెండుసార్లు సరిచూసుకోవాలన్నారు. అలాగే దుకాణాల చుట్టుపక్కల గాని ఎదురుగా గాని ఎవరైనా కొత్త వ్యక్తులు, పరిచయం లేని వ్యక్తులు సంచరిస్తే గుర్తించి స్టేషన్ కు తెలియజేయాలన్నారు. ప్రస్తుతం సైబర్ క్రైమ్ మోసాల పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని బ్యాంకు వివరాలు ఎవరికీ తెలియజేయవద్దని అన్నారు. బహుమతులు గెలుచుకున్నారు ఓటీపీ చెప్పమని ఫోన్ చేసే వారి పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. 1930 నెంబర్ కు వెంటనే సమాచారం ఇవ్వాలని అన్నారు. సోమవారం నిర్వహించే వారం సంత రోజు దుకాణాల ఎదుట వాహనాలు నిలిచిపోకుండా చూసుకోవాలన్నారు. ట్రాఫిక్ సమస్య తలెత్తుతుందని తెలిపారు. ముఖ్యంగా గంజాయి అక్రమ రవాణాపై ఇటువంటి సమాచారం తెలిసిన వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్లో సమాచారం ఇవ్వాలని కోరారు. అనంతరం వ్యాపార సంఘం సభ్యులు కూడా తమ ఇబ్బందులను, తాము ఎదుర్కొంటున్న సమస్యలపై ఎస్సై కు తెలియజేశారు. పరస్పరం సహాయ సహకారాలు అందించుకుందామని సీసీ కెమెరాలు ఏర్పాటుకు సహకరిస్తామని వర్తక సంఘం సభ్యులు హామీ ఇచ్చారు.

## ఇందిరాగాంధీకి గ్రంథాలయంలో ఘన నివాళి



**మాకవరపాలెం నవంబర్, 19, ప్రభాతవార్త**

మేజర్ పంచాయతీ మాకవరపాలెం శాఖ గ్రంథాలయంలో దవంగత మాజీ ప్రధాని భారతరత్న ఇందిరా గాంధీ జన్మదిన సందర్భంగా ఆమె చత్రపతి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ మేరకు మంగళవారం మాకవరపాలెం రామాలయ వద్ద ఉన్న శాఖ గ్రంథాలయంలో ఇందిరా గాంధీ జన్మదిన వేడుకలు నిర్వహించారు. శాఖా గ్రంథాల అధికారి వి. చంద్రకళ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో మాకవరపాలెంకు చెందిన పలువురు మహిళలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్వర్గీయ ఇందిరా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా గ్రంథాలయాధికారి చంద్రకళ మాట్లాడుతూ భారతరత్న గ్రహీత మాజీ ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ జన్మదిన సందర్భంగా ఆమెను గుర్తు చేసుకోవడం భారతీయులుగా మనం గర్వించాలన్నారు. భారత దేశ అభివృద్ధికి ఎన్నో సంస్కరణల ప్రవేశపెట్టిన మహిళా ప్రధానిగా ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలుస్తారన్నారు. మహిళా ప్రధాని చిత్రపటానికి మహిళా సంఘ అధ్యక్షురాలు రత్నమాల చేతుల మీదుగా పూల మాల అలంకరించారు. 57వ గ్రంథాలయ దినోత్సవంగా మహిళలచే మ్యూజిక్ చైర్, క్యారమ్స్ పోటీలు నిర్వహించి విజేతలను అభినందించారు.

## వైసీపీ అధినేత జగన్ కలిసిన ఎంపీపీ బోదుపు గోవిందు..

**ఎలమంచిలి, నవంబర్, 19, ప్రభాతవార్త**



వైసిపి పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని తాడేపల్లి పార్టీ ప్రధాన కార్యాలయంలో మంగళవారం ఎంపీపీ బోదుపు గోవిందు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా అధినేత జగన్మోహన్ రెడ్డి బోధపు గోవిందు తో పార్టీ క్రింది స్థాయి నాయకులు కార్యకర్తలకు అందుబాటులో ఉండాలని వాటికి తోడుగా ఉండాలని సూచించారు. పార్టీ బలోపేతానికి సమిష్టిగా కృషి చేయాలని సూచించారు. పార్టీలను కార్యకర్తలకు ఏ కష్టం వచ్చిన తాను అండగా ఉంటానని తెలిపారని అన్నారు.




## ఘనంగా నాగులాపల్లి శూలాల మహోత్సవం

**అనకాపల్లి, నవంబర్, 19, ప్రభాతవార్త**



నాగులాపల్లి శ్రీ సాంబమూర్తి శూలాల మహెూత్సవం సోమవారం రాత్రి ఘనంగా జరిగింది. పలు రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు ఈ ఉత్సవంలో పాల్గొన్నారు. ఉత్సవాన్ని తిలకించడానికి భారీ స్థాయిలో ప్రజలు తరలివచ్చారు. విశాఖ జిల్లా దేవాంగ సంక్షేమ సంఘం నాయకులు ఉప్పు సత్యనారాయణ, మావూరి రామారావు, ఎర్ర మాధవకృష్ణ, కాలేపు శివ, తదితరులు ఉత్సవానికి హాజరై ఆలయ కమిటీ వారికి శ్రీ చౌడేశ్వరి అమ్మవారు, దేవాల మహర్షి సమేత చిత్ర పటాలను అందించారు. ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించిన ఆలయ కమిటీ ని ప్రత్యేకంగా అభినందించారు. గ్రామంలో ప్రతి వీధిలో భారీ స్టేజ్ ప్రోగ్రాం లు జరిగాయి. గ్రామం మొత్తం విద్యుత్ అలంకరణలతో ధగ ధగ లాడింది. ఎటువంటి అవాంచనీయ ఘటనలు జరుగకుండా పెద్ద సంఖ్యలో పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

### బహిరంగ మలవిసర్జన సామాజిక దురాచారం..

## ప్రతి ఇంటికీ మరుగుదొడ్డి ఉండాలి ..

### ఎండిఓ దెందుకూరి సీతారామరాజు



**నక్కపల్లి, నవంబర్, 19, ప్రభాతవార్త**



ప్రతి ఇంటికి మరుగుదొడ్లు నిర్మించుకోవాలని, ప్రస్తుతం ఉన్న మరుగుదొడ్లు వినియోగించాలని, బహిరంగ మలవిసర్జన నివారించాలని ఎండిఓ దెందుకూరి సీతారామరాజు కోరారు . ప్రపంచ మరుగుదొడ్ల దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం మండలంలోని పలు సచివాలయాల పరిధిలో ప్రజలకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. డిఎల్ పురం గ్రామంలో ప్రపంచ మరుగుదొడ్ల దినోత్సవం, చేతులు శుభ్రం చేసుకునేందుకు సంబంధించిన పోస్టర్లను విడుదల చేసారు. ఈ సంధర్బంగా జిల్లా జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రభుత్వ ఉద్యోగులు ఆయా కార్యాలయాలు పరిధిలో ప్రతిజ్ఞ నిర్వహించారు. వేంపాడు, డియల్ పురం, నక్కపల్లి లలో జరిగిన కార్యక్రమంలో సీతారామరాజు మాట్లాడుతూ బహిరంగ మలవిసర్జన సామాజిక దురాచారమని, పర్యావరణం, ఆరోగ్యాన్ని కాపాడేందుకు వాటిని నివారించాలన్నారు. బహిరంగ మలమూత్ర విసర్జన, అపరిశుభ్ర వాతావరణం వల్ల నీరు కలుషితమై డయేరియా వంటి వ్యాదులు ప్రబలి ఆరోగ్యం దెబ్బతింటున్నదని, వైద్యం కొరకు డబ్బు ఖర్చు పెడుతున్నామని తెలిపారు. ఒక్కసారి ఆరోగ్యం దెబ్బతింటే అది వ్యక్తి ఉత్పాదకతను తగ్గిస్తుందని, కుటుంబం ఆర్థిక యిబ్బందులు పడుతుందని ఆమె తెలిపారు. వ్యక్తిగత పరిశుభ్రత పాటించడం కూడా ముఖ్యమని మరుగుదొడ్డి వినియోగించిన పిదప చేతులు సబ్బుతో శుభ్రంగా కడుగుకోవాలన్నారు. పాఠశాలలలో విద్యార్థులకు బోజన సమయంలో చేతులు కడుగుకొనేలా చర్యలు తీసుకోవాలని, వారికి చిన్న వయస్సునుండే వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన కల్పించాలని తెలిపారు. మరుగుదొడ్లను సామాజిక గౌరవం కోసం ఉపయోగించాలని, ఆడపిల్లలు, మహిళలు మరుగుదొడ్లను ఉపయోగించడం సురక్షితమని ఆమె అన్నారు. కొత్త మరుగుదొడ్ల మంజూరుకు, సామూహిక మరుగుదొడ్లకు రిపేర్లు, వినియోగానికి చర్యలు గ్రామీణ నీటి సరఫరా విభాగం బాధ్యత తీసుకుంటుందని ఆర్డబ్ల్యూఎస్ జేఈ నాగభూషణం చెప్పారు. చేతులు కడుక్కోవడాన్ని క్రమం తప్పకుండా పాటించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఇంచార్జ్ ఈవోపీఆర్డీ మజ్జి శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రపంచ మరుగుదొడ్ల దినోత్సవంలో భాగంగా హమారా సౌచాలయ్ %- % హమారా సమ్మాన్ నినాదంతో ప్రచారాన్ని మానవ హక్కుల దినోత్సవం, డిసెంబర్ 10వ తేదీ వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు. కొత్త మరుగుదొడ్ల మంజూరు విషయమై పలు వివరాలు తెలియజేశారు, అనంతరం గ్రీన్ అంబాసిడర్ ను సర్పంచ్ లు ఏడిద నూక రత్నం, కిల్లాడ కృష్ణ, ఉప సర్పంచ్ అయినంపూడి అప్పలరాజు, పిఏసిఎస్ మాజీ అధ్యక్షులు అయినంపూడి బంగారు రాజు (మణిరాజు) ల ఆధ్వర్యంలో కార్యదర్శి నరసింహ రావు, మజ్జి శ్రీనివాసరావు, నక్కపల్లి కార్యదర్శి మూర్తి ల సమక్షంలో ఎండిఓ దెందుకూరు సీతారామరాజు ల చేతుల మీదుగా ఘనంగా సత్కరించారు. గ్రామీణ నీటి సరఫరా విభాగం ,ఇంజనీరింగు సిబ్బంది వెలుగు ఏపీఎం శ్రీనివాసరావు, మండల కో-ఆప్షన్ సభ్యులు లొడగల చందర్రావు,ఎంపీటీసీ సభ్యులు కొండ్ర కాసులు, గింజల లక్ష్మణరావు, ఏడిద సూరి నారాయణ ఉన్నారు.

## ప్రపంచ టాయిలెట్స్ డే...

### పారిశుద్ధ్య కార్మికులను సన్మానించిన ఎంపీడీవో

**గొలుగొండ నవంబర్, 19, ప్రభాతవార్త**



అంతర్జాతీయ మరుగు మరుగుదొడ్ల దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలో ఎంపీడీవో మేరీ రోజ్ ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. వ్యక్తిగత మరుగుదొడ్లను ప్రతినిత్యం వినియోగించాలని తద్వారా కలుషితాన్ని నిరోధించవచ్చు అన్నారు. ప్రతి ఇంటి వద్ద మరుగుదొడ్లు తప్పనిసరిగా ఉండాలని వినియోగంతోటే ఆరోగ్యమన్నారు. మరుగుదొడ్లను ఎలా వినియోగించాలో వాటిని వ్యక్తిగత పరిశుభ్రతతో ఎలా ఉంచాలో వివరించారు. అనంతరం సమావేశ మందిరంలో మరుగుదొడ్లు వినియోగంపై గ్రామాల్లో విస్తృతంగా ప్రచారం జరగాలని సూచించారు. బహిరంగ ప్రదేశాలను పాడు చేయవద్దని ఎందుకు అవగాహన కల్పించాలన్నారు. అలాగే కొత్తగా మరుగుదొడ్లు నిర్మించుకునేవారు స్థానిక పంచాయతీ కార్యాలయానికి సంప్రదించాలని ఎంపీడీవో తెలియజేశారు. అనంతరం పారిశుద్ధ్య కార్మికులు ధారబాబును ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఏపిఎం కరుణానిధి, ఆర్ డబ్ల్యు ఎస్ ఇన్చార్జి ఏఈ రాహుల్, ఈ ఓ పీ ఆర్ డి శ్రీనివాసరావు తోపాటు, మాధవరావు, పంచాయతీ కార్యదర్శులు, పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## గ్రంథాలయాల ప్రాముఖ్యత గురించి తెలుసుకోవాలి...

### విద్యార్థులకు రంగవల్లుల పోటీలు

**గొలుగొండ నవంబర్, 19, ప్రభాతవార్త**



విద్యార్థులు గ్రంథాలయాల ప్రాముఖ్యత గురించి తెలుసుకోవాలని మాజీ గ్రంథాలయం విశ్రాంతి ఉద్యోగి త్రిమూర్తులు అన్నారు. ముందుగా మాజీ భారత ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ 107వ జయంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా స్మరించారు. గ్రంథాలయ వారోత్సవముల సందర్భంగా ముఖ్యఅతిథిగా పాల్గొని గ్రంథాలయాల ప్రాముఖ్యతపై విద్యార్థులకు వివరించారు. గ్రంథాలయాలను విజ్ఞాన భాండాగారాలుగా విద్యార్థులు భావించాలన్నారు. ఎన్నో చరిత్రలకు, కథలకు గ్రంథాలయాల్లో విజ్ఞానం అందించే పుస్తకాలు సాక్షాలు గాని నిలుస్తాయి అన్నారు. మహిళా దినోత్సం,రంగవల్లులు పోటీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చోద్యం, జోగంపేట. కేజీబీవీ పాఠశాలల నుండి బాల, బాలికలు పాల్గొన్నారు. వివిధ పాఠశాల నుండి ఉపాధ్యాయులు కేజీబీవీ రవణమ్మ, జోగంపేట హైస్కూల్ ఉపాధ్యాయులు బాబురావు, అప్పారావు, చోద్యం హైస్కూల్ ఉపాధ్యాయులు రాజుగారు పాల్గొన్నారు. గ్రంథాలయ అధికారి రాజబాబు ఆధ్వర్యంలో కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు.



# వరిలో రెల్లరాల్చే పురుగు ఉధృతి..!

## గంగవరం, కొయ్యూరు 'పొలం పిలుస్తుంది'లో ఏవో ఉమాదేవి

కొయ్యూరు, నవంబర్ 19, ప్రభాతవార్త

ప్రస్తుతం వరిలో తెల్ల రాల్చే పురుగు ఉధృతి అధికంగా ఉందని, దీని నివారణకు రైతులు చొరవచూపా లని మండల వ్యవసాయాధికారిణి ఉమాదేవి సూచించారు. మంగళవారం మండలంలోని గంగవరం, కొయ్యూరు గ్రామాలలో స్థానిక రైతులతో కలిసి 'పొలం పిలుస్తుంది' కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారిణి ఉమాదేవి క్షేత్రస్థాయిలో వరి పొలాలను పరిశీలించారు. దీనిలో భాగంగా పొలాలకు రెల్లరాల్చే పురుగు ఉధృతి ఎక్కువగా ఉందని గుర్తించారు. అదేవిధంగా దీని నివారణ కొరకు రైతులు మోనోక్రోటోపాస్ లేదా ప్రోపనోపాస్ 400 ఎంఎల్ ఒక ఎకరానికి పిచికారి చేయాలని, వీలైతే రైతులు ముందుగా ఒక తడి పెట్టినట్లయితే తద్వారా భూమిలో ఉన్నటువంటి పెద్దపురుగులన్నీ కూడా బయటకు వస్తాయని, అప్పుడు మందు పిచికారి చేస్తే, ఈ పురుగు ఉధృతిని సులభంగా నివారించవచ్చునని రైతులకు సూచించారు. కాగా రైతులకు వ్యవసాయ శాఖ ద్వారా అందించినటువంటి సంక్షేమ కార్యక్రమాల గురించి కూడా వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, రైతులు, సంబంధిత రైతు సేవ కేంద్రం సిబ్బంది విహెచ్ఏ ప్రభాకర్, అగ్రికల్చర్ అసిస్టెంట్ రూప తదితరులు పాల్గొన్నారు. ఇదిలా ఉండగా ఈనెల 20న బుధవారం మండలంలోని ఆడాకుల, కొమ్మికలలో పొలం పిలుస్తుంది కార్యక్రమాలు నిర్వహించనున్నట్టు ఏవో తెలిపారు.

# మరుగుదొడ్లతోనే ఆరోగ్య మనుగడ



కొయ్యూరు, నవంబర్ 19, ప్రభాతవార్త

ప్రస్తుత సమాజంలో ప్రతి ఒక్కరు విధిగా మరుగుదొడ్లను వినియోగించాలని, మరుగుదొడ్ల వినియోగంతోనే ఆరోగ్య మనుగడ ఆధారపడి ఉందని ఎంపీడీవో ప్రసాద్ అభిప్రాయ పడ్డారు. మంగళవారం జాతీయ మరుగుదొడ్ల దే సందర్భం గా మండలంలోని 23 గ్రామ సచివాలయాల పరిధిలో మరుగుదొడ్ల వినియోగంపై అవగాహన ర్యాలీలు నిర్వహించారు. ఇందులో భాగంగా రాజేంద్రపాలెంలో కార్యదర్శి మౌనిక కమల, మహిళా పోలీస్ భవాని, ఇంజనీరింగ్ అసిస్టెంట్ రాగ సుధా, సచివాలయ ఏఎన్ఎం రాజి తదితరుల ఆధ్వర్యంలో విద్యార్థులతో కలిసి నిర్వహించిన ర్యాలీలో వెలుగు ఏపిఎం సాధన, సిబ్బందితో కలిసి ఎంపీడీవో ఎస్ కేవి ప్రసాద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ– రోజురోజుకు జనాభా పెరుగుతున్న వేళ బహిరంగ మలవిసర్జన పరిసరాల పరిశుభ్రతకు భంగం కలిగిస్తుందన్నారు. కాగా మండలంలోని కొయ్యూరు, బట్టపనుకుల తదితర అన్ని గ్రామ సచివాలయాల్లో ఈ ర్యాలీలు నిర్వహించారు.

# ఎటపాక నూతన ఎంపీడీవోనుకలిసిన ప్రజా ప్రతినిధులు..

ఎటపాక, నవంబర్ 19, ప్రభాతవార్త



స్థానిక ఎంపీడీవోగా బాధ్యతలు చేపట్టిన ఈ ప్రేమ్ సాగర్‌ని, గుండాల ఎంపీటీసీ గొంగడి వెంకటరామి రెడ్డి, పురుషోత్తపట్నం సర్పంచ్ బుద్ధా ఆదినారాయణ, మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. గతంలో కూనవరం మండలంలో ఎంపీడీవోగా విధులు నిర్వహి స్తుండగా ప్రస్తుతం ఎటపాక మండలం ఎంపీడీవోగా పూర్తిస్థాయి బాధ్యతలు చేపట్టారు. ఎటపాక మండలంలో ఉన్న సమస్యలను పూర్తిస్థాయిలో పరిష్కరించి మండలాన్ని అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని ఈ సందర్భంగా తెలిపారు.

# ఉన్నత పాఠశాలల్లో పనివేళల మార్పు తగదు

కొయ్యూరు, నవంబర్ 19 ప్రభాతవార్త



ఉన్నత పాఠశాలల్లో పనివేళల్లో మార్పు చేయా లని ప్రభుత్వం భావిస్తోందని, అది అసమంజ సమని, ప్రస్తుతం కొనసాగుతున్న విధంగానే కొనసాగించాలని పి.ఆర్.టి.యు మండల శాఖ డిమాండ్ చేసింది. మంగళవారం మండలంలోని కొంమ్మికలో సమావేశమైన ఉపాధ్యాయులు ఈ మేరకు డిమాండ్ చేశారు. ఉన్నత పాఠశాలల్లో పని వేళల్లో మార్పు విద్యార్థులపై తీవ్ర ఒత్తిడిని పెంచి, వారి అభ్యసనా, సామర్థ్యాలను దెబ్బతీస్తుందన్నారు. ఉన్నత పాఠశాలలు రోజుకి ఏడు గంటలపాటు పనిచేస్తు న్నాయని, కొఠారి కమిషన్ సూచనలకు అనుగుణంగా ప్రస్తుత పనివేళల్ని యధావిధిగా కొనసాగించాలని కోరారు. దూర ప్రాంతాల నుండి రాకపోకలు సాగించే విద్యార్థులపై ఈ కొత్త విధానం తీవ్ర ప్రభావాన్ని చూపుతుందన్నారు. అలాగే ఉన్నత పాఠశాల సిలబస్‌పై శాస్త్రీయ అధ్యయనం చేసి, తగ్గించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని వారు అభిప్రాయపడ్డారు. వర్క్ బుక్‌ను కూడా తగ్గించాలన్నారు. లీడర్షిప్ ట్రైనింగ్‌లో ఎదురవుతున్న ఇబ్బందులు తొలగించాలని, యాప్ల భారం, ఆన్లైన్ పనులు తదితర బోధనేతర పనుల నుండి ఉపాధ్యాయులను తప్పించాలని పిఆర్‌టియు గౌరవ అధ్యక్షులు కుంచె మురళి, అధ్యక్షులు వేంపాటి తలుపులు, ప్రధాన కార్యదర్శి గోరా పంతులు, అసోసియేట్ అధ్యక్షులు నేతల నారాయణరావు, వేంపాటి వరహాల బాబు, పి.గోపాలకృష్ణ, ఎన్.బంగారు పాప తదితరులు ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు.

# రాష్ట్ర స్థాయి వాలీబాల్ పోటీలకు బొర్నగూడెం ఆశ్రమ విద్యార్థి ఎంపిక

రాజవొమ్మంగి, నవంబరు 19, ప్రభాతవార్త



రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు రాజవొమ్మంగి మండలం బొర్న గూడెం గిరిజన సంక్షేమ ఆశ్రమోన్నత పాఠశాల ప్రదానోపాధ్యా యులు ఎస్.రమేష్ బాబు తెలిపారు. 18న రంపచోడవరం ఐ.టి.డి.ఏ స్థాయిలో బిర్సాముండ జయంతి సందర్భంగా నిర్వహిం చిన పోటీల్లో ఎంపికైన తొమ్మిదోతరగతి చదువుతున్న మోడిద సత్యనారాయణ ఎంపిక కాగా రాష్ట్రస్థాయి పోటీలకు విశాఖపట్నం వెళుతున్నట్లు వ్యాయామ ఉపాధ్యాయులు జి.ధర్మరాజు అన్నారు. విద్యార్థిని మోడిద సత్యనారాయణకు పాఠశాల ఉపాధ్యాయులు బోదారపు కృష్ణ, కోటేశ్వరరావు, వరప్రసాద్, గంగన్నదొర, విజయ బాబు, వార్డెన్ విశ్వనాథరెడ్డి, రాఘవ, ఉపాధ్యాయ సిబ్బంది అభినందనలు తెలియజేశారు.

# రాజవొమ్మంగిలో ప్రపంచ మరుగుదొడ్లు దినోత్సవం

రాజవొమ్మంగి, నవంబరు 19, ప్రభాతవార్త



రాజవొమ్మంగిలో మంగళవారం ప్రపంచ మరుగు దొడ్డు దినోత్సవ కార్యక్రమం ఎంపీడీఓ లోకుల యాదగిరేశ్వర రావు ఆధ్వర్యంలో నిర్వహించారు. మండలస్థాయి అధికా రులు దళితవాడలో ఇంటింటా తిరిగి మరుగుదొడ్డు ఆవ శ్యకతను వివరించారు. మరుగుదొడ్డను నిత్యం కాలకృ త్యాలకు వినియోగించి పిదప 10 లీటర్ల నీటిని మరుగుదొడ్డు శుభ్రతకు వినియో గించాలని ఎంపీడీఓ యాదగిరేశ్వరరావు ప్రజలకు అవగాహనను కల్పించారు. సెప్టిక్ ట్యాంక్‌ను ఎప్పటి కప్పుడు శుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. రోజూ కాలకృత్యాలు అయిన తరువాత చేతులను పరిశుభ్రంగా కడుగుకొనే పద్దతిపై సి.డి.పి.ఓ దేవమణి అవగాహనను కల్పించారు. ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఎంపీడీఓ అన్నారు. ఎంపీడీఓ లోకుల యాదగిరేశ్వర రావు, ఏపి.ఓ సురేష్ కుమార్, వెలుగు ఏ.పి.ఎం రామాంజనేయులు, సి.డి.పి.ఓ ఎల్.దేవమణి, ఆర్.డబ్ల్యు.ఎస్.ఏ.ఇ సీతారాం నాయక్, పంచాయతీ గ్రేడ్.5 కార్యదర్శి శివప్రసాద్, వెలుగు సిసి రాజు, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

# ప్రజలకు ప్రభుత్వానికి వారధులు పాత్రికేయుల పాత్ర కీలకం

పాడేరు,నవంబర్19, ప్రభాతవార్త



ఆదివాసి విలేకరుల పరిరక్షణ సంక్షేమ సేవా సంఘం అల్లూరి జిల్లా కేంద్రంలో నూతన కార్యాలయం ఐటిడిఏపిఆర్ఓ రాములు చేతుల మీదుగా లాంఛనంగా సోమవారం ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ పాత్రికేయులువార్తలు సేకరించడమే కాకుండాసమాజ సమాజం మార్పుకు ఆదివాసి విలేకరుల పరిరక్షణ సంక్షేమ సేవా సంఘం ఏర్పాటు చేయడం అభినందనీయం అన్నారు.సమాజ మార్పుకు పాత్రికేయుల పాత్ర ఎంతో అవసరం అన్నారు. పాత్రికే యుల సంక్షేమం కోసం అందరూ కలిసికట్టుగా కృషి చేయాలని ఆయన చెప్పారు. ప్రజ సమస్యలపైపాత్రికేయుల పాత్ర ఎంతో కీలకమన్నారు. అన్ని మండలాల్లో పాత్రికేయులఐక్యత మరింత ప్రతిష్టంగా ఉండాలన్నారు. సమాజంలోన్న సేవాభావంతో స్వచ్ఛందంగాపనిచేస్తున్న పాత్రికే యుల హక్కులు చట్టాల పరిరక్షణకు అందరూ కృషి చేయాలి అన్నారు. ఈ సందర్భంగా సంఘ అధ్యక్ష కార్యదర్శులు టి.మహేష్, కె.కృష్ణారావు మాట్లాడుతూ గిరిజన ప్రాంతంలో పాత్రికేయ రంగంలో పని చేస్తున్న పాత్రికేయుల హక్కులు చట్టాలపై మా వంతు కృషి చేస్తామన్నారు. దసబ్దాల కాలం నుండి పాత్రికేయ రంగంలో నమ్మి పనిచేస్తున్న వారందరికీ అన్ని రకాల ప్రభుత్వ రాయితీలు అందే అందుకు మా వంతు పనిచేస్తామన్నారు. పాత్రికేయుల పిల్లల విద్య ప్రమాణాలు మెరుగుపరిచేందుకు 50 శాతం రాయితీ ఇల్లు స్థలాలు ప్రమాద బీమా అమలు చేసేవిధంగా సంబంధిత అధికారులు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి మా వంతు కృషి చేస్తామన్నారు. త్వరలో రాష్ట్రవ్యాప్తంగా గిరిజన ప్రాంతంలో ఉన్న పాత్రికేయుల సంక్షేమం కోసం మండలాల వారీగా నూతన కార్యవర్గాలు ఏర్పాటుచేసి అల్లూరి జిల్లా కేంద్రం పాత్రికేయులకు కీలక పాత్ర వహించనున్నట్లు వారు తెలిపారు. అనంతరందుప్పట్లు చీరలు పంపిణీ చేశారు. సంఘ సభ్యులు పిఆర్ఓ రాములకి సెల్యూట్ సత్కరించారు.ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్ట్ సామంతుల అల్లూరి జిల్లా ప్రెసిడెంట్ సూర్యారావు,సీనియర్ జర్నలిస్ట్ నాగరాజు,ఐ టి డి ఏ కెమెరామెన్ బహదూర్, ఏపిటిఆర్ఏ నాయకులు దుర్గారావు, దేవుడు బాబు, జనపరెడ్డి రమణ, సునీల్, రామచంద్ర రావు,ఆనంద్, అల్లూరి విలేకర్ల సంఘం నాయకులు ప్రేమ్ కుమార్, రామకృష్ణ, డేవిడ్ రాజ్, ఆదివాసి విలేకరుల పరిరక్షణ సంక్షేమ సేవా సంఘం నాయకులు సీనియర్ పాత్రికేయులు గండేరు పారితోషం, హర్ష జనపరెడ్డి, కోటేశ్వరరావు రాజ్ న్యూస్ జర్నలిస్ట్ అగతబలిది రాజారావు, మిన్న నాయక్,పాంగి లక్ష్మేశ్వర రావు,పాంగి రాంబాబు, చుంచు రాజు, విలేకరులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రత్యేక ఆధార్ క్యాంప్‌లు సద్వినియోగం చేసుకోండి

పాడేరు, నవంబర్18, ప్రభాతవార్త

గ్రామ,వార్డు సచివాలయ శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 19వ తేదీ నుండి 22 వ తేదీ వరకూ(4 రోజులు) మరియు 26వ తేదీ నుండి 29వ తేదీ వరకూ(4 రోజులు) ఏర్పాటు చేస్తున్న ప్రత్యేక ఆధార్ క్యాంప్‌లు సద్వినియోగం చేసుకోవాలని గ్రామ సచివాలయాల జిల్లా నోడల్ అధికారి పి.ఎస్.కుమార్ కోరారు. ఈ విడతలో గిరిజన సంక్షేమ శాఖ, మహిళా శిశు సంక్షేమ శాఖ, అనాధ శరణాలయాలకు ప్రాధాన్యత ఇచ్చి, ఆధార్ కార్డు లేని వారికి నమోదు చేయించడానికి కృషి చేయాలన్నారు. అంగన్వాడీ సిబ్బంది ప్రత్యేక శ్రద్ధ వహించి, ఆధార్ కార్డు లేని 0 నుండి 6 సం.ల పిల్లలకు తప్పనిసరిగా ఆధార్ కార్డు నిమిత్తం నమోదు చేయించాలని సూచించారు. ఆధార్ కార్డు లేని పిల్లల జాబితాలను మహిళా శిశు సంక్షేమ శాఖ ద్వారా అంగన్వాడీ కార్యకర్తలకు అందచేయడం జరుగుతుందని తెలిపారు. ఆధార్ నమోదుతో పాటు, బయోమెట్రిక్ అప్డేట్స్, డాక్యుమెంట్స్ అప్డేట్ చేయించుకోవచ్చని తెలియచేసారు.

# ఇళ్లనిర్మాణానికి స్థలాలు ఉన్నా అభ్యంతరాలతో జాప్యం అంటూ గిరిజనులు అర్జీ



రాజవొమ్మంగి, నవంబరు 19, ప్రభాతవార్త

ప్రభుత్వ పథకంలో మంజూరైన ఇళ్ళు నిర్మించుకోవ డానికి స్థలాలు ఉన్నా ప్రస్తుత స్థల హక్కుదారుడు అభ్యంతరం వల్ల ఇల్లు నిర్మించుకోలేక పోతున్నామని కొత్తపూదేడు గ్రామానికి చెందిన జర్తా రాజబాబు, కొత్తూరు సత్యనారాయణ, వంతల వెంకటేశ్వర్లు, వెలుసూరి వెంకటరమణ, కొత్తూరు చిన్నబ్బాయి, గ్రామస్తులు, మండల తహసీల్దారు అల్లు సత్యనారా యణకు అర్జీని ఇచ్చారు. అర్జీలో వివరాలు ఇలా ఉన్నాయి. కొత్త పూదేడు గ్రామం1964 సం.లో ఏర్పాటుకు గ్రామానికి చెందిన వేమా వెంకయ్యమ్మ అనే మా గిరిజన మహిళ వద్ద సర్వే నెంబర్ 10/2 లో భూమిని కొనుగోలు చేసి ఇళ్ళు కట్టుకొని గ్రామంగా ఏర్పాటు జరిగిందని జర్తా రాజు అన్నారు. కానీ నూతనంగా ఇల్లు నిర్మాణాలకు స్థలం ఉన్నా వెంకయ్యమ్మ ముదు మనుమడు అభ్యంతరం వల్ల ఇళ్ల నిర్మాణాలు ఆగిపోయాయని అర్జీలో పేర్కొన్నారు. గ్రామంలో విచారణ జరిపి సమస్యను పరిష్కరిస్తానని తహసీల్దారు అన్నారు. తహసీల్దారు అల్లు సత్యనారాయణ, జర్తా రాజబాబు, కొత్తూరు సత్యనారాయణ, వంతల వెంకటేశ్వర్లు, వెలుసూరి వెంకటరమణ, కొత్తూరు చిన్నబ్బాయి, గ్రామస్తులు పాల్గొన్నారు.

# కొమరాపురంలో టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమం



రాజవొమ్మంగి, నవంబరు 19, ప్రభాతవార్త

కొమరాపురం గ్రామంలో మంగళవారం తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం మండల టిడిపి పార్టీ కార్యదర్శి, మండల క్లస్టర్ ఇన్‌చార్జ్, ముప్పన కేశవ్ అధ్యక్షతన జరిగింది. సభ్యత్వ నమోదు చేసు కోవడం వలన కలిగే ప్రయోజనాలు ప్రతి ఒక్కరికీ తెలియ చేయడం జరిగింది. మండల క్లస్టర్ ఇన్‌ఛార్జి ముప్పన కేశవ్, సీనియర్ నాయకులు వరుపుల రాధాకృష్ణ, బూత్ ఇంఛార్జి చింతల దేవుడు, వెంకటరమణ, విజయ్, ప్రకాష్, లోవయ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

# జిసిసి చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్‌కు అభినందనలు

పాడేరు,నవంబర్19, ప్రభాతవార్త



గిరిజన సహకార సంస్థ నూతన చైర్మన్‌గా భాధ్యతలు చేపట్టిన మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్‌కు అభినందనలతో టీడీపీ శ్రేణులు, ప్రజాప్రతినిధులు నూతన చైర్మన్ శ్రావణ్ కుమార్ ముంచెత్తారు. చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన శ్రావణ్ కుమార్ ఏజెన్సీకి చెందిన సర్పం చులు, ఎంపీపీ, మాజీ సర్పంచులు, తెలుగు దేశం పొంగి పాండురంగ స్వామి, డీ.వెంకటరమణ, టిడిపి రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి కోడా వెంకట సురేష్ కుమార్, మినుములూరు సర్పంచ్ లంకెల చిట్టమ్మ, సర్పంచులు బాకురు వెంకటరమణ రాజు, తామర్ల సత్యనారాయణ, నాగభూషణం త్రినాధ్, మురళి, రాష్ట్ర టీడీపీ కార్యదర్శి బొర్రానాగ రాజు, బొర్రా విజయరాణి, కుమారి, బొద్దేటి వరలక్ష్మి,వర్తన సిన్నయ్య దొర, టిడిపికి చెందిన నాయకులు, కార్యకర్తలు చైర్మన్‌కు పూల బొకెలను అందజేసి ఘనంగా సత్కరుస్తు శ్రావణ్ శుభాకాంక్షలు తెలిపారు.

# వెలగలపాలెంలో ప్రత్యేక ఆధార్ క్యాంప్

కొయ్యూరు, నవంబర్ 19, ప్రభాతవార్త



మండలంలోని వెలగలపాలెం పంచాయితీలో మంగళవారం ప్రత్యేక ఆధార్ క్యాంప్ నిర్వహించారు. ఈ క్యాంపులో లేట్ బర్త్, అడ్రస్ చేంజ్, కొత్త ఆధార్ కార్డులు, ఫోన్ నెంబర్ లింకు, బయోమెట్రిక్, పేర్లు కూడా మార్పు తదితర ఆధార్ సేవలను అందిం చారు. దీనికి సర్పంచ్ ఇ.రత్నకుమారి,వార్డు మెం బర్లు వి.కొండబాబు, ఈ.సత్యవతి, యు.రాంబాబు, టిడిపి బూత్ కన్వీనర్లు కె.రమణ, ఎల్.గంగరాజు. పంచాయతీ పార్టీ ఇన్చార్జ్ ఈ.సత్యనారాయణ, పం చాయతీ సెక్రెటరీ పి.లోవకుమార్, వీఆర్వో, ఏఎన్ఎం, డిఎ, ఎం.ఎల్.హెచ్.పి, హెల్త్ అసిస్టెంట్, మహి ళా పోలీస్, సర్వేయరు, వెటర్నరీ పాల్గొనగా డిఎ కురుజు ప్రసాద్ ఆధార్ సేవలు అందించడం జరిగింది. సర్పంచ్ రత్నకుమారి మాట్లాడుతూ ఆధార్ కార్డులు లేక ప్రజలు చాలా ఇబ్బంది పడుతున్నా రని, దూర ప్రాంతానికి వెళ్లి ఆధార్ అప్డేట్ చేయించుకునే ఆర్థిక స్తోమత లేక ప్రజలు ఇబ్బంది పడుతున్న విషయమై ఎంపీడీవోను కోరగా, మూడు రోజులపాటు ఆధార్ క్యాంప్ నిర్వహణకు అనుమతినిచ్చారని తెలిపారు.

# శాఖ గ్రంథాలయంలలో పాటలు పోటీలు



డుంబ్రిగుడ రూరల్, నవంబర్ 19, ప్రభాతవార్త

మండల కేంద్రంలోశాఖ గ్రంథాలయం వారోత్సవాల్లో భాగంగా మంగళవారం శాఖ గ్రంథాలయం అధికారి ని శెట్టి సునీత ఆధ్వర్యంలో విద్యార్థిని, విద్యార్థులకు పాటల పోటీలను నిర్వహించారు. అధికారిని మాట్లాడుతూ విద్యార్థుల నైపుణ్యతను గుర్తించేందుకు ప్రభుత్వం ఈ కార్యక్రమంలో నిర్వహిస్తుందని ఆమె అన్నారు. విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# అల్లివాగుపై హైలెవల్ వంతెన నిర్మించాలని సిపిఎం ధర్నా

వి.ఆర్.పురం, నవంబర్ 19, ప్రభాతవార్త



మండలంలోని అన్నవరం, ఉమ్మడివరం గ్రామాల నడుమ, చింతూరు, వి.ఆర్.పురం ఆర్.అండ్.బి ప్రధాన రహదారిలోని అల్లివాగు పై హైలెవల్ వంతెన మంజూరు చేసి, నిర్మించాలని సిపిఎం నాయకులు మంగళవారం వాగు వద్ద రోడ్డు పై బైఠాయించి ధర్నా నిర్వహించారు. దీంతో ఆ మార్గంలో గంటపాటు రాకపోకలు స్థంభించాయి. ఈ సందర్భంగా సిపిఎం నాయకులు ప్రభుత్వానికి వ్యతి రేకంగా నినాదాలు చేశారు. దీంతో తహసీల్దార్ వై.సరస్వతి, ఎస్.ఐ సంతోష్ కుమార్‌లు సంఘటనా స్థలానికి చేరుకొని, సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకొని వెళ్తామని ఆందోళనా కారులకు హామి ఇచ్చి ధర్నా విరమింపజేశారు. అనంతరం సిపిఎం మండల కార్యాదర్శి సోయం.చిన్నబాబు, ఆ పార్టీ స్థానిక ప్రజా ప్రతినిధులు పులి.సంతోష్ కుమార్, పూనెం.ప్రతీఫ్ కుమార్‌లు మాట్లాడారు. పాలక ప్రభుత్వాలకు పోలవరం ప్రాజక్ట్ ముంపు గ్రామాల పట్ల ఇంత నిర్లక్షం తగదని ఆవేదన వ్యక్తం చేశారు. వాగు పై గత వైసిపి ప్రభుత్వం తాత్కాలిక చప్ట నిర్మించి చేతులు దులుపుకుందని ఆరోపించారు. అదికాస్తా అధికారుల నిర్లక్ష్యానికి నిర్మించిన మూడు నాళ్ళకే శిధిలమైందన్నారు. దీంతో వి.ఆర్.పురం, చింతూరు రెండు మండలాల నడుమ బస్సులు తిరిగే పరిస్థితి లేకుండా పోయిందన్నారు. గత 3.ఏళ్ళుగా సంభందిత మార్గంలో బస్సులు తిరగక, 35.కి.మీ రహదారి మార్గంలోని అనేక గ్రామాల ప్రజలు నానా అవస్థలు పడుతున్నారన్నారు. శిధిలమైన చప్ట వద్ద వాహనాలు తిరిగే అవకాశం లేక అత్యవసరంగా ఆసుపత్రులకు వెళ్ళాల్సిన రోగులు, పాఠశాలలు, కళాశాలలకు వెళ్లే విద్యార్థులు, సామాన్య ప్రజలు పడరాని పాట్లు పడుతున్నారన్నారు. ధర్నా కార్యక్రమంలో పెద్దమట్టపల్లి సర్పంచ్ వెట్టి.లక్ష్మి, సిపిఎం మండల నాయకులు పంకు సత్తిబాబు, పోడియం శ్రీరామ్మూర్తి, కమ్మచిచ్చు సత్యనారాయణ, గుండపుడి లక్ష్మణరావు, వడ్లాది రమేష్, పులి బొజ్జి, చీరపు తాతబాబు, నాల్లారపు ప్రకాష్ రావు, చల్ల హాజరత్, సోడి.మల్లయ్య, సుబ్బారావు, మొగలిపువ్వు సతీష్, శ్యామల వెంకటరామయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఏ.పి.ఆర్‌లో కార్తీక వన సమారాధన

రాజవొమ్మంగి, నవంబరు 19, ప్రభాతవార్త



రాజవొమ్మంగి ఏ.పి.గిరిజన సంక్షేమ గురుకుల బాలికల ప్రాథమికోన్నత పాఠశాల, కళాశాల సంయుక్తంగా ప్రిన్సిపాల్ సుబ్రమణ్యం ఆధ్వర్యం లో పాఠశాల ప్రాంగణంలో కార్తీకమాస వన సమారాధన కార్యక్రమం ఆనందంగా సాగింది. కార్తీక మాస వనసమారాధన విశిష్టతను ప్రిన్సి పాల్ వివరించారు. నృత్య ప్రదర్శనలతో విద్యార్థి నులు ఆకట్టుకున్నారు. మండలస్థాయి ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రముఖులు ఈ కార్యక్రమానికి పాల్గొన్నారు. వనబోజనాలతో కార్యక్రమం ముగిసింది. ఈకార్యక్రమంలో ప్రిన్సిపాల్ సుబ్రమణ్యం, ఎంపిపి గోము వెంకటలక్ష్మి, జడ్పీటీసీ వడుగుల జ్యోతి, వైస్ ఎంపిపి సప్పా సత్య చంద్రరాణి, ఎంపీటీసీ కనిగిరి గంగ దుర్గ, విద్యాకమిటీ చైర్మన్ పొట్టబోయిన అచ్చియ్యమ్మ, గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు లోతా రామారావు, మండల టిడిపి అధ్యక్షులు గొల్లపూడి పెద్దిరాజు, చీడిపల్లి అప్పారావు, జెట్టి మధు, వైస్సార్సీపీ నేత దాట్ల వెంకటేష్ రాజు, నాగులపల్లి కుశరాజు, కనిగిరి దుర్గాప్రసాద్, జనసేన నేతలు కొచ్చా లోకేష్, పళ్ళ అప్పారావు, ఉపాధ్యాయులు కె.రమణ, వీరబాబు, సింహాచలం, రమేష్, సురేష్, రవి, బాపన్నదొర, అరుణ క్రాంతి, లోవకుమారి, అచ్చియ్యమ్మ, సత్తిబాబు, రాజేష్, పాపాయ్యమ్మ, విజయదుర్గ, కళాశాల అధ్యాపకులు గణపతి, పి.సంతోషికుమారి, జి. జయశ్రీ, పి.విజయ, అధికారులు, విద్యార్థినుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.




# వినియోగదారులకు నాణ్యమైన టెలికాం సేవలు

పాడేరు, నవంబర్19, ప్రభాతవార్త



వినియోగ దారులకు నాణ్యమైన టెలికాం సేవలు అందిం చాలని కేంద్ర టెలికమ్యూనికేషన్ల శాఖ అదనపు కార్యాదర్శి గుల్జార్ నటరాజన్ ఆదేశించారు. మండలంలోని వంజంగి గ్రామ సచివాలయం, ఎంపిపి పాఠశాల, డోకులూరు పంచా యతీ మండి పుట్టు గ్రామం వద్ద రూ.87 లక్షల వ్యయంతో నిర్మించిన బిఎస్ఎన్ఎల్ సెలటవర్ను మంగళవారం సంద ర్శించారు. ఆయన మాట్లాడుతూ వంజంగి పంచాయతీలో ఎన్ని అంగన్వాడీ కేంద్రాలు ఉన్నాయి? సొంత భవనాలు ఎన్నింటికి ఉన్నాయి? రైతు భరోసా కేంద్రాలు ఉన్నాయని అడిగి తెలుసుకున్నారు. ఆశా కార్యకర్తలతో మాట్లాడి ఆసుపత్రి ప్రసవాలపై ఆరా తీసారు. ఆశా కార్యకర్తల పరిధిలో ఎంత మంది గర్భవతులు ఉన్నారని, గర్భవతులకు అందిస్తున్న వైద్య సేవలపై ప్రశ్నించారు. గత ఏడాది ఆసుపత్రి ప్రసవాలు ఎన్ని జరిగాయని అడిగి తెలుసుకున్నారు. అనంతరం వంజంగి మండల ప్రాథమిక పాఠశాలను సందర్శించారు. విద్యార్థులకు అందిస్తున్న బోధనా విధానాన్ని పరిశీలించారు. విద్యార్థులతో ఆంగ్ల పాఠ్యాంశాలను చదివించి సంతృప్తి వ్యక్తం చేసారు.

## మండిపుట్టు గ్రామంలో ఘన స్వాగతం

డోకులూరు పంచాయతీ మండిపుట్టు గ్రామంలో రూ.87 లక్షలతో నిర్మించిన బిఎస్ఎన్ఎల్ సెల్ టవరు ను పరిశీలించారు. ముందుగా అక్కడ గిరిజనులు గిరిజన సాంప్రదాయంలో ఘనంగా స్వాగతం పలి కారు. మొబైల్ టవర్, సోలార్ పవర్, పవర్ ప్లాంట్, ఈనోట్ బి సిగ్నల్ విధానాన్ని పరిశీలించారు. గ్రామ స్తులతో మాట్లాడి సెల్వర్ నిర్మించడం వలన ప్రయోజనం ఉందాని గ్రామస్తులను అడిగితెలుసుకున్నారు. సెల్ టవర్ పరిశీలించారు. గ్రామస్తులతో మాట్లాడి సెల్వర్ నిర్మించడం వలన ప్రయోజనం ఉందాని గ్రామస్తులను అడిగితెలుసుకున్నారు. జాయింట్ కలెక్టర్ డా.ఎం.జె.అభిషేక్ గౌడ, ఐటిడిఏ పి.ఓ. వి.అభిషేక్, సబ్ కలెక్టర్ సౌర్యమన్ పటేల్, డిఎఫ్.ఓ.పి.వి.సందీప్ రెడ్డి, డి.ఆర్.ఓ. పద్మలత, ఐటిడి ఏ సహాయ ప్రాజెక్టు అధికారి ఎం.వేంకటేశ్వరరావు, సిపిఓఎస్ఎస్ఆర్ కె.పట్నాయక్, నీతి ఆయోగ్ ప్రొగ్రాం అధికారి నారాయణ రెడ్డి, బిఎస్ఎన్ఎల్ ఆపరేషన్స్ జి.యాడమ్స్, డిజి ఎంలు ఎం.సత్య ప్రసాద్, ఆర్ శ్రీకాంత్ పట్నాయక్, బివివి నగేష్, జిల్లా వ్యవసాయాధికారి ఎస్.బి.ఎస్.నంద్, గిరిజన సంక్షేమశాఖ ఇన్చార్జి ఉప సంచాలకులు ఎల్.రజని, డి.ఇ. ఓ బ్రహ్మాజీరావు, పి.హెచ్.ఓఎన్. అశోక్, కాఫీ బోర్డు డిడి. ఎస్.రమేష్, సిడిపిఓ పి.ఝాన్సీ రాణి, జియో అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మద్యం సేవించి వాహనాలను నడపవద్దు : ఎస్.ఐ చిన్నబాబు

రాజవొమ్మంగి, నవంబరు 19, ప్రభాతవార్త



మద్యం సేవించి వాహనాలను నడపవద్దని జడ్డంగి ఎస్.ఐ చిన్నబాబు వాహనదారులకు సూచించారు. మంగళవారం చెరుకుంపాలెం గ్రామ మూడు రోడ్ల జంక్షన్ వద్ద వాహన తనిఖీలను పోలీసులు నిర్వహించారు. రోడ్డు నిబంధనలను పాటించాలని ఎస్.ఐ అన్నారు. ద్విచక్రవాహనదారులు హెల్మెట్‌ను ధరించాలన్నారు. వేగనియంత్రణ ముఖ్యమన్నా రు. రికార్డులు లేని వారికి జరిమానాలను విధించారు. ఈకార్యక్రమంలో ఎస్.ఐ చిన్న బాబు, హెడ్ కానిస్టేబుల్ సుబ్బారావు, ఏ.పి.ఎస్.పి సిబ్బంది విధులను నిర్వహించారు.

# ఘనంగా అమ్మవారి ఆలయంలో అన్నసమారాధన

పాడేరు,నవంబర్19, ప్రభాతవార్త

పాడేరు శ్రీశ్రీశ్రీ మాద కొండమ్మ అమ్మవారి ఆల యంలో పిట్ట రాజు పోస్ట్ మాస్టర్ జ్ఞాపకార్థం కుమారులు పిట్ట నవీన్ వికాస్ శ్రావణి మరియు మోదమాంబ జ్యూస్ పాయింట్ ఒక బియ్యం బస్తా, ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నప్రసాద కార్యక్రమం మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పాడేరు శాసనసభ్యులు, ఆలయ కమిటీ చైర్మన్ మత్స్యరాస విశ్వేశ్వర రాజు, టూరిజం డెవలప్మెంట్ డైరెక్టర్ కిల్లు రమేష్ నాయుడు, రిటైర్డ్ ఉపాధ్యాయులు కిల్లు రాధాకృష్ణ నాయుడు దంపతులు చేతులు మీదుగా అన్నప్రసాద కార్యక్రమం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి కిల్లుకోటి బాబు, సభ్యులు కారం దేముడు కొమ్మజి వెంకటరమణ కిల్లు రాధాకృష్ణన్ నాయుడు, బోనంగి వెంకట రమణ, లకే రత్న బాయ్, తమర్భ ఈశ్వరరావు, కొండలరావు, సేవకులు పిట్ట నవీన్‌కుమార్ శ్రావణి రాము వైదేహి స్వాతి దిలీప్ ఆలయ కమిటీ గుమస్తాలు గూడపు ప్రకాష్ సత్యనారాయణ పాల్గొన్నారు.

# పనులే ప్రారంభించలేదు.. నిధులెలా మార్చేస్తారు : దేవరపల్లి సర్పంచ్ బుజ్జిబాబు



గూడెంకొత్తవీధి, నవంబర్ 19, ప్రభాతవార్త

మండలంలో కాంట్రాక్టర్ల హవా కొనసాగుతుందని మండల అభివృద్ధికి సహకరించాల్సిన అధికారులు వత్తాసుతో కాంట్రాక్టర్లు ఇష్ట రాజ్యాంగ వ్యవహరిస్తూ పనులు ప్రారంభించకుండానే బిల్లులు మార్చుకుంటు న్నారని దేవరపల్లి సర్పంచ్ సిరిబల బుజ్జిబాబు ఆరో పించారు. దేవరపల్లి పంచాయితీ గూనవాయిలంక గ్రామంలో సుమారు రూ.8 లక్షల అంచనా వ్యయంతో మంజూరైన సీసీ రోడ్డు పనులు ప్రారంభించ కుండానే నిధులు విడుదల చేశారని ఆడిట్ అధికారులు తెలిపారని ఇదెంతవరకు సమంజసమంటు ఆయన అధికారులను ప్రశ్నించారు. అడ్వాన్సుల పేరిట నిధులు కాజేయడంలో కొంతమంది కాంట్రాక్టర్లు ముందు వరుసలో ఉంటారని అలాంటివారికి అధికారులు వత్తాసు పలుకుతూ ప్రభుత్వం ప్రజల కోసం కేటాయించిన నిధులను ఇష్టానుసారంగా ఖర్చు చేయడంపై ఆయన మండిపడ్డారు.పనులు చేయకుండా నిధులు విడుదల చేయడం ముమ్మాటికి అధికారుల తప్పిదమేనని ఆయనన్నారు. తక్షణమే అధికారులు చర్యలు చేపట్టి పనులు ప్రారంభించకుండా నిధులు కాజేసిన కాంట్రాక్టర్‌పై చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. స్పందన కార్యక్రమంలో నిధుల గోల్‌మాల్ విషయమై కలెక్టర్‌కు ఫిర్యాదు చేయనున్నట్లు సర్పంచ్ బుజ్జిబాబు, గ్రామస్తులు రామకృష్ణ, సంతోష్ కృష్ణ, రామారావు, కూటమి నాయకులు పేర్కొన్నారు.

# ఇందిరమ్మ కలలను సాకారం చేయడమే ఆమెకిచ్చే ఘన నివాళి : డీసీసీ అధ్యక్షుడు బుల్లిబాబు



పాడేరు, నవంబర్19, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా కేంద్రమైన పాడేరు మండల కేంద్రంలోని ఇందిరా గాంధీ విగ్రహం వద్ద అల్లూరి జిల్లా డీసిసి అధ్యక్షులు, పాడేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సమన్వయ కర్త శతక.బుల్లిబాబు ఆధ్వర్యంలో భారతదేశ తొలి మహిళా ప్రధానమంత్రి భారతరత్న లెనిన్ శాంతి బహుమతిలి గ్రహీత ఇందిరా గాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఇంది రమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఇందిరా గాంధీ జయంతి పురస్కరించుకుని కేకు కట్ చేసి అందరికీ పంచిపెట్టారు. అల్లూరి జిల్లా కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ వంతల కృష్ణారావు, నాయకులు స్వాముల సుబ్రహ్మణ్యం కాంగ్రెస్ పార్టీ జిల్లా మహిళా నాయకురాలు కృష్ణవేణి, సీనియర్ నాయకుడు కూడ సింహాచలం, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాంగి నవీన్, సోమేశ్, మాజీ సర్పంచ్ బి.రాంబాబు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో పుస్తక ప్రదర్శన

అరకులోయ, నవంబర్ 19, ప్రభాతవార్త



అరకులోయ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో మంగళవారం పుస్తక ప్రదర్శన జరిగింది. కళాశాలలో జరుగుతున్న గ్రంథా లయ వారోత్సవాలలో భాగంగా ఈ పుస్తక ప్రదర్శన జరిపారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డా.కే.భరత్‌కుమార్ నాయక్ ముఖ్యఅతిథిగా పాల్గొని పుస్తక ప్రదర్శనను సందర్శించారు. ప్రిన్సిపాల్ మాట్లాడుతూ పుస్తకాలు చదవడం ద్వారా విద్యార్థులు ఉన్నత విలువలు, జ్ఞానాన్ని సంపాదించవచ్చన్నారు. అలాగే ఈ కార్యక్రమంలో ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ పట్టాసి చలపతిరావు మాట్లాడుతూ మనిషిని మహోన్నతునిగా తీర్చిదిద్దేది కేవలం విద్యే అని అన్నారు. చిరిగిన చొక్కా అయిన తొడుక్కో గాని ఒక మంచి పుస్తకం కొనుక్కో అని ఈ సందర్భంగా ఆయన సంబోధించారు. కళాశాల సిపిడిసి సభ్యులు పి.పి.నారాయణ మాట్లాడుతూ విద్యార్థులకు అంబేద్కర్ ఆశయాల గురించి వివరించారు. కళాశాల అధ్యాపకులు శశికుమార్, కే.బాలరాజు, డా.మురళి, డా.సుభాన్, డా.బలరాం దివ్య మౌనిక, డా.స్వర్ణ లత, డా.లక్ష్మి, లాలికుమారి, రోజారాణి, పివివి ప్రసాద్, ప్రణీత, అన్నపూర్ణ, శోభన్, సంధ్యారాణి, అఖిల్, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొనగా, ఇతిహాసాలు, పురాణాలు, విజ్ఞానానికి సంబంధించిన పుస్తకాలు పోటీ పరీక్షల పుస్తకాలు, చరిత్రకారుల పుస్తకాలను ప్రదర్శించారు.



## ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు

రంపచోడవరం, నవంబర్ 19, ప్రభాతవార్త

అల్లూరి జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ ఆదేశాల మేరకు ఏజెన్సీలో ప్రమాదాలు నివారించడానికి టూరిజానికి సంబంధించిన రంపచోడవరం, మారేడుమిల్లిలో వాహనాలు తిప్పే యజమానులకు డ్రైవర్లకు రంపచోడవరం మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ రాజేష్‌కుమార్ ప్రత్యేక సూచనలు చేశారు. మంగళవారం స్థానిక ఆర్టీవో కార్యాలయం నందు వాహన యజమానులతో డ్రైవర్లతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి వాహనాలు నడిపే ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా డ్రైవింగ్ లైసెన్సులు కలిగి ఉండాలని వాహనాల రికార్డు లు ఎప్పటి కప్పుడు పరిశీలించుకోవాలి అన్నారు. వెహికల్ ఫిట్‌నెస్, ఇన్సూరెన్స్ లేకుండా వాహనాలు నడిపితే కలిగే నష్టాలు వివరంగా తెలిపారు.అలాగే మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠినచర్యలు తప్పవని హెచ్చరించారు. ముఖ్యంగా టూరిజానికి వచ్చే టూరిస్ట్‌ల దగ్గర అధిక చార్జీలు వసూలు చేయరాదని అన్నారు. మారేడుమిల్లి, రంపచోడవరంకి సంబంధించిన వాహన యజమానులు డ్రైవర్లు పాల్గొన్నారు.

## వీధులలో నిర్మిస్తున్న సిమెంటు రహదారులు

చింతపల్లి, నవంబర్ 19, ప్రభాతవార్త



పంచాయతీ, మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులతో నిర్మిస్తున్న సిమెంటు రహదారిని స్థానికులు సద్వినియోగం చేసుకోవాలని చౌడుపల్లి సర్పంచ్ గెమ్మేల లలిత అన్నారు. పంచాయతీ కేంద్రంలోని మాలి వీధిలో వంద మీటర్ల సిమెంటు రహదారి నిర్మాణ పనులకు తెదేపా సీనియర్ నాయకుడు దేపూరు వెంగళయ్య, వైకాపా సీనియర్ నాయకుడు సింహాచలం, ఎన్డీఏ కూటమి పార్టీల నాయకులతో కలసి కొబ్బరికాయ కొట్టి లాంఛనంగా పనులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సచివాలయ, ఉపాధి హామీ పథకం సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

## మోతుగూడెం డొంకరాయి పోలీసు స్టేషన్ పరిధిలో గంజాయి పట్టివేత



మోతుగూడెం, నవంబరు 19, ప్రభాతవార్త

మోతుగూడెం సబ్ ఇన్స్పెక్టర్ కే.శివనారాయణకు రాబడిన సమాచారం మేరకు సీలేరు గ్రామం నుండి కరీంనగర్, తెలంగాణా రాష్ట్రం నకు అక్రమంగా తరలిస్తున్న 30 కేజీల గంజాయిను మోతుగూడెం పోలీస్ స్టేషన్ ఎదురుగా వాహనాలు తనికి చేస్తుండగా మద్దెల హరీష్ పెరుమాండ్ల ప్రవీణ్ అల్క సందీప్ జుంబిడి విజయ్ అను వ్యక్తుల రెండు మోటారు బైకులపై తరలిస్తున్న 30 కేజీల గంజాయిను స్వాధీనం చేసుకున్నామన్నారు. దాని విలువ సుమారు లక్షాయాభైవేల రూపాయలు ఉంటుందన్నారు. రెండు బైకులను నాలుగు సెల్ ఫోన్లను సీజ్ చేసామని పట్టుబడిన వారిని కోర్టుకు తరలిస్తున్నట్లు తెలిపారు. ఎఎస్సై రాజేశ్వరరావు హెచ్.సి పురుషోత్తం కొండబాబు పిసి నిభంధనరావు ఏఆర్ సిబ్బంది పాల్గొన్నారు. ఇదే క్రమంలో డొంకరాయి స్టేషన్ ఎదురుగా వాహనాలు తనికి చేస్తున్నా ఎస్సై శివకుమార్ సిబ్బంది ఆధ్వర్యంలో భద్రాద్రీ కొత్తగూడెం జిల్లాకు చెందిన కన్నెబోయిన దుర్గాప్రసాద్ తులసిపాకల గ్రామనకి చెందిన సవలం మల్లేష్ అను ఇరువురు ఒడిసా రాష్ట్రం కలిమెల నుండి తెలంగాణాకు యాభై వేలు విలువైన 10 కేజీలు గంజాయిని మోటారు బైక్‌పై తరలిస్తుండగా పట్టుకున్నామన్నారు. వీరిని రిమాండ్‌కు తరలిస్తున్నట్లు తెలిపారు.

## పాపికొండలు పర్యాటక పడవల నిర్వాహకులకు అటవీశాఖ నోటీసులు

వి.ఆర్.పురం, నవంబర్ 19, ప్రభాతవార్త



పాపికొండల అభయారణ్యంలోని, ప్రసిద్ధ పర్యాటక ప్రాంతమైన పాపికొండలు పర్యాటక పడవల నిర్వాహకులకు, కన్జర్ వేటర్ ఆఫ్ ఫారెస్ట్ బి.ఎన్.ఎన్.మూర్తి (ఐ.ఎఫ్.ఎస్) రాజమండ్రి, డి.ఎఫ్.ఒ రాఘవరావు కూనవరం, ఎఫ్.ఆర్.ఒ మూర్తి (నరేష్) కూనవరం ఆదేశాలతో, మంగళవారం స్థానిక అటవీశాఖ అధికారులు ఇ.ఎం.సి (వ్యర్థాల తొలగింపు) చార్జీల పెంపు కోరుతు నోటీసులను అందించారు. వారు అందించిన నోటీసుల ప్రకారం, ప్రస్తుతం నిర్వాహకులు చెల్లిస్తున్న చార్జీలతో, పర్యాటక ప్రాంతంలో పర్యాటకుల ద్వారా ఏర్పడుతున్న వ్యర్థాల తొలగింపు ఖర్చు అటవిశాఖ కే అదనపు ఖర్చు అవుతుంది. పర్యాటక పడవల నిర్వాహకులు ఇప్పటి వరకు 2002.లెక్కల ప్రకారం పర్యాటకులు పెద్దలకు ఒక్కొక్కరికి రూ.2, పిల్లలకు ఒక్కొక్కరికి రూ.1, ఒక్కొక్క బోట్‌కు రూ.100 మాత్రమే చెల్లిస్తున్నారు. ఈ నెల 26.నుండి కొత్త నిబంధనల ప్రకారం, 50.మంది పర్యాటకులు కల్గిన బోట్‌కు రూ.2500, 100 మంది కలిగిన బోట్‌కు రూ.4000, 100 మందిపై బడి ఉన్న బోట్ కు రూ.6000 చొప్పున చెల్లించాలని అటవి శాఖ అధికారులు నోటీసుల్లో పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎఫ్.ఎస్.ఒ బి. చుక్కయ్య (తమ్మిలేరు) ఎఫ్.బి.ఒ పి.సుదీర్ (పోచవరం), ఎఫ్.బి.ఒ ఏం.సావిత్రి (పోచవరం), తమ్మిలేరు సెక్షన్ సిబ్బంది పాల్గొన్నారు.

## సైబర్ నేరాలపై విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలి : ఎస్సై వెంకటేశ్వరరావు



చింతపల్లి, నవంబరు 19, ప్రభాతవార్త

సైబర్ నేరాలపై విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని స్థానిక ఎస్సై వెంకటేశ్వరరావు అన్నారు. మంగళ వారం స్థానిక ఏపీఆర్ కళాశాలలో విద్యార్థులతో ఎస్సై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఎస్సై మాట్లాడుతూ విద్యార్థులు ఆన్లైన్ గేమ్స్‌కు దూరంగా ఉండాలన్నారు. వ్యక్తిగత సమాచారం, బ్యాంక్ ఖాతా వివరాలు ఎవరితోనూ పంచుకోరాదన్నారు. అలాగే సోషల్ మీడియాలో అభ్యంతకరమైన పోస్టులు పెట్టరాదన్నారు. కళాశాలలో ర్యాగింగ్ చేయరాదన్నారు. ప్రతి విద్యార్థి ట్రాఫిక్ రూల్స్‌పై అవగాహన కలిగి ఉండాలన్నారు. డ్రైవింగ్ లైసెన్సు లేకుండా వాహనాలు నడపరాదన్నారు. విద్యార్థులు బాధ్యతాయుతంగా సమాజంలో మెలగాలని, విద్యకు అధిక ప్రాధాన్యం ఇవ్వాలన్నారు.ప్రిన్సిపాల్ రామేశ్వరం పాల్గొన్నారు.

## లంబసింగిలో కురుస్తున్న మంచు

చింతపల్లి, నవంబరు 19, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా మన్యంలో చలి వణికిస్తున్నది. ఉత్తరాది నుంచి వీస్తున్న శీతల గాలుల ప్రభావం వల్ల కనిష్ట ఉష్ణోగ్రతలు పడిపోతున్నాయి. మంగళవారం డుంబ్రిగుడ 8.2, జి.మాడుగుల 8.4. అరకులోయ 8.5, పాడేరు 10.9, ముంచంగిపుట్టు 10.9, జీకేవీధి 11.4, చింతపల్లి 11.3, హుకుం పేట 11.4, పెదబయలు 11.9. అనంతగిరి 13.7, కొయ్యూరు 15 డిగ్రీల కనిష్ట ఉష్ణోగ్రత నమోదైనట్టు చింతపల్లి ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం ఏడీఆర్. వాతావరణ విభాగం నోడల్ అధికారి డాక్టర్ ఆళ్ల అప్పల స్వామి తెలిపారు. గిరిజన ప్రాంతంలో మంచు దట్టంగా కురుస్తున్నది. ఉదయం తొమ్మిది గంటల వరకు మంచు వీడడంలేదు. దీంతో స్థానిక ప్రజలు 24గం.లు ఉన్నిదుస్తులు ధరించుకుని ఉండాల్సివస్తున్నది. వీధుల్లోనూ, గృహాల్లోనూ మంటలు పెట్టుకుని ఉపశమనం పొందు తున్నారు.

## ఇంకా వీడని బకులూరు మర్డర్ మిస్టరీ..!

**విచారణ ముమ్మరం చేసిన కొయ్యూరు పోలీసులు**

కొయ్యూరు, నవంబర్ 19, ప్రభాతవార్త



మండలంలోని బకులూరు జీడిమామిడి తోటలో ఈనెల 13న అనుమానాస్పదంలో ఓ మృతదేహం లభ్యం కాగా, పోలీసులు అనుమానాస్పదమృతిగా కేసు నమోదు చేసి విచారణ చేపట్టిన విషయం తెలి సిందే. అయితే మృతుడు గూడెంకొత్తవీధి మండ లం ఎర్ర చెరువులు గ్రామానికి చెందిన భూసరి ధనుంజయ్‌గా పోలీసులు గుర్తించిన విషయం తెలిసిందే. మృతుడు తన అక్క, అలాగే తన తండ్రి భూసరి లక్ష్మయ్య (కొయ్యూరు ప్రారంభ తొలి విద్యార్థి) నివాస ముంటున్న బకులూరు గ్రామానికి ఇటీవలే వచ్చి, 12వ తేదీ రాత్రి ఇంటి నుండి బయటకు వెళ్లి అటుపై హత్యకు గురై శవంగా ప్రత్యక్షమైన సంగతి తెలిసిందే. అయితే ఈ హత్యకు గల కారణాలను వెతకడంలో పోలీసులు నిమగ్నమై ఉన్నారు. కుటుంబ కలహాలా? లేక బయటి వ్యక్తులతో శతృత్వమా? మరేదైనా? అనే కోణంలో కొయ్యూరు పోలీసులు కొంతమంది అనుమానితులను అదుపులోకి తీసుకొని క్షుణ్ణంగా విచారిస్తున్నట్లు తెలుస్తోంది. కాగా మర్డర్ మిస్టరీ వీడకపోవడంతో దీనిపై ఆసక్తిగా చర్చించుకుంటున్నారు.

## ఆధునిక భారత్ దిశాలి ఇందిరమ్మ రాజ్యం కోసం పాటుపడదాం



వి.ఆర్.పురం, నవంబర్ 19, ప్రభాతవార్త

భారతదేశ మొదటి మహిళా ప్రధాని, ఆధునిక భారతానికి పునాదులు వేసిన ఉక్కు మహిళ, దిశాలి స్వర్గీయ ఇందిరాగాంధీ కలలు కన్న ఇందిరమ్మ రాజ్యం కోసం పాటు పడదామని, వి.ఆర్. పురం మండల కాంగ్రెస్ అధ్యక్షులు అండిమేని లీలా కృష్ణ నాగేంద్ర ప్రసాద్ అన్నారు. మంగళ వారం మాజీ ప్రధాని మాజీ ప్రధాని స్వర్గీయ ఇందిరాగాంధీ జన్మదిన వేడుకలను కాంగ్రెస్ నాయకులు ఘనంగా జరుపుకున్నారు. నాయకులు ఇందిరా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు కుంజా. రమేష్, మడకం జానయ్య, కారం దేవరాజు, తెల్లం సాయిబాబు, కుంజా శ్యామల, మడకం సుబ్బలక్ష్మి, కుంజా గాంధీ పాల్గొన్నారు.

## పలు గ్రామాలలో పీఎం జన్‌మన్‌పై అవగాహన



గూడెంకొత్తవీధి, నవంబర్ 19, ప్రభాతవార్త

పీవీటిజిల సొంతింటి కల శ్రీకారానికి పీఎం జన్ మన్ సువర్ణవకాశమని లక్కవరపుపేట సర్పంచ్ కంకిపాటి వీరేంద్ర ప్రసాద్ అన్నారు. మంగళ వారం పంచాయితీ పరిధిలో సురవరం, కొత్తపాలెం గ్రామాలలో పీఎం జన్‌మన్ కార్యక్రమంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమనుద్దేశించి సర్పంచ్ వీరేంద్ర మాట్లాడుతూ పంచాయితీ పరిధిలో నేరేళ్లబంధ, పెదకొండ, కొత్తపాలెం, సురవరం గ్రామాలను పిఎం జన్‌మన్ పథకానికి ఎంపిక చేయటం జరిగిందన్నారు. పీఎం జన్‌మన్ పథకం ఉపయోగాలను వివరించారు. గ్రామంలో పథకం ద్వారా ఏర్పాటు చేయబడి పనులను గురించి అడిగి తెలుసుకొని పనులను గుర్తించారు. పీఎం జన్‌మాన్ పథకం పీవిటీజిలకు గొప్ప సువర్ణ అవకాశమని ఈ పథకం ద్వారా రోడ్లు, పాఠశాలలు, విద్యుత్ మంచినీరు, ఇలా అనేక మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేసుకోవడం జరుగుతుం దని పివిటిజి గ్రామాలలో అభివృద్ధి సంక్షేమానికి ఈ పథకం ఎంతో దోహదపడుతుందన్నారు. ఈ సువర్ణ అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలన్నారు.గ్రామస్తులు సిబ్బంది పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వాములతో ప్రత్యేక పూజలు

పాడేరు, నవంబర్19, ప్రభాతవార్త



కార్తీక మాసం పురస్కరించుకొని శ్రీశ్రీశ్రీ ఉమా నీలకంఠేశ్వర స్వామి సమేత శ్రీ రాజరాజేశ్వరి ఆలయం వద్ద అయ్యప్ప స్వాములకు శివమాల స్వాములకు భవాని మాల భక్తులకు సద్దిని ఏర్పాటు చేసారు. ఈ కార్యక్రమం ఆలయ ధర్మకర్త కొట్టగుల్లి సింహాచలం నాయుడు రమాదేవి దంపతులు పర్యవేక్షణలో ఉప్పల వెంకటరత్నం వైదేహి దంపతుల ఆర్థిక సాయంతో గురు స్వాములు వేయ్యాకుల సత్యనారాయణ ఈశ్వరరావు ఏడుకొండలు వారి సారధ్యంలో 250 మంది స్వాములకు సర్ది ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ ఉపాధ్యక్షులు కొట్టగుల్లి రామారావు, దేసిది బాబురావు, సిద్ధనాది కొండలరావు కోనే శివ వెంకట రమణ కిముడు ప్రభాకర్‌రావు వంతినిబ రాజబాబు కొట్టగులు రమేష్ నాయుడు పోతురాజు దాసరి నాగు సలుగు మోహన్ రావు పలాస బాలన్న శ్రీనాథ్ శ్రీను సత్య వరపు సోమరాజు, మహిళా ఆధ్యాత్మిక సేవ బృందం సభ్యులు పాల్గొన్నారు.

## ఉద్యోగులు ప్రతి కుటుంబం వ్యక్తిగత మరుగుదొడ్డి కలిగి ఉండాలి : ఇన్చార్జి ఎంపీడీవో శ్రీనివాసరావు



చింతపల్లి, నవంబరు 19, ప్రభాతవార్త

ప్రతికుటుంబం వ్యక్తిగత మరుగుదొడ్డి కలిగి ఉండాలని స్థానిక ఇన్చార్జి ఎంపీడీవో శ్రీనివాసరావు అన్నారు. మంగళవారం ప్రపంచ మరుగుదొడ్డి దినోత్సవం పురస్కరించుకుని ఆర్.డబ్లు ఎస్స్. ఇంజనీరింగ్ అధికారులు, సచివాలయం ఉద్యోగులు అవగాహన ర్యాలీ నిర్వహించారు. చింతపల్లి పంచాయతీ కార్యాలయంలో పారిశుధ్య కార్మికులకు సన్మానం చేశారు. మండలంలో నూతనంగా మరుగుదొడ్లు మంజూరైన 142మందికి పత్రాలను అందజేశారు. ఈసందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ బహిరంగ మల, మూత్ర విసర్జన చేయ రాదన్నారు. మరుగుదొడ్ల ప్రాముఖ్యతను ప్రతి ఒకరు తెలుసుకోవాలన్నారు. స్త్రీల ఆత్మగౌరవం కాపాడేం దుకు ప్రతి కుటుంబం మరుగుదొడ్డి నిర్మించుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో ఆరబ్ల్యూఎస్ డిఈఈ కరుణ, ఏఈఈ కల్యాణామ్, సచివాలయం ఉద్యోగులు పాల్గొన్నారు.

## రైతులు ఈ పంట నమోదు తప్పనిసరి : ఏవో మధుసూదన్ రావు

గూడెంకొత్తవీధి,నవంబర్ 19, ప్రభాతవార్త



రైతులు ఈ పంట నమోదు చేసుకొని పంటల బీమా లబ్ధి పొందాలని మండల వ్యవసాయ అధికారి మధుసూదన్ రావు అన్నారు. మంగళవారం వంచుల పంచాయితీ వీరవరంలో స్థానిక సర్పంచ్ వనపల కాసులమ్మ, అలాగే జర్రెల పంచాయితీ కేంద్రంలో ఎంపీటీసీ అడపా లోవ కుమారి ఆధ్వర్యంలో ప్రజలు కూటమి నాయకుల సమక్షంలో పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని నిర్వహించారు. వీరవరం గ్రామంలో స్థానిక సర్పంచ్ ఆధ్వర్యంలో క్షేత్రస్థాయిలో వరి పొలాల వద్దకు వెళ్లి కోత దశను పరిశీలించారు.కోత దశకు వచ్చిన పంట పొలాల కోతపై అవగాహన కల్పించారు. పంట నూర్పు విధానాలపై రైతులకు అవగాహన కల్పించారు. వర్షాల కురుస్తున్న నేపథ్యంలో తగు జాగ్రత్తలతో కోతలు వరి నూర్పులు నిర్వహించాలని అవగాహన కల్పించారు. అనంతరం జర్రెల పంచాయితీ కేంద్రంలో ఎంపీటీసీ కూటమి నాయకుల సమక్షంలో పొలం పిలుస్తుంది కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా రాజ్మా పంట వేసిన రైతులందరూ కూడా పంట బీమా 300 రూపాయలు ఒక ఎకరానికి చెల్లించాలని, రబీ ఈ– పంట నమోదు చేయించుకోవాలని దీనివలన ప్రకృతి వైపరీత్యాలు సంభవిస్తే పంట బీమా ద్వారా నష్టపరిహారం పొందే అవకాశం ఉందని వివరించారు. రైతులందరూ ఈ పంట నమోదు చేసుకోవాలని తెలిపారు. అలాగే గంజాయి పంటను నిర్మూలించి ప్రత్యామ్నాయ పంటల వైపు రైతులు మొగ్గు చూపాలని కోరారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీలకు చెందిన నాయకులు వనపల రాజేష్, పోత్తూరు కొండలరావు, అడపా విష్ణుమూర్తి, విలేజ్ అర్టికల్చర్ ఆఫీసర్ చలం, విలేజ్ అగ్రికల్చర్ ఆఫీసర్ శశాంక్, వెటర్నరీ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరాగాంధీ సేవలు చిరస్మరణీయం : ఏపీ కాంగ్రెస్ కమిటీ ఎస్టీసెల్ చైర్మన్ నవభారత్

చింతపల్లి, నవంబరు19, ప్రభాతవార్త



దేశ మొదటి మహిళా ప్రధాని ఇందిరా ప్రియదర్శిని గాంధీ సేవలు చిరస్మరణీయమని ఏపీ కాంగ్రెస్ కమిటీ ఎస్టీసెల్ చైర్మన్ రీమల నవభారత్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇందిరాగాంధీ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఆమె చిత్రపటానికి పూలమాలవేసిని వాళి అర్పించారు. స్థానిక ఏరియా ఆస్పత్రిలో రోగులకు పండు, రొట్టెలు పంపిణీ చేశారు. ఈసందర్భం గా ఏపీ కాంగ్రెస్ కమిటీ ఎస్టీసెల్ చైర్మన్ మాట్లాడుతూ 1966 నుంచి 1977 వరకు మూడు పర్యా యాలు, 1980లో నాలుగోవ సారి ప్రధామంత్రిగా ఆమె పనిచేశారన్నారు. ఆమె దేశ ప్రజలకు అందిం చిన సేవలు ఎన్నడూ మర్చిపోలేమన్నారు. ఈకార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సభ్యుడు ఉలి సత్యనా రాయణ, యువనాయుడు వంతల బాబూరావు పాల్గొన్నారు.



## మరుగుదొడ్ల నిర్మాణం ప్రతి ఒక్కరి బాధ్యత

గూడెంకొత్తవీధి, నవంబర్ 19, ప్రభాతవార్త

మండలంలో మరుగుదొడ్ల నిర్మాణ బాధ్యత ప్రతి ఒక్కరు చేపట్టాలని ఇఓపిఆర్డి పాపారావు అన్నారు. మంగళవారం మరుగుదొడ్ల దినోత్సవ కార్యక్రమాన్ని పురస్కరించుకొని మండల కేంద్రంలో గృహ నిర్మాణ శాఖ అధికారి సెగ్గే సూరిబాబు, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ కళ్యాణ్ ఆధ్వర్యంలో మరుగుదొడ్లపై అవగాహనపై ర్యాలీ నిర్వహించారు. అపరిశుభ్రత కారణంగా ప్రాణాలు పోయే ప్రమాదం ఉందని పారిశుధ్య రక్షణ వ్యవస్థ పటిష్టంగా ఉండాలని సూచించారు. పంచాయితీ కార్యదర్శి కిట్లంగి బాలకృష్ణ, గృహ నిర్మాణ శాఖ వర్క్ ఇన్స్పెక్టర్ చిట్టి పాడల్, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎ.ఎస్.డి.ఎస్ ఆధ్వర్యంలో ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు




వి.ఆర్.పురం, నవంబర్ 19, ప్రభాతవార్త

మండల కేంద్రం రేఖపల్లిలోని ఎ.ఎస్.డి.ఎస్ స్వచ్ఛంద సంస్థ కార్యాలయంలో మంగళవారం బాలల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమాన్ని పురస్కరించుకొని వివిధ శాఖలో ప్రతిభ కనబర్చిన మహిళలకు, విద్యార్థినులకు ప్రశంసా పత్రాలు, జ్ఞాపికలు అందజేశారు. కార్యక్రమంలో ఎటపాక సర్కిల్ ఇన్స్పెక్టర్ కన్నపరాజు, డిప్యూటి డి.ఎం.అండ్. హెచ్.ఒ పుల్లయ్య, ఐ.సి.డి.ఎస్ సిడి పిఒ నాగలక్ష్మి, ఎ.ఎస్.డి.ఎస్ సంస్థ డైరెక్టర్ వి.గాంధీ బాబు, స్దానిక ఎస్ఐ సంతోష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి నిర్మూలనకు సహకరించండి : ఎస్ఐ అప్పలసూరి

గూడెంకొత్తవీధి, నవంబర్ 19, ప్రభాతవార్త



గంజాయి పంట కారణంగా జరిగే అనర్థాలను గుర్తించి గంజాయి పంటల నిర్మూలనకు ప్రతి ఒక్కరు సహకరించాలని జీకేవీది ఎస్ఐ అప్పల సూరి అన్నారు. మంగళవారం లక్కవరం పేట పంచాయితీ పరిధిలో పలు గ్రామాలలో నిర్వహిం చిన వివిధ కార్యక్రమాలకు ఆయన పాల్గొన్నారు. గంజాయి పంటల కారణంగా ప్రజలకు జరిగే దుష్ప్రభావాలపై అవగాహన కల్పించారు. గంజాయి ఇతర మత్తు పదార్థాల కారణంగా యువత జీవితాలను నాశనం చేసుకుంటుందని చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని సూచిం చారు. గంజాయి పంట నివారణకు రవాణాకు అడ్డుకట్ట వేసేందుకు ప్రతి ఒక్కరు సహకరించాలన్నారు. పోలీస్ శాఖ ఆధ్వర్యంలో గిరిజన యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నామని ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలన్నారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలు నిర్వహిస్తే చట్టపరంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సర్పంచ్ వీరేంద్ర ప్రసాద్, పంచాయితీ కార్యదర్శి శ్రీనివాస్, సచివాలయ సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

## తాను మరణించి.. మరో నలుగురులో జీవించాడు

### రామారావు పార్ధవ దేహానికి జిల్లా కలెక్టర్ ఎంఎన్ హారేంధర్ ప్రసాద్ ఘన నివాళి

ఆరిలోవ, నవంబర్ 19, ప్రభాతవార్త



విశాఖకు చెందిన వాసిరెడ్డి రామారావు అనే వ్యక్తి తాను చనిపోతూ మరో మరో నలుగురు జీవితాల్లో వెలుగులు నింపారు. వివరాల్లోకి వెళ్తే .. ఈ నెల 17వ తేదిన దువ్వాడ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో వాసిరెడ్డి రామారావు(57) తలకి బలమైన గాయమవ్వడంతో స్పృహ కోల్పోయారు. దీంలో స్థానికులు దగ్గరిలో ఉన్న ప్రైవేట్ ఆసుపత్రికి తరలించగా బ్రెయిన్‌లో తీవ్ర రక్తస్రావం అవుతుందని గుర్తించారు. అతన్ని రక్షించడానికి రెండు రోజుల పాటు వైద్యులు ఎంతో శ్రమించారు. అయినప్పటికీ ఆరోగ్యం మెరుగుపడకపోవడంతో వైద్య బృందం సోమవారం బ్రెయిన్ డెడ్‌గా ప్రకటించారు. వైద్య బృందం వారి కుటుంబ సభ్యులకు, బంధువులకు అవయవదానంపై అవగాహన కల్పించడంతో... అవయవదానం చేసేందుకు కుటుంబ సభ్యులు అంగీకారం తెలిపారు. జీవన్ దాన్ రాష్ట్ర కో–ఆర్డినేటర్ డాక్టర్ కె.రాంబాబు దృష్టికి తీసుకుని వెళ్ళారు. రామారావు శరీరంలో ఊపిరితిత్తులు, గుండె, కిడ్నీ అవయవాలను సేకరించేందుకు అనుమతి జారీ చేశారు. అవయవదానం చేసేందుకు ముందుకు వచ్చిన కుటుంబ సభ్యులను ఈ సందర్భంగా రాంబాబు అభినందించారు. రామారావు చనిపోతూ మరో నలుగురు జీవితాల్లో వెలుగు నింపినందుకు గర్వంగా ఉందని మృతిని కుటుంబసభ్యులు తెలిపారు.

### రామారావు పార్ధవ దేహానికి జిల్లా కలెక్టర్ ఘన నివాళి..

నలుగురు జీవితాల్లో కొత్త వెలుగులు నింపిన రామారావు పార్ధవ దేహానికి జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హారేంధిర్ ప్రసాద్ పూలమాల వేసి నివాళ్ళుర్పించారు. రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జీవో నెంబర్ 95 ప్రకారం రామారావు మృతదేహానికి గౌరవ వందనం చేస్తూ ఘనవీడ్కోలు పలికారు. అనంతరం కుటుంబ సభ్యులకు ప్రశంసాపత్రంతో పాటు అంతక్రియలు నిమిత్తం పదివేల రూపాయలను కలెక్టర్ అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కుటుంబంలోని పెద్ద దిక్కుని కోల్పోయిన బాధలో కూడా మరో నాలుగు కుటుంబాల సంతోషం కోసం ఆలోచించిన రామారావు కుటుంబసభ్యులు ప్రతి ఒక్కరికి స్ఫూర్తిదాయకమన్నారు. రాష్ట్రవ్యాప్తంగా అవయవదానంపై విస్తృత ప్రచారం చేస్తూ అవయవదానాలకు కుటుంబసభ్యులు ముందుకు వచ్చే విధంగా ప్రోత్సహిస్తున్న జీవన్‌దాన్ రాష్ట్ర కో–ఆర్డినేటర్ డా.కె.రాంబాబు కృషి అభినందనీయమన్నారు. మరింతగా అవయవదానంపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాల్సిందిగా సూచించారు.

## క్యారేజ్ బాక్సులో గంజాయి రవాణా

### ఉలిక్కిపడ్డ సెంట్రల్ జైలు అధికారులు -నిందితుడ్ని రిమాండ్‌కు తరలించిన ఆరిలోవ పోలీసులు

ఆరిలోవ, నవంబర్ 19, ప్రభాతవార్త

ఓ వ్యక్తి దర్జాగా విశాఖ కేంద్రకారాగారంలో క్యారేజ్ బాక్సులో గంజాయి రవాణా చేస్తూ పట్టుబడడంతో జైల్‌శాఖ అధికారులు ఒక్కసారిగా ఉలిక్కి పడ్డారు. సెంట్రల్ జైల్ పర్యవేక్షణాధికారి కిషోర్‌కుమార్ తెలిపిన వివరాలు మేరకు కడియం శ్రీనివాస్ అనే వ్యక్తి డిఎం అండ్ హెచ్‌ఓ ద్వారా ఫార్మసిస్ట్‌గా నియమించి ఏడాదిగా సెంట్రల్ జైలుకు మందులు సరఫరా చేస్తున్నాడు. ఈ నేపథ్యంలో రోజువారిలాగే మంగళవారం మధ్యాహ్నం సెంట్రల్ జైలుకు మందులు సరఫరా చేసేందుకు ప్రధాన ద్వారంలో నుండి లోపలికి వెళ్తుండగా జైళ్ సిబ్బంది అతనిపై అనుమానం కలిగి తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీలో మధ్యాహ్నం భోజన క్యారేజీ బాక్సులో గంజాయి ప్యాకెట్లు బయటపడ్డాయి. గంజాయిని గుండలుగా తయారీ చేసి నల్లటి టేపులతో చుట్టు క్యారేజ్ బాక్సులో పెట్టి లోనకి వెళ్లే ప్రయత్నంలో సిబ్బందికి చిక్కాడు. దీంతో జైళ్‌శాఖ అధికారులు ఆరిలోవ పోలీసులకు సమాచారం అందించడంతో సీఐ మల్లేశ్వరరావు నిందితుడ్ని అదుపులో తీసుకొని కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించారు. ఏడాది నుండి జైళ్‌లోకి మందులు సరఫరా చేస్తున్న నిందితుడు కడియం శ్రీనివాస్ గతంలో కూడా ఇదే మాదిరిగా లోపల ఉన్న ఖైదీలకు గంజాయి ఎన్నిసార్లు సరఫరా చేశాడు అన్నవిషయంపై పోలీసులు విచారణ జరుపుతున్నట్లు సమాచారం.

## తల్లిపాలే బిడ్డలకు శ్రేయస్కరం..!

కూనవరం, నవంబర్ 19, ప్రభాతవార్త



తల్లిపాలే పిల్లలకు అత్యంత శ్రేయస్కరమని కూనవరం కమ్యూనిటీ హెల్త్ సెంటర్ సూపరింటెండెంట్ డాక్టర్ కె.మహేష్‌బాబు అన్నారు. మంగళవారం కూనవరం నవజాత శిశువు సంరక్షణ వారోత్సవాలను మండలం కోతులగుట్ట కమ్యూనిటీ హెల్త్ సెంటర్లో కూనవరం, వర రామచంద్రాపురం, ఎటపాక మండలాల వారీగా తల్లులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సూపరింటెండెంట్ హాజరై మాట్లాడారు. బాలింతలు తమ బిడ్డల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. మంచి పౌష్టికాహారం తీసుకుని వైద్య సేవలు పొందాలన్నారు. వాతావరణం మార్పులు కారణంగా చిన్న పిల్లలకు అనేక సమస్యలు వచ్చే అవకాశం ఉందన్నారు. తల్లిపాలే పిల్లలకు పట్టడం మేలన్నారు. తల్లులు మంచి ఆహారం తీసుకుంటేనే పిల్లలకు తల్లులు సమృద్ధిగా పాలు ఇచ్చే అవకాశం ఉంటుంద న్నారు. తల్లి పిల్లలకు పాలు ఇవ్వడం మూలంగా బిడ్డలకు వ్యాధి నిరోధక శక్తి పెరు గుతుందన్నారు. దీని వల్ల ఎలాంటి ఆరోగ్య సమస్యలు రావన్నారు. అనంతరం తల్లులకు ఆహారం అందజేశారు. డాక్టర్ సి.తేజ, డాక్టర్ వివేక్ నాయక్, ఎస్ఎన్‌సియు యూనిట్ వైద్య సిబ్బంది కే.ఇందు, దుర్గమ్మ, ఏ శ్రీవల్లి, బి.మౌనిక, కె.సత్య, పావని, ఫార్మసీ ఆఫీసర్ సృష్టి జోగారావు, ఎన్ఆర్‌సి కౌన్సిలర్ కె.రమేష్, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.


**SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**
SARB, సిరిపురం, విశాఖపట్నం

**సవరణ**

ఇందుమూలంగా యావన్మందికి తెలియజేయునది ఏమనగా **తేది.17-11-2024న వార్త–విశాఖపట్నం ఎడిషన్ & ది హన్స్ ఇండియా – విశాఖపట్నం ఎడిషన్** దినపత్రికలలో **తేది.16-11-2024తో** ప్రచురించబడిన ఇ–వేలం నోటీసులోని **తేదీ.04-12-2024న** జరుపవలసిన **ఋణగ్రహీత: మెస్సర్స్ శశి వర్ధని ఆగ్రో ఫుడ్స్** వారికి చెందిన ఆస్తుల ఆన్‌లైన్ ఇ–వేలం ప్రకటనలో ఇ–వేలం **తేది.04.12.2024** అని తప్పుగా ప్రచురించబడినది. ఇ–వేలం జరుగు తదుపరి తేది, వివరములు దిగువ తెలుపబడినవి.

ఇ–వేలం తేది మరియు సమయం: తేది.26-12-2024, ఉ॥ 10.00 గం॥ల నుండి సా॥ 04.00 గం॥ల వరకు

ఆస్తి తనిఖీ తేది మరియు సమయం: తేది:20-11-2024 నుండి 25-12-2024 వరకు ఉ॥10.00 గం॥ల నుండి సా॥ 04.00 గం॥ల వరకు

గమనిక: తేది.16-11-2024 (దినపత్రికలలో ప్రచురించిన తేది.17-11-2024) నాటి ఇ–వేలం నోటీసులో పేర్కొన్న నియమ, నిబంధనలలో ఏ విధమైన మార్పు లేదు. **మరిన్ని వివరములకు సంప్రదించండి ఫోన్: 77028 77188 & 8330952080.**

తేది: 19-11-2024, ప్రదేశం: విశాఖపట్నం — అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా



**బ్యాంక్ ఆఫ్ బరోడా** (बैंक ऑफ़ बड़ौदा Bank of Baroda)

ఆర్ ఓ స్ట్రెస్డ్ అస్సెట్స్ రికవరీ బ్రాంచి, రీజినల్ ఆఫీస్ : 10-1-44/10&11, 4వ అంతస్తు, పీజే ప్లాజా, విఐపి రోడ్డు, హోటల్ ట్రైకూన్ ఎదురుగా, విశాఖపట్నం-03., e-mail: sarvis@bankofbaroda.com

అధీకృత అధికారి పేరు : శ్రీ పంకజ్ కుమార్ (చీఫ్ మేనేజర్), మొబైల్ నెం.7995565212

**స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ–వేలం అమ్మకం ప్రకటన**

అపెండిక్స్- IV – A (రూల్ 6 (2) & 8(6) చూడుము)

(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 6(2) & 8(6) లోని నిబంధనలతో చదువుకోవలసిన సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకము కొరకు ఇ–వేలం అమ్మకం ప్రకటన)

సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన **బ్యాంక్ ఆఫ్ బరోడా** వారు **ఋణగ్రహీతలు, తనఖాదారులు మరియు హామీదారులు** చెల్లించవలసిన దిగువ తెలిపిన బకాయి మొత్తము + వడ్డీ, ఇతర ఖర్చులు వసూలు కొరకు సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన **బ్యాంక్ ఆఫ్ బరోడా** యొక్క అధీకృత అధికారి వారిచే స్వాధీనత పరుచుకోబడిన బ్యాంక్ తనఖా/అధీనంలో నున్న దిగువ వివరించిన స్థిరాస్తి **"ఎక్కడ ఎలా వున్నది అక్కడ "** మరియు **" అక్కడ ఏమున్నదో అదే "** పద్ధతి పై విక్రయించబడునని యావన్మంది ప్రజానీకమునకు మరియు ప్రత్యేకంగా **ఋణగ్రహీతలు, తనఖాదారులు మరియు హామీదారులకు** ఇందుమూలముగా సూచించటమైనది. **ఋణగ్రహీతలు, తనఖాదారులు మరియు హామీదారులు, బకాయిలు,** ఆస్తుల వివరాలు, ఇ–వేలం తేది, సమయం, రిజర్వు ధర, ధరావత్తు మరియు బిడ్డు పెంచు మొత్తం వివరములు దిగువ తెలుపబడినవి.

ఋణగ్రహీతలు / తనఖాదారులు / హామీదారుల పేర్లు మరియు చిరునామా: 1) మెస్సర్స్ శ్రీ వెంకటేశ్వర ఇన్‌ఫ్రాటెక్ ప్రాతినిధ్యం వహిస్తున్న **మేనేజింగ్ పార్టనర్స్**, డి.నెం.4-26-20/2, వి.వి.నారాయణ వీధి, భీమనవారిపేట, విజయవాడ (అర్బన్), కృష్ణా జిల్లా, ఆంధ్రప్రదేశ్-520001, **2. కుమారి. జగుపిల్ల సాయి సిరి లాస్య (పార్టనర్ & తనఖాదారు)**, తండ్రి : జగుపిల్ల వెంకటేశ్వరరావు, డి.నెం.4-26-20/2, వి.వి.నారాయణ వీధి, భీమనవారిపేట, విజయవాడ (అర్బన్), కృష్ణా జిల్లా, ఆంధ్రప్రదేశ్-520001, **3) కుమారి. జగుపిల్ల దూండి ప్రియ (పార్టనర్ & తనఖాదారు)**, తండ్రి : శ్రీ జగుపిల్ల వెంకటేశ్వరరావు రావు, డి.నెం.4-26-20/2, వి.వి.నారాయణ వీధి, భీమనవారిపేట, విజయవాడ (అర్బన్), కృష్ణా జిల్లా, ఆంధ్రప్రదేశ్-520001, **4. శ్రీ జగుపిల్ల వెంకటేశ్వరరావు (పార్టనర్)**, తండ్రి: పోతన్న, డి.నెం.4-26-20/2, వి.వి.నారాయణ వీధి, భీమనవారిపేట, విజయవాడ (అర్బన్), కృష్ణా జిల్లా, ఆంధ్రప్రదేశ్-520001, **5. శ్రీమతి జగుపిల్ల ఉమామహేశ్వరి (పార్టనర్)**, భర్త : జగుపిల్ల వెంకటేశ్వరరావు, డి.నెం.4-26-20/2, వి.వి.నారాయణ వీధి, భీమనవారిపేట, విజయవాడ (అర్బన్), కృష్ణా జిల్లా, ఆంధ్రప్రదేశ్-520001, **6. శ్రీ పిల్లా సింహాచలం (పార్టనర్)**, తండ్రి: పిల్లా రాంబాబు, డి.నెం.9-68-22, కాటన్ ఫ్యాక్టరీ, కొత్తపేట, విజయవాడ (అర్బన్), ఆంధ్రప్రదేశ్-520001, **7. శ్రీమతి పిల్లా సత్యవతి (పార్టనర్)**, భర్త: పిల్లా సింహాచలం, డి.నెం.9-68-22, కాటన్ ఫ్యాక్టరీ, కొత్తపేట, విజయవాడ (అర్బన్), ఆంధ్రప్రదేశ్-520001, **8. శ్రీ సోమనాథ్ నాగోతి (పార్టనర్)**, తండ్రి : వెంకటేశ్వరరావు, డి.నెం.6-21-24, కె.టి.రోడ్డు, ట్రైలర్ పేట, విజయవాడ (అర్బన్), కృష్ణా జిల్లా, ఆంధ్రప్రదేశ్-520009, **9. శ్రీ నాగోతి అశోక్ కుమార్ (పార్టనర్)**, తండ్రి: లేటు శ్రీ రామమూర్తి, 15-7-37/ఎ, ఇస్మాయిల్ వీధి, రామకృష్ణ పేట, కాకినాడ రూరల్, తూర్పుగోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్-533001, **10. శ్రీ నాగోతి వెంకట నాగేశ్వరరావు (పార్టనర్)**, తండ్రి: నాగోతి ఆంజనేయ దాస్, డి.నెం.1-3-26-11ఎ, పార్థసారధి వీధి, విద్యాధరపురం, కామకోటినగర్, విజయవాడ (అర్బన్), ఆంధ్రప్రదేశ్-520012, **11. శ్రీ నాగోతి సీతారామాంజనేయులు (పార్టనర్)**, తండ్రి: నాగ నరసింహరావు, డి.నెం.11-148/1, శ్రమశక్తి నగర్, శారదా పీఠం ఎదురుగా, చినముషిడివాడ, వార్డు నెం.70, పెందుర్తి, సుజాతనగర్, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్ -531173. **12. శ్రీ నాగోతి పాండురంగారావు (పార్టనర్)**, తండ్రి: నాగోతి ఆంజనేయదాస్, డి.నెం.9-3-30, బ్రాహ్మణ వీధి, కొత్తపేట, విజయవాడ (అర్బన్), ఆంధ్రప్రదేశ్-520001.

**బ్యాంక్‌కు రావలసిన మొత్తం బకాయి: తేది.31.03.2021 నాటికి రూ.3,56,87,042/-** (అక్షరాల మూడు కోట్ల యాభై ఆరు లక్షల ఎనభై ఏడు వేల నలభై రెండు రూపాయలు మాత్రమే) + **తేది.01-04-2021** నుండి వడ్డీ, ఖర్చులు మరియు ఇతర ఛార్జీలు మొదలగునవి. తదుపరి ఆస్తుల విక్రయం ద్వారా గ్రహించవలసి ఉంటుంది.

**ఆస్తుల వివరములు (స్వాధీనత స్వభావం : భౌతిక):**

సమాన తనఖాలో గల కృష్ణా జిల్లా, డిఆర్‌ఓ, విజయవాడ, విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ ఏరియా, లంబాడిపేట, విద్యాధరపురం గ్రామ పోర్షన్, బ్లాకు నెం.16, ప్రస్తుత రెవెన్యూ వార్డు నెం.13, మున్సిపల్ వార్డు నెం.5/బి, ఎన్‌టిఎస్ నెం.29, అసెస్‌మెంట్ నెం.3845బి మరియు 3845సి, కొత్త అసెస్‌మెంట్ నెం.40857 మరియు 40858, ఆర్.ఎస్.నెం.40ఎ/1బిలో 484 చ॥గ॥ల విస్తీర్ణంలో డి. నెం.4-1-133తో గల ఆర్‌సిసి ఖాళీ నివాస స్థలం 1) కుమారి జగుపిల్ల దూండి ప్రియ మరియు 2) కుమారి జగుపిల్ల సాయి శ్రీ లాస్య గార్ల పేరున కలదు. **హద్దులు: తూర్పు:** లింగుపల్లి రామకృష్ణ గారి ఆస్తి, **దక్షిణం:** మున్సిపల్ రోడ్డు, **పడమర:** ఆళ్ళ రామస్వామి గారి ఆస్తి, **ఉత్తరం:** 30.0 అ॥ల వెడల్పు రోడ్డు. జె. సాయి సిరి లాస్య మరియు జె. దూండి ప్రియ గార్లచే తనఖా పెట్టబడినది.

**రిజర్వు ధర : రూ.2,17,79,100/-** (అక్షరాల రెండు కోట్ల పదిహేడు లక్షల డెబ్బై తొమ్మిది వేల ఒక్క వంద రూపాయలు మాత్రమే)

**ధరావత్తు : రూ.21,77,910/-** (అక్షరాల ఇరవై ఒక్క లక్షల డెబ్బై ఏడు వేల తొమ్మిది వందల పది రూపాయలు మాత్రమే)

**బిడ్ పెంపుదల మొత్తం : రూ.1,00,000/-** (అక్షరాల ఒక లక్ష రూపాయలు మాత్రమే)

**ఇ–వేలం తేది మరియు సమయం : 10-12-2024 మ॥ 02.00 గం॥ల నుండి సా॥ 06.00 గం॥ల వరకు వేలం ముగిసేవరకు ప్రతీ 10 నిమిషాలకు ఒక్కసారి అన్‌లిమిటెడ్ ఆటో ఎక్స్‌టెన్షన్ ఉండును.**

పై ఆస్తులను తేది.03-12-2024 నుండి 06-12-2024 వరకు ఉ॥11.00 నుండి సా॥ 04.00 గం॥ల వరకు తనిఖీ చేసుకోగలరు.

అమ్మకం యొక్క సవివరమైన నియమ నిబంధనల కోసం సెక్యూర్డ్ క్రెడిటార్ యొక్క బ్యాంక్ వెబ్ సైట్ :https://www.bankofbaroda.in/e-auction.htm and https://ebkray.in లింక్‌ను రిఫర్ చేయండి. ఆసక్తి గల బిడ్డర్లు అధీకృత అధికారి యొక్క మొబైల్: 7995565212 ను సంప్రదించగలరు.

తేది : 19-11-2024, ప్రదేశం : విశాఖపట్నం — సం/- అధీకృత అధికారి, బ్యాంక్ ఆఫ్ బరోడా

పార్వతీపురం మన్యం విజయనగరం
వార్త
25 Glorious years

## ఉక్కు ప్రధానిగా ఇందిరా గాంధీ



**శృంగవరపుకోట, నవంబరు 19 ప్రభాతవార్త**

భారతదేశానికి ఉక్కు ప్రధాన మంత్రిగా ఇందిరా గాంధీ మంచి పేరు ప్రఖ్యాతుల సాధించారని ఎస్.కోట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త గేదెల తిరుపతి తెలిపారు. మంగళవారం ఇందిరాగాంధీ 107వ జయంతి వేడుకలు ఎస్.కోటలోని గాంధీ పార్క్ వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పార్టీ సమన్వయకర్త గేదెల తిరుపతి ముఖ్య అతిధిగా పాల్గొని ముందుగా ఇందిరాగాంధీ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం పార్టీ నాయకులు ఏర్పాటు కేక్‌ను కట్ చేసి సంబరాలు జరుపుకొన్నారు. ఈ సందర్భంగా తిరుపతి మాట్లాడుతూ ప్రదానమంత్రిగా ఇందిరాగాంధీ దేశాభివృద్ధికి ఎనలేని కృషి చేశారని అలాగే ప్రపంచానికి భారతదేశ చరిత్రను గొప్పతనాన్ని ఆమె చాటిచెప్పారన్నారు. ఇక ఇందిరా గాంధీ దేశ ప్రధానిగా నాలుగుసార్లు బాద్యతలు చేపట్టారని అందుకే ఆమె ఉక్కు మనిషిగా పేరు పొందారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అద్యక్షుడు ఈశ్వరరావు పార్టీ సీనియర్ నాయకులు మణిబాబు, నానాజీ పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పరిసరాల పరిశుభ్రత ప్రతీ ఒక్కరీ ధ్యేయం కావాలి

**గుర్ల, నవంబరు 19 ప్రభాతవార్త**



పరిసరాల పరిశుభ్రతపై ప్రతీ ఒక్కరూ బాద్యత వహించాలని గ్రా సర్పంచ్ ప్రతినిధి రెడ్డి అప్పలనర్సయ్య తెలిపారు. గత నాలుగు రోజులుగా గ్రామ పరిసర ప్రాంతాలలో కాలవలు, రోడ్లు, జిమ్‌సెంటర్లు పేరుకుపోయిన చెత్తాచెదారం, పిచ్చిమొక్కలు యంత్రాల మనుషులు సహాయంతో తొలగింపు చర్యలు చేపట్టారు. మంగళవారం జరుగుతున్న పారిశుద్ధ్య పనులను ఆర్‌డబు ్యఎస్ జేఈ మురళి కిశోర్ గ్రామ కార్యదర్శి విజయలక్ష్మి, ఇంజనీరింగ్ అసిస్టెంట్ సన్యాసిరావు పర్యవేక్షించారు. ఈ సందర్భంగా అప్పలనర్సయ్య మాట్లాడుతూ గ్రామంలో ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండాలంటే మన పరిసరాలను మనమే పరిశుభ్రంగా ఉంచుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. లేదంటే అనారోగ్య పాలు అయ్యే పరిస్థితి ఉందని హెచ్చరించారు. తమ వద్ద ఉన్న చెత్తాచెదారాలను చెత్త బండ్ల గాని సుదీర ప్రాంతాల్లో వేయాలని సూచించారు. ముఖ్యంగా గ్రామంలో పారిశుద్ధ్య పనులపై ఎప్పటికప్పుడు సకాలంలో ప్రత్యేక దృష్టి సారించి గ్రామ అభివృద్ధిలో పెద్దలు సహకారంతో తనవంతు కృషి చేస్తున్నానని తెలిపారు.

## ఆర్టీసీ కాంప్లెక్స్‌లో దొంగతనాలపై అవగాహన : ఎస్.ఐ



**రామభద్రపురం, నవంబరు 19 ప్రభాతవార్త**

ఆర్టీసీ కాంపెక్స్‌లో సెల్‌పోన్లు విలువైన వస్తువులు దొంగతనాలు జరగకుండా ప్రయాణీకులు అప్రమత్తమంగా ఉండాలని ఎస్.ఐ వెలమల ప్రసాద్ కోరారు. సోమవారం సాయంత్రం ఆర్టీసీ కాంప్లెక్స్‌లో ప్రయాణీకులతో దొంగతనాలపై అవగాహన కల్పించారు. బస్సులెక్కటప్పుడు విలువైన వస్తువులను చూసుకోవాని ఎవరైనా అనుమానస్పదంలో వ్యక్తులు వెంటాడినట్లయితే సమాచారం పోలీసు వారికి తెలయిజేయాలన్నారు. ముఖ్యంగా ప్రయాణీకులతో పాటు ఇతర ప్రాంతాల నుంచి వచ్చి రాత్రి వేళల్లో కాంప్లెక్స్‌లో నిద్రించడం వంటివి జరుగుతున్నాయని పోలీసులు రాత్రి వేళల్లో గస్తీ సమయాల్లో పరిశీలించడం జరుగుతుం దన్నారు. అలాగే కాంప్లెక్స్ చుట్టూ ఇతర వాహనాలు ఉండకూడదని ఆర్టీసీ అధికారులు ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోవడం లేదని వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది ప్రయాణీకులు తదితరులు పాల్గొన్నారు.

## వాగ్దేవి కళాశాల విద్యార్థినికి రెండు సిల్వర్ పతకాలు

**కొత్తవలస, నవంబరు 19 ప్రభాతవార్త**



కరాటే అసోసియేషన్ ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో విజయవాడలో ఈ నెల 17వ తేదీన జరిగే కరాటే రాష్ట్రస్థాయి పోటీల్లో కొత్తవలస వాగ్దేవి డిగ్రీ కళాశాల విద్యార్థి కె.లక్ష్మిదీపక్‌కు అండర్ -17 విభాగంలో రెండు సిల్వర్ పతకాలు సాదించారు. ఈ సందర్భంగా మంగళవారం జరిగిన కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్‌కి కోటిని మహేశ్వరరావు ప్రిన్సిపల్ అద్యాపకులు అతనని అభినందించారు.

## మొక్కజొన్న కత్తెర పురుగు పట్ల రైతులు జాగ్రత్త వహించాలి



**పాచిపెంట, నవంబరు 19 ప్రభాతవార్త**

మొక్కజొన్న వేసే రైతులందరూ కత్తెర పురుగు పట్ల అప్రమత్తంగా ఉండాలని మండల వ్యవసాయ అధికారి కొల్లి తిరుపతిరావు సూచించారు. ఈ పురుగు విత్తనం వాటిని వారం రోజుల నుంచి గుడ్డు దశ నుంచే ఈ పురుగును నివారించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని వ్యవసాయ అధికార తెలిపారు. మండలంలో మంగళవారం మిర్తి గ్రామంలో మొక్కజొన్న పంటపై ఆశించే కత్తెర పురుగు గుడ్డు దశ నుంచి నివారించడానికి ఐదు శాతం వేప గింజన కషాయాన్ని పిచికారి చేయాలని వేపనూనె ఐదు లీటర్లు, లీటర్ నీటికి కలిపి పిచికారి చేసుకోవాలని తెలిపారు. నేలలో అన్ని రకాల పోషకాలు లభిస్తాయని వాటిని పంట తీసుకుని దశలోనికి మారుచకోవాల్సిన బాధ్యత రైతులదని తప్పనిసరిగా ఖరీఫ్‌లో పచ్చరొట్ట నవధాన్య విత్తనాలు కలిగి ఉండాలని తెలిపారు. పంట మార్పిడి పాటిస్తూ తప్పనిసరిగా పొటాసు ఎరువును రెండుసార్లు విత్తనంతో పాటు ఒకసారి కంకి ఏర్పడే దశలో మరోకసారి తప్పనిసరిగా వేయాలని, ఎకరానికి 15 కేజీలు ఒక్కసారి వేసుకోవాలని సూచించారు. అలాగే భూమిలో కరగని స్థితిలో ఉన్న పోటాషియం కరిగించి మొక్కకు అందించడానికి పోటాష్ రిలీజింగ్ బ్యాక్టీరియా రాయితీపై వ్యవసాయశాఖ అందిస్తుందని ఎకరానికి ఖర్చు వందరూపాయలు అవుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ప్రతినిధి పోలినాయుడు, గ్రామ వ్యవసాయ సహాయకులు దినేష్‌కుమార్ పాల్గొన్నారు.

## ఈపీఎఫ్ కనీస పింఛన్ తొమ్మిది వేలకు పెంచకపోవడంపై నిరసన

**గరివిడి, నవంబరు 19 ప్రభాతవార్త**



కార్మికుల భవిష్యనిధి కనీస పింఛన్ తొమ్మిది వేలకు పెంపుదలలో కేంద్ర సర్కార్ నిర్లక్ష్య వైఖరి అవలంబిస్తుందని అందుకు నిరసనగా పెన్షనర్లు, రిటైర్డ్ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం జరిగింది. సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు అంబళ్ళ గౌరీనాయుడు, ఈపిఎఫ్ సంఘ ప్రతినిధులు షేక్ సలీం, ఓఎస్ఎన్ మూర్తి ఇతర ఇతర విశ్రాంతి ఉద్యోగులు రెవెన్యూ కార్యాలయం ఎదురుగా ఉన్న అంబేడ్కర్ విగ్రహం వద్ద నిరసన గళం విప్పారు. మోడీ సర్కార్‌పై వారు విరుచుకుపడ్డారు. పార్లమెంటు సమావేశాల్లో బిల్లు పెట్టి ఆమోదం తెలపాల్సిన ఎన్డీయే ప్రభుత్వం అందుకు బిన్నంగా వ్యవహరించి ఈపీఎఫ్ పింఛన్ దారులపై కక్ష కట్టిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నెల 16 నిరసన దినంగా వారు పేర్కొన్నారు. రిటైరైన శ్రమజీవులు నెలకు రెండు వేలు పింఛన్లు పొందుతూ దుర్భర జీవితాలు అనుభవిస్తున్నారని కేంద్ర ప్రభుత్వంకి అనేక మార్లు విన్న వించినా కనీస పింఛన్ తొమ్మిది వేలకు పెంచక పోవడం దారుణమని పింఛణ్ దారుల సంఘ ప్రతినిధులు విరుచుకుపడ్డారు. మోడీ సర్కార్ కార్మికులపై కన్నెర్ర చేయడం హేయమైన చర్యగా వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈపిఎఫ్‌లో ఎనిమిది లక్షలు కోట్లు మిగిలిన ఉన్నాయని వారు పేర్కొన్నారు. ఎనిమిది లక్షల కోట్లపై 57వేల కోట్లు వడ్డీ జమ అవుతుందని నిరసన కారులు స్పష్టం చేశారు. నిరసనలో ప్లకార్డులు ప్రదర్శించిన నిరసన కారులు కేంద్ర ప్రభుత్వ వ్యతిరేక నినాదాలు చేసి తమ వ్యతిరేకతను చాటుకున్నారు. వ్యతిరేక నినాదాలతో ఆ ప్రాంతం మార్మోగింది. కేంద్రదం కనీసం భవిష్య నిధి పింఛన్ తొమ్మిది వేలకు పెంచకపోతే ఆందోళన మరింత ఉదృతం చేస్తామని నిరసన కారులు హెచ్చరించారు. ఆందోళన ,నిరసనలో గంట్యాడ అప్పలరాజు, కరణం సన్యాసినాయుడు, పాపినాయుడు, శనపతి రమణ తదితరులు పాల్గొన్నారు.

## రైలు ఢీ కొని బారీ సంఖ్యలో గొర్రెలు మృతి

**శృంగవరపుకోట, నవంబరు 19 ప్రభాతవార్త**



రైలు ఢీ కొని భారీ సంఖ్యలో గొర్రెలు మృతి చెందిన సంఘటన జామి మండలం బీమసింగి ప్రాంతంలో మంగళవారం చోటు చేసుకుంది. ఇందుకు సంబందించి వివరాలు ఇలా ఉన్నాయి. జామి మండల లక్ష్మీపురం గ్రామానికి చంఎదిన గోలగాని ఎర్రినాయుడు, సింహచలం, వారాది వరమణమ్మ, గొంప బంగారునాయుడులు తమ గొర్రెల మందలను మేత కోసం అన్నంరాజుపేట నుంచి జామి వైపు తోలుకుని వెళ్ళినట్లు సమాచారం. అయితే బీమసింగి దగ్గర గొర్రెలు రైల్వే గేటు దాటుతుండగా విజయనగరం నుంచి విశాఖవైపు వెళుతున్న రైలు ఢీ కొనడటంతో సుమారు 80 గొర్రెలు అక్కడక్కడే మృతి చెందినట్లు తెలుస్తోంది. చేతికి అందిన గొర్రెలు మృతి చెందడంతో గొర్రెల పెంపకం రైతుల లబోదిబోమంటున్నాయి. గొర్రెలు మృతి చెందడంతో ఆర్ధికంగా బాగా నష్టపోయామని ప్రభుత్వం మమల్ని ఆదుకోవాలని రైతులు కోరారు. సుమారు 30 లక్షల వరకు ఆస్తినష్టం ఉంటుందని రైతులు అంచనా వేస్తున్నారు.

## చట్టాలపై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలి



**పార్వతీపురం, నవంబరు 19 ప్రభాతవార్త :**

విద్యార్థి దశలోనే చట్టాలపై ప్రతీ విద్యార్థి స్పష్టమైన అవగాహన కలిగి ఉండాలని మంచి సమాజాన్ని ఏర్పాటు చేయడంలో విద్యార్థులు కీలకం అని టౌన్ పోలీస్టేషన్ మహిళా కానిస్టేబుల్ బద్నాన శశి అన్నారు. టౌన్ పోలీస్టేషన్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా వి.నారాయణరావు ఆదేశాల మేరకు మంగళవారం స్థానిక వేదాంత జూనియర్ కళాశాల విదాయర్థులతో ఆమె సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పార్వతీపురం మన్యం జిల్లా పోలీసుశాఖ ఫ్రెండ్లీ పోలీసు విధానాన్ని అమలు చేస్తోందన్నారు. ఫోక్సో చట్టం బాల్య వివాహాలు, సైబర్ క్రైం చట్టాలు విద్యార్థులకు అవగాహన కల్పించారు. అపరిచిత వ్యక్తులు, ఫైబర్ నేరగాళ్ళు చేసి ఫోన్ కాల్స్ ఓటీపీల పట్ల ప్రతీ ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలన్నారు. విద్యార్థులు ఎవరైనా లైంగిక వైదింపులు, ర్యాగింగ్ వంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడినా, సోషల్ మీడియాలో షేక్, అసభ్యకర మేసేజ్ పోస్టు చేసి పోలీసు కేసుల్లో నమోదైతే విద్యార్థి జీవితం నాశనం అవుతుందని కాబట్టి అప్రమత్తంగా ఉండాలన్నారు. ఆపద అత్యవసర పరిస్థితుల్లో పోలీసుశాఖకు సంబదించి డయల్ 112 సేవలను వినియోగించుకోవాలని, ప్రతీ విద్యార్థి తమ మొబైల్లో ఉమెన్ సేఫ్టీ యాప్ డౌన్‌లోడ్ చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వేదాంత జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ రామారావు, కళాశాల సిబ్బంది హోంగార్డు అర్చన, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## పోలమాంబ ఆలయాలను పరిశీలించిన డీఈవో

**మక్కువ, నవంబరు 19 ప్రభాతవార్త :**



శంబర పోలమాంబ అమ్మవారి వనంగుడి చదురు గుడి ఆలయాలను పార్వతీపురం మన్యం జిల్లా దేవదాయ డీఈవో ఎస్.రాజారావు ఆలయాలను పరిశీలించారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించి జిల్లాలో అన్ని దేవాలయాలను పరిశీలనలో భాగంగా శంబర వచ్చినట్లు డీఈవో అన్నారు. ఆలయ అభివృద్ధి పనులను ఆయన పరిశీలించారు. రాబోవు శంబర పోలమాంబ జాతరకు సంబందించి ఇప్పటి నుంచి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు ఆలయ కార్య నిర్వహణ అధికారి వి.వి. సూర్యనారాయణ అన్నారు. దేవాదాయశాఖ ఏఈ గణపతిరావు, సాలూరు కార్యనిర్వాహక అధికారి రమేష్, సీనియర్ అసిస్టెంట్ రాజు, సిబ్బంది పాల్గొన్నారు.

## పలు గ్రామాల్లో వనభోజనాలు



**గరుగుబిల్లి, నవంబరు 19 ప్రభాతవార్త**

కార్తీకమాసం సందర్భంగా మండల పరిధిలోని ఆయా గ్రామాలలో మంగళవారం వనభోజనాలు కార్యక్రమం నిర్వహించారు. ఈ మేరకు ఆయా గ్రామాల సమీపంలోని మామిడి తోటల్లో వనభోజనాలు కార్యక్రమంను నిర్వహించారు. కార్తీక మాసం సందర్భంగా నిర్వహించిన వనభోజనాలు కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అన్న ప్రసాదంను స్వీకరించారు. మండల పరిధిలోని కొత్తూరు, రావుపల్లి తదితర గ్రామాల్లో సోమవారం పెద్ద ఎత్తున వనభోజనాలు కార్యక్రమం జరిగింది. కొత్తూరు గ్రామంలో జరిగిన వనభోజనాలు కార్యక్రమంలో మాజీ ఎంపిపి ద్వారపురెడ్డి ధనంజయరావుతోపాటు కొత్తూరు గ్రామ పంచాయతీ సర్పంచ్ ద్వారపురెడ్డిర రజని ,శంకరరావు తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా ఆయా గ్రామాల్లోని శివాలయాల్లో ఆలయ ప్రాంగణాల్లో అన్న సమారాధన కార ్యక్రమాలు నిర్వహించారు. ఈ అన్న సమారాధన కార్యక్రమంలో పెద్దఎత్తున పాల్గొని ప్రసాదాన్ని భక్తులు స్వీకరించారు.

## ప్రపంచ మరుగుదొడ్ల దినోత్సవం

**దత్తిరాజేరు, నవంబరు 19 ప్రభాతవార్త**



ప్రపంచ మరుగుదొడ్ల దినోత్సవాన్ని మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. మండల పరిషత్ అభివృద్ధి అధికారి వై.వి. రాజేంద్రప్రసాద్ ఆద్వర్యంలో కేజీబీవీ విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిడివో మాట్లాడుతూ మరుగుదొడ్ల ప్రాధాన్యత నిర్వహణ బహిరంగ మల మూత్ర విసర్జన వల్ల కలగే నష్టాలను ప్రజలకు వివరించే ఉద్దేశ్యంతో నవంబర్ 19న ప్రపంచ మరుగుదొడ్ల దినోత్సవంగా జరుపుకున్నారు. భారతదేశాన్ని బహిరంగ మలవిసర్జన రహితంగా మార్చడానికి 2014 అక్టోబర్ 2 స్వచ్ఛ భారత్ అభియాన్ మిషన్ కేంద్రం ప్రారంభించి గ్రామీణ గృహాల పాఠశాలలు బహిరంగ ప్రదేశాల్లో మరుగుదొడ్ల నిర్మాణంపై దృష్టి పెట్టి ఇప్పటికే పెద్ద సంఖ్యలో మరుగుదొడ్లను నిర్మించింది. బహిరంగ మలవిసర్జన వల్ల కలరా వంటి భయంకర వ్యాధులు వ్యాప్తి చెంది ప్రజలకు ప్రాణాంతకరంగా మారుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి వాణిశ్రీ ఆర్‌డబ్ల్యుఎస్ జెఈ కార్తీక్ అంగన్వాడీ సూపర్‌వైజర్ ఎస్.పి ఎం కోఆర్డినేటర్ సచివాలయ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

## గరుగుబిల్లికి ఒక కోటి 25 లక్షలు పనులు



**మెరకముడిదాం, నవంబర్ 19 ప్రభాతవార్త**

మండలంలోని గరుగుబిల్లి పంచాయతీకి సంబందించి 2023-24 ఆర్థిఖ సంవత్సరానికి గాను ఉపాధి హామీ పథకంలో భాగంగా ఒక కోటి 25 లక్షల రూపాయల పనులు చేపడుతున్నట్లు సర్పంచ్ అవాల అప్పల నాయుడు వెల్లడించారు. దీనికి సంబందించి మంగళవారం సచివాలయంలో గ్రామ సభను నిర్వహించారు. గ్రామ సభ ఆమోదం మేరకు ఈ పనులు చేపడుతున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఎస్ఆర్పీ లక్ష్మణరావు, ఉపాధి హామీ సిబ్బంది, ఎంపిటిసి చిరంజీవినాయుడు, సచివాలయ సిబ్బంది గణేష్ పాల్గొన్నారు.

## కరాటే విజేతలకు ప్రశంసలు



**చీపురుపల్లి, నవంబరు 19 ప్రభాతవార్త**

ఈ నెల 17వ తేదీ విజయవాడ, పటమట ఇండోర్ స్టేడియంలో జరిగిన స్టేట్ లెవల్ కరాటే చాంపియన్‌షిప్ ప్రెసిడెంట్ కప్‌లో చీపురుపల్లి కరాటే అకాడమీ విద్యార్థులు పాల్గొని పతకాలు సాదించడం పట్ల స్థానిక జడ్పీటీసీ వలిరెడ్డి శ్రీనివాసరావు, వలిరెడ్డి శిరీష దంపతులు మంగళవారం విజేతలకు అబినందించారు. అందులో భాగంగా బహుమతి విభాగంలో వజీర్ బాష మొదటి స్థానం సాధించగా నితీష్ ద్వితీయస్థానం, కాటా విభాగంలో ప్రశాంత్ ద్వితీయ స్థానం, రాష్ట్రంలో మూడో స్థానంలో నిలిచారు. ఈ సందర్భంగా చీపురుపల్లి జడ్పీటీసీ వలిరెడ్డి శిరీష, వైఎస్సార్ పార్టీ సెక్రటరీ వలిరెడ్డి శ్రీనివాసనాయుడులు పతకాలు సాదించిన విద్యార్థులను అభినందించారు. చీపురుపల్లి లాంటి గ్రామీణ ప్రాంతంలో కరాటే లాంటి ప్రతిభా వంతమైన ఆత్మరక్షణకు సంబందించిన ఈ విద్యను మన విద్యార్థులకు శిక్షణ ఇచ్చి మన చీపురుపల్లి ప్రాంత విద్యార్థులు ఈ మెడల్స్ సాధించడంలో శిక్షణ ఇచ్చిన శేఖర్ మాస్టర్‌ని అభినందనలు తెలియజేశారు. జాతీయ స్థాయిలో కూడా ఇంకా ఎన్నో పతకాలు సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ, వలిరెడ్డి శిరీష, జిల్లా వైఎస్సార్ పార్టీ సెక్రటరీ వలిరెడ్డి శ్రీనివాసనాయుడు, కరాటే మాస్టార్ శేఖర్, నాగచైతన్య రామారావు, నీలకంఠం చక్రి విద్యార్థులు పాల్గొన్నారు.

## శివనామ స్మరణతో మార్మోగిన శివాలయాలు

**గరుగుబిల్లి, నవంబరు 19 ప్రభాతవార్త**



కార్తీకమాసం మూడో సోమవారం సందర్భంగా మండల పరిధిలోని ఆయా గ్రామాల్లోని శివాలయాల్లో శివనామస్మరణతో మార్మోగాయి. వేకులజాము నుంచే భక్తులు పెద్దఎత్తున పాల్గొని అబిషేకాలతో పాటు అర్చనలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పవిత్ర నాగావళి నది ఒడ్డున ఉన్న శివ్వాం గ్రామంలోని శ్రీఉమారామ లింగేశ్వర స్వామి ఆలయంలో ఆలయ అర్చకులు అంపోలు శ్రీనివాసరావు శర్మ ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు జరిగాయి. గిజబ గ్రామంలోని శ్రీ కాశీవిశ్వేశ్వర స్వామి ఆలయం, నాగూరు గ్రామంలోని శ్రీ చంద్రశేఖర్‌స్వామి ఆలయం అదేవిధంగా గరుగుబిల్లి, రావుపల్లి, రావివలస, తోటపల్లి, పెద్దూరు, గొట్టివలస తదితర గ్రామాల్లోని శివాలయాల్లో కార్తీకమాసం సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజా కార్యక్రమాల్లో పాల్గొని భక్తులకు ఉచిత ప్రసాదంను అందజేశారు. శివ్వాం గ్రామంలోని ఉ ఉమారమాలింగేశ్వరస్వామి ఆలయ ప్రాంగణంలో కమిటీ ఆధ్వర్యంలో అన్నప్రసాద వితరణ కార్యక్రమం చేపట్టారు. శ్రీఉమారామలింగేశ్వరస్వామి ఆలయంకు ఆయా ప్రాందతాల నుంచి పెద్దఎత్తున తరలివచ్చిన భక్తులు అన్నప్రసాదంను స్వీకరించి సమయంలో ఎటువంటి అసౌకర్యానికి గురికాకుండా తగు చర్యలు చేపట్టారు. గిజబ గ్రామంలో శ్రీకాశ్మవిశ్వేశ్వరస్వామిలో ఆలయంలో సమీప గ్రామాల నుంచి పెద్దసంఖ్యలో భక్తులు పాల్గొని పూజల నిర్వహించారు.

## వేరోచోటకి మద్యం దుకాణం



**రామభద్రపురం, నవంబరు 19 ప్రభాతవార్త**

మండల కేంద్రంలో రోడ్డు ఆనుకుని ఆసుపత్రికి దగ్గరలో నడుపుతున్న మద్యం షాపును వేరో చోటకి తరలించాలని స్థానికులు కోరారు. ఆ గ్రామంలో ఆరు మద్యం షాపులను ఐదు షాపులు ఊరికి దూరంగా నడుపుతున్నారు. ఒకటి మాత్రమే రోడ్డు పక్కన ఉంది దీనిని దూరంగా నడపాలని స్థానికులు కోరుతున్న ఐదు మద్యం షాపులకు పక్కనే ఉంది. దీనిని దూరంగా నడపాలని స్థానికులు కోరిక మేరకు షాపును వేరో చోటకి మార్చారు.

## గ్రంధాలయాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి



**గజపతినగరం, నవంబరు 19 ప్రభాతవార్త :**

గ్రంధాలయాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని గమ్యం స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపకులు వేమలి చైతన్యబాబు సూచించారు. జాతీయ గ్రంధాలయ వారోత్సవాల్లో భాగంగా మంగళవారం స్థానిక ప్రతిభ జూనియర్ కళాశాలలో విద్యార్థులు- గ్రంధాలయాలు అంశంపై ఆయన ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ప్రతి విద్యార్థి పుస్తక పఠనం అలవాటుచేసుకోవాలని సూచించారు. గ్రంధాలయాలు విజ్ఞాన భాండాగారాలు అని పేరొ ్కన్నారు. ఈ కార ్యక్రమంలో జిల్లా గ్రంధాలయ సేవా సంఘం వ్యవస్థాపకుడు అబ్దుల్ రవూఫ్,కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు,అధ్యాపకులు గౌరీ ప్రసాద్,సిబ్బంది పాల్గొన్నారు.

## సిఎస్‌సి ఇండియాతో 'అవంతీస్' ఒప్పందం

**గరివిడి, నవంబరు 19 ప్రభాతవార్త**



స్థానిక అవంతీస్ సెయింట్ థెరిస్సా ఇంజినీరింగ్ కళాశాల కౌన్సిల్ ఫర్ స్కిల్ అండ్ కాంపీటీషన్ (సిఎస్‌పి ఇండియా) నైపుణ్య శిక్షణ సంస్థతో పరస్పర ఒప్పందం కుదుర్చుకుంది. ఈ మేరకు సిఎస్‌సి సలహాదారుల వై.రామ్మోహనరావు తో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర వి.జాషువా జయ ప్రసాద్ అవగాహన ఒప్పంద పత్రాలు పరస్పరం మార్చుకున్నారు. ఒప్పందం నేపద్యంలో ఎస్‌సి, ఎస్‌టి విద్యార్దులకు అనేక విభాగాల్లో ఉచిత శిక్షణ ఇచ్చేందుకు అవకాశం ఉంటుందని సంస్థ సలహాదారులు రామ్మోహనరావు అన్నారు. ఇంగ్లీష్ కౌన్సిల్ ద్వారా కమ్యూనికేషన్ విద్యార్దులకు ఉచితంగా అందుతాయని అన్నారు. విద్యార్దులు ఉన్నతంగా ఎదిగేందుకు ఈ ఒప్పందం దోహదపడుతుందని ప్రిన్సిపాల్ జాషువా జయ ప్రసాద్ అన్నారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ బివి రమణ,పరిపాలనాధికారి జి.అనిల్‌కుమార్,వివిధ విభాగాధిపతులు పాల్గొన్నారు

## నెల్లిమర్లలో ఘనంగా ఇందిరాగాంధీ జయంతి కార్యక్రమం

**నెల్లిమర్ల,నవంబరు 19 ప్రభాతవార్త**



మాజీ ప్రధాన మంత్రి స్వర్గీయ ఇందిరా గాంధీ 107వ జయంతి కార్యక్రమం నెల్లిమర్లలో మంగళవారం ఘనంగా జరిగింది.పార్టీ కార్యక్రమంలో నియోజక వర్గ సమన ్వయ కర్త గంటా సత్యనారాయణ (సతీష్) ఆద్వర ్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఇందిరా గాంధీ చిత్ర పటానికి పార్టీ నాయకుడు సతీష్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇందిర గాంధీ ప్రధాని హోదాలో అమలు చేసిన సంక్షేమ పథకాలు ప్రజల్లో ఎన్నటికి నిలిచిపోతాయని అన్నారు. దేశాభివృద్ధికి ఆమె ఎనలేనికృషి చేశారని సతీష్ గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కనకల పద్మనాభం, రాయల సురేష్, ఎస్.పృధ్వీ,మురళి, ప్రశాంత్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## మూతపడి ఉన్న జూట్‌మిల్లును తెరిపించాలి

### మండలిలో ప్రస్తావించిన ఎంఎల్ఏ డాక్టర్ సురేష్‌బాబు




**నెల్లిమర్ల, నవంబరు 19 ప్రభాతవార్త**

ప్రస్తుతం జరుగుతున్న శాసనమండలి సమావేశాల్లో నెల్లిమర్ల జూట్ మిల్లును తెరిపించే చర్యలను ప్రభుత్వం చేపట్టాలని ఎంఎల్‌సి డాక్టర్ పివివి సూర్యనారాయణరాజు (సురేష్‌బాబు) డిమాండ్ చేశారు.గత ఆరు నెలల కాలంగా మిల్లు మూతపడి ఉందని, పలితంగా సుమారు 1500 మంది కార్మికులు, వారి కుటుంబీకులు ఆకలితో అల్లాడుతున్నారని ఆయన సభ దృష్టికి తీసుకువచ్చారు. ఇందుకు మంత్రి కొండపల్లి శ్రీనివాస్ సమాధానమిస్తూ మిల్లు యాజమాన్యం పలు డిమాండ్లను తెలియజేస్తూ ప్రభుత్వానికి వినతి పత్రాలను అందించిందని, వాటి పరస్కారానిక పరిశీలిస్తున్నామని అన్నారు. త్వరలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు దృష్టికి తీసుకువెళ్లన్నున్నట్లు తెలిపారు. విద్యుత్ బిల్లుల్లో సబ్సిడీ వర్తింపజేయాలని, ఉత ్పత్తుల మార్కెటింగ్‌పూ ట్యాక్స్‌ను తగ్గించాలని, బంగ్లాదేశ్, పశ్చిమబంగ ప్రాంతాలనుంచి ముడిసరుకు నారను తీసుకువచ్చినప్పుడు ఆంక్షలతో ఇబ్బందులు పెట్టకుండా ఉండాలని కోరుతూ యాజమాన్యం కోరిందని ఆయన సభలో వివరించారు. ఇదే తరహాలో రాష్ట్రంలో పలు మిల్లులు మూత పడి ఉన్నాయని అన్నింటిని తెరిపించేందుకు అవసరమైన చర్యల కోసం ప్రణాళికలు తయారుచేస్తు ్న్నట్లు మంత్రి శ్రీనివాస్ స ్పష్టం చేశారు. ఒకానొక దశలో జిల్లా కు చెందిన ఎంఎల్ఏ బొత్స సత్యనారాయణ కూడా కలుగుజేసుకున్నారు.

## నెల్లిమర్ల జూట్ మిల్లు చర్చలు మళ్లీ వాయిదా

**నెల్లిమర్ల, నవంబరు 19 ప్రభాతవార్త**



నెల్లిమర్ల జూట్‌మిలు సమస్యపై విశాఖపట్నం కార్మిక శాఖ సంయుక్త కమీషనర్ వద్ద మంగళవారం జరిగిన చర్చలు వచ్చే నెల 17కు వాయిదా పడ్డాయి. ఈ చర్చలకు మిల్లు యాజమాన్య ప్రతినిధులు హాజరు కాక పోవడంతో ఎలాంటి పురోగతి లేదని కార్మిక సంఘాల నాయకులు తెలిపారు.వృద్ధ కార్మికులకు రావాల్సిన పిఎఫ్‌తో పాటు గ్రాట్యుటీ సొమ్మును చెల్లించాలని, పనిచేస్తున్న కార్మికులకు రావాల్సిన బకాయి సొమ్మును కూడా చెల్లించాలని జెసిఎల్‌ను కోరినట్లు వారు తెలిపారు.గతంలో ఇచ్చిన పోస్టు డేటేడ్ చెక్కులు సైతం చెల్లుబాటు కావడంలేదని జెసిఎల్ దృష్టికి తీసుకువెళ్లినట్లు చెప్పారు. ఈ చర్చలకు శ్రామిక సంఘం నాయకులు చిక్కాల వెంకటగోవిందరావు,సముద్రపు నత్యనారాయణ, బేతా అప్పారావు, లఇష్టా నుంచి నామాల తిరుపతిరావు, టి.అప్పారావు, గంటా పాపారావు,కాళ్ల అప్పల నూరి, సిఐటియు నాయకుడు కిల్లంపల్లి రామాతరావు, తదితరులు హాజరయ్యారు.

**DOCUMENT MISSING**

This is certify that the Petitioner is Batta Appalaraju S/o Late Pydiraju lost of my Original Site Document Bearing Number : 5243/03, Dt. 08.09.2003 in Kothapeta Xerox Center on 09-11-2024.

**Batta Appalaraju**
**S/o Late Pydiraju,**
**Golla Street, Kothapeta,**
**Vizianagaram.**

పబ్లిక్ నోటీసు

**ఆంధ్ర ప్రదేశ్ బ్రాహ్మణ కో ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ లిమిటెడ్**

(ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సంక్షేమసంస్థ యొక్క అనుబంధ సంస్థ)
రి. నెం ABC - CS/006/2015
HO : ABCCS, Endowments Commissionerate Campus, Gollapudi, Vijayawada-521225, Phone: 0866-6650307.
BO: ABCCS: # 8-25-9, Sainagar, Thotapalem, Vizianagaram-535002, Ph: 08922-228822.

ఈ ప్రకటనలోని వారి తాలుకు ఈ దిగువ ఉదహరించిన స్థిరాస్తిపై సొసైటీ నందు తనఖా పెట్టి సొసైటీ నుంచి అప్పు పొందుటకు దరఖాస్తు చేసియున్నారు. సదరు స్థిరాస్తి తనఖా పై సొసైటీ వారు మంజూరు చేయబోవు అప్పు విషయమై ఎవరికైనను ఎట్టి అభ్యంతరములు ఉన్న ఎడల ఈ ప్రకటన తేది నుండి 7 రోజులలోపుగా లిఖిత పూర్వకముగా అభ్యంతరములను రిజిస్టర్ పోస్ట్ విత్ ఏక్ నాలెడ్జ్ మెంట్ ద్వారా మా బ్యాంకు కు తెలియ పరచవలసినదిగా కోరుతున్నాము.

| SL.NO | Applicant Name & Present Address | Description of the Mortgaged Property |
|---|---|---|
| 1 | Sri DHULIPALA RAJESWARA RAO, GL no : 91901 S/o DHULIPALA VENKATA JOGA RAO Ph no :9989207011/7569357321 | The property which is an extent of 184.16 Sq.yards of house site along with RCC roofed residential building therein, in R.S.No: 103/5, Plot No.37, Door no.16-78, Asst No: 1093065974, Situated at R.M.S Colony, Gajularega (V &GP), Vizianagaram(M), Vizianagaram District. Value: Rs. 48.42 Lakhs. |
| VIZIANAGARAM Date: 19.11.2024 | | Branch Manager M V N MURTY Cell: 9281029462/8555833588 |

## ద్విచక్ర వాహనాలు నేరగాళ్లు అరెస్ట్

**20 బైకులు రికవరీ, ప్రాపర్టీ విలువ సుమారు రూ.15.50 లక్షలు : జిల్లా ఎస్పీ కె.వి.మహేశ్వరరెడ్డి**




శ్రీకాకుళం, నవంబర్ 19 ప్రభాతవార్త

ఆముదాలవలస పోలీస్ స్టేషన్ పరిధిలో ద్విచక్ర వాహనాల దొంగతనం కేసులో పట్టుబడిన నిందితుల నుంచి 20 మోటార్ సైకిళ్లు స్వాధీనం చేసుకున్న విషయం మంగళవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ కె.వి.మహేశ్వరరెడ్డి విలేకర్ల సమావేశాన్ని నిర్వహించి వివరాలు వెల్లడించారు. ఆముదాలవలస పోలీస్ స్టేషన్ ఎస్సై కె.వెంకటేష్ సిబ్బందితో కలిసి ఆముదాలవలస గేట్ స్కూల్ జంక్షన్ వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా పాత నేరస్తులు అయిన జద్యాడ సోమేశ్వరరావు, సప్ప హరీష్, మదాసు ధనుష్‌లను వారి సిబ్బందితో పట్టుకుని విచారించగా ప్రస్తుతం మెట్టెక్కివలసలో నివాసముంటున్న అనకాపల్లి జిల్లా రాంబిల్లి మండలం వెంకయ్యపాలెం గ్రామానికి చెందిన మైలపల్లి అర్జునరావు ఫిజికల్ యాండిక్యాప్టర్ అవడం వలన ఏ పని చేయలేకపోవడం వలన తన ఆర్థిక ఇబ్బందులు వలన పాత నేరస్తులైన కారుణ్య జగదీష్, జద్యాడ సోమేశ్వరరావు, సప్ప హరీష్, మదాసు ధనుష్‌లకు డబ్బులు మరియు రూమ్ ఇచ్చి వారితో రాత్రిపూట మోటార్ సైకిళ్లు దొంగతనాలు చేయించి వాటిని ఆంధ్రాలో అమ్మితే పట్టుబడతామని ఒడిశా రాష్ట్రంలో అమ్మితే ఎవరికి దొరకమని, తన స్నేహితుడు ఒడిశా రాష్ట్రం గజపతి జిల్లా మినిగాన్‌కు చెందిన దారపు శేషగిరిల మరియు తన బంధువు అయిన సరుబుజ్జిలి మండలం, తురకపేట గ్రామంలో నివాసముంటున్న ఏరుపల్లి బాలాజీల సహాయంతో దొంగిలించిన మోటార్ సైకిళ్లు అన్ని ఒడిశా రాష్ట్రంలో అమ్మడానికి ప్రయత్నించగా మంగళవారం ఉదయం 11 గంటలకు ఆముదాలవలస మున్సిపాలిటీ గేట్ స్కూల్ జంక్షన్ వద్ద పట్టుబడ్డారు. శ్రీకాకుళం పట్టణ డీఎస్పీ సిహెచ్ వివేకానంద ఆధ్వర్యంలో కేసు ఛేధించడంలో ప్రతిభ కనబర్చిన ఆముదాలవలస సర్కిల్ సీఐ సత్యనారాయణ, ఎస్సై వెంకటేష్, కానిస్టేబుల్ ఎన్.రాధాకృష్ణ, టి.శ్యామలరావు, వి.బాలకృష్ణలను జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.

## స్వచ్ఛ శ్రీకాకుళమే మన లక్ష్యం

**మహిళలకు పింక్ టాయ్‌లెట్లు ఏర్పాటు చేస్తాం -మిషన్ మోడ్‌లో కమ్యూనిటీ మరుగుదొడ్లు నిర్మాణం : కేంద్ర పౌర విమానయాన శాఖమంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడు**

శ్రీకాకుళం, నవంబర్ 19 ప్రభాతవార్త




స్వచ్ఛ శ్రీకాకుళమే మన లక్ష్యమని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు వెల్లడించారు. ప్రపంచ మరుగుదొడ్ల దినోత్సవం సందర్భంగా బలగలోని చంద్రయ్య కాలనీ, అయ్యప్పస్వామి టెంపుల్ దగ్గర మోడల్ టాయ్‌లెట్‌ను జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్‌తో కలిసి ఆయన మంగళవారం ప్రారంభించారు. అంతకు ముందు మరుగుదొడ్ల ముందు ఉన్న పిచ్చిమొక్కలను, చెత్త తొలగింపు కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రపంచ మరుగుదొడ్ల దినోత్సవాన్ని స్ఫూర్తిగా తీసుకుని శ్రీకాకుళంలో కమ్యూనిటీ మరుగుదొడ్లు ఏవైతే ఉన్నాయో వాటినన్నిటినీ ప్రజలు వినియోగించే విధంగా మరమ్మతులు చేపడతామన్నారు. గత పదేళ్లుగా మన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఒక మిషన్ మోడ్‌లో ప్రతీ ఇంటికి మరుగుదొడ్డి ఉండాలనే ముఖ్య ఉద్దేశ్యంతో ఎన్నో కార్యక్రమాలు చేపట్టినట్లు వివరించారు. మరుగుదొడ్ల నిర్మాణం ఒక ఎత్తయితే దాని వాడకం మరో ఎత్తని చెప్పారు. అందులో రన్నింగ్ వాటర్ తప్పనిసరిగా ఉండాలని రన్నింగ్ వాటర్ లేకపోతే మరుగుదొడ్లు గానే మిగిలిపోతాయన్నారు. మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో మహిళా డిగ్రీ కళాశాలలోను, లైబ్రరీ భవనం వద్ద, డే అండ్ నైట్ కూడలి వద్ద మహిళలకు మరుగుదొడ్లు లేక చాలా ఇబ్బందులు పడుతున్నారని, ప్రపంచ మరుగుదొడ్ల దినోత్సవం సందర్భంగా ఈ మూడు ప్రాంతాల వద్ద మహిళలు కోసమే ప్రత్యేకంగా పింక్ మరుగుదొడ్లను కొత్త రూపంలో మంచి నాణ్యతతో నిర్మిస్తామని వెల్లడించారు. శ్రీకాకుళంలో కమ్యూనిటీ మరుగుదొడ్లను మెట్రో సిటీలో ఉండే విధంగా తయారు చేసి ప్రతి రోజు శుభ్రపరిచే విధంగా ఉండాలని మున్సిపల్‌కార్పొరేషన్ కమిషనర్‌ను ఆదేశించారు. అందరి లక్ష్యం ఒక్కటే శ్రీకాకుళం అనగానే స్వచ్ఛ శ్రీకాకుళం గుర్తు రావాలన్నారు. శ్రీకాకుళం అనగానే పచ్చదనం, పరిశుభ్రత గుర్తుకు రావాలని, అంతా కలిసి ఒక టీంగా పని చేద్దామని పిలుపునిచ్చారు. జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ మాట్లాడుతూ ప్రస్తుతం వినియోగంలో ఉన్న మరుగుదొడ్లను మరమ్మతులు చేసి రన్నింగ్ వాటర్ సదుపాయం కల్పిస్తామన్నారు. బాగోలేని మరుగుదొడ్లను శుభ్రపర్చి అక్కడ ప్రజలను ఆకట్టుకునే విధంగా బ్యూటిఫికేషన్ చేస్తే తప్పకుండా వస్తారని పేర్కొన్నారు. ఏ స్థలంలో మరుగుదొడ్లు ఏర్పాటు చేసినా వినియోగించాలని పిలుపునిచ్చారు. మరుగుదొడ్లు లేని వారికి వ్యక్తిగత మరుగుదొడ్ల మంజూరు పత్రాలు కేంద్ర మంత్రి బెవర లక్ష్మి, మురపాక రమణమ్మ, మురపాక లక్ష్మి, ఇనపగుర్తి సత్యవతి, మండల నరసమ్మలకు అందజేశారు. కేర్ ట్రాకర్ మున్సిపల్ కార్పొరేషన్ నుంచి మల్లేశ్వరరావు, పంచాయతీల నుంచి శ్యామలరావులను సన్మానించారు. అక్కడ ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను సందర్శించి సేంద్రీయ ఎరువుల తయారీ విధానం, విక్రయాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం మున్సిపల్ కార్పొరేషన్, గ్రామ పంచాయతీ పారిశుధ్య కార్మికులను ఆయన సన్మానించారు. ఈ సమావేశంలో ఆర్డీఓ కె.సాయి ప్రత్యూష, డిపిఓ కె.భారతి సౌజన్య, జెడ్పీ సీఈఓ ఎల్ఎన్‌వి శ్రీధర్ రాజ, డ్వామా పీడీ సుధాకర్, ఆర్‌డబ్ల్యుఎస్ ఎస్ఈ ఎహసాన్ భాషా, మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ పివివిడి ప్రసాదరావు, రిటైర్డ్ ఆర్‌డిఓ పిఎంజె బాబు తదితరులు పాల్గొన్నారు.

## వంశధార-బాహుదా నదుల అనుసంధానం చేయండి

**శాసనమండలిలో ఎమ్మెల్సీ నర్తు రామారావు**



ఇచ్ఛాపురం, నవంబర్ 19 ప్రభాతవార్త

శ్రీకాకుళం జిల్లాకు శివారు నియోజకవర్గమైన ఇచ్ఛాపురానికి తాగు, సాగునీరు అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని శాసనమండలి వేదికగా ఎమ్మెల్సీ నర్తు రామారావు కోరారు. స్పెషల్ మోషన్ పీరియడ్‌లో మండలంలో మంగళవారం నర్తు రామారావు ఈ అంశాన్ని ప్రస్తావించారు. రాష్ట్రానికి ఈశాన్యంగా ఉన్న శ్రీకాకుళం జిల్లా వాస్తు బాగుంటుందని, అపారమైన వనరులు ఉన్నాయని, వాటిని వినియోగించుకుంటే జిల్లా సస్యశ్యామలం అవుతుందని ఎమ్మెల్సీ మండలి దృష్టికి తీసుకు వచ్చారు. మండలి చైర్మన్ మోషేన్ రాజును ఉద్దేశిస్తూ అధ్యక్షా! మీకు తెలుసు, మా నియోజకవర్గం మీ జిల్లా మాదిరి నిత్యం సస్యశ్యామలంగా ఒకప్పుడు ఉండేది. కొబ్బరి, జీడి మామిడి పంటలతో ఒక వైపు, మరోవైపు కళకళలాడేది. కానీ ప్రస్తుతం, బీడీపీలు ఒకవైపు ప్రకృతి వైపరీత్యాలు మరోవైపు అన్నదాతను ఆందోళనకు గురి చేస్తున్నాయి. అధ్యక్షా.. సకాలంలో వర్షాలు కురవక పంటలు అధ్వాన్న స్థితికి చేరుకుంటున్నాయి. మా జిల్లాలోని వంశధార నది జలాలను ఇచ్ఛాపురం నియోజకవర్గంలోని బాహుదానదికి అనుసంధానం చేయడం ద్వారా ఈ సమస్యకు పరిష్కారం లభిస్తుందని మీ ద్వారా ప్రభుత్వానికి తెలియపరుస్తున్న అధ్యక్షా అంటూ మండలిలో మాట్లాడారు.

## చెడు వ్యసనాలకు దూరంగా ఉండండి : ఎస్సై పారినాయుడు

కంచిలి, నవంబర్ 19 ప్రభాతవార్త



విద్యార్థులు భవిష్యత్తు మార్చే కాలేజీ తరగతులు సద్వినియోగం చేసుకుని చెడు వ్యసనాలు బారిన పడకుండా సన్మార్గంలో నడిస్తే విద్యార్థుల భవిష్యత్తు అందంగా ఎత్తులో ఉంటుందని కంచిలి ఎస్సై పి.పారినాయుడు అన్నారు. మంగళవారం స్థానిక జూనియర్ కళాశాలలో జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు సంకల్పం కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. కాలేజీ చదువుతున్న సమయంలో విద్యార్థిని, విద్యార్థులు మాదక ద్రవ్యాలు వైపు వెళ్లకుండా డ్రగ్స్, గంజాయి పట్ల జాగ్రత్తగా ఉండాలని అన్నారు. హరిప్రసాద్, దాసు, వేణు, సోమేష్ పాల్గొన్నారు.

## ఘనంగా ఇందిరాగాంధీ జయంతి వేడుకలు

కొత్తూరు, నవంబర్ 19 ప్రభాతవార్త

57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా శాఖా గ్రంథాలయం కొత్తూరులో మంగళవారం స్వర్గీయ మాజీ ప్రధానమంత్రి ఇందిరాగాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. జయంతి వేడుకల సందర్భంగా మండల ఇందిరాగాంధీ చిత్రపటానికి విశ్రాంత గ్రంథాలయాధికారి శ్రీరాములు పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మాజీ ప్రధాని ఇందిరాగాంధీ గొప్పతనాన్ని పిల్లలకు వివరించారు. దీంతో పాటు 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా పిల్లలచే ముగ్గులపోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో విశ్రాంత గ్రంథాలయాధికారి శ్రీరాములు, శాఖా గ్రంథాలయాధికారి టి.ఇందిర, పిల్లలు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం అందించిన పూర్వ విద్యార్థులు

జలుమూరు, నవంబర్ 19 ప్రభాతవార్త

నరసన్నపేట మండలంలోని ఉర్లాం గ్రామానికి చెందిన గొవ్వల పద్మ, గత రెండు వారాల కిందట రోడ్డు ప్రమాదంలో గాయపడింది. ఆమెకు చికిత్స నిమిత్తం భర్త రాంజీతో ఉర్లాం జెడ్పీహైస్కూల్లో కలిసి చదువుకున్న పూర్వ విద్యార్థులు రూ.55,500 లు విరాళాలు సేకరించి ఆమెకు అందజేశారు. వైద్య ఖర్చులకు ఇబ్బంది పడడంతో 1990-91, 1991-92 10వ తరగతి బ్యాచ్ ఈ విరాళాలు సేకరించి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పల్లి తవిటిరాజు, గవర లక్ష్మి (ప్రస్తుత ఉర్లాం ఎంపీటీసీ), రావులవలస సూరిబాబు, వై.ప్రభావతి, ఎం.మల్లేశ్వరరావు, జె.ముకుందరావు, చామంతి, కృష్ణమాచార్యులు తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి



ఆముదాలవలస, నవంబర్ 19 ప్రభాతవార్త

ప్రజలు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని డీసీసీబీ బ్యాంక్ మేనేజర్ డి.సంధ్యారాణి అన్నారు. మున్సిపాలిటీలో 22వ వార్డు లక్ష్మడిపేటలో యూనియన్ బ్యాంక్, ఎస్ఎస్సీ ఆర్థిక అక్షరాస్యత కార్యక్రమం మంగళవారం జరిగింది. ఈ కార్యక్రమంలో డీసీసీబీ మేనేజర్ సంధ్యారాణి మాట్లాడుతూ టోల్‌ఫ్రీ నెంబర్ 1930, పిఎంజెజెవై, పీఎం ఎస్‌బివై ఇన్సూరెన్స్ కోసం బ్యాంక్ ఇంటిగ్రేడ్ అంబుడ్స్మెంట్ టోల్‌ఫ్రీ నెంబర్ 1448 నెంబర్‌కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలని కోరారు. గ్రామాల్లో ఉన్న ప్రజలు సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు సూచించారు. సైబర్ నేరాల పట్ల ప్రజల్లో అవగాహన కలిగించి ప్రజలను గ్రామీణులను సైబర్ నేరాలకు గురి కాకుండా చూడవల్సిన బాధ్యత మనందరిపై ఉందని గ్రామాల్లో ఉన్న మహిళలకు అవగాహన కల్పించారు. ఏటీఎం కార్డుల వల్ల కలిగే లాభాలను, ఉపయోగాలను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో చిగురుపల్లి వెంకటేష్ (చిన్ను) రామారావు, నాగలక్ష్మి, ఏ.హరినాథ్, తదితరులు పాల్గొన్నారు.

## పాలకొండ అభివృద్ధికి నిధులు కేటాయించండి

**అసెంబ్లీలో గళమెత్తిన ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ**

వీరఘట్టం, నవంబర్ 19 ప్రభాతవార్త



పాలకొండ మున్సిపాలిటీ అభివృద్ధిలో భాగంగా త్రాగునీటికి, డంపింగ్‌యార్డ్‌కు సంబంధించి నిధులు కేటాయించాలని పాలకొండ ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ అసెంబ్లీలో తమ గళాన్ని వినిపించారు. మంగళవారం అసెంబ్లీలో డిప్యూటీ స్పీకర్ కృష్ణంరాజు ద్వారా మున్సిపల్ మంత్రి పి.నారాయణకు విన్నవించారు. పాలకొండ మున్సిపాలిటీలో డంపింగ్‌యార్డ్‌కు స్థల సమస్య చాలా ఎక్కువగా ఉందని చెబుతూ చూసిన రెండు ప్రాంతాల వద్ద ప్రజల నుంచి తిరస్కరణేర్పడడంతో ఇబ్బందులు ఏర్పడుతున్నాయని ఆయన సభ ముందుకు తీసుకు వచ్చారు. స్వచ్ఛంద కార్పొరేషన్ ద్వారా డంపింగ్‌యార్డుకు స్థలం కొనుగోలు చేసేందుకు నిధుల మంజూరు చేయవల్సిందిగా ఆయన కోరారు. అలాగే పాలకొండ మున్సిపాలిటీలో తాగునీటి సమస్య కూడా ఉందని ఆయన చెబుతూ, గతంలో నాన్ అమృత స్కీం కింద 57 కోట్ల 50లక్షల రూపాయలు నిధులు మంజూరు అయ్యాయని అయితే ఈ నిధులతో ఆరు కిలోమీటర్ల వరకు పైపులైన్లు వేయడం జరిగిందని ఆయన సభ దృష్టికి తీసుకు వచ్చారు. మరల ఈ స్కీమును మంజూరు చేసి పాలకొండ మున్సిపాలిటీ ప్రజల దాహార్తిని తీర్చాలని ఆయన విన్నవించారు. పాలకొండ మున్సిపాలిటీ గతంలో నారాయణ మంత్రిగా ఉన్న కాలంలో మన్సిపాలిటీని చేజిక్కించుకున్నామని ఆయన గుర్తు చేశారు. మంత్రి ఈ రెండు విషయాల్లో నిధులు మంజూరు చేసి పాలకొండ మున్సిపాలిటీ అభివృద్ధి పథంలో నడిపించేందుకు సహకరించాలని జయకృష్ణ కోరారు.

## విఓఏ నీలవేణిపై ఇచ్చిన ఫిర్యాదుపై విచారణ చేపట్టిన ఏపీఎం

కంచిలి, నవంబర్ 19 ప్రభాతవార్త



జిల్లా కలెక్టర్ ఫిర్యాదుల విభాగంలో పిజీఆర్ఎస్ ద్వారా కత్తివరంనకు చెందిన కె.కామేశ్వరరావు ఇచ్చిన ఫిర్యాదు మేరకు గ్రామ సంఘం అధ్యక్షులు దుర్గాశి మాధవి ఆధ్వర్యంలో గ్రామ సంఘం వారు నిర్వహించిన సమావేశానికి విచారణ నిమిత్తం ఏపీఎం ప్రసాదరావు హాజరయ్యారు. హాజరైన సభ్యులందరూ గ్రామ సంఘం విఓఏగా పని చేస్తున్న నీలవేణి పనితీరు పట్ల తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. విఓఏ నీలవేణికి కనీస విద్యార్హత లేదని, పుస్తక నిర్వహణ నిర్వహించడం లేదని, బ్యాంకు రుణాలు, శ్రీనిధి, గ్రామ సంఘం అప్పులు ఇచ్చినప్పుడు లంచాలు వసూలు చేస్తున్నారని, గ్యాస్ లబ్ధిదారుల వద్ద కొంత మొత్తం నగదు వసూలు చేసివారికి వచ్చిన గ్యాస్‌లను వాళ్లకు అందజేయకుండా వేరొకరికి అందించారని నేటికీ ఆ గ్యాస్ కనెక్షన్ గాని వారు చెల్లించిన సొమ్ము గాని తిరిగి వారికి ఇవ్వలేదని ఫిర్యాదుదారులు తెలిపారు. సంఘాల వద్ద ఉన్న అప్పులు సంఘ సభ్యులు ఎప్పుడో చెల్లించినప్పటికీ అవి ఇంకా బకాయి ఉన్నాయని ఆ అప్పు బకాయికి మాకు సంబంధం లేదని తెలిపారు. ఈ విచారణలో ఏపీఎంతో పాటు సీసీలు ప్రమీల, పాపారావు, ఫిర్యాదుదారు కామేశ్వరరావు, గ్రామ సంఘ అధ్యక్షులు దుర్గాశి మాధవి, సంఘ సభ్యులు పాల్గొన్నారు. అలాగే గ్రామ సంఘంలో ఉన్న 38 స్వయంశక్తి సంఘాలకు గాను 31 సంఘాలు లీడర్లు, సభ్యులు హాజరయ్యారు.

## సుందరం మందిరంలో శ్రీసత్యసాయి 99వ జయంతి వేడుకలు

రాజాం, నవంబర్ 19 ప్రభాతవార్త



రాజాం పట్టణంలో అమ్మవారి కాలనీ మెంతిపేట కాలనీలో ఉన్న సుందరం మందిరంలో శ్రీసత్యసాయి బాబా 99వ జయంతి వేడుకలు ఆరు రోజులు పాటు ఘనంగా ఏర్పాటు చేస్తున్నట్లు కన్వీనర్ ముప్పిడి శ్రీనివాసరావు తెలిపారు. ఈ వేడుకల్లో భాగంగా సుందరం మందిరంలో 18 నుంచి 23 వరకు స్వామివారికి ప్రత్యేక పూజలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. అదే విధంగా మందిరంలో గ్రామసేవ నందు పల్లకి సేవతో ప్రారంభమై 23న భగవాన్ శ్రీసత్యసాయిబాబా జయంతోత్సవంలో భాగంగా స్వామి వారికి పల్లకి ఉత్సవం, మహానగర సంకీర్తన, ప్రశాంతి పతాకావిష్కరణతో ముగుస్తుందని తెలిపారు. ఈ ఉత్సవంలో భాగంగా మంగళవారం మహిళా దినోత్సవం పురస్కరించుకుని శ్రీలక్ష్మి కుబేర వ్రత కార్యక్రమాన్ని నిర్వహించారు. పుటపర్తిలో సత్యసాయిబాబా జన్మదిన వేడుకలు ఏ విధంగా జరుగుతున్నాయో ఈ మందిరంలో కూడా అదే విధంగా జరుగుతాయని నిర్వాహకులు తెలిపారు. కావున పట్టణంలో ఉన్న భక్తులు, యావన్మంది విచ్చేసి తీర్థప్రసాదాలు స్వీకరించవల్సిందిగా నిర్వాహకులు కోరారు.

## జిసిసి సొసైటీ అధ్యక్షుడుగా రామారావు ఎన్నిక

సీతంపేట, నవంబర్ 19 ప్రభాతవార్త





సీతంపేట జిసిసి సొసైటీ అధ్యక్షుడుగా కోరంగి రామారావు, ఉపాధ్యక్షుడిగా మూటక ఎండయ్య ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి విజయకుమార్ మంగళవారం తెలిపారు. స్థానిక జిసిసి కార్యాలయంలో నిర్వహించిన ఎన్నికల్లో సభ్యులు వీరిని ఎన్నుకోవడం జరిగిందని ఆయన తెలిపారు. ఎన్నికలు ప్రశాంతంగా జరగడం పట్ల సొసైటీ సభ్యులు సంతోషం వ్యక్తం చేశారు. ఏడు సంవత్సరాల తర్వాత జిసిసి సొసైటీ ఎన్నికలు జరగడం శుభ పరిణామమని జిసిసి ఉద్యోగులు ఎన్నికల్లో గెలుపొందిన అధ్యక్ష, ఉపాధ్యక్షులు డైరెక్టర్లకు అభినందించారు. ఈ కార్యక్రమంలో జిసిసి మేనేజర్ దాసరి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## మన్యంలో పెరిగిన చలి... వణికిపోతున్న వృద్ధులు

సీతంపేట, నవంబర్ 19 ప్రభాతవార్త



సీతంపేట మన్యంలో గత వారం రోజుల నుంచి చలి తీవ్రత అధికంగా నమోదవుతుంది. దీంతో వృద్ధులు, చిన్నారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రాత్రి సమయంలో చలి తీవ్రత తట్టుకోలేక అగ్గి మంటలు వేసుకుని పడుకునే పరిస్థితి నెలకొంది. ఉదయం 6 గంటలకు 10 డిగ్రీల వరకు చలి నమోదు అవుతుంది. దీంతో వృద్ధులు చలి మంటలు వేసుకుంటున్నారు. రాత్రి సమయాల్లో మంచాల కింద కుంపట్లు పెట్టుకుని ప్రమాదాలకు గురయ్యేపరిస్థితి ఉండడంతో వృద్ధులు జాగ్రత్తలు వహించాలని ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ బి.శ్రీనివాసరావు స్పష్టం చేశారు. చలికాలంలో అగ్గి మంటలు వేసుకునేటప్పుడు చిన్న పిల్లలు, వృద్ధులు జాగ్రత్తలు పాటించాలని కోరారు. అగ్నిప్రమాదాల్లో గాయపడిన వారు వెంటనే సంబంధిత ఆసుపత్రికి వచ్చి చికిత్స పొందాలని చలికాలంలో జాప్యం చేయవద్దని సూచించారు.

## ఎస్సీ, ఎస్టీ కేసులో ముద్దాయికి జైలుశిక్ష

సంతబొమ్మాళి, నవంబర్ 19 ప్రభాతవార్త

ఎస్సీ, ఎస్టీ కేసులో ముద్దాయికి మూడు సంవత్సరాల జైలు, 20వేల రూపాయల జరిమానా విధిస్తూ శ్రీకాకుళం 4వ అదనపు ఎస్సీ, ఎస్టీ న్యాయమూర్తి ఎం.ఫణికుమార్ మంగళవారం తీర్పు చెప్పారని సంతబొమ్మాళి ఎస్సై వై.సింహాచలం తెలిపారు. 2022 ఏప్రిల్ 19వ తేదీన ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ సర్సాపురంలో మోడి భాస్కరరావు ఇంటికి పరామర్శకు వచ్చి వెళ్లిపోయారు. అదే రోజు సాయంత్రం 7 గంటలకు ఫిర్యాదుదారుడు కురాకుల అప్పారావు ఇంటికి వెళ్లిపోవడానికి మోడి భాస్కరరెడ్డి ఇంటి ముందు సిమెంట్ రోడ్డుపైకి రాగానే అదే గ్రామానికి చెందిన నాయినిపాత్రుని ముకుందరెడ్డి పల్సర్ బైక్‌తో అతివేగంగా వచ్చి అప్పారావు ఎడమ చేతిపై గుద్దగా నెమ్మదిగా నడపవచ్చుగా అని అప్పారావు ప్రశ్నించగా కులంపేరుతో దూషించి చెంపపై కొట్టినట్లు అప్పారావు పోలీసులకు ఫిర్యాదు చేశారు. అప్పటి ఎస్సై గోవిందరావు కేసు నమోదు చేయగా కాశీబుగ్గ డీఎస్పీ శివరామిరెడ్డి విచారణ చేసి కోర్టులో చార్జ్‌షీట్ దాఖలు చేశారు. ప్రత్యేక పిపి రఘురాం కేసుని వాదించి ముద్దాయి నేరం నిరూపణ రుజువు చేశారు. దీంతో మూడు సంవత్సరాలు జైలుతో పాటు 20వేల రూపాయల జరిమానా విధిస్తూ తీర్పు చెప్పినట్లు ఎస్సై సింహాచలం తెలిపారు.

# శ్రీకాకుళం వార్త



## గోవిందపురంలో ముగిసిన రెయ్యమ్మతల్లి సంబరాలు

సంతబొమ్మాళి, నవంబర్ 19 ప్రభాతవార్త

సంతబొమ్మాళి మండలంలోని గోవిందపురంలో ప్రారంభమైన రెయ్యమ్మతల్లి సంబరాలు మంగళవారంతో ముగిసాయి. ఆదివారం ప్రారంభైన ఈ రెయ్యమ్మ తల్లి మూడు రోజులు పాటు కన్నుల పండుగగా జరిగాయి. ఉత్సవాలు చివరిరోజు అత్యంత వైభవంగా ఘటాలు పండుగ జరిగింది. గోవిందపురంలోని భక్తులతో పాటు వేలాది మంది భక్తులు ఘటలతో ఊరేగింపుగా వెళ్లి రెయ్యమ్మతల్లికి మొక్కులు తీర్చుకున్నారు. ఏటా జరుగుతున్న ఈ సంబరాలకు ఉత్తరాంధ్ర, తెలంగాణ, ఒడిస్సా, పశ్చిమ బెంగాల్ నుంచి తరలి వచ్చి రెయ్యమ్మ తల్లికి ముగ్రాట చెల్లించి మొక్కులు తీర్చుకున్నారు. ఈ ఉత్సవాలకు వచ్చిన భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా నిర్వాహక కమిటీ ప్రతినిధులు రెయ్యి రామిరెడ్డి, ప్రసాదరావుతో పలువురు సభ్యులు సేవలు అందించారు. ఈ ఉత్సవాలకు వచ్చిన భక్తులకు అన్న సమారాధన కార్యక్రమం కమిటీ నిర్వహించారు. ఈ సందర్భంగా పలు సాంస్కృతిక కార్యక్రమాలు జరిగాయి.

## ఇరిగేషన్ సమస్యలపై సుధీర్ఘ పోరాటం చేయాలి

ఇచ్ఛాపురం, నవంబర్ 19 ప్రభాతవార్త



నియోజకవర్గంలో నెలకొన్న ఇరిగేషన్ సమస్యలపై సుధీర్ఘ పోరాటం చేయాలని రైతు కుల సంఘం కన్వీనర్ జన్నెల వరప్రసాద్ అన్నారు. స్థానిక జామి ఎల్లమ్మ గుడి వద్ద రైతుల సమావేశం నిర్వహించారు. గత ప్రభుత్వంలో సాగునీటి అవసరాలపై ఎవరు స్పందించలేదని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఎమ్మెల్యే బెందాళం అశోక్ మొదటి సారి పోరాటం చేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. నిధులు మంజూరుకు కృషి చేసి 11 ఓపెన్ హెడ్ ఛానెల్లను అభివృద్ధి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆశి చిరంజీవులురెడ్డి, దుర్గాశి పాపారావు, తిప్పన కూర్మారావు, దక్కత విశ్వనాధరెడ్డి, చాట్ల లోహిదాస్‌రెడ్డి, బచ్చు జగన్నాధరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## బాహుదా నదిపై వంతెన నిర్మించాలి



ఇచ్ఛాపురం, నవంబర్ 19 ప్రభాతవార్త

పాత జాతీయ రహదారి బాహుదా నదిపై నూతన వంతెన నిర్మించాలని స్థానికులు కోరారు. ఈ మేరకు సీడాప్ మాజీ చైర్మన్ సాడి శ్యాంప్రసాద్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు నర్తు నరేంద్రయాదవ్, రిటైర్డ్ ఆర్మీ మేజర్ దక్కత సుమన్‌రెడ్డి, తదితరులు సురంగిరాజా మైదానంలో వాకర్స్‌తో ప్రజాభిప్రాయ సేకరణ సమావేశం నిర్వహించారు. ప్రస్తుత ప్రభుత్వ హయాంలో నూతన వంతెన నిర్మాణం చేపట్టాలని, బెల్లుపడ రహదారిపై రాకపోకలు సాగించడం వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయని చెప్పారు. ఎమ్మెల్యే బెందాళం అశోక్ కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడులు దీనిపై దృష్టి సారించాలని కోరారు.

## మండలంలోని పొన్నుటూరు గ్రామైక్య సంఘంలో పంటకోత ప్రయోగం

కొత్తూరు, నవంబర్ 19 ప్రభాతవార్త



కొత్తూరు మండలం పరిధిలోని పొన్నుటూరు గ్రామైక్య సంఘంలో స్థానిక ఏపీసీఎన్ఎఫ్ ప్రాజెక్ట్ పొన్నుటూరు గ్రామ రైతు ఆధ్వర్యంలో ప్రకృతి వ్యవసాయసాగు పద్ధతిలో గత మూడు సంవత్సరాలు పిఎండిఎస్ వేసిన రైతు బలగ అప్పారావు సోమవారం పంటకోత ప్రయోగం చేయడం జరిగింది. పంట కోత ప్రయోగంలో భాగంగా వరి 1225 రకం 5ఇన్‌టు5 మీటర్ల విస్తీర్ణంలో పంట కోత ప్రయోగం చేయడం జరిగింది. ఈ మేరకు 13 కేజీల 700 గ్రాముల దిగుబడి వచ్చినట్లు గుర్తించడం జరిగింది. ఈ నేపథ్యంలో సుమారు 27 బస్తాలు అంచనా జరిగింది. ఈ కార్యక్రమంలో యూనిట్ ఎల్ 1 బి.జనార్ధన రావు, ఐసిఆర్‌పిలు ధనలక్ష్మి, ఎస్.వెంకటరావు, రవణమ్మలతో పాటు పలువురు రైతులు పాల్గొన్నారు.

## ఇందిరాగాంధీ సేవలు ఎనలేనివి : మాజీ ఎమ్మెల్యే బొడ్డేపల్లి



ఆముదాలవలస, నవంబర్ 19 ప్రభాతవార్త

మాజీ ప్రధానమంత్రి ఇందిరాగాంధీ సేవలు మరువలేనిదని మాజీ ఎమ్మెల్యే బొడ్డేపల్లి సత్యవతి అన్నారు. మంగళవారం గేట్‌లో ఉన్న ఇందిరాగాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 20 సూత్రాల కార్యక్రమం ద్వారా దేశ అభివృద్ధికి, బడుగుల ఉన్నతికి అనేక కార్యక్రమాలు చేపట్టిన ఘనత కాంగ్రెస్ పార్టీకి సాధ్యమని అన్నారు. బ్యాంకులు జాతీయకరణ, వెట్టి చాకిరి నిర్మూలన, రాజభరణాల రద్దు అనేక విప్లవాత్మక మార్పులు తెచ్చిన ఘనత ఇందిరాగాంధీకి సాధ్యమని అన్నారు. పేదల అభ్యున్నతి కోసం నిరంతరం పాటు పడిన ఇందిరాగాంధీ పుట్టినరోజు మనం జరుపుకోవడం మన అదృష్టమని ఈ సందర్భంగా అన్నారు. దేశ పురోగతి చెందాలంటే కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని అన్నారు. కాంగ్రెస్ హయాంలో అనేక విప్లవాత్మక మార్పులు తెచ్చిన ఘనత ఇందిరాగాంధీకే సాధ్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బసవ షణ్ముఖరావు, లక్కినేని నారాయణరావు, జి.బాలయ్య, అప్పారావు, బి.శ్రీనివాసరావు, చింతాడ అప్పారావు, ఎస్.నాగభూషణరావు తదితరులు పాల్గొన్నారు.

## హౌస్ హోల్డ్ జియో ట్యాగింగ్‌ను వేగవంతం చేయండి

వీరఘట్టం, నవంబర్ 19 ప్రభాతవార్త



మండలంలోని హౌస్ హోల్డ్ ట్యాగింగ్‌ను వేగవంతం చేయాలని ఎంపీడీఓ బి.వెంకటరమణ కోరారు. మంగళవారం స్థానిక మండల ప్రజాపరిషత్ కార్యాలయం పంచాయతీ కార్యదర్శులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఈ హౌస్‌హోల్డ్ జియో ట్యాగింగ్, వరల్డ్ టాయ్‌లెట్స్ డే నిర్వహణ, స్వర్ణ పంచాయతీ, చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాలు నిర్వహణపై చర్చించి వేగవంతం చేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## కొసమాల, రట్టిని గ్రామాల్లో 'పొలం పిలుస్తోంది'

మెళియాపుట్టి, నవంబర్ 19 ప్రభాతవార్త



వ్యవసాయ శాఖ ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని పలాస వ్యవసాయ సహాయ సంచాలకులు ఎల్.వి.మధుబాబు ఆధ్వర్యంలో కొసమాల, రట్టిని గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రైతులకు రబీలో పండించే మినుము, పెసర, మొక్కజొన్న, వేరుశనగ, రాగి మొదలైన పంటలు యాజమాన్య పద్ధతులు గురించి తెలిపారు. విత్తనశుద్ధి విధిగా చేయాలని సూచించారు. మొక్కజొన్న పంటలో ముఖ్యంగా కత్తెర పురుగు, అలాగే పోషక లోపం వస్తుందని ముందు జాగ్రత్తగా తగిన యాజమాన్య పద్ధతులు తీసుకోవాలని సూచించారు. మొక్కజొన్నను జీరోటిలేజ్ పద్ధతిలో నాటుకున్నట్లయితే దుక్కి ఖర్చులు తగ్గించుకోవచ్చని అలాగే అధిక దిగుబడిని కూడా సాధించవచ్చు అని తెలియజేశారు. రబీలో పండించే పంటలకు పంటల బీమా ప్రీమియాన్ని రైతు నేరుగా కట్టుకునే వెసులుబాటు ప్రభుత్వం కల్పించిందని, రైతులందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచిచారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ఎస్.దానకర్ణుడు, గ్రామ వ్యవసాయ సహాయకులు యమున, కూటమి, నాయకులు అంకదల లోకనాథం, కట్టిరి ధర్మారావు, బొచ్చు తిరుపతిరావు, ప్రశాంత్ పాల్గొన్నారు.

20-11pg10exVTW.qxd:20-11pg10exVTW.qxd 1/1/02 7:19 AM Page 1





## వెస్టిండీస్ చివరి టి20 రద్దు

### 3-1తో నెగ్గిన ఇంగ్లండ్

**ఢిల్లీ:** కరేబిన్ పర్యటనలో ఆఖరిదైన 5వ టీ20 మ్యాచ్ రద్దయింది. దీంతో ఇంగ్లండ్ 3-1తో టీ20 సిరీస్‌ను దక్కించుకుంది. సెయింట్ లూసియాలోని గ్రాస్ ఐరెట్‌లో జరగాల్సిన మ్యాచ్ సరిగ్గా 5 ఓవర్లు ముగిశాక వర్షంతో ఆగిపోయింది. అప్పటికే మ్యాచ్ నిలిచే సమయానికి మొదట బ్యాటింగ్‌కు దిగిన వెస్టిండీస్ 5 ఓవర్లలో వికెట్ కోల్పోకుండా 44 పరుగులు చేసింది. ఓపెనర్లు లూయిస్ 20 బంతుల్లో 3 ఫోర్లు, 2 సిక్స్‌లతో 29 పరుగులతో నాటౌట్‌గాను, పై హోప్ 10 బంతుల్లో 3 ఫోర్లుతో 14 పరుగులు చేసి నాటౌట్‌తో అజేయంగా ఉన్నారు. అయితే భారీ వర్షం కారణంగా అవుట్ ఫీల్డ్ అంతా చిత్తడిగా మారింది.. తిరిగి ఆట నిర్వహించలేని పరిస్థితి తలెత్తడంతో ఫీల్డు అంపైర్లు మ్యాచ్‌ను రద్దు చేస్తున్నట్లు ప్రకటించారు. ఈ ద్వైపాక్షిక సిరీస్‌లో మొదటి మూడు టీ20 మ్యాచ్‌ల్లో వరుసగా ఇంగ్లండ్ గెలిచి మరో రెండు మ్యాచ్‌లు మిగలి ఉండగానే సిరీస్‌ను కైవసం చేసుకుంది. ఈ సిరీస్‌లో 9 వికెట్లు తీసిన ఇంగ్లండ్ సీమర్ సాకిబ్ మహ్మద్ ప్లేయర్ ఆఫ్ ది సిరీస్ అవార్డు అందుకున్నాడు. ఈ పర్యటనలో ముందు మూడు వన్డేల సిరీస్‌ను ఆతిథ్య వెస్టిండీస్ 2-1తో కైవసం చేసుకుంది. అయితే ఈ ద్వైపాక్షిక సిరీస్‌లో ఫలితాలు వచ్చిన ఈ 7 మ్యాచ్‌ల్లోనూ టాస్ నెగ్గి, ఫీల్డింగ్ ఎంచుకుని లక్ష్యానిచేరుకుంది.



## ఆస్ట్రేలియాతో వన్డే సిరీస్ భారత్ జట్టు ఖరారు

### స్టార్ ఓపెనర్ షఫాలీకి దక్కని చోటు

**ఢిల్లీ:** ఆస్ట్రేలియాతో జరుగనున్న మూడు వన్డేల సిరీస్ కోసం భారత్ మహిళా జట్టు ఖరారైంది. ఈ మేరకు భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు (బిసిసిఐ) 16 మందితో కూడిన జట్టును ప్రకటించిందిఇ.. ఈ జట్టుకు హర్మన్ ప్రీత్ కౌర్ సారథ్యం వహించనుంది. అదే విధంగా ఎప్పటిలాగే కెప్టెన్‌కు డిప్యూటీగా స్మృతి మందాన వ్యవహరించనుంది. అయితే ఈ జట్టులో భారత్ స్టార్ ఓపెనర్ షఫాలీ వర్మకు చోటు దక్కలేదు. జట్టు ఎంపికకు షఫాలీని సెలక్టర్లు పరిగణలోకి తీసుకోలేదు. ఇదే సమయంలో ఆమెను పక్కన పెట్టడానికి గల కారణాన్ని మాత్రం సెలక్టర్లు వెల్లడించ లేదు. షెఫాలీ మాత్రం ప్రస్తుతం ఎద్దగా ఫామ్‌లో లేదనే అభిప్రాయం సెలక్టర్లలో ఉన్నట్లు తెలుస్తోంది. ఇటవల స్వదేశంలో న్యూజిలాండ్‌తో జరిగిన సిరీస్‌లో షఫాలీ కేవలం 56 పరుగులు మాత్రమే చేసింది. ఆమె వన్డేల్లో హాఫ్ సెంచరీ సాధించి ఏడాది దాటింది. మరోవైపు హర్లీన్ డియాల్, టిటాస్ సాధులను తిరిగి జట్టులోకి తీసుకున్నారు. హర్లీన్ చివరిగా భారత్ తరపున 20233లో ఆడింది.. అప్పటి నుండి జట్టుకు దూరంగా ఉంటోంది. డిసెంబరు 5న బ్రిస్బేన్ వేదికగా జరగనున్న తొలి వన్డేతో ఈ సిరీస్ ప్రారంభం కానుంది. ఇక భారత్ మహిళల జట్టులో హర్మన్ ప్రీత్ కౌర్ (కెప్టెన్), స్మృతి మంధాన (వైస్ కెప్టెన్), ప్రియా పునియా, జెమిమా రోడ్రిగ్స్, హర్లీస్ డియోల్, యాస్తిక భాటియా (వికెట్ కీపర్), రిచా ఘోష్ (వికెట్ కీపర్), తేజల్ హసబ్నీస్, దీప్తి శర్మ, మిన్ను మణి, ప్రియా మిశ్రా, రాధా యాదవ్, టిటాస్ సాధు, అరుంధతిరెడ్డి, రేణుగా సింగ్ ఠాకూర్, సైమా ఠాకూర్ ఉన్నారు.

ఆట



## పాకిస్థాన్‌కు షాకిచ్చిన భారత్

### అంధుల వరల్డ్ కప్ నుంది వైదొలగిన టీమ్


**ఢిల్లీ:** ఇప్పటికే ఛాంపియన్‌షిప్ ట్రోఫీకై పాకిస్థాన్‌కు షాక్ ఇచ్చిన భారత్, తాజాగా మరో సారి ఇంకో టోర్నీ నుండి కూడా వైదొలగింది. ఆదేశంలో జరగాల్సిన అంధుల టీ20 వరల్డ్ కప్ నుండి భారత్ జట్టు వైదొలగింది. పాకిస్థాన్‌కు వెళ్లి వరల్డ్ కప్ ఆదేందుకు కేంద్ర ప్రభుత్వం అనుమతి నిరాకరించడంతో ఇక ఈ టోర్నీకి భారత్ అంధుల జట్టు గుడ్ బై చెప్పింది. ఈ విషయాన్ని మంగళవారం భారత అంధుల క్రికెట్ సంఘం కార్యదర్శి శైలేంద్ర యాదవ్ వెల్లడించారు. ఇప్పటికే పాకిస్థాన్‌లో జరుగనున్న అంధుల టీ20 వరల్డ్ కప్ టోర్నీ నుండి న్యూజిలాండ్, ఇంగ్లండ్, ఆస్ట్రేలియా జట్లు వైదొలగాయి. ఇప్పుడు భారత్ జట్టు కూడా ఈ టోర్నీకి దూరం కావడంతో పాకిస్థాన్ క్రికెట్ బోర్డు అయోమయంలో పడింది. కాగా ఈ నెల 23 నుండి పాకిస్థాన్ వేదికగా అంధుల టీ20 వరల్డ్ కప్ పోటీలు ప్రారంభం కానున్నాయి. ఈ మెగా టోర్నీ డిసెంబరు 3వ తేదీతో ముగియనుంది. ఇక గతంలో మూడు సార్లు 2012, 2017, 2022 సంత్సరాల్లో జరిగిన అంధుల టీ20 వరల్డ్ కప్ టోర్నీలో భారత్ జట్టు ఛాంపియన్‌గా నిలిచింది.

## భారత్ ఫుట్‌బాల్ టీమ్‌కు ఘోర పరాభవం

### మలేసియాతో డ్రాగా ముగిసిన టోర్నీ

**ఢిల్లీ:** భారత్ ఫుట్‌బాల్ టీమ్‌కు ఘోర పరాభవాలు తప్పడం లేదు. ఈ ఏడాది ఒక్క విజయం లేకుండా ముగించాల్సిన దుస్థితి ఏర్పడింది. ఏడాది చివరి మ్యాచ్‌లో మెరుగైన ప్రదర్శన కనపర్చినా, వివరకు గెలుపు మాత్రం దక్కలేదు. భారత్, మలేషియా జట్ల మధ్య జరిగిన అంతర్జాతీయ ఫుట్‌బాల్ సమాఖ్య (ఫిఫా) స్నేహ పూర్వక అంతర్జాతీయ మ్యాచ్‌లో 1-1 గోల్స్‌తో డ్రాగా ముగిసింది. మలేషియా తరపున పావ్లో జోష్ 19వ నిముషంలో గోల్ సాధించగా, భారత్ తరపున రాహుల్ భేకే 39వ నిముషంలో హెడర్ ద్వారా గోల్ కొట్టాడు. రెండో అర్ధ భాగంలో గోల్ చేయడంలో ఇరు జట్లు విఫలమయ్యాయి. అరంభంలో భారత్ దూకుడుగా అడేందుకు ప్రయత్నించింది. తొలి 15 నిముషాల పాటు బంతిఇని తమ అధీనంలోనే ఉంచుకున్న జట్టు కొన్ని సార్లు గోల్ పోస్ట్‌కు చేరువగా వెళ్లగలిగినా, అశించిన ఫలితం మాత్రం దక్కలేదు. అరో నిముసంలో రోషన్, చంగ్లే అందించిన పాస్‌తో ముందుకు దూసుకెళ్లిన లాలెంగ్ మనియా కొట్టిన షాట్ క్రాస్ బార్ మీదుగా దూసుకెళ్లింది. అయితే భారత్ కీపర్ గుర్‌ప్రీతన సింగ్ సంధూ చేసిన తప్పు ప్రత్యర్థికి అధిక్యాన్ని అందించింది. భారత్ బ్యాక్‌లైన్ వద్ద మలేషియాను అడ్డుకునే యత్నంలో సంధూ తన పోస్ట్ వదలి ముందుకొచ్చాడు. వెంటనే చక్కగా బంతిని అందుకున్న పావ్లో జోస్ ఖాళీ నెట్‌పైకి కొట్టడంతో మలేషియా ఖాతాలో తొలి గోల్ చేరింది. తర్వాత కొద్ది సేపటికి ఫౌల్ చేయడంతో రాహుల్ భేకే ఎల్లో కార్డుకు గురయ్యాడు. 28వ నిముషంలో రోషన్ ఇచ్చిన కార్నర్ క్రాస్‌ను అందుకోవడానికి ఎవరూ లేకపోవడంతో భారత్‌కు మంచి అవకాశం చేజారింది. ఈ దశలో కొద్దిసేపు ఇరు జట్లు హోరాహోరీగా పోరాడాయి. చివరకు భారత్ ఫలితం సాధించింది. బ్రండన్ ఇచ్చిన కార్నర్ పాస్‌ను బాక్స్ వద్ద ఉన్న భేకే నెట్‌లోకి పంపడంతో స్కోరు సమమైంది. దీంతో ఈ ఏడాది మొత్తంగా 11 మ్యాచ్‌లు అడిన మన జట్టు 6 పరాజయాలు, 5 డ్రాలు సాధించింది. భారత్ ఫుట్‌బాల్ జట్టు కోచ్‌గా బాధ్యతలు స్వీకరించిన తర్వాత స్పెయిన్‌కు చెందిన మనోలో మార్కెజ్‌కు తొలి విజయం ఇంకా అందని ద్రాక్షగానే ఉంది. భారత్ తమ తర్వాతి అంతర్జాతీయ మ్యాచ్‌ను 2027 అసియా కప్ క్వాలిఫయర్స్‌లో భాగంగా వచ్చే ఏడాది మార్చిలో అడుతుంది.






## ఐపిఎల్ ఆటగాళ్లపై కాసుల వర్షం

### కొనుగోలుకు రూ.641 కోట్లు రెడీ

### యేటా పెరుగుతున్న పర్సు వ్యయం.. ఐపిఎల్ మెగా వేలానికి కౌంట్‌డౌన్

**ఢిల్లీ:** ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్)-2025కు సంబంధించి మెగా వేలానికి కౌంట్‌డౌన్ స్టార్ట్ అయింది. మరో 72 గంటల్లో మెగా వేలం ప్రారంభం కానుంది. ఇందులో ఆటగాళ్ల కొనుగోలు నిమిత్తం ఫ్రాంచైజీలు కాసుల వర్షం కురిపించనున్నాయి. సౌదీ అరేబియాలోని జెడ్డాలో ఈ నెల 24, 25 తేదీల్లో జరగనున్న మెగా వేలంలో 204 స్లాట్‌లను భర్తీ చేయాల్సి ఉంటుంది. ఈసారి సౌదీలో ఆటగాళ్లపై భారీ కాసుల వర్షం కురిసే ఛాన్స్ ఉంది. ఈ వేలంలో మొత్తం 574 మంది ఆటగాళ్లు పాల్గొనబోతున్నారు. వీరిలో 366 మంది భారతీయులు,208 మంది విదేశీయులు ఉండగా, మరో ముగ్గురు అసోసియేట్ జట్ల ప్లేయర్లు ఉన్నారు. 330 మందిఅన్‌క్యాప్డ్ ఆటగాళ్లుగా 318 మంది భారతీయులు కాగా, 12 మంది విదేశీయులు నమోదు చేసుకున్నారు. ఇక ఈసారి వేలంలోపలు ఫ్రాంచైజీలు తమ జట్లకు కెప్టెన్ల కోసం ఎదురు చూపులు చూస్తున్నాయి. ఈసిరి వేలంలో శ్రేయస్ అయ్యర్, కేఎల్ రాహుల్, అర్ష్‌దీప్ సింగ్, రిషబ్ పంత్ వంటి ఆటగాళ్లు ఉన్నారు. ఇదే మెగా వేలంలో ఆసక్తికరంగా మారనుంది. ఐపీఎల్‌కు సంబంధం మొత్తం 10 ఫ్రాంచైజీలు ఉండగా, వీటిలో 5 జట్టుకు కెప్టెన్లు ఉండగా, మరో ఐదు జట్లు కెప్టెన్ల కోసం ఎదురు చూస్తున్నాయి. రాయల్ ఛాలెంజర్స్ బెంగుళూరు, పంజాబ్ కింగ్స్, ఢిల్లీ క్యాపిటల్స్, కోల్‌కతా నైట్ రైడర్స్, లక్నో సూపర్ జెయింట్స్‌కు కెప్టెన్లు లేరు. ఇర ఈ సారి మెగా వేలంలో 641 కోట్ల రూపాయలను పణంగా పెట్టనున్నారు. 2022లో జరిగిన మెగా వేలంలో ఆటగాళ్ల కొనుగోలు కోసం ఫ్రాంచైజీలు 551.7 కోట్లు ఖర్చు చేశాయి. 2014లో 262.6 కోట్ల రూపాయలను వెచ్చించి ప్లేయర్లను కొనుగోలు చేయగా, ఇప్పుడది 641 కోట్ల రూపాయలకు చేరనున్నట్లు అంచనా. ఈ మెగా వేలంలో ఒక్కో ఫ్రాంచైజీకి 120 కోట్ల రూపాయల పర్సు విలువతో ఆటగాళ్ల కొనుగోలుకు వీలుంది. ఇందులో రిటైన్ చేసుకున్న ఆటగాళ్లకు చెల్లించే సొమ్ము పోను మిగిలిన డబ్బుతో మరికొందరు ప్లేయర్లను కొనుగోలు చేయనున్నాయి. ప్రధానంగా రిటైన్ చేసుకున్న ప్లేయర్లకు పోను అన్ని ఫ్రాంచైజీల కన్నా పంజాబ్ కింగ్స్ పర్సులో ఎక్కువగా 110.5 కోట్ల రూపాయల మేర సొమ్ము ఉంది. ప్రతీ ఫ్రాంచైజీ తమ జట్టులో గరిష్టంగా 25 మంది ఆటగాళ్లను కలిగి ఉండొచ్చు. జట్లలో కనీస ఆటగాళ్ల సంఖ్య 18 మంది ఉండగా, మొత్తం 10 జట్లుకు గాను గరిష్టంగా 250 మంది ఉండవచ్చు. ఫ్రాంచైజీలు ఇప్పటికే తమ తమ జట్లలో 46 మంది ప్లేయర్లను రిటైన్ చేసుకున్నాయి. దీంతో ఐపీఎల్ మెగా వేలం సమయంలో గరిష్టంగా మరో 204 మంది స్లాట్‌లను భరీ చేయవచ్చు. ప్రతీ జట్టు గరిష్టంగా 8 మంది విదేశీ ఆటగాళ్లను కలిగి ఉంటుంది. దీన్ని దృష్టిలో ఉంచుకుని వేలంలో విదేశీ ఆటగాళ్లకు 70 స్లాట్లు ఏర్పాటు చేశారు.

## తాకట్టు రుణం చెల్లింపుల్లోనూ ఇక ఇఎంఐ

**న్యూఢిల్లీ, నవంబరు 19:** అత్యవసర పరిస్థితుల్లో ఆర్థిక అవసరాలను తీర్చుకోవడం కోసం ఒక్కోసారి బంగారాన్ని తాకట్టు పెట్టాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. ఈ రుణాలు చాలా సురక్షితమే అయిన ప్పటికీ ప్రస్తుతానికి వీటిని వాయిదాల్లో చెల్లించే సదుపాయం లేదు. అయితే త్వరలోనే బంగారం రుణాలను ఇఎంఐ పద్ధతిలో చెల్లించే సౌలభ్యాన్ని అందుబాటులోకి తీసుకురావాలని రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా యోచిస్తున్నట్లు తెలిసింది. ఈ రుణ మంజూరులో అవకతవకలు వెలుగుచూస్తున్న నేపథ్యంలో ఆర్‌బిఐ ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిసింది. ప్రస్తుతం బంగారం తాకట్టు పెట్టుకుని రుణాలు ఇచ్చే సంస్థలు కస్టమర్లకు బుల్లెట్ రీపేమెంట్ ఆప్షన్ ఇస్తున్నాయి. అంటే రుణ కాలపరిమితి పూర్తయిన తర్వాత గ్రహీత తీసుకున్న మొత్తం రుణాన్ని ఒకేసారి చెల్లించాల్సి ఉంటుంది. లేదా కాలపరిమితికి ముందే రుణగ్రహీత వద్ద నిధులు అందుబాటులో ఉంటే అప్పటికీ అసలు, వడ్డీ మొత్తాన్ని తిరిగి చెల్లించి బంగారం విడిపించుకునే సౌలభ్యం ఉంది. అయితే ఈ రుణాల విషయంలో అవకతవకలు చోటు చేసుకుంటున్నట్లు ఇటీవల ఆర్‌బిఐ గుర్తించింది. బంగారం విలువను కట్టే విషయంలో లోపాలు, వేలం పాదర్శకంగా లేకపోవడం వంటివి వెలుగుచూశాయి. అంతేకాకుండా వడ్డీ కింద కొంత మొత్తం చెల్లించి బంగారం రుణాలను దీర్ఘకాలం కొనసాగించే విధానాన్ని చాలా మంది అవలంబిస్తున్నట్లు గుర్తించింది. ఈ క్రమంలోనే బంగారం తాకట్టు పెట్టి తీసుకునే రుణాలకు కూడా నెలవారీ వాయిదాల విధానాన్ని అందుబాటులోకి తీసుకొచ్చే అంశాన్ని పరిశీలిస్తున్నామని ఆర్‌బిఐ ఇటీవల తమ సర్క్యులర్‌లో వెల్లడించినట్లు కొన్ని కథనాలు వెలువడ్డాయి. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం సెప్టెంబరు 20 నాటికి దేశంలోని బ్యాంకులు దాదాపు రూ.1.4 లక్షల కోట్ల విలువైన బంగారు రుణాలను మంజూరు చేసినట్లు ఆర్‌బిఐ గణాంకాలు చెబుతున్నాయి.



## డీప్‌ఫేక్‌పై ఆర్‌బిఐ అలర్ట్

**ముంబై, నవంబరు 19:** డీప్ ఫేక్ వ్యవహారం మరోసారి తెరపైకి వచ్చింది. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా గవర్నర్ శక్తికాంత దాస్ పేరిట డీప్‌ఫేక్ వీడియోలు రూపొందించడం కలకలం రేపుతోంది. పెట్టుబడి సలహాలు ఇస్తున్నట్లుగా ఉన్న వీడియోలు సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారడంతో ఆర్బీఐ స్పందించింది. ఇలాంటి విడియోల పట్ల అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు సూచిస్తూ ఓ ప్రకటన విడుదలచేసింది. ఆర్బీఐ గవర్నర్ శక్తికాంత దాస్ మాట్లాడుతున్నట్లుగా ఉన్న డిప్ ఫేక్ వీడియోలు సామాజిక మాధ్యమాల్లో చక్కర్లుకొడుతున్నాయి. ఆర్‌బిఐ ల కొన్ని పెట్టుబడి పథకాలు తీసుకొస్తోందని, ఫలానా పెట్టుబడి పథకంలో మదుపు చేయాలని సూచిస్తున్నట్లుగా ఉన్న వీడియోలు సర్క్యులేట్ అవుతున్నాయి. ఈ వ్యవహారం ఆర్బీఐ దృష్టికి రావడంతో అప్రమత్తంగా ఉండాలంటూ ప్రజలకు సూచించారు. సదరు విడియోలతో ఆర్‌బిఐ ఆ వీడియోలతో ఆర్బీఐ అధికారులకు సంబంధం లేదని, అవన్నీ ఫేక్ అని స్పష్టం చేసింది. ఆర్బీఐ ఎప్పుడూ పెట్టుబడులకు సంబంధించిన సలహాలు ఇవ్వబోదని చేసింది. గతంలో నేషనల్ స్టాక్‌ఎక్స్ఛేంజీ (ఎన్‌ఎస్ఇ) కూడా ఇదే తరహా అడ్వైజరీని జారీ చేసింది. ఎన్‌ఎస్ఈ ఎండీ, సీఈఓ ఆశిష్ కుమార్ కొన్ని స్టాక్స్ ఇస్తున్నట్లుగా డిప్‌ఫేక్ వీడియోలు రూపొందించడంపై ఎన్‌ఎస్ఈ స్పందించారు. ఇలాంటి ఫేక్, ఎఐ జనరేటెడ్ వీడియోల బారిన పడొద్దని ఇన్వెస్టర్లకు సూచించింది.



## సిసిఐ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తాం: మెటా


**ముంబై, నవంబరు 19:** వాట్సప్ గోప్యతా విధానానికి సంబంధించి ది కాంపిటీషన్ కమి షన్ ఆఫ్ ఇండియా (సిసిఐ) నిర్ణయంతో ఏకీ భవించడం లేదని మాతృసంస్థ మెటా మంగళ వారం ప్రదర్శన. సీసీఐ విధించిన రూ.213 కోట్ల జరిమానా ఆమోదయోగ్యం కాదని. ఒప్పం దం అప్పీలుకు వెళ్లే ఆలోచనలో ఉన్నట్లు. 2021లో తీసుకొచ్చిన అప్‌డేట్ గురించి మెటా స్పందించింది. మేము సీసీఐ నిర్ణయంతో విభేదిస్తున్నాం. అప్పీల్‌కు వెళ్లే ఆలోచనలో ఉన్నాం. 2021లో తీసుకొచ్చిన అప్‌డేట్ కారణంగా వ్యక్తిగత గోప్యతకు ఎలాంటిభంగం వాటిల్ల లేదు. దీని కారణంగా ఎవరూ వారి ఖాతాలు కోల్పోవడం లేదా డిలీట్ కావడం వంటి సంఘటనలు జరగలేదు అని మెటా ప్రతినిధి తెలిపారు. వాట్సప్ ప్రైవసీ విధానానికి సంబంధించి 2021 ఫిబ్రవరి8న తీసుకొచ్చిన అప్‌డేట్‌లో అనైతిక వ్యాపార విధానాలు అవలంభించినందుకు దాని మాతృసంస్థ మెటాకు సీసీఐ సోమవారం రూ.213 కోట్ల జరిమానా విధించింది. 2016 ఆగస్టు 25 నాటి విధానం ప్రకారం, ఈవిషయంలో తుది నిర్ణయం. అందుకు భిన్నంగా, పోటీ లేకుండా నిర్వహించే ఆచరణకు తీసుకొచ్చి, ఆన్‌లైన్ ప్రకటనల్లో మెటా గుధిపత్యం ప్రదర్శిస్తోందని సీసీఐ ప్రకటించింది. ఇలాంటి పద్ధతులు సరికాదని, తమ వివరాలను మెటాతో పంచుకోవాలా, వద్దా.. నిర్ణయించుకునే హక్కును ఎంపిక చేసుకునేందుకు ప్రత్యేక నోటిఫికేషన్ ద్వారా సీసీఐ స్పష్టంచేసింది. వాట్సప్‌లో సేకరించిన డేటాను మెటా కంపెనీలతో లేదా మెటా కంపెనీల ఉత్పత్తులతో ప్రకటనల కోసం పంచుకోకుండా చూడాలని ఉంది. ఇక సీసీఐ ఇలాంటి బలమైన వైఖరిని తీసుకోవడం ఇదే మొదటిసారి కాదు. గూగుల్‌లో గూగుల్ పై కూడా ఇలాంటి పెనాల్టీనే విధించింది. గూగుల్ తన ప్లేస్టోర్ ద్వారా పోటీ వ్యతిరేక శిక్షణను అవలంబిస్తోందని, మార్కెట్ గుత్తాధిపత్యాన్ని దుర్వినియోగం చేస్తోందంటూ జరిమానా విధించిన విషయం తెలిసిందే.




వాణిజ్యం

## లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, నవంబరు 19:** దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు వరుస నష్టాల నుంచి గట్టెక్కాయి. కొనుగోళ్ల ఉత్సాహంతో ఓ దశలో భారీగా రాణించిన సూచీలు, చివర్లో కొంత అమ్మకాల ఒత్తిడి కారణంగా లాభాలు పరిమితం అయ్యాయి. రష్యా-ఉక్రెయిన్ మధ్య యుద్ధం మళ్లీ తీవ్ర రూపం దాల్చే అవకాశం ఉందన్న సంకేతాలు దీనికి కారణం. ఈ క్రమంలోనే ఇంట్రాడే 23,750 స్థాయిని దాటిన నిఫ్టీ, చివరికి 23,500 పాయింట్ల ఎగువన ముగిసింది. అదేవిధంగా సెన్సెక్స్ ఓ క్రమంలో దాదాపు 1100 పాయింట్లకు పైగా లాభపడి 78,451 పాయింట్ల వద్ద నిలిచింది. చివరికి 239పాయింట్ల లాభంతో 77,578.38 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 64.70 పాయింట్లు లాభపడి 23,518 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.84.42గా ఉంది. మహీంద్రాఅండ్ మహీంద్రా, టెక్ మహీంద్రా, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, సన్‌ఫార్మా, టైటాన్ కంపెనీ వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. రిలయన్స్ ఇండస్ట్రీస్, స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా, టాటా స్టీల్, బజాజ్ ఫిన్‌సర్వ్, మారుతి సుజుకి వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడాయిల్ బ్యారెల్ ధర 72.90 డాలర్ల వద్ద ట్రేడవగా, బంగారం ఔన్సు మళ్లీ 2600 స్థాయిని దాటి 2633డాలర్ల వద్ద ఉంది.




## ఆఫ్రికా దేశాలకు ఇండియన్ బైకులు

**న్యూఢిల్లీ, నవంబరు 19:** భారతీయ ఎలక్ట్రిక్ టూ వీలర్ తయారీ సంస్థ ప్యూర్ అనీ (ప్యూర్ ఇ) క్లాడియన్ ఇన్ఫ్రిస్‌మెంట్ ఎల్‌వెలేసి అనుబంధ సంస్థ కార్వా ఎలక్ట్రిక్ వెహికల్స్ మాన్యుఫ్యాక్చరింగ్ ఎల్‌వెలిసితో చేతులు కలిపింది ఈ సహకారంతో కంపెనీ పరిధిని విస్తరిస్తూ మింటల్ అరికన్ ప్రాంతాలకు చెరువవుతుంది. ప్యూర్ కానీ, ఆర్వా ఎలక్ట్రిక్ వెహికల్స్ మాన్యుప్యాక్చరింగ్ ఎల్వలేసి సహకారంతో ద్విచక్ర వాహనాల ఏడిపీడీ, విజయాలను చెప్పడానికి ఏర్పాటు చేస్తుంది. ఇందులో భాగంగానే కంపెనీ మొదటి ల్యాబ్‌లో 50,000 యూనిట్ల వాహనాలను వేగవంతం చేస్తుంది. 12 తరువాత నుంచి సంవత్సరానికి 60,000 యూనిట్లను ఎగుమతి చేయ డం జరిగింది. ప్యూర్ ఈవీ పౌండర్ అండ్ సిటింగ్ డైరెక్టర్ నిశాంత్ డెంగర్ భాగస్వామ్యం కేవలం అమ్మకాలను మాత్రమే కాకుండా, ఎలక్ట్రిక్ మోలార్డ్ సైకిళ్లకు డిమాండ్ ఉన్న ప్రాంతాలకు చేరువవ్వడం కూడా. ప్యూర్ ఈవీ ఎగుమతి చేయుచున్న ఎలక్ట్రార్ బైకులలో, శాస్ట్ ఎక్స్ ఉంటాయి. వీటి ప్రారంభ ధరలు వరుసగా రూ.1,19,999 (ఎక్స్ పోరూమ్), రూ.1,49,999 (ఎక్స్ పోరూమ్), ఏస్ట్ ఎలక్ట్రిక్ బైక్ ఒక ఫుల్‌ఛార్జీతో 151. కిమీ రేంజ్ అందిస్తే లాట్రిస్ట్ ఎక్స్ 171కిమీ రేంజ్ లభిస్తుంది. డిజైన్, ఫీచర్స్‌పరంగా ఈ రెండు బైకులు ఉత్తమంగా ఉంటాయి.



## రూ.2.94 లక్షల కోట్ల అదానీ పెట్టుబడులు

**ముంబై, నవంబరు 19:** పునరుత్పాదక ఇంధన వనరులపై అదానీ గ్రూప్ భారీ పెట్టుబడులు పెట్టనుంది. వివిధ ప్రాంతాల్లో భారీ సామర్థ్యంతో సోలార్, పవన, హైబ్రిడ్ విద్యుత్ ప్లాంట్ల ఏర్పాటుపై వచ్చే ఐదేళ్లలో 35 బిలియన్ డాలర్లు (రూ.2.94 లక్షల కోట్లు) ఇన్వెస్ట్ చేయనున్నట్టు అదానీ గ్రీన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సాగర్ అదానీ ప్రకటించారు. 2047 నాటికి వికసిత భారత్ లక్ష్య సాధనలో యువపాత్ర అనే అంశంపై జరిగిన సీఈవో ప్యానెల్ చర్చలో భాగంగా సాగర్ అదానీ ఈ వివరాలను ఏర్పాటు చేసింది. గుజరాత్‌లోని ఖాబ్దాలో 30,000 మెగావాట్ 5సామర్థ్యాలతో పునరుత్పాదక విద్యుత్ సామర్థ్యాలను ఈ కంపెనీ ఏర్పాటు చేస్తుండడం. ఇంధన స్థిరత్వం, ఇంధన పరివర్తనం విషయం అతిపెద్ద గ్రీన్ ఫీల్డ్ పెట్టుబడుల్లో ఇది ఒకటి అవుతుందని సాగర్ అదానీ సూచిస్తుంది. మన దగ్గర 500 గిగావాట్ల స్థాపిత సామర్థ్యం ఉంది. తలసరి వినియోగంలో ప్రపంచ వ్యాప్తంగా చూస్తే మనం ఒక వంతు పరిమాణంలోనే ఉన్నాం. వచ్చే 78ఏళ్లలో ప్రపంచ సగటు తలసరి విద్యుత్ వినియోగానికి మరో 1,000వాట్ల సామర్థ్యం అవసరం. చైనా స్థాయికి చేరుకోవాలంటే మరో 1,500 మెగావాట్ల సామర్థ్యం అవసరం. సమాన స్థాయికి చేరుకోవాలంటే మరో 2,500-3,000 మెగావాట్ల సామర్థం అవసరం అవుతుంది అని వివరించారు.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 1 -187, Kushalpuram, Srikakulam Dist. PIN: 532005 Ph. 270684, 271144, 9848387562 Fax : 08942–271146, RNI No. AP TEL/2004/13708 Editor :*Damerla Sai Baba *Responsible for selection of News under the PRB Act. Regd.: No.J/RNP/VM111 Air Surcharge: Delhi : 40 Ps.